THE BOOK WAS DRENCHED

UNIVERSAL
LIBRARY

OU_204524

UNIVERSAL
LIBRARY

శ్రీరస్తు.

చంపూరామాయణము.

ఇది

కార్వేటినగరసంస్థానవిద్వత్కవియగు

ఋగ్వేదికవి వేంకటాచలపతికవిచే

నాంధ్రీకరింపఁబడినది

చెన్నపట్టనము

శ్రీనివాస వరదాచారి అండుకంపెనీ వారిచే

ముద్రింపఁబడి

ఆంధ్రసాహిత్యపరిషత్తు వారిచేఁ

ప్రకటింపఁబడినది

౧౯౧౭.

వెల రు ౧—౦—౦

[*All rights reserved.*]

విషయసూచిక.

సంఖ్య		పుట.
1	పీఠిక	
2	ఇష్టదేవతా ప్రార్థనాదికము	1
3.	అవతారిక	3
4.	కృతిపతివంశవర్ణనము	8
5	షష్ఠ్యంతములు .. .	12
6.	కథాప్రారంభము	12
7.	దేవతలు విష్ణుని స్తుతించుట	18
8	దశరథునొద్దకు విశ్వామిత్రుఁడు వచ్చుట	25
9	రాముని విశ్వామిత్రునితోఁ బంపుటకు దశరథుఁడు విచారించుట ..	26
10	దశరథుఁడు రామలక్ష్మణుల విశ్వామిత్రునితోఁ బంపుట ..	27
11.	తాటకను రాముఁడు వధించుట	28
12.	విశ్వామిత్రుఁడు యజ్ఞమునకుఁ బ్రారంభించుట	28
13.	విశ్వామిత్రుఁడు రామునకు గంగావతరణం బెఱింగించుట ...	34
14.	రామలక్ష్మణులకు శతానందుఁడు గాధేయవృత్తాంతము జెప్పుట ..	39
15.	శ్రీరామునకు విశ్వామిత్రుఁడు మిథిలావృత్తాంతము జెప్పుట ...	41
16.	రాముఁడు శివునివిల్లు విఱుచుట ...	49
17	శ్రీరామలక్ష్మణభరత శత్రుఘ్నుల వివాహసన్నాహము ...	57
18	మంగళస్నానవర్ణనము .	51
19	అయోధ్యాకాండము	58
20.	దశరథుఁడు రామునకుఁ బట్టాభిషేకము చేయఁదలఁచుట .	58
21.	కైకరెండువరము లడుగుట ...	60
22.	కైకరామునకుఁ బెనవగములం జెప్పుట	62
23.	రాముఁడడవికిఁ బైనమగుట	63
24.	సుమంత్రుఁడు కైకను నిందించుట . ..	65
25.	గుహుఁడు రామునిం జూడవచ్చుట	67
26.	సుమంత్రుఁడు శూన్యరథంబుతో నయోధ్యకు వచ్చుట ..	68
27.	దశరథుని మరణము	69
28.	భరతుఁ డయోధ్యకు వచ్చుట	70
29.	అరణ్యకాండము	76
30	రాముఁ డగస్త్యాశ్రమముం జేరుట	77

సంఖ్య		పుట
31.	శ్రీరాముఁడు పంచవటిని వసించుట	78
32	శ్రీరామునికడకు శూర్పణఖ వచ్చుట	80
33.	కిష్కింధాకాండము	90
34.	వర్షాకాలవర్ణనము	97
35	లక్ష్మణుఁడు కిష్కింధకుఁ బోవుట	99
36.	సుగ్రీవుఁడు సీతను వెదకుటకు వానరుల నంపుట	100
37.	హనుమదాదుల ప్రాయోపవేశప్రయత్నము	101
38.	జాంబవంతుఁడు హనుమంతుని సముద్రలంఘనమునకుఁ బ్రోత్సహించుట	102
39.	సుందరకాండము	105
40.	హనుమంతుఁడు సముద్రమును దాఁటుట	105
41.	హనుమంతుఁడు సీతాన్వేషణమునకై చింతించుట	107
42.	రాత్రివర్ణనము	107
43	హనుమంతుం డశోకవనముం జొచ్చుట	108
44.	సీతాదేవి రావణునకు హితము చెప్పుట	110
45	హనుమంతుఁడు సీతాదేవితోఁ సంభాషించుట	112
46.	హనుమంతునితో సీత ప్రత్యభిజ్ఞానంబు తెల్పుట	114
47.	హనుమంతుఁ డశోకవనభంగ మొనర్చుట	115
48	హనుమంతుఁడు రావణునితోఁ బ్రసంగించుట	117
49.	లంకాపురదహనము	119
50.	మధువనభంగము	121
51	యుద్ధకాండము	123
52	కపిసేనలు మలయపర్వతమున విడియుట	124
53	రావణునకు విభీషణుఁడు హితము చెప్పుట	125
54	విభీషణుఁడు రాముని శరణుఁ జొచ్చుట	126
55	శ్రీరాముఁడు సముద్రునిపైఁ గోపించుట	127
56	విద్యుజ్జిహ్వునిమాయచే సీత విలపించుట	129
57	అంగదుని రాయబారము	131
58.	ఇంద్రజిద్యుద్ధము	133
59.	కుంభకర్ణయుద్ధము	135
60.	ఇంద్రజిత్తుని రెండవయుద్ధము	137
61.	రామరావణయుద్ధము	140
62.	రావణుమరణమునకు విభీషణాదులు దుఃఖించుట	142
63.	సీత యగ్నిప్రవేశము	144
64.	భరతాదులు రాము నెదుర్కొనుట	145
65.	శ్రీరామపట్టాభిషేకము	146

చంపూరామాయణపీఠిక.

కవికాలనిర్ణయము

ఈకృతి నొనర్చినకవి కవిరాజకంఠీరవబిరుదాంకితుఁడును వాసిష్ఠగోత్రజుఁడును నగుఋగ్వేదికవి వేంకటాచలపతి ఆశ్వాసాంతగద్యములయందు "ఋగ్వేదికవి తిరువేంగళార్యకలశరత్నాకరసుధాకరుఁ" డని తన్ను వర్ణించికొనుటచే నీతనితండ్రిపేరు తిరువేంగళార్యుఁ డైనట్లు తెలియుచున్నది మఱియు గ్రంథావతారికలోఁ దాను "తిరువేంగళార్యకవిరాజసమాశ్రయ ధన్యచిత్తవర్తనుఁ" డనియు—

"అత్తిరువేంగళార్యుని యుదారదయావిలసత్కటాక్షసం
పత్తినుదీర్ణమైన సుకుమారవచఃప్రతిభానిరూఢి ను
ద్వృత్తరగద్యపద్యచయ మాశుగతిన్ రచియింపనేర్చి"

ననియు వ్రాసికొనుటచే నీతని కవితాగురువు కూడఁ దిరువేంగళార్యుఁ డైనట్లు కన్పట్టుచున్నది ఈతిరువేంగళార్యు లిరువురు భిన్నపురుషులై యుందు రని తోఁచుచున్నది. అట్లు కానిచో గురువును వర్ణించునవసరమున నతఁడు తనతండ్రియే యని చెప్పకుండునా?

కవికాలమును నిర్ణయించుటకుఁ దగినయాధారములు కొన్ని గ్రంథమునందే యున్నవి వానిలోఁ గృతిపతివంశావతారము ముఖ్యమైనది ఈకృతిపతి యిప్పుడు కార్వేటినగరసంస్థాన మని వాడఁబడుచున్న దేశమున కధిపతి యైన వెల్లంటి కనవరాజు. ఆదేశమునకుఁ దొండమండలము, తుండీరమండలము నని పూర్వనామములు ఆంధ్రజైమినిభారతకృతిపతి యగుసాళువ నరసింగరాజు మొదలగు సాళువరాజులు పూర్వ మాదేశమును బాలించిరి వారిపిదప మాకరాజు వంశ్యులు రాజులైరి ఈమాకరాజుకులములోఁ జేరిన తిరుమలరాజునకే చదలువాడ మల్లయకవిప్రణీత మైన విప్రనారాయణచరిత్ర మంకిత మైనది. కొంతకాలమునకు రాజ్యము మాకిరాజువంశమును వీడి దౌహిత్రభాగముగా వెల్లంటివారికి సంక్రమించినది ఈమార్పెప్పుడు జరిగెనో స్పష్టముగాఁ దెలియదు. ప్రస్తుతగ్రంథకృతిపతి యైనకనవనృపతి యీవెల్లంటివంశమువాఁడే ఇప్పుడున్న కార్వేటినగరపు జమీందారులు కూడ నీవంశమువారే మాకరాజువారును

వెల్లంటివారును గూడఁ బూర్వపుసాళువరాజులబిరుదములఁ దమబిరుదములుగాఁ జేసికొన్నారు.

కసవరాజువంశము గ్రంథములో నిట్లు వర్ణింపఁబడినది. కరికాళచోళుని వంశములో సింగరిరాజు పుట్టెను సింగరిరాజునకు శ్రీరంగరాజును, శ్రీరంగరాజునకు సింగరిరాజును, సింగరిరాజునకుఁ గావేరిరాజును, గావేరిరాజునకు సింగరిరాజును, సింగరిరాజునకుఁ గావేరిరాజును, గావేరిరాజునకుఁ గసవరాజు, సింగరిరాజు, తిరువేంగళరాజు, పెరుమాళ్రాజు ననునలువురు కొడుకులును బుట్టిరి. ఈకసవరాజే కృతిపతి. కసవరాజుపిదప నేడవతరమువాఁడగు బ్రహ్మరాజు కాలమునఁ బుట్టిన [1]పద్మావతీపరిణయ మనుసంస్కృతచంపూగ్రంథ మీవంశక్రమమును దృఢపఱుచుచున్నది. ఆగ్రంథములోఁ గసవరాజునకు మాఱు కేశవరా జనియున్నది కసవయనునది కేశవశబ్దభవము కాఁబోలును. కసవరాజు తరువాతి తరములవారు పద్మావతీపరిణయములో నీరీతిం జెప్పఁబడినారు :—

కసవరాజు పిమ్మట నతనితమ్ముఁడైన వేంకటపెరుమాళ్రాజు రాజ్యముచేసెను. అతని యనంతర మాతని యన్నకొడుకగు బ్రహ్మరాజు రాజ్యముచేసెను. బ్రహ్మరాజుకొడుకులు కావేరిరాజు వేంకటపెరుమాళ్రాజులు. వేంకటపెరుమాళ్రాజు కొడుకు బ్రహ్మరాజు; అతని కొడుకులు కుమారవేంకటపెరుమాళ్రాజు, కావేరిరాజు, తిరుమలరాజు, సుందరకృష్ణరాజును. కుమారవేంకటపెరుమాళ్రాజుకొడుకులు [2]బ్రహ్మరాజు మొదలగువారు. ఈబ్రహ్మరాజే పద్మావతీపరిణయ కృతిపతి. కసవరాజునకు బ్రహ్మరాజునకు నడుమ నయిదుగురు రాజ్యముచేసినట్టులు దీనివలనఁ గనఁబడుచున్నది. ఈగ్రంథములోఁ గుమారవేంకటపెరుమాళ్రాజు తారణసంవత్సరచైత్రమాసములో లోకాంతరగతుఁడైనట్లును, నానంవత్సరజ్యేష్ఠమాసములో బ్రహ్మరాజు పట్టాభిషిక్తుఁడైనట్టును బ్రహ్మరాజునాజ్ఞ ననుసరించి యీగ్రంథము వికృతిసంవత్సరమునం దచ్చుపడినట్లు నున్నది తారణసంవత్సరము 1884-వ క్రైస్తవసంవత్సరమునకును, వికృతిసంవత్సరము 1890 సంవత్సరమునకును సరిపోవును. కుమారవేంకటపెరుమాళ్రాజు సవతితమ్ముఁడగు తిరుమలరాజున కంకితమైనట్టియు, గరుడాద్రి సుబ్రహ్మణ్యవిద్వత్కవి ప్రణీత మైనట్టియు [3]శత్రుఘ్న

[1] ఈగ్రంథము కార్వేటినగరమునందలి శ్రీభారతీలీలాసదనముద్రాక్షరశాలలో నచ్చుపడినది

[2] బ్రహ్మరాజునకు బొమ్మరాజని వాడుకపేరు బ్రహ్మరాజుగారిపుత్రు లయినకుమారవేంకటపెరుమాళ్రాజు, కుమారస్వామిరాజుగార్లు ప్రస్తుతసంస్థానాధిపతులుగానున్నారు.

[3] ఈగ్రంథము వ్రాఁతప్రతి యాంధ్రసాహిత్యపరిషత్పుస్తకభాండాగారమున నున్నది

విజయ మీావంశక్రమమును దృఢపఱుచుచున్నది. ఈగ్రంథము ౧౭౮౬ వ (రసకరిమునిశశి) శాలివాహనసంవత్సరమునకు సరియైన ప్రభవసంవత్సరమునఁ బూరింపఁబడినట్లు గ్రంథాంతమం దున్నది. ఇది క్రీ. 1864-వ సంవత్సరమునకు సరి పోవును. అప్పటికిఁ గుమారవేంకటపెరుమాళ్రాజు సజీవుఁడై యున్నట్లును, నతనికి బ్రహ్మరాజు, కుమారవిజయవీరరాఘవరాజు, కావేరిరాజు, సింగరిరాజు ననువలు వురుకొడుకు లున్నట్లును జెప్పి యింకను బలువురు తనయులు కలుగుదురుగాక యని కవి యాశీర్వదించినాఁడు క్రీ 1884 సంవత్సరమునఁ గాలధర్మమునొందిన కుమారవేంకటపెరుమాళ్రాజు జీతఁడే యగుట నిస్సంశయము ఈకుమారవేంకట పెరుమాళ్రాజు కసవరాజునకై దవతరమువాఁ డగుచున్నాఁడు. ఆచారానుసార ముగాఁ దరమున కిరువదియైదుసంవత్సరములచొప్పున లెక్కించినచోఁ గసవరాజు క్రీ. 1714 సంవత్సరప్రాంతమువాఁ డగుచున్నాఁడు. స్థూలదృష్టిచే, క్రీ 1700 సంవత్సరప్రాంతమువాఁ డనుకొందము

వేఱొక లెక్కనుబట్టి చూచినను నించుమించుగా నీకాలమే ధ్రువపడుచు న్నది. ఎట్లన:—

కవిగురువైన తిరువెంగళార్యుఁడు సాళ్వతిమ్మన్నపాలుఁడు, వీరవేంకటరాయ శౌరి, వెలుగోటివేంకటవిభుఁడు, చెంజి వరదేంద్రుఁడు ననుప్రభువులచే గౌర వింపఁబడినట్లు గ్రంథములోనున్నది. (ఆ ౧ ప. ౩౧) సాళ్వతిమ్మన్నపాలుఁ డెవ్వఁడో తెలియదు. ఆకాలమునం దాపేరుగల సుప్రసిద్ధరాజు గానరాఁడు. సామాన్యుఁడైనజమీాందారుఁడై యుండనోవును చెంజి వరదేంద్రుని కాలము స్పష్టముగాఁ దెలియుచున్నది. దీనినిబట్టి యితరుల కాలము నిర్ణయింపవలసి యున్నది. చెంజి యనునది దక్షిణార్కాటు మండలములో సుప్రసిద్ధమైనస్థలము. ఆంగ్లేయభాషను దీనిని "జింజి" యందురు. కర్ణాటరాజ్యకాలమం దీచెంజిదేశమును గొందఱునాయకులు పాలించుచుండెడి వారు. ఆనాయకులలో నొక్కఁడగు "చెంజ వరదప్పనాయనయ్యవారు తీర్థాచ రణవచ్చి శేతుదర్శనం శేశి స్వస్తిశ్రీశాలివాహనశకవర్షంబులు ౧౫౯౩ కల్యబ్దాః ౪౭౭౨ అస్మిన్ వర్తమానే వైశాఖబహుళసప్తమి స్థిరవారం యీపుణ్యక్షేత్ర మైన... ...మరప్రదేశం ఆకార్తికశుద్ధపౌర్ణమినాఁడు కొమారస్వామికి బం గారు అందలమున్ను సమర్పణ శేశి తమఆరతిను యేర్పాటు శేయించినారు" అని మధురకు సమీపమందున్న సుప్రసిద్ధకుమారక్షేత్రము తిరుప్పరంగుండ్ర మను

గ్రామమునందలి దేవాలయములో నొక్క తెలుఁగుశాసనమును, దాని కనువాదముగా నొక యరవశాసనమును గలవు౧ ఈశాసనములో వరదప్పనాయనితోఁ గూడ నిరువదియైదు తరములవారు పేర్కొనఁబడియున్నారు. వీరిలో వరదప్ప యనుపేరుగలవాఁ డితఁ డొక్కఁడుమాత్రమే యున్నాఁడు. తిరుమలార్యుని గౌరవించిన చెంజి వరదేంద్రుఁ డీవరదప్పనాయఁడే యనుటకు సందేహ ముండఁ గూడదని నాయభిప్రాయము. వరదప్పనాయనిశాసనసంవత్సరము క్రీ. 1671 సంవత్సరమునకు సరిపడును. ఇఁక వీరవేంకటపతిరాయశౌరి యెవ్వరో చూతము. పేరునుబట్టిచూడ నీతఁడు కర్ణాటరాజని స్పష్టమగుచున్నది సుప్రసిద్ధుఁ డగు వీరవేంకటపతిరాయలు క్రీ. 1614 ప్రాంతమున మృతి నొందెను 1643 ప్రాంతమున శ్రీరంగరాయలు రాజ్యమునకువచ్చి 1678 ప్రాంతమందు రాజ్యభ్రష్టుఁడై మహిసూరు దేశములో మృతినొందెను ఈయిద్దఱురాజుల నడిమికాలమునందుఁ బలువురు రాజ్యమును గాంక్షించుటచే ఘోరమగుపోరు పుట్టి శ్రీరంగరాయలు రామరాయలు వేంకటపతిరాయలు ననువారు స్వల్పస్వల్పకాలము సింహాసన మధిష్ఠించి పదభ్రష్టు లగుచువచ్చిరి. శ్రీరంగరాయలపిదప క్రీ 1678–1680 సంవత్సరములలో వేంకటపతిరాయలు రాజ్యముచేసినట్టులు కొన్ని౨శాసనములవలనఁ గనఁబడుచున్నది. ఈవేంకటపతిరాయలకాలము చెంజ వరదప్పనాయనికాలమునకు సరిపోవుచున్నది. ఈతఁడే తిరువేంగళార్యుని గౌరవించిన వీరవేంకటరాయశౌరియైనట్లు తోఁచుచున్నది. నిజముగా శ్రీరంగరాయలతోడనే కర్ణాటరాజ్యమంతరించినది. అదిమొదలు చాలకాలమువఱకు నావంశములోనివా రెవ్వరో యొక రానెగొంది సమీపదేశమునకుఁ బ్రభువులై పూర్వాధికార మంతరించినను బూర్వరాజుల బిరుదములను మాత్రము పెట్టుకొనుచుండినట్లును, గౌరవార్థముగా వారినే కర్ణాటరాజులుగా మధురనాయఁకులు మొదలగువారు భావించుచుండినట్లును శాసనములవలనఁ గన్పట్టుచున్నది ఇఁక వెలుగోటి వేంకటపతిభుఁ డెవ్వరో చూడవలసి యున్నది. బ్ర వెల్లాల సదాశివశాస్త్రిగారు రచియించిన వెలుగోటివారి వంశచరిత్రమువలన వేంకట యనునామముగలవారు ౧౯-౨౦-౨౧ తరములలోమాత్రమే యున్నట్టులు కనఁబడుచున్నది. ౨౦-వ తరమువాఁడైన యాచ

౧ ఈశాసనములు రాజకీయశాసనాధికారులు 1917 సంవత్సరములో సంపాదించిన శాసనములలో 360-361 సంఖ్యలు గలవి. వారికార్యస్థానమునఁ జూడనగు.

౨ చూ. Sewell's Lists of Antiquities Vol. II.

శూరున కెనమండ్రు కొడుకులు వారిలో వేంకటాద్రినాయఁడు, వేంకటప్పనాయఁడు, చినవేంకటప్పనాయఁడు ననుముగ్గురు వేంకటాభిధాను లుండిరి. వీరిసోదరుఁడును రాజ్యభర్తయునైన కుమారయాచమనాయఁడు మహీసూరువారితో యుద్ధముచేసి జయమంది "అబ్దుల్ ఫాదుషా" గారివలన బహుమానములు పొందినట్లు బ్ర. సదాశివశాస్త్రిగారు వ్రాసినారు అబ్దుల్ ఫాదుషా యనఁగా అబ్దుల్ కుతుబ్ షా యను గోలకొండరాజు ఈరాజు క్రీ 1611 మొదలు 1672 వఱకు రాజ్యముచేసెను ఇదియుఁ జెంజి వరదప్పనాయనికాలమునకు సరిపోవుచున్నది. యాచశూరునిసోదరులు కూడ నీకాలమువారే వారు ముగ్గురిలో నెవ్వరో యొకరు చంపూరామాయణములోఁ బేర్కొనఁబడిన వెలుగోటి వేంకటవిభుఁడు కావలయును ఈప్రమాణములు మూఁటినిబట్టి తిరువేంగళార్యుఁడు క్రీ 1670–80 సంవత్సరములప్రాంతమువాఁడైనట్లు తెలినది అతని శిష్యుఁడైన వేంకటాచలపతికవి క్రీ 1700 ప్రాంతమందుఁ గృతినిర్మించుట యీకాలనిర్ణయమున కవిరోధమేకదా!

కవికాలనిర్ణయము చేయుట కింకొకయాధారము కూడఁగలదు వేంకటాచలపతికవి దామర యక్కనృపాలుని సన్నిధికిం జని నప్పు డెవ్వరో "వరకవి గంధసింధురము వచ్చె" నటన్న "నేను గవిరాజకేసరి" నని కవి పల్కెనఁట. (చూ ఆ. ౧ ప ౩౮) ఈ యక్కనృపాలుఁ డెవ్వరో నిర్ణయింపవలసియున్నది. ధూర్జటి లింగకవి కృత ౧కాళహస్తిమాహాత్మ్యమువలనఁ గాళహస్తి రాజవంశమం దక్కప్ప యనుపేరు గలవారు నలుగు రున్నట్లు తెలియవచ్చుచున్నది వారిలో మొదటివాఁడు చెన్నపట్టనమునకుఁ బేరొసంగిన చెన్నప్పనాయని రెండవకుమారుఁడు ఈతఁడే ఉషాపరిణయగ్రంథకర్త. ఈయక్కప్పనాయని మనుమఁడుఁగూడ నక్కప్పయే ఈరెండవయక్కప్పకు, అక్కప్పయను కుమారుఁడును మనుమఁడును నమ్మక్కయను కూఁతురునుండిరి అమ్మక్క వెలుగోటి వీరకుమారయాచమనేని భార్యయై బంగరు యాచమనేనిం గనియెనఁట ఈబంగరు యాచమనీఁడు క్రీ. 1693-వ సంవత్సరమువఱకు సజీవుఁడైనట్లు వెలుగోటివారి వంశచరిత్రము చెప్పుచున్నది కావున, బంగరు యాచమనేని మేనమామకుమారుఁడగు నాలుగవయక్కప్ప క్రీ. 1700 సంవత్సరప్రాంతమువాఁ డనియు వేంకటాచలపతి కవికి సమకాలికుఁ డనియుఁ దెలుచున్నది. ఏవిధమునఁ జూచినను వేంకటాచల

---

౧ ఈగ్రంథము వ్రాఁతప్రతి, యాంధ్రసాహిత్యపరిషత్పుస్తకభాండాగారమునఁ జూడనగు.

పతికవి క్రీ. 1700 ప్రాంతమం దుండె నని సిద్ధాంతీకరించుట కాధేవ మేమియుఁ గనఁబడదు

పద్మావతీపరిణయమునందుఁ గసవరాజు నుత్తరచరిత్ర మిట్లు వర్ణింపఁ బడినది :—

"కసవరాజపుత్రకుండై వయసునఁ జిన్నవాఁడైనను గుణములచేఁ బెద్దయు, వేంకటేశ్వరాంశసంభూతుండు నైన వేంకటపెరుమాళ్రాజనుచిన్నతమ్ముని రాజ్యతంత్రధురంధరుంగా నొంచి యతనియందు రాజ్యభార ముంచి నిస్పృహుఁడై వానప్రస్థాశ్రమము నంగీకరించి భార్యతోఁ గూడ మునినికరముం జేరి వారిచెంతఁ గొండగుహాయందు వసించి దుష్కరమగు తప మొనర్చుచుఁ గొంతకాలముండి యంతటఁ దనకు మోక్షకాలము సమీపించినదని యెఱింగి నిజరాజధానియైననారాయణపురమున కేగి యందున్నకల్యాణవేంకటేశ్వరుని యాలయములో ధ్వజస్తంభముచెంత భగవత్పాదములు స్మరించుచు బ్రహ్మరంధ్రమునుండి ప్రాణమును విడిచెను." అని చంపూరామాయణములోఁ గసవరాజునకు సింగరిరాజు, తిరువేంగళరాజు పెరుమాళ్రాజు ననువారు ముగ్గురే తమ్ము లుండినట్లు చెప్పఁబడినది. పద్మావతీపరిణయములో నీతనికి, తిరుమలరాజు, వేంకటపతిరాజు, చిన్నరాజునను మఱి ముగ్గురుతమ్ములుఁగూడ నుండిరనియు నీయగ్గురిలో వేంకటపెరుమాళ్రాజు కడపటివాఁ డనియు నీతఁడే ౧కార్వేటినగరమును గట్టించెననియు, నంతకుఁ బూర్వము నారాయణపురమే రాజధానిగా నుండె ననియుఁ జెప్పఁబడియున్నది.

ఈగ్రంథము ప్రతియొక్కటే అత్తిరాలలో బ్ర॥ వెల్లాల చిన్నవేంకటసుబ్బయ్య సిద్ధాంతిగారివలన దొరకినది దీని చివర "యతుల నారసింహ్వరాజు వ్రాసిన చంబూరామాయణం" అనియున్నది. ప్రత్యంతర మింతవఱకు దొరకలేదు లేఖనదోషములుమాత్రము సవరించి వలసినపట్ల సంస్కృతచంపూ మాయణమునకు సరిచూచి మాకు దొరకిన ప్రతి ప్రకటించినారము.

వేంకటేశ్వరాష్టకములోనివి గ్రంథావతారికలో (పుట ౪.) ముద్రింపఁబడిన మూఁడుపద్యములుగాక మిగిలిన యైదుపద్యములు నీక్రిందఁ జేర్పఁబడినవి.

శా. పర్వేందు ప్రతిబింబవక్త్రము శరత్పద్మాక్షియుగ్మంబు కీ
రార్వ్యశ్లాఘ్యధనుర్గుణానహన నూనాకారనాసోన్నతిన్

౧ చంపూరామాయణములోఁ గార్వేటినగరప్రశంస యుండుటచే నీమాట సత్యము కా దని తెలుచున్నది.

శర్వాదుల్గుతియింపలేనితటి నీసౌందర్య మెంతో గదా
కార్వేటీశ ప్రసన్న వేంకటరమాకాంతా మనోవల్లభా.

శా ఆర్వేలేండ్లు తపంబుచేసి భవదీయావాస శేషాద్రిపైఁ
జెర్వంగాంచెను వేల్పుమూఁకకు మహాసేనుండు బల్మెత్తురుల్
నుర్వీల్గట్టఁగఁ దారకాసురుని దానుగ్గాడె నీశక్తిచేఁ
గార్వేటీశ ప్రసన్న వేంకటరమాకాంతా మనోవల్లభా

శా తార్వాళంబులు వంచి చిత్తరుల వింతల్మచ్చుటైయుండఁగాఁ
దిర్విథుల్ భవదీయ సన్నిధిని ముస్తైదైన యావీథిలోఁ
దెర్వారే తిరునాళ్ల నీకు నడవన్ దృశ్యంబు గాకుండఁగాఁ
గార్వేటీశ ప్రసన్న వేంకటరమాకాంతా మనోవల్లభా.

శా. కుర్వేరుం దమనంబు జాతిసుమముల్ గోరంట చేమంతులున్
హార్వైనిగ్గులుదేఱు శ్రీతులసి నీకర్పించు మర్త్యుండు దా
నేర్వజ్రంబుల మౌక్తికంబులను బూజంచేఫలం బొంగుఁగా
కార్వేటీశ ప్రసన్న వేంకటరమాకాంతా మనోవల్లభా.

శా ఓర్వన్నశక్యమె యామ్యబాధ కటువై యుండన్మనుష్యుండిలం
జార్వాకోక్తులచేతనే చెడు దురాచారంబు గావించుఁగా
శర్వర్యంగు సహస్సనందును భవచ్చారిత్రదూరాత్ముఁడై
కార్వేటీశ ప్రసన్న వేంకటరమాకాంతా మనోవల్లభా

జయంతి రామయ్య.

కవిత్వవిమర్శనము.

శ్రీమద్రామాయణమును జంపువుగా సంస్కృతభాషయందు రచించినకవి భోజరాజు ఈరాజకవి ధారానగరము రాజధానిగాఁ గల మాలవదేశమున క్రీ. శ.1018 సం॥ మొదలుకొని 1060 వఱకు రాజ్యముచేసినట్లు శాసనములవలనఁ దెలియుచున్నది కనుక నితఁడు క్రీ శ 1022 సం॥ మొదలు 1063 సం॥ వఱకు వేంగీదేశమును బాలించిన మనరాజరాజనరేంద్రునకు సమకాలికుఁడుగా నున్నాఁడు. ఇతఁడు సరస్వతీకంఠాభరణము, పాతంజలసూత్రవృత్తి మొదలగు గ్రంథములను రచించియుఁ బెక్కుపండితకవులకు నాశ్రయభూతుఁడై వారిచే బహుగ్రంథముల రచింపించియు సంస్కృతభాషను మహోన్నతికిఁ దెచ్చెను.

చంపూరచన కితఁడు మార్గదర్శి. ఇంగుల కితఁడు 'గద్యానుబన్ధరసమిశ్రితపద్య సూక్తి హృద్యాహి వాద్యకలయాకలితేవగీతి' యని గద్యముతోఁగూడిన పద్యకావ్యము వాద్యముతోఁ బాడినగీతమువలె హృద్య మని కారణమును నిరూపించెను. ఇతఁ డీచంపూరామాయణమునం దయిదుకాండములే రచించి యేకారణమువలననో యాఱవది యగుయుద్ధకాండమును రచింపక విడువఁగా దానిని లక్ష్మణసూరి యనుకవి రచించి పూరించినవాఁడయ్యె. ఈకవిశిఖామణు లిద్దఱును రచించిన యీచంపువు మృదుమధురపదసందర్భసుందరమై చదువరుల నిర్భరరసాస్వాదపరవశులం జేయుచు సంస్కృతభాషకు వన్నెగలిగించుకావ్యములం దొకమిన్నగా నెన్నంబడఁగిడియున్నది.

ఇట్టి ప్రబంధమును దెనుఁగుచేసినవాఁడు కవిరాజకంఠీరవ బిరుదాంకితుఁ డగుతిరుపతివేంకటకవి వేంకటాచలపతి

ఇతని యాంధ్రీకరణపుఁ దెఱంగులు కొంత పరామర్శింతము ఇతఁడు మూలమును గొన్నియెడల వేఱుగ మార్చియుఁ, గొన్నిపట్టుల లేనివి గూర్చియుఁ, గొన్నిచోట్ల నున్నవి విడిచియుఁ దెలిఁగించినను మొత్తముమీఁద మూలమున కంతగా హెచ్చును దక్కువయుఁ గాకుండ దీనిని రసవంతముగానే రచించినాఁ డనవచ్చును. భాషాంతరముసేయుట యనఁగా నొకభాషలోనిపదమునకు మఱియొకభాషయందలి మాఱుపదమును మక్కీకిమక్కీగాఁ బెట్టుట గాదు. భాషలు తమతమశబ్దవాక్యస్వరూపవిశేషములంబట్టియుఁ, దన్మూలకము లైనవ్యాకరణప్రక్రియలంబట్టియు, రచనయందును శైలియందును, స్వభావమునందును బరస్పరభేదము గలిగియుండును గనుక నొకభాషయందలిపదములను మఱొకభాషలోనికిఁ బరివర్తనము చేయునప్పు డారెండవభాషస్వభావాదుల ననుసరించి తగు కొలందిని వానిని మార్చియుఁ గూర్చియు రచించిననే యది రమణీయమై రసవంతముగా నుండును. 'బ్రహ్మాండభాండము'లను 'బమ్మగుడ్డుకుండ'లనుటగాని 'పెండ్లికొడుకు'ను 'వివాహపుత్రుఁ' డనుటగాని భాషాంతరము గాదు. దీని నెఱింగియే కవికులాదృష్టాధ్వగమనుఁ డగుశ్రీనాథుఁడు తన తెనుఁగునైషధమున 'శబ్దం బనుసరించియు, నభిప్రాయంబు గుఱించియు, భావం బుపలక్షించియు, రసంబుఁ బోషించియు, నలంకారంబు భూషించియు, నౌచిత్యం బాదరించియు, ననౌచిత్యంబు పరిహరించియు మాతృకానుసారంబునఁ జెప్పంబడిన యీభాషానైషధకావ్యం' బని వ్రాసినాఁడు ఇఁక నీకవి తెనుంగునందలి మార్పులను గూర్పులను విడుపులను నుదాహరించెదము

మార్పు:—ఇట మూలమును పెంచికాని తగ్గించి కాని మాత్రింత మెఱుంగు గూర్చిన మార్పులను దెలిపెదము

మూ. సీతా పురా గగనచారిభి రప్యదృష్టా
మాభూ దియం సకలమానవనేత్రపాత్రమ్
ఇత్యాకలయ్య నియతం విదధే విధాతా
బాష్పోదయేన నయనాని శరీరభాజామ్ (అయోధ్యా)

తె మ. అజరాదుల్ పొడగాంచఁగూడని యసూర్యంపశ్య నారాముదే
వి జనానీకవిలోకభాజనము గావింపన్ మదిం గొంకి పం
కజగర్భుండు ఘటించె నాగరకలోకశ్రేణికిం జూడ్కి బా
ష్పజలాకీర్ణముగా నజాహ్వయభృతత్రాత్రాభిమానోన్నతిన్ (4ఆ 52ప)

మూలమునందుంబోలెఁ దెనుఁగున గగనచారులకును బొడగాంచరానిదని సీతకు వనవాసానర్హతను దెలుపుటకై పరమసౌభాగ్యప్రయుక్తి మగుసౌకుమార్యాతిశయము చెప్పుటయే కాక యెక్కువగా 'అసూర్యంపశ్య'యనియుఁ జెప్పి యెండ కన్నెఱుంగనిది యడవి కెట్లు పోఁజాలు నని సందర్భోచిత మగుకరుణారసమును మూలముకంటె మిక్కుటముగా నిందుఁ గవి వెలివిరియించినాఁడు రాముని దేవిని మనుష్యులు చూడ నెనువుగాకుండునట్లు చేసినవిధాతకు రామునియం దింతయభిమానమేల యని యాశంక కల్పించికొని బ్రహ్మకును రామునితాతకును గల "యజాహ్వయ"మే హేతువుగా నిబంధించి మూలమున కెంతో మెఱుఁగు గావించినాఁడు

మూ యద్యస్తి కౌతుక మపూర్వమృగే మృగాక్షి
చాన్ద్రిం హరామి హరిణం నను సన్నిధేహి
యావ న్నముఞ్చసి ముహుః ప్రతి మేణ మేనం
తావ ద్దధాతు తవ వక్త్రతులాం మృగాఙ్కః (అరణ్య)

తె. శా. నీకుం గింతమృగంబుపైని దమియుం టే నేమి కాదంటినా
రాకాచంద్రుని కంతరంగ మగుసారంగంబు రప్పించెదం
గైకొ మ్మాహరిణంబు నీకరమునం గన్పట్టునందాఁక శు
ద్ధాకారుం డతఁ డొందుఁగాక భవదీయాస్యైకదాస్యోన్నతిన్ (5ఆ. 81ప)

మూలమందలి 'చాన్ద్రింహరిణ'మ్మునకంటెఁ దెనుంగునందలి 'రాకాచంద్రుని కంతరంగ మగుసారంగ' మనుట మిక్కిలిసొంపు మూలమునఁ జంద్రుఁడు మృగాం

కమును వీడి శుద్ధుఁడై సీతాముఖముతోఁ బోలు నని యుండఁగాఁ దెనుఁగునందు శుద్ధుఁడయ్యును సీతాముఖమునకు దాస్యన్నతినే పొందునని మిక్కిలి సారస్యము కలిగి యున్నది

'సచివాస్తైలద్రోణ్యాం నిక్షిప్య' యన్నముక్కను

గీ. అర్హమయ్యెఁ గృతాధ్వరుం డయినయతని
దేహము తిలోత్తమోదితస్నేహమునకు
నర్హముగదా కృతాధ్వరుం డైనయతని
దేహము తిలోత్తమోదితస్నేహమునకు.

అని తెలిఁగించి శ్లిష్టార్థాంతరన్యాసానుప్రాసములతో మిక్కిలి చమత్కరించినాఁడు.

ఇట్లె మూలమున 'అస్తి ప్రశస్తా జనలోచనానా, మానన్దసన్దాయిషు కోసలేషు। అజ్ఞానముత్సారితదానవానాం, రాజ్ఞా మయోధ్యేతిపురీ రఘూణామ్' అనుశ్లోకమునకుఁ జాతుర్వర్ణ్యాదివర్ణనకలిత మగు నొకసీసపద్యమును, విశ్వామిత్ర యాగసందర్భమున 'కరతలగలితపలాశసమిత్కుశాః కుశికసుతాన్తేవాసినః' అనుటకు ౨-వ యాశ్వాసమున (84, 85, 86, 87) నాలుగు పద్యములును, హనుమదాదులప్రాయోపవేశఘట్టమున 'తాస్తాఃకథాఃపరిదేవయన్త' మ్మనుటకు నయిదాఱుపద్యములను రచించి మూలముకంటెఁ దెనుఁగును రసోద్వేలము గావించినాఁడు.

కూర్పు:—ఇందు మూలములో లేనివై కేవలకవికల్పితము లగువానిని వ్రాసెదము

వసంతవర్ణనము

సీ. జిగిలేవపడఁతికిఁ జెంగావిపావడ యువనీపదోచితయావకంబు
మాధవశ్రీకి నిమంత్రసిందూరంబు కలికానికాయతారలకు సంజ
పరభృతవాఙ్మయప్రదశాంభవీరుచి వనికాపురంధ్రి కాననహరిద్ర
వనదేవతచనుంగవకుఁ గుంకుమముడంబు ధారణీరుహశైలగైరికంబు
కామినీకాముకవినోదకలనకొఱకు, సమయవర్ధకి పొదరింటిగమికిఁ గీలు
కొలిపినరుటంపుఁ గెంపుటాతళుకుటోడు,బల్లగుము రెల్లకడనుద్భవిల్లెఁ జిగురు.

మ. మరునమ్ముల్ మఱుసృష్టి మ్రాఁకులయెడం బాలించుటెక్కుల్ హిమో
పరిసంహారముఁ జూచి తత్త్రిపురుషీఖాగాచితం జైత్రుఁ డాం
దరజన్యత్త్వితమోగుణోన్నతులనం దోఁచెం జిగుళ్లుం జిగు
ళ్లరకంబయ్యెఁ ద్రిక్కొవ్విరుల్ విరులవల్లిఁ బ్రాలుభృంగంబులున్.

చ. చనదు వినోదకోప మిఁక సాగవు బింకము లాలకింపుఁ డీ
మనసిజుఁ డానతిచ్చిన క్రమం బిది యంచు విటీవిటాలికిం
బనుప వసంతుఁ డక్షరసమాజము వ్రాసిన కాగితంబులో
యనఁ దనరెన్ సబంభరవనాంతరకాంతల తాంతబృందముల్.

ఇత్యాదులు పెక్కులుగలవు బాలకాండమున దశరథుని యనపత్యతావిచారమును, మిథిలాపురవర్ణనమును విశ్వామిత్రకృతసీతాసౌందర్యవర్ణనమును వివాహవర్ణనమును మూలమందు లేవు అష్టాదశవర్ణనములసందర్భములో నీతని సొంతపద్యములు లేనితావు లేదు

విడుపు:—ఇందు మూలమున నుండియుఁ గవిచే విడిచిపెట్టఁబడినవానిని వ్రాసెదము మూలమున విరాధుఁడు సీతను విడిచి రామలక్ష్మణుల నెత్తికొని పోవుసందర్భమున

'యాతు నః పదవీ సైషా యా తు న శ్చాస్య లక్ష్మణ
యాతుకామం తథైవేదం యాతు కామం సహాన్యతామ్.

'అయి కబలయ మా మమా విముఞ్చే త్యతికరుణం రుదతీ మవేక్ష్య సీతామ్
అర మరచయతా ముభా వసిభ్యాం పిశితభుజం భుజభారహీనమేనమ్

'రక్షోవధః ప్రకృత ఇ త్యయమేవ శంసే
త్సర్గాయ గాయకపదం గమితో విరాధః
నాగాలయాయ వపు రస్య వదే దితీవ
శ్వభ్రే త దక్షిప దిషుప్రహతం స రామః॥' అను శ్లోకములును, శూర్పణఖ రాముని గూర్చి—

'లావణ్యామ్బునిధే రముష్య దయితా మేనా మి వైనం జనం
కస్మా న్మాస్పృజ దస్మదన్వయగురో రుత్పత్తిభూః పద్మభూః
ఆస్తా మేత దరణ్యవాసరసికే హా కష్ట మస్మి న్నిమామ్
కాన్తిం కాననచన్ద్రికాసమదశాం కిం నిర్మమే నిర్మమే.

అన్నశ్లోకమును మఱియు నిట్లె రసవంతము లగుకొన్నిశ్లోకములను విడిచినాఁడు.

మూలమునకు సమానమైన తెనుఁగు

మూ. శ్లో. సంక్రాన్త వర్ణాన్తరగాధిసూనో
స్సంపర్కపుణ్యాదివ రామభద్రః
త్రాత్త్రిక్రమా త్పిప్పలదణ్డయోగ్యః
పలాశదణ్డాద్ధృతపాణి రాసీత్. (బాల)

తె. గీ. కలితవర్ణాంతరుం డైనగాధిసూను
సహచరత నేమొకో నిజపుత్త్రజాతి
కయిన పిప్పలదండ మూనియుఁ బలాశ
దండకరుఁ డయ్యె నెపుడు మార్తాండకులుఁడు. (2 ఆ. 90 ప)

మూ. శ్లో. రేఖారథాబ్జ సరసీరుహశఙ్ఖచిహ్నే
క్షేమంకరే తవకరే జగతాం త్రయాణామ్
కాన్తారకన్దఖననం రచయేతి నూన
మాబద్ధవా న్ప్రతిసరం భగవా న్వసిష్ఠః. (అయోధ్యా)

తె. చ. ధరజలజాదిచిహ్నములు దాపుకొనంగ జగత్త్రయీశివం
కర మగునీకరంబునకుఁ గంకణ మార్తినిదానకాననాం
తరతరుమూలకందఖననం బొనరింపు మటంచుఁ గట్టెనో
గురుఁ డగుశక్తితండ్రి రఘుకుంజర నిన్నుఁ దయాళుఁ డున్నతిన్.

మూ. శ్లో. మహాసమరసూచకః ప్రతిదినం మనోజన్మనో
మయూరగళకాహళీకలకల స్సముజ్జృమ్భతే
పయోదమలినేదినే పరమవిప్రయోగవ్యథాం
నరేషు వనితాసువా దధతి హన్త కేకా ఇతి (కిష్కింధా)

తె. పృథ్వి. చెలంగె నలుదిక్కులన్ శిఖిశిఖావలీకంఠకా
హాళీధ్వని 'వియోగితా మపి నరేషు నారీషువా
జలాకులఘనే దినే సపది యాన్తి కేకా' యితి
చ్ఛలారభటితో మనోజరణవేగసంసూచియై

ఇట 'వియోగితా... ....కేకా' యను దానిని దెలిఁగించిన రసభంగము గాన దాని నట్లె యనుకరించి వ్రాసినాఁడు.

ఇతని కవిత్వమందు దోషములును గొన్ని గలవు. కొన్ని పూర్వాంధ్రకవుల యనుకరణములును గలవు. ఒకొక్కచోటఁ దెనుఁగు మూలమున కంటె నొకటి రెండువన్నెలు తక్కువగా నుండుటయుఁ గలదు. స్థాలీపులాకన్యాయమున నొక్కయుదాహరణము.

మూ. శ్లో. వాచం నిశమ్య భగవా నథ నారదస్య
ప్రాచేతసః ప్రవచసాం ప్రథమః కవీనామ్
మాధ్యందినాయ నియమాయ మహర్షిసేవ్యాం
పుణ్యా మవాప తమసాం తమసాం నిహన్త్రీమ్.

క. అమరమునివల్కు విని సం,భ్రమమున వాల్మీకిసుకవి మాధ్యందినకృ
త్యమొనర్ప నరిగె సురుచిర, తమసారసకుముదవనికిఁ దమసాధునికిన్

ఇట మునిమాధ్యందిననియమమునకుఁ దెనుఁగునందలి నదీవిశేషణములకంటె మూలమందలివి మిక్కిలి యుచితములు కథావిషయమునను నొకానొకచో మూలమునకును దెనుఁగునకు భేదము కనఁబడుచున్నది మూలమునఁ గ్రౌంచమిథునములో నొక్కదానినే బోయ చంపినట్లుండఁగా రెంటిని జంపినట్లు తెనుఁగుననున్నది. కొన్నిలక్షణదోషములును గలవు మొగతా (ఆ 3.71 మగతా యనుట సాధురూపము) ధనువంశము (ధనుర్వంశము) కడానిబెత్తపు (కడానిబెత్తపు) ఇత్యాదులు చూపట్టుచున్నవి 'గండపెండేరముఖపరిష్కార' (3 ఆ 71) యని సమాసగర్భమునఁ దెనుఁగు దుష్టమయ్యెను బూర్వశాసనములందుఁ గండపెండెరము మొదలగు రాజచిహ్నాభిధాయకములు సంస్కృతసమాసములందు ఘటితములై యున్నవి. కూఁతుశబ్దమునకుఁ బ్రథమైకవచనమాత్రనియత మగుకువర్ణకము సమాసమునను బహువచనమునను విభక్త్యంతములను గనుపట్టుచున్నది రెండవయాశ్వాసమున 25-వ పద్యమున 'సూళగేరి' యనుపదము మొదట 'సురలగా' రని దిద్దంబడినను బిదపఁ గర్ణాటనిఘంటు పరిశీలనమున నాగవాసమునకు వాచక మగు 'సూళగెరి' యనుపదముగాఁ దెలిసి దిద్దంబడినది

కవి దాక్షిణాత్యుఁడుగాన నొండు రెండుచోట్ల ద్రావిడకర్ణాటపదములు పడినవి 'చెలంగె నలుదిక్కుల' ననుపృథ్వీవృత్తమునకుఁ గవి తొమ్మిదింట యతిని వేసినాఁడు వసుచరిత్రపీఠికను బ్ర॥ శ్రీ॥ భద్రాద్రిరామశాస్త్రులవారు 13-వ యక్షరమును, శృంగారనైషధవ్యాఖ్యానమున బ్ర॥ వేదము వేంకటరాయశాస్త్రులవారు 14-వ యక్షరమును బృథ్వికి యతిగా వ్రాసిరి పూర్వకవిప్రయోగములందు 12-వ యక్షరము యతిగా నున్నది. కావున దీనినిబట్టి కవి యందుఁ దప్పుపట్టరాదు

ఇక్కడి మూలమున నందందుఁ గలశైలిని బాకమును ననుసరించియే యాయాపట్టులపద్యములను రచించినాఁడు ఇతని కవనమున వ్యర్థపదములును బాదపూరణములును నంతగాఁ గలుగవు స్వతంత్రప్రయోగము చాలవఱకుఁ గలదు రసపోషణము ప్రధానముగా నున్నది కవికి శృంగారరసము మిక్కిలి యభిమతముగా నున్నది. మొత్తమునకు శైలి మధురమై యలంకారబంధురమై యున్నది.

తంజనగరము దేవరాజసుధి,
కట్టి సాంబమూర్తిశాస్త్రి.

గీ. నాంధ్రభాషారచితభారతాదికావ్య, భాగవతముఖ్యవిఖ్యాతబహువిధప్ర
బంధమకరందబృందపుష్పంధయార్య, మతిచతురులు నైనకవిశిఖామణులఁదలఁతు

మ. నిరతంబుం బలుకున్నిటారికి నోకాలిద్దంపుటద్దంబులై
పరమానందకలావిజృంభణపరీపాకైకసాకాంతులై
సరసోదారకథాసుధారసవిలాసక్షీరవారాశులై
చిరకీర్తుల్గనుసత్కవీంద్రుల గుణశ్రీసాంద్రులం గొల్చెదన్. 13

మ. నెల రెన్నాళ్లకు నొంపు రొంపుపడమి ల్కిద్రాదరిద్రాణతా
కలితాంధ్రోక్తులఁ గాస్పెంతిని మదిం గల్వించుదుర్వృత్తిన
త్యలఘుగ్రామ్యధి దృఢాంధ్రసంస్కృతిసమస్యాపద్యసద్యస్సము
జ్జ్వలసందర్భసమర్థసత్కవులు రచ్చన్మెచ్చఁగా వచ్చునే. 14

ఉ. ధారణి గద్యసూక్తిమితిఁ బద్యము హృద్యవాద్యరే
ఖారమణీయమై సమ్మదుగానమురీతి రహించుఁ గాన నా
నారసవత్కవిత్వకలనాచతురాంబుని లిచ్చ మెచ్చఁగా
నారసనంబు చంపురచనంబుఁ దినంబుగఁ జేయఁగావుతన్. 15

— * అవతారిక * —

వ. అని యిష్టదేవతాగురునమస్కారంబును మహాకవిపురస్కారంబును కుకవితిరస్కారంబును సనమస్కారంబుగా నొనర్చి సుధారసమధురదశరథాత్మజకథాసంవిధానబంధురం బగుమహాప్రబంధంబు సందర్భింపం బూని యున్న సమయంబున 16

సీ. సత్యభాషాహరిశ్చంద్రుండు సాహసోన్నతుఁడు శ్రీహరికరుణాకటాక్ష
వీక్షణాలంకారుఁ డిందీవరేక్షణారాజలోచనచకోరచంద్రుఁ డమర
తేజుఁడు సాహిత్యభోజుఁడు దానకర్ణావతారుఁడు మహాహవకిరీటి
యాదిగర్భేశ్వరుం డశ్వరేవంతుండు కటకపురీకుమారకారుఁ డుత్త
గీ. మద్విజాశీర్వచోవర్ధమానసకల, భోగభాగ్యయురారోగ్యయోగశాలి
కసవరాజన్యమూర్ధన్యుఁడసమవైభ,వోజ్జ్వలతమంతుకెక్కఁదానొక్కనాఁడు.

గీ. సరసమై తగునట్టి ప్రసన్నవేంక, టేశ్వరస్వామిపద్యము లిపుడు మాకు
వీనులకు విందు సంధిల వినఁగవలయు, ననినఁ జదివితి నార్యులు హర్షమొంద.

శా. వేర్వేఱన్ శివుఁ డంచు విష్ణు వనుచు న్వేల్పంట కావేరిరా
జోర్వీనాథకుమారుఁ డౌకసవరా జాత్సాహవృత్తిన్ ధరా
గీర్వాణప్రకరంబు లెంచఁగను భక్తి న్నిన్ను ప్రతిష్ఠించెఁగా
కార్వేటీశ ప్రసన్నవేంకటరమాకాంతా మనోవల్లభా ! 19

శా. దుర్వాసఃప్రముఖుల్ మునీశ్వరులు నెంతో భక్తిచే నెమ్మది
న్నిర్వాణప్రదుఁ డైన దేవుఁ డని నిన్నే యెంచి భావింపఁగాఁ
దర్వాత న్మది నన్యదైవతచరిత్రం బెంచ మా కేటికిం
గార్వేటీశ ప్రసన్నవేంకటరమాకాంతా మనోవల్లభా ! 20

శా. చర్వాద్యావహుతు లాదిగాఁ దగనియద్వంబందు ఋగ్యాజుషా
థర్వోద్గాత్రవచోవిలాసమున నీతత్త్వంబు నిత్యంబు సం
తర్వాణుల్ నుతియింతు రల్లదెను శాస్త్రగ్రంథసద్యుక్తులం
గార్వేటీశ ప్రసన్నవేంకటరమాకాంతా మనోవల్లభా ! 21

క. వారిదగంభీరోక్తుల, నీరతిఁ బ్రసన్నవెంకటేశ్వరునుతియున్
గౌరవమునఁ గావించుచు, ఘోరమునసభాంతరంబుఁ బొగడెద మఱియున్ 22

చ. పగడపుఁగంబముల్ గరుడపచ్చలబోదెలు అమ్మికెంపుతా
సాగ సగుచూరుమొగ్గలును వ్రొక్కపునిలువుఁగిప్ప జానివా
జగతియుఁ గ్రొత్తముత్తములజాలకరాశి సరాజిచెలువాల్
జిగిబిగిచెందు వాలు పిలసల్లుసభాభవనాంతరంబునన్. 23

సీ. అలమేలుమంగాంతరంగసారసభృంగ లలతుఁ డై వేంకటాచలవిభుండు
జానకీముఖపూర్ణచంద్రచకోర మై రాణించు రామచంద్రప్రభుండు
రాధాకుచాద్రిధారాధరాకారుఁ డై భాసిల్లు మదనగోపాలశౌరి
శ్రీరంగనాయకాశృంగారకాసారరాజహంస మై సరింగపతియుఁ

గీ. జారుచామీకరాధికృచాకచక్య, ఘూర్ణమానోక్కృధగిధగిస్ఫురణభరణ
భాసురవిచిత్రశుభచిత్రపటము లందు, వెలసి కన్నులపండు గాఁపింప మఱియు. 24

ఉ. అందపునర్తనం బభినయంబును మద్దెలసద్దు గలిగ్గో
విందము వేణునాదనవవీనసుధారసధారి వల్లకీ
బృందరవంబుఁ దాళరుతి పర్మ్యపురాణము సంపుసొంపు ద
గ్వందితకీర్తి యైనకిసనప్పతిజానసభాంతరంబునన్. 25

* ఈ వెంకటేశ్వరాష్టకములోని మిగిలిన యుఁపద్యములును ఓరకలో ముద్రింపఁబడును.

శ్రీరస్తు

చంపూరామాయణము

ప్రథమాశ్వాసము

— * ఇష్టదేవతాప్రార్థనాదికము * — —

శా. శ్రీవత్సాంకము చాయకై నడిమి టారింప న్మనోవారిజా
తాపిఖ్యాతనిశావిటప్రతిభటుం డై హృత్తటిం దోఁచు నా
జీవాప్తుం డనఁ బాల్యకౌస్తుభముచేఁ జెన్నొందు నమ్మాజి మా
కావేరీప్రభునందనుం గవరాట్కంఠీరవుం బ్రోవుతన్. 1

ఉ. గుబ్బలికన్యకోఁచఁ జనుఁగోరయుగంబునకున్ మృగాంకుఁడై
నిబ్బరపుమ్మదం బొసఁగు నెయ్యుఁడు బంగరుగట్టువింటివాఁ
డబ్బురమైన నవ్వునఁ బురాసురులం దెగటార్చువాఁడు సా
గిబ్బపటాణిరావుతుఁడు గావుతఁగుం గృతిచేతఁ గాపురున్. 2

ఉ. నీ వనురాగలీల హవణించుప్రవాళము కేలిపీఠికో
హో! విధ మంచు నెంచు తపసూక్తిచమత్కృతికిన్ దగస్మితం
బావహిలన్ రహించుజవరాలిఁ గూడి పయోజపీఠిఁ గొ
ల్వై వసియించు ధాత కసనావనినేతఁ జిరాయుఁ జేయుతన్. 3

సీ. ప్రభవిల్లుఁబద్మసౌభాగ్య మేవిరిఁబోఁడి యభిముఖస్ఫూర్తిఁ జెన్నొందినపుడ
పొగడొందుఁ గుందవిస్ఫురణ మేజవరాలు చిఱునవ్వు కెమ్మోవిఁ జిలికినపుడ
పాటిల్లు నీలసంపత్తి యేవాల్గంటి క్రేగంటిచే నిరీక్షించినపుడ
పల్లవించు ముకుందభావ మేవగలాఁడి యడుగు మందిరమునం దిడినయపుడ
గీ. యాజగన్మాత మకరాకరాత్మజాత, శంఖనందనకచ్ఛపోజ్జ్వలపదాగ్ర
వరమహాపద్మరాగనూపురరుచుల్ రక్షించఁ గృతినేతఁ గర నర్తించుఁగాత! 4

ఉ. పాణితిమాధురిం దెగడుపల్కులయందము నభ్యసింపఁగాఁ
బోణిమి నేగుదెంచుగతిఁ బొల్పగుచక్కరవింటదంటసా
మ్రాణిపటాణి వాణి ననురక్తిని దాల్చు మొఱుంగుఁబోణి శ
ర్వాణి యొసంగుఁ గాతఁ గసవక్కిలినేత కభీప్సితార్థముల్. 5

చ. నెమిలికి నాఁట దిద్దువగ నెయ్యపుఁజెల్మికి గౌళమాధురిం
దమి యిడునేర్పు నీకు విదితం బగు నింక వరాళిచాలిగా
క్రమమున రహింపఁ జాలుట గదా ! యరు దంచు విరించి మెచ్చ హం
సము నునువాతెఱం జొనుపుశారద ప్రోల్చుఁ గృతీంద్రసూక్తులన్ 6

చ అలఘుతమాగమాంతసముదంచిత మాచిగురాకు విఘ్నమం
డలకులశైలఖండన మొనర్చుబలాసురఘాతిహేతి కం
దలదరవిందకాంతిహరణస్ఫురణాభరణంబు నిచ్చలుం
బలితపుగారుమోముదొరపాదయుగంబు శుభంబు లీవుతన్. 7

ఉ. ఇం బడరంగ సద్గతిసమృద్ధినిదానము ధర్మ మేని ధ
ర్మంబు నెఱుంగఁజేయుమహిమం దగునట్టిది వేద మేని వే
దంబు భరించువారు వసుధాసురు లేని తదీయపాదప
ద్మంబులఁ దక్కనొక్కయెడ మామకమౌళిమదాళి వ్రాలునే. 8

శా. ఆరాధింతు నిరంతరంబు నతులధ్యానప్రసూనంబుచే
ధారావాహికతర్కవాదపటుశబ్దగ్రంథవైజ్ఞానికున్
భారద్వాజసగోత్రు లోకవినుతాపస్తంబసూత్రు న్మహా
ధీరు న్మద్గురు నాగదేవగురునిం దివ్యార్యవర్యాత్మజున్ 9

క శుకభీష్మవిభీషణశౌ,నకశాక్త్యనరాంబరీషనారదుల వసి
ష్ఠ*కయాధుజరుక్మాంగద, బకదాల్భ్యులఁ బుండరీకు వ్యాసుఁ దలంతున్. 10

సీ. కుఠారధార యేఘనునిబాహాదండ మక్షరాక్షసమహావృక్షమునకు
శతకోటి యేమేటిజాగ్రన్నఖాగ్రంబు జంబుమాలిశరీరశైలమునకుఁ
గూటపాకల మేవనాటవీరుబలంబు జృంభమాణనికుంభకుంభిపతికి
నాళీలఫణాధరం బేభవ్యవాలంబు కంపనప్రాణప్రకంపనమున

గీ. కతని శ్రీరామభద్రముద్రాంగుళీయ, దానసంతోషితావనీతనయు ఘనయు
గోష్పదీకృతవారాశి గుణవిభాసి, జవనభస్వంతు హనుమంతు సన్నుతింతు 11

సీ. మహితకర్ణపుటశుక్తిమౌక్తికాకృతిధన్య, యామునద్వీపాబ్జహేమగర్భుఁ
గాళికాముఖవీటికారసజ్ఞరసజ్ఞ నిజముఖాలోకివాణీవదాన్య
మాలతీమాధవమేళనాద్భుతశీలు దశకుమారకథాసుధాసముద్రుఁ
బ్రణుతచంద్రాపీడగుణయథార్థితనాము శిశుపాలవధకృతిశ్రీకళత్రు

---

* హిరణ్యకశిపుభార్య కయాధువు ఆమెకొడుకు ప్రహ్లాదుఁడు

ర్థను దిరువేంగళార్యకవిరాజసమాశ్రయధన్యచిత్తవ
ర్తను దయఁ బిల్వఁబంపి సముదంచితచాతురిఁ బల్కె నీగతిన్. 30

సీ. చక్రవాళాంకప్రశస్తివిస్ఫురణంబు సాళ్వతిమ్మనృపాలుసమ్ముఖమునఁ
గోలఁకులాయపుఁ దేజిబలురౌతనిసకీర్తి వీరవేంకటరాయశౌరిసభను
జంఘాలవాతూలచతురలాంఛనరూఢి వెలుగోటి వేంకటవిభునిచెంతఁ
బాకశాసనచిహ్నభాసురప్రభ చెంతవరదేంద్రునాస్థానవసుధయందు
గీ. మంతు కెక్కంగ నేమతిమంతుఁ డమరు, నతఁడు సామాన్యుఁడే సమస్తావనీమ
నీషిగణనీయమధురవాణీవిలాస, హసితభారవి తిరువేంగళార్యసుకవి. 31

ఉ. అత్తిరువేంగళార్యునియుదారదయాపిలసత్కటాక్షసం
పత్తి నుదీర్ణమైనసుకుమారవచఃప్రతిభావిరూఢి ను
ద్వృత్తరగద్యపద్యచయ మాశుగతి ప్రచయింప నేర్చు నీ
వి త్తఱి మంతు కెక్కితి మహీశుల వెంగట వేంకటాచలా! 32

సీ. సందర్భములు లేవె జనసన్నుతానన్యపదసహిష్ణుతకుఁ జొప్పడవు గాక
కావ్యరీతులు లేవె కమనీయజతివాగ్ధావిశేషస్ఫూర్తి దగవు గాక
యుత్తరోక్తులు లేవె యుచితాదిమప్రౌఢకవిసుప్రయోగముల్ గావు గాక
సౌజన్యములు లేవె సకలార్థనికరోపకారసామర్థ్యంబు గనవు గాక
గీ. సమధికాచారభూసురోత్తములు లేరె, జగతి నీరీతి గౌరీశచరణభజన
ధీరనిష్ఠాగరిష్ఠులు గారు గాక, సకలగుణసాంద్ర వేంకటాచలకవీంద్ర! 33

చ. తరణిసమప్రతాపనిధి దామరయక్కనృపాలుసన్నిధిన్
వరకవిగంధసింధురము వచ్చె నటంచు వచించువానిగ్రా
వ్వగఁ గవిరాజకేసరి యటంచుఁ బఠించితి వాశువైఖరిన్
సరసులు మెచ్చ వాఙ్ముఖవిశంకట వేంకటశైలసత్కవీ! 34

ఉ. అంబుజసంభవోపమ సమగ్రమనీష! నిరస్తదోషమై
యిం బడరంగ నీవు రచియింపఁ దొడంగినభవ్యకావ్యర
త్నంబు మదంకితంబుగ నొనర్పు మనల్పయశోవిభానుభా
వం బిల నాచిశాకరదివాకరతారక మై విరాజిలన్ 35

వ. అని సబహుమానంబుగా నుదారఘనసారతాంబూలజాంబూనదాంబరాభర
ణాదు లొసంగినం గైకొని యత్యంతసంతోషతరంగితాంతరంగుండ నై కృతి
ముఖంబున కలంకారంబుగాఁ గృతిపతివంశావతార బభివర్ణించెద 36

— • కృతిపతివంశవర్ణనము • —

సీ. సౌగంధికవ్యూహసమ్మోహనాస్త్రంబు నాళీకనికరవైతాళికుండు
కృతకేతరాలాపలతికాలవాలంబు కోకవియోగాబ్ధికుంభసూతి
ప్రథమాద్రిపార్వతీపతిజటాజూటంబు గగనరంగముకుందకౌస్తుభంబు
కౌశికాశావధూకాశ్మీరతిలకంబు బ్రహ్మాండమండపరత్నదీప

గీ. మఖిలహరిదంతరూఢగాఢాంధకార, గంధసింధురవర్గనిర్గంధనైక
ధీరకంఠీరవేంద్రంబు తేజరిల్లుఁ, బ్రహ్మతేజస్కరుండగు ప్రభాకరుండు. 37

సీ. నిజతపోనందితాంబుజగర్భుఁ డగుమానవరాజుఁ డిక్ష్వాకునృపతి
శాక్వరాకారవాసవసమారోహత్తశంభులీలుఁడు కకుత్స్థప్రభుండు
సత్యభాషాప్రతిష్ఠాసభాజితగాధిజన్మసంయమి హరిశ్చంద్రవిభుఁడు
గాఢయత్నానీతగంగాతరంగిణీకీర్తిధ్వజుఁడు భగీరథుండు

గీ. విశ్వవిద్యాజి రఘుమేదినీశ్వరుండు, నాదియగురాజు లుదయించి రాదినేంద్రు
సంతతికి భూషణంబులై యంతనందు, శౌరి జనియించె శ్రీరామచంద్రుఁ డనఁగ

సీ. దశరథేశ్వరచిరంతనపుణ్య మెవ్వాని శాంబరీమానుషసంభవంబు
జమదగ్నినందనస్వర్గమార్గనిరోధి తలఁప నెవ్వానికోదండపటిమ
దండకావనతపోధనభాగ్య మెవ్వానిపితృవాక్యపాలనవ్రతచరిత్ర
లంకాపురాంగనాలంకారభరపశ్యతోహరం బెవ్వానిసాహసంబు

గీ. దశముఖావరజాచంద్రతారభూరి, విభవసంధాత యెవ్వానిశుభకటాక్ష
మతఁడు సీతామనోహరుం డనుజసహితుఁ, డమరనుతలీలఁ జిరకాల మవని నేలె

సీ. చూపరియగుమేల్తాపసి కేదేవదేవునిపదరజస్స్థేమ మామ
చిన్నిజాబిలితాల్పుసింగిణీరసదాడి కేస్వామిశుభకరం బిభకరంబు
మున్నీటిపెన్నీటి చెన్నుబన్నమున కేబలశాలిశరకేళి పనటిచూలి
తెలిగంటిఎగతుమన్నెతికంపుటంచగుంపునకు నేవిభుశరాసనము ఘనము

గీ. తాదృశానూనకరుణానిధానమాన, సాభిరాముఁడు భక్తియుక్తాంతరంగ
బుధజనవిలోచనచకోరపూర్ణసోముఁ, డఖిలగుణధాముఁ డగురాముఁ డతిశయిల్లె.

సీ. కొలిచినవారికిఁ గెలనితంగెటిజున్ను నలసినవారికి నిలువనీడ
పేర్కొన్నవారికిఁ జేరటికల్పకశాఖ గనుతించువారికి గాఁడిసురభి
సేవించువారికిఁ జేరువమేరువు భావించువారికిఁ బట్టుఁగొమ్మ
చింతించువారికిఁ జేతిచింతామణి మ్రొక్కినవారికి ముంగిటినిధి

సీ. శబ్దతర్కాదిశాస్త్రప్రసంగములఁ బేరెక్కినవిద్వాంసు లొక్కవంకఁ
ప్రాకృతమాగధప్రముఖభాషలఁ గబ్బ మొనరింపఁ గవిరాజు లొక్కవంక
రామభారతకథాప్రస్తావపటిమఁ జెన్నొందు పౌరాణికు లొక్కవంక
గీత ప్రబంధాతిచాతురీవిస్ఫూర్తిఁ గొ పుమీఱు గాణ లొక్కవంక
గీ. సుచితమతిమంతు లగుమంత్రు లొక్కవంక
మఱియు సామంతబంధుసమాజవంక
యోధదండాధిపతిముఖ్యు లొక్కవంకఁ
బ్రమదమునఁ గొల్వ నిండోలగమున నుండి 26

ఉ. వందిధురీణుల న్మధురవాక్కులఁ గన్గొని వేంకటాచలా
ర్యేందువినిర్మితం బగుసుధీడితమద్బిరుదాంకగద్య మా
నందవదాన్య మిత్తఱి వినంగలె నావుడు వారు నింపుసొం
పొందఁ బఠించి రగ్గలి నమానుషనిస్స్వననిర్భరార్భటిన్. 27

బిరుదుగద్యము.—జయజయారంభజృంభమాణగంభీరభేరీనినాదమేదురామోద కల్హ్వాదశిలితాలయానుసారిభూరిఘటనావలోకనారంచితఖచరపురచకోరలోచనానిచయచారుహాసవిచంద్రచంద్రికానికరముకుళితామందమందాకినీకనకారవిందసందోహాసద్యోవికాసకారణసముద్యోతమానప్రతాపమార్తాండ! ఏవరిగండ! సంభోగభోగసాహస్రమండితకుండలికులాఖండలధరణీమండలభరణపాండిత్యగరిమసాహాయ్యవిధురీణప్రవీణబాహాగ్రజాగ్రత్కృపాణకంఠీరవకుమారలుంఠితాకుంఠపరిపంథివసుంధరారమణగంధశుండాల! గండరబాల! చతుస్సముద్రముద్రితాఖండభూమండలసభాగ్రవిభాసమానవిశంకటవాదపటలశంకుప్రకాండహిండితానూనసానుమాణిక్యరశ్మిసంభారవిజృంభితశాతకుంభకుంభిసీధరస్తంభశిఖరనానట్యమానమానినియకీర్తినర్తకీకరాంబుజాదభ్రభ్రమద్భ్రామ్యమాణధౌతభాజనయుగవిరాజమానరజనికరహారితుంగ! లోభిరాజకుమారవేశ్యాభుజంగ! విలాసవతీవితానవిలోచనచకోరికానికరరాకాసుధాకరశ్రీకరాకారకామనీయకవిశేషనిర్జితనిర్జరసేనాధినాథనవనిధానాధీశనందనపురందరకుమారవిక్రమవసంతకంతుసౌందర్య! దేవబ్రాహ్మణప్రతిష్ఠాపనాచార్య! దుర్వారవేగలీలాపరాభూతజాతమన్యవతురంగరోచమాన దేవమణిరోచమానతత్త్వాద్యశ్వవర్తిక్షేత్రనీయుర్ఘుంపాఘుడార్ఘుళిపిఖురళిభజళిగతిచతురసింధుగాంధారకాంభోజసంభవసమంచిత పంచభద్రప్రముఖసైంధవధురంధరసమారోహణనైపుణసపత్నీకృతన

కులదేవంత! గజపతిసప్తాంగహరణబిరుదభాస్వంత! శచీకాంతదిశాకృశోదరీము
ఖదరీదృశ్యమానకాశ్మీరతిలకాయమానవాసరాధీశతరుణకిరణప్రసారవికస దర
విందమకరందబిందు మధురిమధురీణ నిరవద్యహృద్య గద్యపద్య భాసురమహా
భారతభాగవతరామాయణాదిపుణ్యకథానిరంతరావధారణలగద్భగవదమలగు
ణశ్రేణికాసమంకురనిదానవిశదాష్టమాత్రీకీవిశిష్టకర్ణిశష్కులీయుగళపర్యంతవిశ్రా
న్తవిశాలనయనతామరసమందిరనందదిందిరాచరణలాక్షారసప్రేక్షావహాతరంగి
తాపాంగశోణరేఖామయూఖసంచారిధౌరేయకృపాకటాక్షరక్షితసంస్కృతాం
ధ్రకవిరాయకురుకుకురు కాశకరూశకోసలకళింగబంగాళచోళగౌళమాళవమగధ
మద్రమళయాళదహాళపాండ్యపాంచాలపల్లవనేపాలముఖ్యభూపాలశేఖరాస్థాన
ప్రసిద్ధపాఠకపటలపాఠ్యమానమానితాత్మీయబిరుదావళిప్రహేళికారగడభోగా
వళీదండకశతకతారావళీచతుర్భద్రికోదాహరణచక్రవాళాదిచాటుప్రబంధబంధు
రలతాంతకంతుకసితాంతికవితాశాంతిసౌరభ! కావేరీవల్లభ! యబ్బరాత్య
బ్బరీబాహా! ధరణీవరాహా! పంచఘంటానాదమేదినీమీసరగండ! మో
హనమురారి! సాహిత్యమల్ల! చాణూరమల్ల! చాళుక్యనారాయణాంక!
నిశ్శంకదుర్గాధినాథ! కళ్యాణపురవరాధీశ్వర కటారిసాళ్వ మాకరాజవీరరాఘవ
రాజతనూజతిర్వెంగళనాథరాజకులపాలికాతిలకదేవళాంబాగర్భశుక్తిముక్తాఫల
బొమ్మభూపాల సాధ్వీలలామ రాగమాంబాచిరంతన సుకృతపరిపాక శ్రీస్వరూప
చిన్నకృష్ణాజిమామనోహర! బాసదప్పవరగండాంక భాస్వరవీరానేకపనీకాశ
ప్రచండగండతురీద్వారాంధారాసముద్దండవేదండప్రకాండోపరిసమారోపితబిరుదకే
తనశిఖానిర్ఘాతజీమూతసముదయాదభ్రగర్భనిర్గళదనర్గళవిమలకరికానికాయ
మాయావిలసదాత్మీయవిజయప్రయాణవీక్షణక్షణోత్సుకబుభుక్షుపురచకోరేక్ష
ణాగణవికీర్యమాణరాజరాజదాచారలాజాసంభార! కటకపురిచూరకార! శ్రీ
వేంకటాద్రిపతివందన! కావేరిరాజవరనందన! సల్లలితరసవిరాజగీర్ధన్య! వెల్లం
టికసవరాజమూర్ధన్య! విజయీభవ! దిగ్విజయీభవ! 28

వ. అని యనితరసాధారణానవద్యపదహృద్యనిజబిరుదగద్యపఠనపరిశీలితపారిషద్య
శ్రవణానందు లగువందిజనులకు నభీష్టవస్తువు లొసంగి యుంత. 29

చ. నను హరిణాంకమౌళికరుణాసముపాత్తరసప్రసాదవ
ద్ఘనతరసంస్కృతాంధ్రకవితాధను నాదిమవేదివంశవ

గీ. రాజమాత్రుండె హైమధరాధరాధి, రాజకన్యాంతరంగసారంగవికస
దమలకమలాభిరామనామాక్షరుండు, రామచంద్రుండు త్రైలోక్యరక్షకుండు.

క. శరణాగతులకు నెల్లను, వరదుం డగురామభద్రువంశమునందుం
గరికాళచోళభూపతి, కరుణానిధి సంభవించెఁ గలియుగవేళన్. 42

మ. హరిదశ్వప్రతిమప్రతాపవిమతాహంకారహుంకారి యై
కరికాళక్షితిపాలవంశమున విఖ్యాతప్రభావుండు సిం
గరిరాజేంద్రుఁడు సంభవించె దశదిక్కాంతాధరాభృత్పయో
ధరముక్తామణిహారధోరణిసముద్యత్కీర్తినిస్తంద్రుఁ డై 43

మ. చరణాంభోరుహబంభరాయితరిపుక్ష్మాపాలుఁ డై ధారణీ
శ్వరచూడామణి సింగరిప్రభునకున్ జన్మించె శ్రీరంగరా
జరవిందాస్త్రకుమారసారమణితారాధీశకల్పద్రుఖే
చరకాశాంబుజకామధేనుశిబిరాజద్భ్రాజదానాఢ్యుఁ డై. 44

క. గీరంగనాముఖాబ్జుఁడు, శ్రీరంగనృపాలసుతుఁడు సింగరిరా జా
జీరంగరంగదరినృప, సారంగమృగేంద్రుఁ డనఁగ జగతి న్వెలసెన్. 45

క. సనయులు సింగరిభూభృ, త్తనయులు కావేరిరాజదాసరిరాజుల్
వినయులు పొగడొందిరి భువి, ననయులు సతతంబుఁ దలఁక నడరిరి క్షితిపుల్.

శా. శ్రీవెల్లంటికులాబ్ధికౌస్తుభమణిక్షేమంకరాకారుఁ డౌ
కావేరీంద్రున కుద్భవిల్లిరి సుతుల్ కాత్యాయనీవల్లభ
గ్రీవాక్ష్వేళకళంకపంకహరసత్కీర్తుల్ భుజోదారతే
జోవిస్ఫారులు సింగరీశకసవక్షోణీపతుల్ విశ్రుతుల్. 47

క. ఆలలితయశోవైభవ, శాలులలో నగ్రజుండు చంద్రముఖీపాం
చాలుఁడు సింగరిధరణీ, పాలుఁడు పొగడొందె రిపువిఫాలుం డనఁగన్. 48

శా. ఆరూఢస్మయవారణాధిపతిసప్తాంగాపహారక్రియా
ధీరాగ్రేసరుఁ డైనసింగరిధరిత్రీనేత కుజ్జృంభిత
క్షీరాంభోధికి యామినీకరునిమాడ్కిం గల్గెఁ బుత్త్రుండు కా
వేరిక్ష్మారమణీకళత్రుఁడు జగద్విఖ్యాతచారిత్రుఁ డై. 49

సీ. కలలోన నైన నవ్వుల కైన ననృతంబు వచియింప వెఱచు నెవ్వాని జిహ్వ
యొంతసందడి నైన నిల నన్యకాంతల వీక్షింప నళుకు నెవ్వానిచూపు

శర ణన్న నపరాధశత మరాతికి నైన మన్నించు నేమహామహునిమనసు
కోటి యిచ్చెద నన్నఁ గొండీనిమాట యాకర్ణింప దేధన్యుకర్ణయుగళి

గీ. యతఁడు పొగడొందు నీతిమార్గానుసారి, విబుధభరణాధికారి సేవితమురారి
కటకపురిచూరకారవిఖ్యాతబిరుద, రమ్యగుణహారి కావేరిరాజశౌరి 50

క. అంకెపలివంశజలధిమ్మ, గాంకకళం గోనమాంబ నంబుదపాణిన్
సంకీర్తితవిక్రమగరు, డాంకుఁడు కావేరినృపతి యర్థి వరించెన్. 51

శా. కాకుత్స్థోపమసత్యవాక్యనిధి యాకావేరిరా జంచిత
శ్రీకోనాంబికయందు నందనులఁ గాంచెన్ బాహుశౌర్యప్రథా
పాకారాతికుమారునిం గసవభూపాలాగ్రణిన్ సింగరీ
లాకాంతుం దిరువేంగళేంద్రుఁ బెరుమాళ్రాజన్యమూర్ధన్యునిన్ 52

క. అం దగ్రజుండు కవిబుధ, మందారుఁడు కసవరాజు మంతునకెక్కెం
గందళితామందసితా, బృందహితాలాపమాధురీధుర్యుం డై 53

సీ. చండాభియాతివేదండతండమదంబు ఖండించుమృగరాజు కసవరాజు
కమనీయసౌందర్యగాంభీర్యచాతుర్యకలియుగనలరాజు కసవరాజు
నిఖిలరాజన్యవర్ణితమైన యభిమానగరిమచే రారాజు కసవరాజు
కర్ణాటకవిరాజగణనీయవితరణఖ్యాతిచే శిబిరాజు కసవరాజు

గీ. ధైర్యమున కద్రిరాజు విద్యలకుభోజ,రాజు వెల్లంటికావేరిరాజగర్భ
కలశజలరాశి నుదయించి కందులేని, కళల నింపొందు రేరాజు కసవరాజు 54

ఉ. నీతివనీకుఠారులు వినీతివిదూరులు శాల్మలీక్షమా
జాతనిభు ల్విశాలగుడశైలసమాఖ్యు లజాగళస్తన
ఖ్యాతివహు ల్మహీపహతకాగ్రణు లెందఱు లేరు! తద్గుణ
వ్రాతము లెంతురా! కసవరాజధరాధిపు సమ్ముఖమ్మునన్ 55

ఉ. వైరివిఘాలుఁ డైనకసవక్షితిపాలుఁడు వార్ధిమేఖలా
భారధురంధరత్వమునఁ బ్రౌఢవచోరచన స్సురూపతా
స్ఫారత నెన్న సాటి యగు బంగరుగట్టుకమానుపాదుపా
నాకికిఁ బద్మసంభవునినారికి ఫాలవిలోచనాకికిన్. 56

క. శ్రీమంతుఁడు చరణానత, సామంతుఁడు కసవరాజు సాటి యగుం దే
జోమహిమను భోగంబున, గాములదొరకు న్విమానగాములదొరకున్. 57

క. ఆరాజుకూర్మితమ్ముఁడు, రేరాజు కళావిలాసరేఖం గలిమిన్
రారాజు సింగరేంద్రుఁడు, గీరాజు వచోనిరూఢిఁ గీర్తింపంగన్. 58

ఉ. ఖ్యాతమృగవ్యకౌతుకవిహారుఁడు సింగరిరాజు సంభ్రమా
న్వీతబలోద్ధతి న్వనుల నీలవరాహముల న్వధింపఁగా
భీతమనస్కుఁడై కలిమిబిత్తరినెయ్యుఁ డహా! మహోన్నత
శ్వేతవరాహరూపమును జేకొనియెం గడు నద్భుతంబుగన్ 59

క. ఘనుఁ డాసింగరిభూపతి, కనుజుఁడు తిరువేంగళేంద్రుఁ డసమానయశో
ధనుఁడు ధనంజయసదృశుఁడు, తనరారు నరాతిరాజదర్పాపహుఁడై. 60

మ. సభలన్ వాసవదారకైశికచకాశిన్నూత్నమందారసా
రభసంభారవిజృంభమాణకవితారంభాతిగంభీరతా
విభవప్రౌఢిమ నెంతు రెంతయుఁ గవుల్ వెల్లంటికాపరిభూ
విభుతిర్వేంగళనాథరాజనృపతిన్ విశ్రాణనశ్రీనిధిన్. 61

చ. భటకవిగాయకార్థిజనబాంధవకైరవపర్వశర్వరీ
విటుఁ డనునుల్లసిల్లు తిరువేంగళనాథునిసోదరుండు వేం
కటపెరుమాళ్లరాజు నలకంతువసంతజయంతజిద్విశం
కటతనుకాంతినందితజగజ్జనలోచనుఁడై విరాజిలున్ 62

చ. సురవరదంతిదంతములచొప్పున ధాతముఖంబులుం బలెన్
సరసిరుహాక్షుబాహువులచాడ్పున వార్ధులమాడ్కి లోకపా
లురకరణిన్ రణాంగణవిలూనరిపుల్గనవక్షమాపురం
దరముఖులైన భూవరులు నల్వురు మంతున కెక్కి రెంతయున్. 63

క. ఆనలుగురురాజులలో, భానునిభుఁడు కసవరాజు భాసిలె నెంతే
నానారిపుసేనాతటి, నీనాయకమంథమేదినీధరభుజుఁడై 64

క. ధృతిఁ గసవశౌరి విభవో, న్నతసాళువబొమ్మరాజనందినిఁ గమలా
సతి కైన యనఁదగుసద్గుణ, వతిఁ జనకృష్ణాజిమ న్వివాహం బయ్యెన్. 65

సీ. తనదుపుట్టినయిల్లు తగఁ బాలువాఁగినచందాన వెలయించునిందువదన
తనదుమెట్టినయిల్లు తామరతంపయై పొగడొందఁ జేయునంభోజపాణి
మహనీయతరసర్వమంగళాభిఖ్యయై ధాత్రి సొం పెసఁగుసద్గోత్రజాత
సంగీతసాహిత్యసకలవిద్యాప్రౌఢిమహిమంబు దెలిసినమంజువాణి

గీ. కరము రాణించు సౌజన్యగరిమధన్య, పరమకల్యాణి కసవభూపాలురాణి
ఆశ్రితత్రాణవిలసత్కృపావలంబ, సద్గుణకదంబ చిన్నకృష్ణాజిమాంబ 66

క. ఆచినకృష్ణాజిమ ల, శ్రీచంద్రాననవిధాన సేవింపఁ గృపా
రోచిష్ణుఁడు కసవప్రభుఁ, డాచక్రాయుధుని కరణి నమరున్ ధరణిన్ 67

— * షష్ఠ్యంతములు * —

క. ఈదృక్కల్యాణగుణా, మోదితలోకునకు భువనమోహనకుశల
స్వాదూక్తివిపాకునకు మ, హీదేవాగ్రాంతిభజన హేవాకునకున్. 68

క. గండరబోలాంకునకు, ద్దండభుజాబలనవీనతాలాంకునకున్
ఖండితరిపుజాలునకుం, బండితకవిరాజరాజిపరిపాలునకున్. 69

క. రాజగ్రామణికిం బద, రాజీవప్రణతః ముఖరాజన్యగజో
ద్వేజనపృణికిం గోనాం, బోజరః వీనశుక్తిమౌక్తికమణికిన్ 70

క. ఆరామసత్రసౌరా, గారసరఃప్రముఖధర్మకర్మవిసర్గా
గారూఢకీర్తినిధికిన్, ధీరస్తుతిమధురసాహితీసేవధికిన్. 71

క. శ్రీలప్రాభవనిధికిం, దోళప్పాచార్యచరణతోయజసేవా
శీలప్రాదుర్భూతవి, శాలప్రారంభధైర్యసారాంబుధికిన్ 72

క. కాశ్యపగోత్రోద్భవునక, వశ్యాయమయూఖలేఖవసుధాజసుధా
పశ్యాళికమాళిధునీ, దేశ్యయశోహారవైశదీవిభవునకున్ 73

క. మంథానాచలధృతికిన్, సంధాభృగుపతికి శౌరిచరణాంబుజపు
ష్పంధయశుభచిత్తునకున్, బాంధవరక్షామిళితకృపాయత్తునకున్. 74

క. ఆకాశీతలసేతు, ప్రాకటశరణాగతాభిరక్షణబిరుద
శ్రీకానేరిన్నృపాంబుధి, రాకాచంద్రునకుఁ గసవరాజేంద్రునకున్. 75

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన చంపూరామాయణం బను
మహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టి దనిన. 76

— * కథాప్రారంభము * —

క. అమరమునిపల్కు విని సం, భ్రమమున వాల్మీకిసుకవి మాధ్యందినకృ
త్య మొనర్ప నరిగె సురుచిర, తమసారసకుముదవనికిఁ దమసాధునికిన్ 77

చ. అరిగి తదీయపావనతటావని నొక్కెడఁ దుంటవింటబల్
దొరవిరితూపువాఁడిమికిఁ దోఁసు కిరాతశరాహతివ్యథం
బొరలి తపించుక్రౌంచయుగముం గని లోఁ గృపపూని మానిశే
ఖరునిముఖాంబుజంబున నొకానొకభారతి దోఁచె నీగతిన్. 78

శ్లో. మా నిషాద ప్రతిష్ఠాం త్వ మగమ శ్శాశ్వతీ స్సమాః
యత్క్రౌంచమిధునా దేక మవధీః కామమోహితం 79

చ. అని శపియించి మౌనివిభుఁ డక్కట! యొకఁడుఁ బోక తీర్థసే
వన కిపు డేటికి న్నదికి వచ్చితి వచ్చిన నేమి క్రౌంచల
న్వనచరుఁ డేయ నేమిటికి వాఁ డిటు లేసిన నేయుఁగాక నేఁ
గన లెదఁ బూని వానిఁ గొఱగానిగతిం బడఁదిట్టనేఁటికిన్. 80

మ. అని చింతించుచు వామలూరుతనయుం డాస్వీయపుణ్యాశ్రమం
బునకుం న్వచ్చినయంతలోనఁ బలుకుంబూఁబోఁడి వేడ్కం గ్రొ ది
క్కున్నఁ జెక్కు ల్పచరించువైఖరులు గిన్గో లేచిచందంబునం
జనుదెంచెం జతురాస్యుఁ డంచతేజికున్మాన్యప్రమాణిదూఁకించుచున్ 81

క. చనుదెంచి విరించి తపో, ధనువలనిసపర్యఁ గాంచి త్రైలోక్యవా
జనిజేంద్రజాలభుజగా, ది బర్హిభూతికృతి యాతం డిట్లనియెన్ 82

మ. సుతపుంజల్కలకొలిచి సత్యజగతి న్నాలోన్నచందంబునం
బుడమి న్నల్గడ నాత్మవృత్తగతులన్ భూషింప నూహించి ని
ల్కడగావించె భవద్రసజ్ఞపయి నింకం దీనిచేఁ బ్రాగ్భవం
గడపున్నాదొరవేలుపున్నడవడిం గబ్బంబు గావింపుమా. 83

చ. అని యవనిశ్రవోభవుని కానతియిచ్చి యలంఘ్యవర్ణతే
జనకరుఁ డేగునంతఁ జెలికత్తియ లై రఘురామకీర్తివ
ర్తన లనవద్యపద్యతనుధారిణిఁ దన్మృదుశయ్య నొయ్యనొ
య్యనఁ గదియించినం బలుకుటంగన ముంగల నై చెలంగఁగన్ 84

సీ. అలరుఁబొట్లము విచ్చినట్లు కస్తురివీణె గోసినరీతిఁ గుంకుమము రాశి
బోసినరేవఁ గప్పురము సిరంబు గుప్పినలీల మేళవించినవిపంచిఁ
బలికించిన తెఱంగున లతాంగిబిగిచన్నవఁ గవుంగిలించినపగిదిఁ జంద
నాచలగంధవాహం బెదుర్కొన్నచందంబున నమృతపానంబుమాడ్కి
గీ. బుధకవుల కింపు జనియింప మధురమోక్తి, రత్నఖనిదర్శి బ్రహ్మర్షి రచనసలిపె
శ్రవణలేఖనపరనకృజ్జఘునాఘు, హరణపారాయణంబు రామాయణంబు. 85

క. భవ్యపదశ్రావ్యముఁ దత్కావ్యముఁ గుశలవుల కతఁడు గఱపిన భువన
స్తవ్యులు వా రవి వనవా, స్తవ్యులకడఁ బాడి మెచ్చు సలిపిరి మదికిన్. 86

చ. మునివటువేషధారు లతిమోహనశీలురు వా రయోధ్యకుం
జని యొకనాఁడు నాగరకసన్నిధి రామచరిత్ర మింపుసొం
పున నెనయించుగానలఁ దముం గనుఁగొని గొలువుండి పిల్వఁ బం
పిన రఘువీరుఁ జేర వినిపింపఁ దొడంగిరి గీతిఁ దత్కృతిన్. 87

సీ. మాటలజవరాలిమగనికి నామభేదంబు లేకటకంబుధరణీసురులు
బలుజాళువాకట్టువిలుకానికిఁ బటాంతరంబు లేనగరంబురాజమణులు
నిధు లింటనుంచుమన్నీనికి నపరావతారంబు లేపేటియూరుజనులు
హాలముఖాత్తశ్రీల హర్మ్యాగ్రజునకుఁ బర్యాయంబు లేపురియంఘ్రిభవులు
గీ. వెలయు నది సారవాజగంధిలసమీర, వికసితారామవాటికావిహరమాణ
కీరకలకంఠకలకలోద్గీతబిరుద, రతివధూజాని సాకేతరాజధాని. 88

ఉ. ఆపుర మేలు మానవకులార్ణవపూర్ణశశాంకుఁ డుగ్రబా
ణాపహృతాశరోత్కరగళాంతరలోహితజాలతైలసం
దీపితదోఃప్రతాపమయదీపశిఖాపతితాఖిలశత్రుగో
త్రాపతిజాతకైతవపతంగుఁడు పఙ్క్తిశతాంగుఁ డున్నతిన్. 89

సీ. తనశౌర్యశిఖి కుల్కి వినువీథి కెగఁబ్రాఁకుభానునంద పతంగతానుభూతి
తనసైన్యధాటిచే వనులకేఁగువిరోధిసతులపల్కులయంద శౌకరీతి
తన కేలుబడి నైనధరలో నిరవుకొన్న వారలాయువునంద వర్షభూమ
తనరాజధానిలోఁ దనగుభూమినిలింపవరులయంద నవార్తవైభవంబు
గీ. తనధృతిఁ జలించుకులధరాధరములంద, గైరికభరంబు తనసోయగంబుఁ జూచు
మదవతులయంద కంటకాభ్యుదయ మొదవ, ధారణి నిరీతిగా నేలె దశరథుండు.

శా. సప్తద్వీపయుతావనిన్ బహుసమాసాహస్ర మిట్లేలియున్
సప్తల్ పౌత్రులు పుత్రులుం గలుగుపుణ్యం బేమియున్ లేమిఁ దాఁ
బ్రాప్తస్వాంతదురంతచింతఁ బరితాపం బొందువాఁ డొక్కనాఁ
డాప్తామాత్యులతోడ మంతనమునం దాభూవరుం డిట్లనున్. 91

సీ. కలిమితొయ్యలి మెలంగనిమురారియురంబు చిన్నివెన్నెల లేనిశివునిశిరము
కలకంఠనికరంబు నెలకొని లేమావి యంచలపదుపు డాయనికొలంకు
పారిజాతము వసింపనినిలింపవనంబు వినుమిన్న గానుపింపనిదినంబు
ప్రామిన్కుఁదెగ భజింపని విప్రునెమ్మోము తళుకుముత్తియము వత్తిలనిశుక్తి

గీ. సంతతిలేని దవ్వగుజనుండు సరియుగాన, నెంతధనమున్నఁ గులకాంత లెంద ఱున్నఁ
గాంతి పచరింప నోఁచరుగా మదీయ, సదన మనపత్య మగుట నో సచివులార.

మ. భవనాలంకరణంబు సంస్కృతిసుధాపాథోనిధానక్షపా
ధవబింబోదయ మాశయాంచితచింతాభారఘోరాంధకా
రవిభాతాగమనంబు ప్రాక్తనజనిప్రాప్తైకపుణ్యాతిరే
కవిపాకంబు తనూభవుండె కద లోకశ్రేణి కూహింపఁగన్ 93

చ. అలికము రావిరేక మృదులాంఘ్రులగజ్జెలుఁ గంధరంబునం
దలిపులిగోరు సందెజిగి తాయెతు వీనులచిన్నిమద్దికా
యలు నిసువాలుఁగన్గొనలయాజనరేఖలు ముద్దుగుల్క మం
గలఁ జరియించు బాలకునిఁ గన్గొనుభాగ్యము లెన్నఁ డబ్బునో! 94

గీ. కనకమయకింకిణులు లోకింత గల్లురనఁగ, దాదికరపల్లవము లూఁగి తప్పటడుగు
లల్లనల్లన మణిమందిరాంగణంబు, లం దిడుకుమారు నెపుడొకో కన్వెందు నేయు

చ. అనిమిషలోకనాయకుని కైనఁ జరాచరసృష్టికర్తకై
నను భువనత్రయాభరణనైపుణిఁ గోసినమేటికైన నె
త్తిని బెనువాఁడికన్ను గలదేవునకైనను శక్యమానె నం
దనుఁ డనుకల్మి నెంతటిధనంబులు గల్గియు సంతరింపఁగన్ 95

సీ. చిన్నిచెన్నుదుటిపైఁ జిందులుద్రొక్కు నీలములైనయలకజాలములతోడ
ననిమిత్తహసితమోహనచంద్రచంద్రికల్ నిగిడించుముద్దునెమ్మొగముతోడ
నక్షరోచ్చారణం బవ్యక్తమై యుండఁ బలుకండ మొలికెపసులుకుతోడఁ
గుందనంపుమెఱుంగుటందెమ్రోఁత చెలఁగు బుడిబుడిమురిపంపునడుపుతోడఁ

గీ. దనదుమ్రోలమెలంగెడుతనయునెత్తుకొని తొడలమీఁద నిడుకొని కురులుదువ్వ
శిరసు మూర్కొనుసుకృతి చేసినతపంబు సలుపలేనైతినేమొ ధీసచివులార!

గీ. అనుచు ననపత్యతాదురత్యయనిదాఘ, తాపమునఁ గుందుచెనదుడెందమ్ము నెమ్మి
కఠినవాంభోదగర్జయో యనఁగఁ జెవుల, పండువొనరించుగంభీరఫణితి మీఱ.

సీ. నదినీటిలో విభాండకుతేజ మాని జింకమిటారి గన్న శేఖరితశృంగుఁ
డున్నచో వర్షింప నుర్వీధరాళిచే వరము గైకొన్నపావనచరిత్రుఁ
డిగురాకుఁబోఁడుల నేనుఁగుఁదలతొమ్ము మునులంచు నెంచినముగ్ధహృదయుఁ
డంగవగ్రహనిగ్రహం బోలిగా శాంతయనుకాంతఁ బెండ్లియాడినఘనుండు

గీ. ఋషియొకఁడొనర్చుపుత్రకామేష్టివలన, నందనులు నీకుఁ గలుగనున్నారటంచు
ము న్నలసనత్కుమారుచేవిన్నకథను, మంత్రుఁడెఱిఁగింప ముదమందిమహిపుఁడంత.

వ. శాంతాకుటుంబియుం దనకు సంబంధియు నగునంబుజోదరపాదాంభోజరోలం
బాంతరంగు ఋష్యశృంగు రావించి యవ్విరించి చంచదాగమప్రపంచపార
గుం డుపద్రష్టగా వసిష్ఠవామదేవాధిష్ఠితం బగువాజిమేధంబు సరయూధుని
రోధంబున నిర్నిరోధంబుగా నిర్వర్తించి పుత్రీయయగు నిష్టిక్రియ కుపక్రమించు
తఱి నశేషభువనశోషణప్రవీణరావణప్రతాపరేఖానిదాఘవారణంబున కాది
కారణంబును నభంగశార్ఙ్గచక్రచాపాభిరామంబును నకూపారవరకుమారికాచి
రవిహారలీలాలలామంబును నఖిలతాపసవ్రాతచేతశ్శాతకోపరివికీర్యమాణనిరవధి
కృపారసజలౌఘంబును నసుకృష్ణమేఘంబు నూతనాతసీగుచ్ఛసచ్ఛాయ నిజ
తనుఃప్రభాపూరంబునఁ గలశపారావారంబు నభినవకువలయాకారంబు గా
వించు తావునకుం బోవ నూహించి మణివిపంచిపాణి వాణి వదనంబునం(1)
బాసఁగుసరసునిం బురస్కరించుకొని నడచి యొండొరులం గడచి ముందఱ.

శా. నారీనూతనపంచబాణ! కవితానైపుణ్యపారీణ! కా
వేరీస్తావరగర్వసింధురమణావిఖ్యాతరాకానిశా
తారాకాంత! దిగంతవైరిముఖపద్మస్తోమహేమంత! చిం
తారత్నప్రతిమానదానగరిమత్రాతాఖిలార్థివ్రజా! 101

క. భారతభాగవతకథా, నారాయణదేవదివ్యనామశ్రవణా
నారతసుకృతైకపరి, ష్కారద్భ్రాజిష్ణుకర్ణ! కలియుగకర్ణా! 102

స్రగ్విణి. వీరచూడామణీ! విశ్రుతౌజోవృతా, శౌరణీ! భూరిభోగామరగ్రామణీ!
సూరవంశాగ్రణీ! సుస్థిరోదారదో, స్సారసామీరణీ! శబ్దవిద్యాఫణీ! 103

గద్యము ఇది శ్రీమదుమామహేశ్వరవరప్రసాదసమాసాదిత సరసకవితావిలాస
వాసిష్ఠవంశకీర్తిప్రతిష్ఠాసంపాదక ఋగ్వేదికవితిర్వేంగళార్యకలశరత్నాకరసుధా
కర జగద్విఖ్యాతకవిరాజకంఠీరవబిరుదాంక వేంకటాచలపతిప్రణీతం బైనచం
పూరామాయణం బనుమహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము

---

(1) వేణి పదాంకంబునం-మాతృక.

శ్రీరస్తు

చంపూరామాయణము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీజనకధీర బొమ్మ, తౌర్జనపతిగర్భశుక్తిమౌక్తిక చినకృ
ష్ఠాజిమదేవీమానస, రాజీవమరాళ! కనకరాజన్యపాలా! 1

మ. అమరు ల్గాంచి రవేలకేళి జలమత్తస్త్రీసమాలింగన
ప్రమదాపాది పయోవినోది ఘనగర్జానీతవేలావన
ద్రుమయూరీనటనావలోకపరయాదోరాజదారేక్షణ
భ్రమకృద్వల్గనమీనధోరణి సుధాపాథోనిధిగ్రామణిన్. 2

సీ. పాథోదసమితికిఁ బానీయశాలిక ఫణిరాజశాయికిఁ బడుకటిల్లు
మనుముద్దరాలికి మగఱాలమొలనూలు కలవానిచెలికాని కలఁడోట
మింటికాపరులకు మృష్టాన్నసత్రంబు సకలదివ్యవదాన్యజన్మభూమి
మఘవగజాంతసంపద కాదికారణం బఖిలాచలేశున కనుఁగుటల్లుఁ

గీ. డార్యతోఁబుట్టుగట్టురాయలపతత్ర, యుగళికిఁ దనుత్ర మెవ్వఁ డయ్యుదధిఁగాంచి
నీలవర్ణుండు నిద్దుర మేలుకాంచి, యున్నవేళ విచారించి యుత్సహించి. 3

మ కలశాబ్ధిం దెలిదీవి నైందవశిలాగారంబులో ముత్యపుం
దళుకుందిన్నియమీఁదఁ గల్పసుమనస్తల్పోపరిం జిల్వరా
యలమై సిద్ధపుగద్దెపీఁటపయి నధ్యాసీనుఁ డై యెట్టిజీ
రుల కన్నేవల నబ్జపత్రముల బారుల్ దీర్చు భద్రాకృతిన్. 4

సీ. రోహణాచలశృంగమోహనాకృతిఁ జొకాటం బగుమణికిరీటంబువానిఁ
దొగలకు నెత్తమ్మితెగలకు దాంపత్య మాయితం బిమకన్నురోయివాని
మొసలిపోగులనిగ్గుటొసపరిసాముకూటము లైనచెక్కుటద్దములవానిఁ
గలుములొయ్యారియయ్యెలపచ్చగోలుసుతీ రగునురస్స్థలివైజయంతివాని

గీ. నంబుదతటిన్నిభశుభాంబరంబువానిఁ, గమలజాండంబునకు నాల్గుకాళ్లమడి
పంబినభుజావిజృంభణంబైనవాని, హరిఁ గని నుతించి రిట్లని యమరు లపుడు

— • దేవతలు విష్ణుని స్తుతించుట. • —

కవిరాజవిరాజితము. జయ మదవారణభేదనివారణసంభ్రమకారణ చక్రధరా!
జయ ఖగచారణగీత! మహారణసాహసధారణబాహుభరా!
జయ భవతారణ! గంధసమీరణసాదివిదారణ దివ్యశరా!
జయ రవికైరణశక్త్యవధీరణ సత్త్వరచారణ కాంతిఝురా!

లయగ్రాహి.

శ్రీకర విభాకరసుధాకరవిలోకన స్వలోకవతినాకనదనీకసుతలోక
శ్లోకవిభవాకర నృపాకలనచాకనదశోకసుమకోకనదభాకలవిలోకా!
ఆకమలినీకమనమాకుముదినీకమిత్రమేకుశలమాకలయథాకితవివేకా
పాకరిపుతోకసఖమాకురవిపాకముఖకేకిశిఖికాకలితమాకుటలటీకా! 7

ఫాలభుజఖేలన కరాళశిఖిలాలన విలోలనరపాలక విఫాలకరవాల
వ్యాళముఖకేళిసఖకేళివహశూలి పరిపాలితమమీలలిత బాలిజభజావే
హాలహలనీలగళఫాలతలలోలదతివేలశిఖికీలతతిఖేలదరిఖేలా
కీలితవిభీలవారిధీలుఠదళీలకుజపాలయజపాలయజనాలయ కృపాళూ. 8

చ అనిమిషవృత్తి నంబునిధి నాశరశైత్రతఁ దెచ్చినట్టి ప్రా
మినుకులు నల్వకిచ్చుటకు మెచ్చిరిగా యతిలోకవర్తనం
డని జను లెల్ల నిన్ను, జనకార్జిత మైనసువర్ణసంపదల్
తనయులఁ జేరు టేమి యరుదా! మురదానవభేదకోవిదా! 9

చ. కలిమిపడంతిగుబ్బకవగబ్బితనంబు భుజాంతరంబునన్
జలనిధిమేఖలారమణిచన్నవగట్టితినంబు మూఁపున
న్నెలకొనియుండుమోపరివి నీ వగుటన్ భవదీయకేవలా
చలవమానక్రియాచణత సన్నుతిసేయఁగనేటి కచ్యుతా! 10

మ మకరాంకార్ణవమగ్నభావకలనం బాటిల్లుకంపంబు కం
టకలీలాకబళీకృతం బయినమేనం బూనుభూదేవిఁ బా
యక శృంగారము దాల్చినట్టి భవదీయ స్తబ్ధరోమాకృతి
ప్రకటాకారము ప్రోచు మమ్ము నవినారంభప్రియం భావుకా! 11

చ. కులిశధరాదినిర్జరులకున్ వసపోసిహిరణ్యదైత్యు పం
పులు రసదాడి గాంచుఫలము లిప్డదళింప నయున్స్ఫురన్నఖా

వళి మెఱయించుచు న్వడలవా బలుగంబమునందు నంటిపం
డాలుచుట కుక్కుగో ళ్లనుజనోక్తి నిజంబుగ దంభ కేసరీ. 12

ఉ. దానవనాథచంద్రుఁడు పదత్రయమాత్రపయోధిమేఖలా
దానజలంబు నీకరముఁ జార్చియుఁ దార్పకమున్న పద్మజాం
డానఘబాహ్యవారి చరణాగ్రనఖాహతి జాతి పాతి యే
త్తై నెగడంగఁ జిత్రకృతి నాకృతిఁ బెంచి తలీకవామనా! 13

మ. దనుజాధీశ్వరుఁ బట్టి కట్టినభవత్త్రైవిక్రమాకార మొ
క్కనదిం గాంచుట యింత నాఁగ రిపురక్తవ్రాతసంజాతపం
చనదాకల్పక మైనతావకభృగుస్వామీభవద్రూప మొ
క్కనికి న్నన్నుతిసేయ శక్యమె జగత్కల్యాణసంధాయకా! 14

గీ. మనుకులీనత రామనామమున మదన, జన్మహిమ దుష్టనరపాలశిక్షణమున
భావిచతురవతారవై భవము దెలుపు, పరశుధారేయపాణికి శరణు నీకు 15

మ భృతశుద్ధాంతభుజాంతరాయ నిజనాభీపల్వలాంభోరుహా
దితలోకత్రయకారణాయ బలిదైతేయప్రతాపాతపా
వృతివర్షాగమవాసరాయ నలినశ్రీజైత్రనేత్రాయ ధ
న్యతమస్వాంతసరోజసీదినకృతే నారాయణా యోన్నమః. 16

క. అనుబుధనుతి సుఖతత్త్రుతి, యును సుప్తయు నఖరయుక్తయుఁ బదోజ్జ్వలయున్
జనపాపహారిణియు నై, తనయవతారములగతి ముదం బొదవింపన్. 17

మ. వనజాక్షుం డనియె న్నిజస్తవనరావంబుల్ దిశావాటిఁ బ
ర్వ నతు ల్పెక్కు లొనర్చి లేచి యెదుటన్ వర్తిల్లుగీర్వాణులన్
నునుఁగెందమ్ముల కన్నదమ్ము లగుకన్నుందోయిచాయల్ పయిం
దనుకం జూచి తదీయమానసము లానందంబు నందించుచున్. 18

మ. హరికి న్నేమమె భద్రమే శిఖికిఁ గళ్యాణంబె మార్తాండికిం?
బరిణామంబె పలాశికిం గుశలమే పాథోనిధిస్వామికిన్?
హరిణారోహ కనామయంబె సుఖమే యక్షావళీనేత కా
మరభూమీధరధన్వికిం బ్రమదమే మాంగళ్యమే? ధాతకున్? 19

మ. చెలువంబే వినువీటనీటరులకున్ జేజేలకున్ లెస్సయే
దళితాఖిలపుభావరీచరచమూదంభంబె దంభోళికా

---

* ఈపై స్తుతిపద్యములలోఁ గొన్నియర్థసందేహములున్నవి మాతృకలోనున్నట్లే ముద్రించితిమి

శల మహోధిక దేవతాగురుమనీషాశీలితోపాయర
క్షులచే నయ్యమరావతీపురికి యోగక్షేమ మాశ్చర్యమే ! 20

ఉ. నా విని దేవ నిన్ను మది నమ్మినవారలకు న్విపద్గతుల్
రావు గదయ్య! నీవిజయలాంఛన మోర్వఁగలేని దుష్టస
త్త్వావలి కింతె కాక యటు లయ్యె వినం దగుఁ బిన్నవిన్నపం
బోవనజాక్ష! మామనవి యొక్కటి యున్నది చిత్తగింపుమా 21

చ. బలువిడి నాలకింపు బుధపాళికలంక దలంక వార్ధిలోఁ
గల దొకలంక లంక యనఁగా నొకదానవరాజధాని యు
జ్జ్వలతరమందిరప్రకరసంఘటితాంబుజరాగరత్నకం
దళరుచి ఘు న్వెలుంగు దినదర్శితదీపదశన్ భజింపఁగన్ 22

ఉ. సానువసన్మణీగణలసన్నగరీలిక సాలధూర్వహాం
బానగరీవతంసము దశాననుఁ డేలు దిశాధినాయకా
నూనయశోనిశాధిపతనుగ్రసనాగ్రహసైంహికేయజ
హ్వానటనప్రదర్శనచణాయతబాహులతాకృపాణుఁ డై. 23

మ. భువికి న్మింటికి మంట వుట్టెడుతపంబు ల్వేఁడు గావించి వే
ల్పువజీరు ల్పడయంగఁ జాలనివరంబు ల్పెక్కు లిక్కంజసం
భవుచేఁ గాంచి నిజాజ్ఞలోన మెలఁగ న్సమ్ము న్నియోగించి యీ
భువనక్రోడములోన దండుగయు జంపుం జెల్ల వర్తిల్లెడున్. 24

సీ. చేరఁబోయిన నేమినేరమో యనుచు నందనవనీస్థలి దాఁకి తలఁపరాదు
కావలిబుసుత లెక్కడఁ జూతురో యని * (సురలగోరును) దేతి చూడరాదు
మనసైన నొకపారి తనుఁదానె బయకాని మునిఁ బిల్చి పాడించుకొనఁగరాదు
సరి దిక్పతులయిండ్ల కరుగు వేళల నైన నిక్కుపీనులజక్కి నెక్కరాదు

గీ. పగలు రేలును శాల స్వర్భటు లొనర్చు, దుడుకుచే వేల్పుమన్నీనికొడుకుఁగుఱ్ఱ
కక్కటక్కట! పూనశక్యంబె వజ్రధరున కిటువంటియంబేదవొరలనంబు. 25

చ. మెఱుఁగుఁగడానిదద్దడపుమెట్టుపయిన్ దశకంధరుండు కొం
దఱు చిగురాకుఁబోఁడు లిరుదాపుల రా నడ దూలియాడు న
త్తఱిఁ జలిమాన్పుపాటిజిగిఁ దాల్చి యినుం డపరాధశంకచేఁ
జాఱుముఁదనంబుఁ జూపవెఱచుం గరచుంబితదిఙ్ముఖాబ్జుఁ డై. 26

* సూరిగరికి - మాతృక.

మ. జలకంబంటికి రావణుండు మృగయాశ్రాంతిం బ్రవేశించుచోఁ
జలువం జోలి తదంతరస్ఫటికపాంచాలీకరోద్యన్నిజో
పలకుంభీకృతనీలశీతలజలప్రాచుర్యుఁ డై వేల్పురా
యలకున్ లేనితదీయవింశతినిరీక్షానుగ్రహం బందెనున్. 27

లయగ్రాహి.

నందనములోని హరిచందనముఖద్రుమములం దశముఖుండు నిజమందిరవనీవా
టిం దిరముకొల్పఁ జెలులం దగిలి యున్నసురసుందరులు కంజడిసెకం దొడరుజాళ్వ
బిందియలవారిలహరిం దడుపఁ దోఁచునసటం దనరుపాదు లనఁగం దగినయావే
ల్పుందరులరాలు విరులం దొరఁగనీనిగతులం దిరుగుగంధవహబృందము ముకుందా!

సీ. అజసమాఖ్యకు మేఁక యలవడ్డకై వడి నాహితుండికు నరేంద్రాఖ్య వీఁక
వావి లింద్రాణినా వర్తిల్లుహావణిక నసుర పుణ్యజనాహ్వయంబుదారి
మద్ది కింద్రద్రునామము చెల్లువడువునఁ గవిసంజ్ఞ జలపక్షిగనినజాడ
గుడనగప్రథ తాలిగుట్ట చెందినయోజ స్వర్ణారిని గళాదుఁ డన్నమాడ్కి
గీ. హుతవహాభిఖ్య రూఢి యన్మతి ఘటింప, గార్హపత్యాది యగుపావకత్రయంబు
వంటలక్కతనంబె రావణునియింట, జరిపెను ఘనాఘనఘనాభ జలజనాభ! 29

సీ. కడహజారంబుచావడి కెదుర్కొను వజ్రకై దండ గొని వచ్చుగరిమ మెల్ల
నొసువుజవ్వనిపోఁకముడి కాసపడుపెద్దసరిగద్దె నుండుపెద్దఱిక మెల్ల
సనకాదులకు లేనిచనవుతోఁ జెలిదీవిదొరచెంగట మెలంగుమురిపె మెల్లఁ
దళుకుగిబ్బపటాణిబలురౌతుకనుసన్న మణిపీఠి నుండుసన్మాన మెల్ల
గీ. బోనిడి విపంచి గొని కాళిమానదండి, కచ్చరలవెంటఁ దిరుగఁ బాలైతి నని వి
చారపడు నౌర! నర్తనాగారకృతవి,హారదశకంఠవశవృత్తి నారదుండు. 30

క. కమలావల్లభ! విను మ, య్యమరారిం గినుకఁ జెనకునతనికి మఘవ
ప్రముఖులలోఁ వే తొలఁకుడీ, జముఁ డొక్కఁడు దక్క వెఱచు శరణం బొసఁగన్

శా. వాగ్దేవీపతిచే నరేతరజనావధ్యత్వముం గన్న యా
ప్రాగ్దేవాగ్రణి మెట్టతామరకు నారణ్యద్విపంబుం బలెన్
దిగ్దంతావళదంతకుంతపటలోదీర్ణవ్రణాంకావళీ
ప్రాగ్ధారంధరుఁ డై జగత్త్రయికి నిర్బంధావహుం డయ్యెడిన్. 32

వ. మఱియు సురయుగావసాదకరవీరవరవినోదమేదినీధరధురంధరోద్ధరణసాహసప్ర
సిద్ధబాహామహోబల విహారణాసీతనిరధికరణకాందిశీక సుప్రతీక పుండరీక వా

మన కుముద సార్వభౌమ పుష్పదంతాంజనైరావణుం డగురావణుం డనార తారచితభువనవిద్రావణుం డై తొడరి గరుడఖచరకిన్నరకింపురుషసిద్ధ సాధ్య విద్యాధరమరుచ్చారణప్రధాను లగునేము తావకీను లనేకబహుమానంబు మాని యాత్మసీనయాతుధానసేనావితానంబువలనఁ బలాయమానులం గా వించిన విమాను లనువస్మదభిధానం బపగతార్థ సంధానంబుగా ధరణ్యంతరం బున శరణ్యుండు నీవే తక్క వే ఱొక్కండు లేమి సామియామిన్యధిపసా మీచీన్యవన్నఖముఖపరిస్ఫురణాంబులు, సరీసృపవిరోధికరసరసిజోదరాభరణం బులు, నకృత్రిమముక్తికాంతాసీమంతసిందూరకందళవిమోహావహ బహుగు ణారుణిమాభరణంబులు నపారసంసారనీరపారావారతరణకరణంబులు, ననంకు రత్కళంక మునిమనఃపంకేరుహాలంకరణంబులు నగుభవదీయదివ్యచరణంబులే శరణంబు లని వచ్చితి మనువియచ్చరులయుచ్చైస్స్వరోత్తరంబు లగువాగ్విస్త రంబు లాకర్ణించి యంచితస్వకీయపదసత్కృత్ప్రపన్నవిపన్నదైన్యభయవిమో చనుం డగు నప్పుండరీకలోచనుండు. 33

క. పలికెఁ హరినీలాచల, కలితశరచ్చంద్రచంద్రికాధవళం బై
యొలయ వ్రాలయు సుధాసారలసన్మృదుమాధురీధురంధరఫణితిన్. 34

మ. దుడుకు ల్మీయెడ నిన్ని సల్పెడుపలాదుం డై దువృం బంపి యి
ప్పుడె దండించుట దొడ్డు గా దయినచోఁ బొల్పొవు నీయంచిత
త్తడిరాహుత్తునిమాటచెల్లుబడి, చింతల్ దక్కుఁ డిం కయ్యెడుం
గాడుకుం గోరి యజించుపక్తిరథుకోర్కుల్ మీమనోవాంఛలున్. 35

ఉ. రాచవజీరుఁ డితఁ డన రాక్షసలోకమహాతిరేకణి
ఖాచణచాపదీక్షఁ గొని కాంతు జగన్నుతి నంచు లోచనా
గోచరుఁ డైనయచ్యుతునకు న్నతిఁ జేయుచు వేలుపుల్ సుధా
వీచిమదంతరాళ మటు వెల్వడి యొక్కెడ నిల్వ నల్వయున్. 36

మ. త్రిదశాగ్రేసరులార! నీరధికుమారిం జానకిం దోషుపా
టాదవం ధారణి నుద్భవించుటకు నుద్యోగింపుఁ డయ్యప్సరో
మదిరాక్షీమణులందుఁ దాదృశజనిం బాటించియున్ మీకుఁ ద
ప్పదు నాకీశత వాయునే జనులకుం బ్రాగ్వాసనావైఖరుల్. 37

క. దంభోళిసహస్రమహా, దంభాపహదేహపరుసతావహుఁ డస్మ
జ్జృంభోదితుఁ డోకభల్లుక,జంభారి విజృంభి యయ్యె జాంబవదాఖ్యన్. 38

చ. అని నియమించుధాతవలు కంబుధరాగమనాభ్రగర్జతో
నెనయఁగ రామవాహిని మహిం బొడసూపకమున్న రాక్షసేం
ద్రునిసితకీర్తిహంసి వెఱతోఁ బఱచెం, దమ రున్నచోట్లకుం
జనిరి సురల్, విరించియు నిజం బగురావు భజించె నంతటన్. 39

క. ప్రాజాపత్యాఖ్యయుతుఁ, డాజన్నమునందు హుతవహావిష్కృతుఁ డై
భూజానికి నమృతరస, భ్రాజిత మగుహేమపాత్రఁ బాయస మొసఁగెన్. 40

క. ఒసఁగినఁ గైకొని సంతస, మెసఁగ సదస్యులు ఫలించె నృప నీసుకృతం
బు సమస్తం బని పలుకన్, ముసిముసిలేనగవు తనదుమోమునఁ దొలఁకన్. 41

ఉ. కోకనదప్రియాన్వయుఁడు కోసలరాజసుతాలలామకుం
గైకకుఁ బ్రేమతోఁ జెఱిసగం బమృతాన్నము పంచి యిచ్చినం
జేకొని వారు భూవరునిచిత్త మెఱింగి సుమిత్రకు న్నవ
ర్ణాకృతిజైత్రగాత్రకు నిజాంశములం దిడి రర్ధ మర్ధమున్. 42

గీ. అవభృథస్నాన మైనయనంతరమున, వశగతమనోరథుం డగుదశరథుండు
వారల మానుల వీడ్కొల్పి మరలె రత్న, కీలితనికేతమునకు సాకేతమునకు 43

గీ. అంతఁ గతిపయదినముల కానృపాలు, మదవతులయందు వింతగా నొదవెఁ బక్త్ర-
వదనశోషావిభూషావివాసనాది, చక్షణము లైనదౌహృదలక్షణములు 44

చ. జడిమ వహించునెన్నడలు సన్నఁదనం బెడలించు గొంచెపు
న్నడుములుఁ దెల్లబంగరువున ల్వెగుచెక్కులుఁ బెక్కుదోయపుం
దోడవులబర్వ లోర్వనితనూలత లూడనిబాడు మువ్వెళుల్
బడిబడినిద్ర లూరుపుటలంతలుఁ గాంతల కొప్పె నయ్యెడన్. 45

సీ. శివచాపవిదళనస్పృహ చెల్లునే చెల్వ కది కన్యామలరూపమదము గాక
కుహనామృగజయాశ గొలుపునే జవరాలి కది నేత్రయుగముసోయగము గాక
శరధిబంధనచింత శక్యమే విరిఁబోఁడి కది జంఘలవిలాసపదవి గాక
యసురదుర్గజిగీష వసమే కృశోదరి కది గబ్బిగుబ్బలయుదుటు గాక

గీ. యనఁగ గోసలరాజన్యతనయమదికి, గోచరం బయ్యె నిజగర్భకుహరవిహర
దంబురుహనేత్ర శుభచరిత్రానుసరణ, చతురబలవత్తరోద్యోగసముదయంబు. 46

క. పరమాణుతఁ గృశతం దగు, వరవర్ణినియుదర మపుడు వటపత్రశయుం
డిరవుకొనం దొలుతటిగతి, హరిపదబహుపద్దళాభ మై తగె నంతన్. 47

చ. రవి యజమునం, గుజుండు మకరంబు, తుల౯ దినరాజసూనుఁడుం
గవి తిమి నొందఁ గెంద గురుకర్కటలగ్నమునందు శుద్ధపు
న్నవమిఁ బునర్వసు౯ బుధదినంబున నొక్కవెలుంగు కోసలో
ద్భవజఠరారణిం బొడవుదాల్చెఁ బలాశసమిద్ధిధక్షు వై. 48

మ. దివిజప్రాణసమీరణగ్రహిళవక్త్రగ్రీవమాయాభుజం
గవిభంగప్రద మైనపూనిక విహంగస్యందనుం డీగతి౯
రవివంశంబు నలంకరించెఁ దన శ్రీరామాభిధానంబు స
త్కవినందర్భములం దవంధ్య మగుసౌగంధ్యంబు సంధిల్లఁగ౯. 49

క. ధరణీవరునియనుంగుం, దరుణీమణి కమితనయుఁడు తనయుఁడు పొడమెం
జరణాంభోరుహానతనం, భరణప్రారంభరతుఁడు భరతుఁ డనంగ౯. 50

క. మిత్రకులజలధిమణులు సు, మిత్రకు నుదయించి రప్రమేయతరశ్రీ
వృత్రఘ్ను లైన లక్ష్మణ, శత్రుఘ్ను లమిత్రనగరసత్రఘ్ను లన౯ 51

చ. విరచితజాతకర్మ లభివృద్ధులు నై యలరాకొమాళ్లనం
తర ముపనీతు లై చదువునం బలుసాదనలం బ్రవీణు లై
కరితురగాధిరోహముల గద్దఱు లై విలువిద్దెలందు నే
ర్పరు లయి చాతురంగరణరంగసమర్థులు నైరి ధారుణి౯. 52

సీ. పుంవ్యక్తు లైతోఁచుపురుషార్థములకీలిఁ దనువు గైకొన్నవేదములపగిది
నయనగోచరము లైనయుపాయములతీవి నరులైన జలనిధానములకరణి
సుఖదర్శనతఁ గన్నశిఖిశృంగములభంగి ప్రభులైన ధాతృవక్త్రములభాతి
నడవడి గలదివ్యనాగదంతములట్లు బాహుజు లగుశౌరిబాహులక్రియ

గీ. ధర్మముఖ్యత నిత్యసత్యత నయాను
సృతి గభీరిమ శుచిభవోన్నతియు వాఙ్ము
ఖాకృతిఁ బలాశవ్యాప్తియుఁ బంచాయుధాతి
విలసనముఁ బూని వెలసి రన్నలువు రంత. 53

చ. నలినహితాన్వయేశుఁ డొకనాఁ డినుఁ డిందిరయుండ్లబీగము
ద్రలు కరకుంచికావిఘటితం బొనరింపకమున్న గాయకా
వళి నులిగీతి మేలుకని వచ్చి యహర్ముఖనిత్యకృత్యము
ల్సలిపి మణీమయాభరణజాలవిడంబితరోహణాద్రి యై. 54

చ. చరణములందుఁ బావ లొకజవ్వని పూనుపఁ జామరంబు లి
ద్దఱు మరుచిక్కటారు లిరుదారులయం దిడ నొక్కపాటలా
ధర కయిదండ యీయఁగ మదావళమంధరుఁ డై మరుత్సభా
గురు వగుకొల్వుకూటమునకుం జనుదెంచి తదంతరంబునన్. 55

మ. వలిపంపుం జెరమాటులం దిరుగు జాళ్వామేలికీల్బొమ్మ లం
దెలనాదుల్ విరిచందువామొకరిలేఁ దేంట్లార్భటుల్ వేత్రహ
స్తులు సామంతులు కొల్వు దెల్పుబలుసద్దుల్ చామరగ్రాహిణీ
వలయారావము వందిమాగధులకై వారంబు తోరంబుగన్. 56

ఉ. మన్నెకొమాళ్లు రాదొరలు మంత్రులు మిత్రులు రాయబార్లు వి
ద్వన్నివహంబులుం గవులు వైణికులు న్నటులుం భజింపఁగాఁ
బున్నమచందురుండు పొడుపున్నలచక్కి వసించియున్నచా
య న్నవరత్నపీఠిఁ గొలువై బలువైభవ మొప్పు నున్నెడన్. 57

— • దశరథునొద్దకు విశ్వామిత్రుఁడు వచ్చుట • —

సీ. కడజాతితేనియాగము నిర్వహించిన యఘటనఘటనావిహారహారి
సృష్టికిఁ బ్రతిసృష్టి చేసి వాసికి నెక్కు భారతీసహచరప్రతిభటుండు
మేనకాలావణ్యమానసాధీనుఁ డై పరమహంసతఁ గన్న వరతపస్వి
తనరాచదొరపుట్టువు నిరాకరించి బ్రహ్మర్షి యై మెఱయుమహామహుండు
గీ. వచ్చె భువనోచ్చ్రయాద్భుతావహనశీల, పాలితజటాలబాలవాక్ప్రముదితాది
తేయధారేయుఁ డల్లగాధేయుఁ డాతి, థేయుఁ డై మించునైందుమతేయుకడకు.

శా. కావ్యప్రాకృతసూత్రబోధనలరేఖన్ సర్గభేదంబు వ
ర్ణవ్యత్యాసము గల్గి సోమసుతుఁ డైనాఁ డంచు సాహిత్యవా
స్తవ్యుల్ శాబ్దికు లధ్వరుల్ తను మదిం దర్కింప సాక్షాన్మనీ
శవ్యంజార్కుఁడపోలె వచ్చుకుశవంశస్వామి నీక్షించుచున్. 59

ఉ. లేచి కరాంబుజాతముకుళీకృతియు న్నతియున్ ఘటిల్ల మా
యాచతురక్షపాచరభయానకజన్యవిహారకాతర
ద్యోచరవీరపాలకగథుం డగుపఙ్క్తిరథుం డొనర్చు పూ
జాచరణంబుచే ముదితుఁ డై యతఁ డామహినేత కి ట్లనున్. 60

సీ. చిప్పకూఁకటితోడి శిరసునం దిడినట్టి జిగిమట్టికుల్లాయ సొగసుమీఱ
వాఁరుమంజిముత్యాలయొంటులచకచకల్ తళుకుఁజెక్కులదండఁ దాండవింప

గోణముపైని రింగులువాఱఁ గట్టిన వలిపెదుప్పటి కటిస్థలి రహింప
నెడమకెంగేల నెక్కిడిన విల్ కుడిచేత నొకటిరెండమ్ములకోరు లొఱపు నెఱపఁ
గీ. గవదొనలు బూని వెంట లక్ష్మణుఁడు నడువ
రామభద్రుండు నావెంట రా నియోగ
మొసఁగితివయేని రాకాసిదొనఁగు మాని
యవభృథస్నాత నగుదు నోయధిప యనుడు. 61

— * రాముని విశ్వామిత్రునితోఁ బంపుటకు దశరథుఁడు విచారించుట. * —

క. ములుకులు గాఁడినగతి ముని, పలుకులు వీనులకుఁ దోఁప భయసంగతి మూ
ర్ఛిలి తనకుఁ దాన తెప్పిలి, తలపోఁతకుఁ జొచ్చె నిట్లు దశరథుఁ డాత్మన్ 62
గీ. వెడలవసి నాఁటి నెద గొడ్డుపోఁగికన్న, రాము నెడఁబాపునటినిష్ఠురంపుఁబలుకుఁ
జలుకు తనవంటి పెనుదంటచేతఁగాని, మఘము నాచిన్నిపాపఁడే మనుచువాఁడు.
ఉ. అక్కట! దిక్కటాహభయదార్భటిఁ బర్వెడు సోఁకుటెక్కటీ
లెక్కడ! కాకపక్షధరుఁ డీనిసు వెక్కడ! వారితోడ వీఁ
డెక్కటిపోరికిం దొడరు టెక్కడ! యెక్కడి సంగతంబు లీ
యొక్కలపుంబ్రసంగములు మోసముఁ దెచ్చుదురూహలే కదా! 64
సీ. బాలామణులజోలపాటలా నైశాటవాహినీఝుంటకోలాహలములు
గరిడీసాదనలా సగర్వపూర్వసుపర్వగహనసంగరరంగవిహరణములు
చెంగుగొరింపులా కండూలభుజదండచండదానవశిరఃఖండనములు
పెన్నుద్దికొమకుల పెనఁగులా పలలాశనద్వంద్వబంధురానందనములు
గీ. చెల్లఁబో చూచిచూచి నిశీథినీచ, రప్రభులతోడిగొడవ కీరాచపుడమి
వేలుపుతుటారితాపసివెంట నరుగు, మనుచు నీరాము నేరీతిఁ బనుచువాఁడ.
చ. అని యెడఁ ద న్విచారపడునాదొరతోడ వసిష్ఠుఁ డిట్లనున్
జనవర! కౌశికుం డనఁగ నల్పకు జోడితఁ డిత్తఱిం దపో
ధన ముడివోనిపూనిక వితాన మొనర్పఁ గడంగినాఁడు నీ
మనుకులకీర్తికామినికి మైకసిగందనిచాయ సంధిలన్. 66
చ. అనిమిషరాజసంపదల కర్హుఁడు గోత్రవహుండు నెల్లమే
దిని భరియింప నోపునతిధీరుఁడు మానవసింహుఁడున్ జగ
జ్జననుతవిక్రమోన్నతుఁడు శాత్రవరాజహరుండు నైన నీ
తనయుఁడు పూనుకొన్న నొకతాపసిజన్నముఁ గావ నోపఁడే! 67

క. నీరాముని లక్ష్మణుతో, నీరాముని వెంటఁ బనుపు మింక నితనిచే
నీరజనీచర యగు ధర, నీరజహితవంశ చింత నీ కేమిటికిన్ 68

— • దశరథుఁడు రామలక్ష్మణుల విశ్వామిత్రునితోఁ బంపుట • —

గీ. అనివసిష్ఠుఁడుపల్కువాక్యములవలనఁ, దనయుమహిమంబునిజమనితలఁచెనృపుఁడు
విశ్వసింతురె ? భూపతుల్ వింతవార, లెంత వారైనఁ దమపురోహితుని గాక.

క. యోగవిధేయుం డెవ్వఁడు, యోగీంద్రుల కతఁడు గురునియోగవిధేయుం
డై గాధేయుని వెనుకొనె, యాగపరిత్రాణమునకు ననుజాన్వితుఁ డై. 70

ఉ. పైనముచేసి తండ్రి వనుపం బెనుపంతముతో డని ట్లయో
ధ్యానగరంబు వెల్వడి పదాంకపవిత్రితమార్గు లై రిత
న్మౌనికృపానుభావభజమానబలాతిబలాభిధానవి
ద్యానిరవద్యబోధవిజితశ్రము లై మహిపాలబాలకుల్. 71

చ. వడి గొరవంకబారు లిరువంకల రాఁ జెలరేఁగి చిల్కత
త్తడి దుమికించుకొంచు జడదాలుపు వేలుపుకంటిమంటలోఁ
బడి వెడవిల్తుఁ డంగ మెడఁబాసిన మోసపుటెంకి యాటచేఁ
బడసిన యంగసంజ్ఞ నిల భాసిలుదేశ మతిక్రమించుచున్ 72

చ. అలకకెలంకునం దొలఁకు నాటకొలంకుననుండి వచ్చు గం
ధిలనలినీమిళద్రథపథిన్ సరయూనది దాఁటి వృత్రని
ర్దళనసముద్భవత్రిదశరాడఘనాశఘనప్రకాశముల్
మలదకరూశముల్ గడచి మార్గమునం జనుచుండువారికిన్. 73

సీ. యదువాన్వయసుకేతుకుక్షివారిధిఁ దోఁచు కాలకూటమువంటికలువకంటి
దివివెలయాలి కై రెగు నన్నదమ్ములం దగ్రజుకా ల్ద్రొక్కినట్టిజాత
మాయచే జగ మెంచు మారీచుఁ దనియెడు పాతకుఁ గనినట్టిపాపజాతి
వనధి గ్రోలినమౌనికినుకచేఁ దనయుండు తానును బొలదిండి యైనదుండి

గీ. యాత్మసాత్కృతచరాచరాత్యయప్ర
యత్నకృతకృత్యమృత్యుదుస్త్యజకృతాంత
నగరశృంగాటకశయాగ్రనర్తితోగ్ర
నిఖిలఖేటక తాటక నిలిచె నెదుట. 74

క. ఆదారుణ నీదారి న, రాదకులోత్పాతసంధ్య యనఁ దగు రుధిర
శ్రోదారుణఁ గని ఘృణి యగు, నాదశరథసుతునిఁ జూచి యతివరుఁ డనియెన్.

సీ. వనిఁ ద్రోయఁడే చంద్రవతిఁ గూఁతు రనక యుద్ధతి నాచికేతుమాతామహుండు
పినతల్లి యనక నిర్భేదింపఁడా మున్ను దితిసింహగర్భంబు శతమఖుండు
ప్రియకాంత యనక ఖండింపఁడా రేణుకాతరుణియౌదల జమదగ్నిమౌని
బ్రాహ్మణి యని గణింపక తెంపుతోఁ బట్టి చంపఁడా భృగురాణిఁ జక్రపాణి
గీ. నడతదప్పినయప్పుడె కెడపఁజెల్లు, బుధవితతి నైన యతి నైనఁ బొలఁతి నైన
దయదలఁప నీకునిటువంటి భయదబలత, మనుకుటిలశీల యబలయె మనుకులేశ.

ఉ. నా విని యాపినీతరిపునాముఁడు రాముఁడు కర్ణపాళియం
దావిబుధారి నారి గుణ మంటియు నంటకమున్న టంక్రియా
రావమునన్ ధనుర్గుణము రక్కసి నొంచుట కెచ్చరింప ర
క్షోవిసరాంగశోణితముఁ గ్రోలి మెఱుంగనికోల యేయుడున్. 77

— * తాటకను రాముఁడు వధించుట * —

క. ప్రాణాహుతిగొనె నాశిత, బాణావలి యాతుధానభామినిపంచ
ప్రాణముల రావణాదిమ, కోణపసముదయము బుత్తిగొనుటకు మొదలన్. 78

క. తాటక నీగతి శరహతి, గీటడఁచి నిశాతఘూంటకీర్తికవాట
జ్యాటంకృతి యగురఘుపతి, యాటోపముఁ జూచి పొంగి రమరులు నింగిన్.

క. అంతటఁ గౌశికుఁడు గృశా, శ్వాంతికభృత జృంభకాది శస్త్రనికాయం
బంతేవాసికి రామున, కెంతే వాసిగ నొసంగె నింద్రునియాజ్ఞన్ 80

ఉ. కౌశికుఁ డస్త్రదేశికుఁ డొకానొకదేశము సత్యలోకనీ
కాశముఁ జూపి యోరిపువిఖండన కంటివె నైగమాంతవా
గీశరణీభవన్మునిమణీఖని నీవని నాశరేందిరా
నాశకళాపటుండు కుహనావటుఁ డున్నజనైకపావనిన్. 81

చ. క్షితి నుదయంబుఁ జెంది బలిగీమునకున్ వడి వేరువాత్ర యు
న్నత మగురూపుఁ బూని గగనస్థలి లోఁగొని యచ్చటం గరు
ప్రతతి చెలంగు లోకపరిరక్షకభిక్షుకచర్యఁ గన్న యా
మతకరిపొట్టిదిట్టమునిహిమంబు ఖడంబ మొనర్చునై వడిన్. 82

— * విశ్వామిత్రుఁడు యజ్ఞమునకుఁ బ్రారంభించుట * —

వ. అని యుత్తలంగునం దరంగితామందమందాకినీవికచకనకారవిందమకరంద
నిష్యందమధురిమానర్ఘ్యంబును, సవిరసనోచితప్రచురతరమార్గదైర్ఘ్యంబును,

నగునిజాలాపసరణిం దరణికులపావనుల వీనులకు విందు సంధించుచు మదాంధ సింధురపురంధ్రీకర్ణాంచలచలనసంచారితసమీరణానివార్యమాణ పంచాననద్వ్య ణుకమధ్యాశ్రమం బగుసిద్ధాశ్రమంబునకు నేగి యాగాధినందనుండు యాగం బునకు నుద్యోగం బొనర్చి యున్న సమయంబున నంభోజినీకుటుంబబింబ గోచరుం డగు హిమాచలకుమారికాసహచరశిరోభూషణం బైనయోషధీ రమణుకతన భీతిలుచు వెలువడిన తద్గళాంతరాళవసదరాళతరకరాళహాలాహ లంబు పోలికఁ త్రిలోకీవిక్షోభకారియగు రక్షోబలారికి నగారంబైన తనదు నేరంబు పరిహరింప దాశరథియై యున్న వెన్నునకు విన్నపంబు సేయింపఁ దదీయవాశకర్త యగువికర్తనుసమీపంబునకు యామునానుబంధంబునం జేరఁబోవులవణవారాశితీరున నఖండపటుకళాధూర్వహుండై పర్వశర్వరింగూడి క్రీడించుజాడ కేతేఁడు నాతోడివేడుకకు రాఁడని యుపశమంబుతో హరిపదో పాంతసీమాసమాసన్న యగునమాయామినివిధంబున నంబరైకదేశంబునం ద్రిశంకుండు నివసించుటం జేసి నానాఁటికిఁ బ్రబలు నీచవాటిక నతిస్ఫూర్తి వర్తిల్లు దివాకీర్తిబృందంబుచందంబున దశస్యందననందనాగ్రణి మహోగ్రచాప ప్రతాపకీలికీలాకలాపంబున నకూపారకుమారవిహారదమరారివీరవరశరీరపటలం బులం బుటంబు లిడుట కంభోరుహకుమారుం డనునయస్కారుండు సంఘ టించిన యింగాలసంఘంబుభంగి బంగరుగట్టుపట్టు కాఱడవి నిర్గమించు సౌవర్గవాహినీజలావగాహంబునకు వచ్చు నుచ్చైశ్శ్రవోవనస్తంబేరమకదంబ కంబు డంబున, నిలింపసంపత్కలమపారంపరుల కింపు సొంపు సంపాదించు రాత్రించరవధూటికాకోటికన్నీటియలజళ్లు కాదికారణం బై, కౌశికారాధ నీయచిత్రభానుప్రభానిరోధకం బైనధారాధరనికాయంబుసోయగంబున మహా బిలంబునం దుండియు మరుద్గ్రసనలాలసం బై తోఁచు మేచకాస్తోకదర్వీకరా నీకంబువీఁక, నాకసంబున భయానకం బగుపలాదలోకంబు నాలోకించి కించి త్తైన ధైర్యంబు లేక యాకులం బైన యాజకసమూహంబు లితరేతరంబు నిట్లని గణియింపం దొడంగె. 83

చ తపసులపాలిమృత్యువులు దైత్యులు గ్రిరిల నున్నవాళ్లకుం
దప మని చేయఁ గూడునొ వ్రతం బని పట్టఁగ శక్యమో విరా
యువు డిది యేటియత్నము వహించె వివేకవిహీనుఁ డైనయీ
నృపముని యంచుఁ గౌశికు నయుం గడు నేరము లెంచువారలుఁ. 84

ఉ. హత్యకు రోయఁ జూతురె దురాత్ములు నై చరియించురాక్షస
వ్రాత్యులు వీరివంక నగుఁదట్లకుఁ దిట్లకుఁ జెట్ల గోర్చునా
క్షత్యవిశేష మెక్కడిది తాపసిబక్కల కింక మీర లా
ఘాత్యము చూప భూపతులు గారు చనుం డని పల్కువారలున్. 85

మ. అరణు ల్పాత్రము లగ్ను లాస్తరణముల్ హవ్యంబులు న్నేఁటితో
డ రసాభాసత డోఁప దీక్ష కడముట్ట న్నోఁచెఁగా మాని ప
త్త్రిరథుం డప్పుడె బాలుఁ డితఁ డని సందేహింపఁడా యూరకే
యరుదే నేటికిఁ జేఁతగానిపని కీమై మ్రొక్కుఁ డన్వారలున్. 86

మ. మన మత్స్వర్యుల మై కనం దగినసామ్రాజ్యంబు లే మున్న వీ
యనయజ్ఞంబున కేల వచ్చితిమి లె స్సాయెం గదా కూలిపో
యినయామ్నాత్రము చాలు చాలు నిఁక హింసాత్మత్వం బటంచుం బలా
యనపారాయణు లైన ఋత్త్విజులు నై రన్యోన్య సంఘాగంతుకుల్ 87

సీ. కేల నున్మూలించి గిరిశృంగములు వ్రాఁచి కాచినతరులపై వైచివైచి
కన్నుల మిణుఁగుఱుల్ గ్రమ్మ నాశ్రమభూమి నెల్ల గ్రొన్నెత్తురు చల్లిచల్లి
వడి ఖేచరుల నేలఁ బడ నీడ్చి సిగలూడ్చి కరములు పెడకేలు గట్టికట్టి
యట్టహాసము చేసి హస్తములు తట్టనలతో నటునిటు పాతరలాడియాడి
గీ. నిండిరి నిశాటు లెడము లేకుండ మింట, వింట లే దిట్టిదుడుకు నీవింట నమ్ము
మనుపవే రామ యభిరామ యనుచు మౌను, లార్తి నెలుఁగింప లేనగ వంకురింప.

మ. విలు కేలం గొని రామభద్రుఁడు రణోర్విం దమ్ముఁడుం దాను బె
క్కులకోలు ల్పిగిడించి రక్కసులముక్కుల్ చెక్కులుం గాళ్లు పి
క్కలురమ్ముల్ కరము ల్శిరమ్ములును బ్రక్కల్ డొక్కలుం జక్కు చ
క్కులు గావింప నిలింపు లెక్కు డని రక్కోదండపాండిత్యమున్. 89

గీ. కలితవర్ణాంతరుం డైనగాధిసూను
సహచరత నేమొకో నిజక్షత్త్రజాతి
కయినపిప్పలదండ మానియుఁ బలాశ
దండకరుఁ డయ్యె నపుడు మార్తాండకులుఁడు. 90

శా. మారీచక్షణదాచరుం డపుడు రామస్వామితోఁ బోరికై
యారంభించి తదీయమారుతశరవ్యాపారతూలీకృతా

కారుం డై మృతి దప్పి యుప్పతడలిం గాఁపయ్యె వార్ధీశకాం
తారత్నంబులు నీటిపాప యనుచుం దన్బట్టి యాడింపఁగన్. 91

క. ఆహేళికులుం డనిమిష, బాహుళహిమకిరణరాహుబాహు సుబాహుల్
వాహారివాహ గేహ, ప్రాహుణికుం జేసె ననలబాణప్రౌఢిన్ 92

మ. విదితస్నేహము, సాధువంశము, గుణాన్వితంబు, సత్పక్షముల్
హృదయగ్రాహిఫలంబు నై యొలయు నయ్యిక్ష్వాకురాట్ప్రేరిత
ప్రదరోత్తంసము వెంట నంటి చనియెన్ రాత్రించరప్రాణప
త్త్రీ దయం బాయఁగ లేనిమానవతిరీతిన్ రక్తభావాప్తమై 93

చ. నిజమఘుపూర్తి దోఁప రజనీచరహారిణియై కకుత్స్థత
ల్లజుని వరించి యున్నజయలక్ష్మికి నొక్కసపత్నిఁ గూర్ప గా
ధిజమునిచంద్రుఁ డంతట విదేహమహీపరిణీపురోన్ముఖ
ప్రజనము చేకొనెం గృతము వర్ణవిపర్యయచర్యఁ డెంచునే 94

చ. ముని రఘురామునితో నరిగి ముందట శోణతటానుబంధి చం
దనవనవాటి నాఁటిపయనంబు వసించి గయోధిరాజది
గ్వనజముఖివినోదమణికందుకతన్ రవి చెంద సాంధ్యవం
దనముఖకృత్యము ల్నడిపి తజ్జ్ఞులగోష్ఠి మెఱంగె నయ్యెడన్ 95

క. ఈజనపదమున కధిపతి, యేజనపతియో మునీంద్ర యిది కృతయుగవ
ద్భ్రాజిత మని వెఱఁగందెదు, నాజితనూభవునితోడ యతివరుఁ డనియెన్. 96

సీ. పౌరాభిమతచిత్ర బలసాంబుఁడు కుశాంబుఁ డనఁగఁ గౌశాంబికి నధిపుఁ డొకఁడు
నరశరీరసరోజనాభుఁడు కుశనాభుఁ డన మహోదయమున కినుఁ డొకండు
దోశ్శక్తిశరజుఁ డాధూర్తరజుఁ డన ధర్మారణ్యపురికి నధ్యక్షుఁ డొకఁడు
నవనివిభావసుఁడు వసుం డనా గిరివ్రజరాజధానికి రా జొకండు

గీ. నైన వైధాత్రకుశరాజసూనులందు, వసువు పాలించు దేశ మీవసుధయందు
రల్లకుశనాభుఁడు ఘృతాచివల్లఁ గనియె,నతను నైన్యాయుతంబుఁ గన్యాశతంబు.

ఉ. కిన్నెర మీఁటి వీణెఁ బలికించియుఁ దంబుఱఁ బూని రక్తిగాఁ
దిన్నని పాట పాడియును దేశియు మార్గము నింపు సొంపు నిం
పన్నటియించియుం దివిరి మద్దెల వాయించియుఁ బ్రొద్దుపోక యా
కన్నెలు కేళి కావని నొకానొకనాఁడు మెలంగి రయ్యెడన్. 98

చ కరువలి వారిమేనులును గానులుఁ గీల్జదలుం దోడ ల్నడల్
తఱులుఁ గురు ల్మరులొక్కులుపఁ దానిపు డెక్కడ నంతరించెనో
శరశత మైదుకైదువులజంత యటంచు విరాళి గ్రొగ్గి డ
గ్గుటయు రాచకూఁతురుల గాలికి గీలికి సోఁక శక్యమా. 99

చ. చులుకఁదనంబుఁ గోడిగముఁ జూపకు మోపవమాన మానినీ
తిలకములం గవుంగిటికిఁ దీసెద విట్టి విచార మాజడా
త్ములదని పల్కగా ద్వులుకతో విరిఁబోండ్లయొడల్లు వంపు దిం
పులుగొనరానిపెందెవులుఁ బూంచె; నిశాంతముఁ జెంది రింతులుఁ. 100

చ తనయలవాతచేష్టఁ గని తత్ప్రతికార మొనర్పఁ జాలినం
దనుఁ డగుబ్రహ్మదత్తునకుఁ దండ్రి యొసంగినఁ గన్యకామణుల్
నునుజిగిసాన దేఱిన మనోజులకోరుల మించి రద్దిరా!
మునిసుతుఁ జెట్టవట్టుశుభమూర్తుల కెక్కడిగాలిసోఁకుడుల్. 101

మ. కుశనాభుం డల సోమదేయున కనుంగుంగూఁతులం బెండ్లి స
ల్పి శుభౌన్నత్యముఁ గన్నపిమ్మట జగత్ప్రింఖోలికావర్తికీ
ర్తిశరచ్చంద్రసుధాపయోధి యగుగాధిం గాంచె నస్మద్గురుం
గుశసంజ్ఞుం డగుమత్పితామహుకృపం గోదండవిద్యానిధిఁ ? 102

గీ అనుచు నిజవంశకథఁ జెప్పు నతనియుక్తి
రక్తిగనుచాయఁ గెంజాయ ప్రాచిజాయ
దినముఖవిధేయములు దీర్చి మనుకులీనుఁ
డనుజుఁడును దాను మునివెంట నవలఁ గదలి. 103

సీ. భవఫాలదృగ్వృతప్రవహత్తదీయకిరీటకోటిసుధాంశురేఖ యనఁగ
శైలాధిపాలానమూలకీలితసింధుగజరాజరజతశృంఖల యనంగ
నపవర్గమార్గసౌధారోహణాధారహీరమయాధిరోహిణి యనంగ
నతివేలసుకృతపణ్యాహ్లాతిహేతుశారదవారివాహధోరణి యనంగఁ

గీ. గమలకువలయకహ్లారకుముదసాధు, సీధుమాధుర్యమేదురక్షీరమై భ
గీరథునిపాలి సౌకశృంగిణి యనంగ, నెంచు గంగాతరంగిణిఁ గాంచె నెదుట. 104

శా హస్తాంభోదనిరస్తయాచనకధారాటచ్ఛటాదైన్యసా
ధ్వస్తిక్షీరగవీవదాన్యదినరాజామ్నాయమూర్ధన్య వి

? ఇందలి వ్రాఁతతప్పులు సంస్కృతరామాయణచంపువు ననుసరించి సవరింపఁబడినవి.

ధ్వస్తారాతినృపాలసైన్య ! యమ్నృపావాణీపదాధ్వన్య ! ధీ
రస్తోమ స్తవనీయజన్యగరిమప్రాధాన్యయోధాగ్రణీ ! 105

కం. కంధరవాహానసింధుర, సైంధవచందనసుగంధ సౌగంధికినీ
బంధుసుసింధురశరమరు, దంధఃపరిపంథిబంధురాయతకీర్తీ ! 106

మానిని పాటవసంగితురంగభటోద్భటబంధురగంధగజేంద్రఘటా !
హాటకకూటధురీణపులీనమహాత్తరమత్తరిపుక్షితిభృ
ద్ఘోటవిపాటనశాతవిహార ! నిశాటవిరోధికటాక్షనిరా
ఘాటకృపారసపూరసమేధితగాఢనిరూఢనిజాభ్యుదయా ! 107

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరవరప్రసాదసమాసాదితసరసకవితావిలాసవా
సిష్ఠవంశకీర్తిప్రతిష్ఠాసంపాదక ఋగ్వేదికవి తిరువేంగళార్యకలశరత్నాకర
సుధాకర జగద్విఖ్యాత కవిరాజకంఠీరవబిరుదాంక వేంకటాచలపతి
ప్రణీతం బైనచంపూరామాయణం బనుమహాప్రబంధంబునందు,

ద్వితీయాశ్వాసము

శ్రీరస్తు

చం పూ రా మా య ణ ము.

తృతీయాశ్వాసము.

క. శ్రీనందనసౌందర్య బు,ధానందనసూక్తిధుర్య యరినృపసేనా
మానమదేభనఖాయుధ, కోనమదేవీకుమార గుణమణిహారా! 1

— * విశ్వామిత్రుఁడు రామునకు గంగావతరణం బెఱిఁగించుట * —

మ. కని యయ్యేటి తెఱం గెఱుంగుటకు నైక్ష్వాకుండు గాంక్షించినం
గొనియాడం దలకెక్కుటెక్కులది పేర్కొ శక్తుఁడా యిట్టిగం
గ నాకండైన వచింతుఁ గొంత యనుచుం గాధేయుఁ డాలోకపా
వనితీవి న్నాకువం దొడంగెఁ దదనుధ్యానాయమానార్భటిన్ 2

చ. చలిమల మున్ను మేనకతనుజాతయనందగు మేనిచెక్కు చ
న్నులవలినిక్కునుం గల మనోరమఁ జేకొని కాంచె దానియం
దలికచలుం రథాంగకుచ లంబుచరాయతనేత్ర లబ్జవ
క్త్రలు నగుముద్దుఁగూఁతులను గంగయు గౌరి యనంగ నిర్వురన్. 3

గీ. వారిలో వారిలోలకల్హారకమల, వసరటద్భృంగ గంగఁ జేకొనిరి సురలు
మారువిమిటారిచికటారి గౌరి యనెడు, హరాంతకారి వరించె నయ్యంతకారి. 4

మ. గిరిజం గూడి శివుం డనేకయుగముల్ క్రీడింపఁ దత్తేజ ము
ర్వర దాల్పన్ ధర యోర్వలేమి గని గీర్వాణుల్ శిఖిం బూన్పఁ జే
సిరి గర్భచ్యుతియంచు సంతతి నిజస్త్రీలందు లేకుండ ని
ర్జరకోటిన్ బహుభార్య గాఁగ ధరణిన్ శాపించె నద్దేవియున్ 5

మ. పడవాలుం ఘటియింపుమంచు దివిజుల్ ప్రార్థింప నవ్వహ్నియుం
దాముకుంద త్తడిజోదు తేజము సుధాంధోవాహినీవారిని
ల్పుడు నయ్యేఱు వడంకుమెట్టకడ జెల్లుం దార్చ నాజెల్లునం
బొడమెన్ దైవతమొక్కఁ డిత్తిగలమోముల్ కృత్తిక ల్మెచ్చఁగన్. 6

ఉ. అట్టి హితావహుం గుహు మహామహుఁ దా దళవాయిపట్టముం
గట్టికొనంగఁబట్టి భయకారక తారకవీర కాహళీ

ధట్టరవశ్రుతిఁ బెదరు దాఁటి దొఱంగి నిజామరావతీ
పట్టణమేల నోఁచెఁ బవిపాణి యపారరమాధురీణుఁ డై. 7

సీ. తొలకరితటియాటపులుఁగుఁ దేజీరౌతు నడుగుకోదుమిపక్కెపడగవాని
నలువపాగాబాటయులవరించినమేటి రౌతాసిముక్కాఁక డాకవాని
తెలిగంటిరాచకూఁతురిఁ గైకొనినజాణఁ గొమరు మన్నెతికంపుఁగొమరువాని
జాళువానెత్తమ్మిసరిదాల్పునీటరి మలచెంచురాచూలివలపువాని
గీ. మేలుబలువాలుతోడికెంగేలువాని, వేలుపులచాలుఁ గృపఁ జాల నేలువాని
మణ్మఖుని బేసుకొన్న నీచరిత విన్న, నొదవునయ్య తదీయసాయుజ్యపదవి 8

చ. విరిసరి వేనలిం, గళభువి న్మణివల్లరి, యంఘ్రి వజ్రపు
న్సరిపణినాఁ ద్రిలోకి యనుచానకుఁ దానొకనీటు వెట్టు నం
బరతటినీవతంస మిది పావకమూర్తి గతిం ద్రిధాపరి
స్ఫురణముఁ బూనుకొన్నవిధము న్వివరించెద నీకు రాఘవా. 9

క. పొగడొందె మును దయాంచ, ద్దృగళుఁడు భుజదండపరిణాకృతభరణామిళ
జ్జగదండమహీనగరుఁడు, సగరుఁ డనం జక్రవర్తి సాకేతమునన్. 10

చ తరణికులేంద్రుఁ డాతఁడు విదర్భజఁ గేశిని వైనతేయసో
దరి సుమతిన్ వివాహమయి తత్సుతులందు సమాశ్రితవ్రతా
చరణవరప్రదాయి భృగుసత్కృపచే నసమంజసంజ్ఞతో
నలువదివేవురొక్కరగు నాత్మజులం గనియెన్ మహారాజులన్. 11

క. అసమంజసచరితుం డని, యసమంజసమాఖ్యు వెడల నడిచి పురిన్ష
ష్టిసహస్రకుమారులు గొల్వ సహస్రకరప్రతాపవారితరిపుఁ డై. 12

మ నగరుం డంతట వాజిమేధమఖదీక్షం బూని యాగోచితం
బగు తేజి న్విడిపింప నాహరి నహల్యాజారుఁ డింద్రుండు చౌ
ర్యగతిన్ దాఁచె నిశాచరుం డగుచు జారత్వంబు వర్తిల్లుచోఁ
దగుచోరత్వముఁ జేరె నంచుఁ దను విద్వాంసు ల్మదిన్ రోయఁగన్. 13

చ. హరి నరయన్ గురుం డనుప నత్తఱి సాగరు లుర్వి రోసి వే
సరి ధర ద్రవ్వి త్రవ్వి బలిసద్మగు లై హరిబుద్ధి దక్క చి
క్కుర మునిము చ్చటంచు గమకింపులచేఁ గపిలుం గెరల్చి త
ద్గురుతరకోపదీపమునకున్ శలభాకృతిఁ జెంది రందఱున్. 14

క. తనయులు దడయుట కధిపతి, మనుమనిఁ బనుచుటయు నతఁడు మహీబిలపదవిం
జని నీఱైన పితృవ్యులఁ, గని వారిం దనుప వారిఁ గాంక్షించు నెడన్. 15

క. చదలేటినీటఁ దనుపక, కొఱలేటికిఁ దీఱు సగరకుమారుల కని ప్రే
మ దివంతచరుఁడు గరుడుఁడు, మదివంత యడంప నంశుమంతుం డంతన్ 16

చ. కపిలు సహాశ్వపార్శ్వగతుఁ గన్గొని జన్నపుఁదేజి యంచు వి
న్నప మొనరించి వానికరుణన్ హయముం గొని తెచ్చి యిచ్చినన్
నృపుఁడు తనూజమన్యువు భరించియు మన్యుసమాప్తిఁ గాంచి ది
వ్యపదవి కర్హుఁ డయ్యె నతివార్ధక మొందియు నిర్జరోన్నతిన్. 17

క. అసమంజసుతుం డంతట, వసుమతిఁ జెక్కెం బ్లవుని వలిమలకడఁ దా
పసియై తిరిగియు సురనది, వసుధకుఁ దేనోపఁ డయ్యె వానిసుతుండున్ 18

గీ. తండ్రిక్రియఁ బోనలదిలీపతనయుఁ డగుభ
గీరథుండు గోకర్ణంబుఁ జేరి నలువ
తపమునకు మెచ్చి యిలఁ దూఱు తనదువేగ
మాఁగికొనఁజూచు నుగ్రుపై నాగ్రహించి 19

సీ. తొంగతేని పరివార మగుతారసంఘంబు శంఖరింఖన్మణిసరణిఁ జూప
జవనీతహరిదంతజలధరవ్రాతంబు కూలశైవలజాలలీలఁ దోఁప
సుడివడి తిరిగెడు సురవిమానశ్రేణు లెడనెడఁ బడవలవడుపుఁ దెలుప
భిదురాసి తమ నెఱదు వెదకింపఁ జౌదంతి డిండీరఖండపాండితి భజింప

గీ. గగన మేకోదకీభూత మగుట నబ్జహితుఁడు దిఙ్మోహము వహింప నతని తేరి
హరులఁ దరఁగలవెల్లిఁ బోనాఁపలేని, తహతహ ననూరుఁ డాత్మలోఁ దల్లడిల్ల.

మ. నురుఁగన్నువ్వ ముఖాబ్జమం దొదవ నన్నుం జూసి పోనీక శం
కరుఁ డే యాఁగెడువాఁడు చూతమనుచుం గల్లోలవాచాలతన్
సురకల్లోలిని కేళినీరమణహృజ్జూటీజటారుద్ధ యై
గతికిం బట్టిన మంచుబొట్టు కరణిం గన్పట్టెఁ జిత్రంబుగన్. 21

క. పృథుకేందుమౌళి సురనదిఁ, బృథివికి రానీక యడ్డువెట్టుటయు భగీ
రథుఁ డాత్మ నపూర్ణమనో, రథుఁడై నుతియించె ధరణిరథు నీకరణిన్. 22

సీ. కుసుమవాటియు మహానసము నై పొసఁగు నే దేవదేవునకును దేరివలువ
చూపులు రూపులు నై పొల్పుమీఱు నే పరమపూరుషునకు బండికండ్లు

లాయంబుఁ గంచంబు నై యుల్లసిల్లు నేదాటవేల్పునకును గంటసరము
లీలాబ్జ మంపముల్కియు నై చెలంగు నేయుసమవైభవునకు నొసలికన్ను

గీ. నతని జితకంతు నతులబాహాప్రతాప, దూరతోవార్యమాణసింధూరసింధు
రాశరకళత్ర సీమంతు నంఘ్రిహతకృ, తాంతు వామార్ధశుద్ధాంతు నభినుతింతు

మ జయ మృత్యుంజయ! వాసరాత్యయవియచ్చారీవినోదప్రియా!
జయ గంగాధర! మేదినీధరధనుర్జ్యాకర్షణోద్యత్కరా!
జయ గౌరీధవ! సారసోద్భవరమాజానిప్రణీతస్తవా!
జయ విశ్వాధిక! దారుకావనమునిశ్యామాప్రియంభావుకా! 24

వ. అని యిట్లు నిజకపర్దనిర్దయరుద్ధసిద్ధవాహినీమహీతలావతారకారణ నైపుణంబుఁ జూపునాదిలీపభూపాలతనయు నాత్మీయచిత్రచారిత్రబహువిధోచ్చారణంబునకు మెచ్చి వైయచ్చరపరంపరాకరీటకోటిమణిఝూటపాటలమరీచి మాలికారచితనీరాజనోపచారచారుచరణరాజీవుండును, కైవల్యవితరణానుకూలకరుణారసార్ద్రిభావుండును, శిఖండిపదమార్గణవ్యగ్రశాబరీ మరాళగమనరోధికాదంబినీడంబరవిడంబికాకోలకాళిమాళికమృగమదానులేపన మనోహరగ్రీవుండును, వినోదమేదినీధరాయమాణరాజతగ్రావుండును, నఖండసర్వీయవ్యక్తసూక్తిశీలితానేకభావమోహకప్రకాశితానన్యదేవసామాన్య దివ్యప్రభావుండును, నభంగురసర్వయసంగరోపకరణతాసమంచితప్రపంచ దురహంకరణవంచనాచుంచుకించిదవదాతహాసితమాత్రసర్వాపిత పురత్రితయపూర్వదేవుండును, నగుమహాదేవుండు దను నవని కవతరించుట కనుమతించుటయుఁ బంచశరపంచత్వాఖ్యామండలితపుంద్రకోదండదండంబునం దుండి చిటిలిపడు బటువుకట్టాణిముత్తియంపుఁ బూసకరణి ధరణిజనపాతకప్రతతి కుత్పాతహేతు వై గగనపదంబు దెగి పడిన మిక్కుటంపుఁదోఁకచుక్క తేఁకువ మఱికతంపుటుప్పరిగకొనగదప్పి యుఱుకుబకదారిపారువామిటారితీరునఁ గుమారనారాచధారావిదారితధరాధరపివరసరణి నిర్గమించు రాయంచమించుఁబోఁడి పోఁడిమి హిమాద్రిమంజులనికుంజంబు నిష్క్రమించు పంచాననప్రమదకొమరున నమరపురవనాంతరాళతంతన్యమాన నిష్క్రాంతిమైన చౌదంతియొప్పిదంబున నంబరగవీలలామంబు పొదుగునం బరిస్రుతిం బగునురుక్షీరపూరంబుడంబున నాదేవదేవుపాటలజటాజూటంబు వెలువడి చిలువచెలువ చెలువలర, దంష్ట్రికలసెకలం దొలంగించు బలుచలువఁ బరివసతి నెలకొన, నలకమరిపలి పీఁపుచిప్పఁ దాఁకి యుప్పరం బెగసి జగదండక

ర్పరంబునఁ గుంటువడి మగుడు వేగంబడరఁ బుడమికి డిగి నలుగడల వెల్లివిరిసి పెల్లగుచుం జాలుకొని యిద్దరులు నేరుపము నుద్దవిడి నేలఁబడి వెడలి పులియ దుగుతపసికొడుకు వెనుకొనెడు పాలకడలి వడువున, వసంతసమయంబు నను సరించు కుసుమసముదయసమృద్ధిపగిది, విశదపక్షానుశీలనాలక్షితవినోద యగు కౌముదీసమితిరీతిఁ, గృత్తికావ్యక్తంబుననువర్తించు కార్తికనిశాచక్రవర్తిమూర్తి లాగునఁ, బరమభాగవతుననుగతికి హత్తు సత్త్వగుణసంపద విధంబున, వదా న్యమూర్ధన్యునకు ననుకూల యగుకీర్తి శాలికపోలిక, భగీరథురథంబు వెంట నంటి పంటవలంతికంటసరి సరవి మీఱి నీహారగిరికుమారి భాగీరథీప్రథాసమా కలిత యై యనేకనగరఖేటకర్వటీగ్రామటీకోటులందాఁటి జహ్నుమునిసవనవా టిపై నాటోపగరిమ నెఱపం గోపించి పుక్కిటఁ జిక్కంబట్టి యెట్టకేలకుఁ గరుణవుట్టి యాజటివరుండు కర్ణపుటి విడువఁ గనువడిం గదలి జాహ్నవీసమా హ్వయంబు మెఱయ నరిగి సాగరులపయిం బఱవ నయ్యేటి వరవ నమ్మేటియ ఱువదివేవురు నరేంద్రనందనులు సంక్రందనపురంబుఁ జెంది రంత భవదీయవంశ కర్త యగు సగరప్రణప్త సంతర్పితపితామహగురుప్రసాదాసాదిత ప్రాజ్యసా మ్రాజ్యవైభవుం డై యుండె. పుండరీకలోచనా! సమీచీన యుష్మాకీనకుల విజయవైజయంతి యన నీసురస్రవంతి మెఱయుచున్నది. మఱియు నీవియ న్నది జగన్నుతాపదాను లగు భవత్కులీను లఖిలజలనిధిమేఖలావలయభా రంబు భరియించుటం జేసి నిర్భరుం డయ్యు దుర్భరపురావసుంధరాభరణధౌరం ధరీలక్ష్యమాణ యగు బుభుక్షం బోనడవడంకుమెట్టకడఁ దోఁకవెట్టుకొని గట్టు చట్టుపల మట్టుపెట్టుతిట్టదెస మొగంబుగాఁ జాఁగి నిగిడి వేయుపడగలకోలందిఁ బూర్వపారావార లహరీ జలకణాసారధోరణీవిసారణపరాయణసమీరణకిశోరపా రణాకుతూహలి యగు నాదికుండలియన సహస్రథావిజృంభమాణప్రవాహగా హితపయోరాశి యై కానన య్యె నవలోకింపుము. 25

మ. అని మందాకిని భూమిఁ దిగినచర్యం జెల్పి యాలోకపా
వని వారిం గొనియాడి యావలికిఁ బోవ న్సుందరుల్ శోధకే
తనధూతశ్రమహంస మొక్కనగరోత్తంసంబు నీక్షించి యె
వ్వని దిప్పి దని రామచంద్రుఁ డడుగన్ వాచంయముం డిట్లనున్. 26

సీ. అఖిలమోహిని యైనహరిమాయచే వక్రి యమృతాపహృతి సేగునసురవరులఁ
జెగటార్చఁగుపితయై దితి మహేంద్రు ఱయుం దగుపుత్త్రుఁ బడయ వేడఁగ మరీచి

పనుపునఁ దపము నల్ప నగారి కైతవంబునఁ బరిచర్య నల్పుచు వినీతుఁ
డై యుండి యొక్కనాఁ డంఘ్రి నెన్నాళులంత నశుచియై కూర్కు నయ్యాలివకుక్షిఁ
గీ. దూఱి గర్భంబుఁ బవి నేను తునుకలుగ నొ, నర్చ నవి సప్తమారుతినాఁ జెలంగె
నాశరులతల్లి వసియించు నప్పుడిప్పు, రము గుశస్థలనమనుకాన రవికులీన 27
క. పాడమెగ సుకృతి యలంబస, యెడ నొకఁడు విశాలుఁ డనఁగ నిక్ష్వాకునకుం
గొడు కతనిపేరి దపుమున, కెడయాదు విశాల యయ్యె నిది రఘువీరా! 28
చ. సుమతినృపాలుఁ డేలుపురిఁ జూత మనం జని మువ్వు రాధరా
రమణుసపర్య గైకొని పురందరుఁ డేజడదారి నారిపైఁ
దమి గతశోకుఁడై పిదపఁ దాల్చె నజాండభరంబు నట్టిగా
తమజటి యున్నయాశ్రమపదంబు కుఱాగట త్రోవఁ బోవఁగన్ 29
క. పాషాణ మొకటి రఘుకుల, భూషామణి పదపరాగములు పైసోఁకన్
యోషాతిలకం బగుచుఁ దు, రాషాడరవిందగంధిరహిఁ జూపట్టెన్. 30
మ. మనువంశేంద్రుపదాబ్జరేణువు సయిం బాఱంగ నెమ్మోము కా
ను నెఱుల్ పొక్కిలి పాణిపాదములు కన్నుల్ పుష్కరచ్ఛాయ మ
య్యె నయారే యనఁ బద్మవాసనలు మేనెల్లం గన న్మోఁచియుం
జనుకోయి న్విడదయ్యె శైలగరిమస్వాభావ్య మయ్యింతికిన్. 31
గీ. అరిది యనఁగఁ జెల్లదె రజోగుణమె భేద, మునకు మోదమునకు మూలమగుట
రజమువలన వికృతి భజియించినయహల్య, ప్రకృతిఁ దాల్చె రామపదరజమున 32
సీ. తనచంచలతవాయ దని తపంబొనరించు తొలకరిమెఱుఁగొ యీతలిరుఁబోఁడి
హరసాంధ్యకృతిధాటి ధరకు జాఱినసుధాకరరేఖయేమొ యీకంబుకంఠి
వసుమతి తనపేరువాసింపఁ గన్న పైఁడిసలాకయేమొ యీబిసరుహాక్షి
తనచెలికాని కాముని కనంగుఁ జేసంగిన కృపాణి యేమొ యీనలినపాణి
గీ. యనఁదగు నహల్యయాతిథ్యమునకు నలరి
కౌశికుఁడు రాఘవులతోడఁ గదలి యంత
జనకమఖవాటి కరుగఁ బూజన మొనర్చి
యినకులునితో శతానందుఁ డిట్టులనియె. 33

— * రామలక్ష్మణులకు శతానందుఁడు గాధేయవృత్తాంతము సెప్పుట * —

శా. కన్యాకుబ్జపురి న్వసించునపు డీగాధేయుఁ డక్షౌహిణీ
సైన్యంబుం గొని యొక్కనాఁడు మృగయాజాతాశయానందుఁడై

వన్యం బ్రగుమ్మరఁ దోఁచు ఘుర్మముడఁగన్ వాసిష్ఠసద్మంబునం
దనూ్యనామరధేనుకౢప్తతదీయాతిథ్యసంతుష్టుఁ డై. 34

ఉ. ఈపసి రాచయింట వసియించుటకుం దగుఁగాక దక్కునే
తాపసి కంచుఁ దద్గవికతం బగునుద్ధతిపెట్టఁజేసి ధా
త్రీపబలంబు బ్రహ్మబలధిక్కృత మాట యెఱింగి చాపముల్
రోపముఁ బాఱవైచి మునిరూపముఁ దాలిచి తత్క్షణంబునన్. 35

చ. తప మొనరించు నత్తఱిఁ బతంగకులాబ్ధిశశాంకుఁ డాశయ
వ్యపగతశత్రుశంకుఁ డగునట్టి త్రిశంకుఁడు బొందితోడ ది
వ్యపదవికై వసిష్ఠు విడనాడి తదాత్మజులన్ దురుక్తిచేఁ
గుపితులఁ జేసి శాపము దగుల్పడి తన్ శరణంబుసొచ్చినన్ 36

ఉ. మాలతికంబు సూడక సమస్తఋషుల్ తనుఁగూర్చి వచ్చున
వ్వేళ వసిష్ఠసూను లొదవెం గద రాజకయాజకుండు చం
డాలపుసోమయాజి కని నవ్విన వారి యవాచ్యజాతులై
కూల శపించి వేలుపులు కుంభినికిన్ దిగమి న్సకోపుఁ డై. 37

చ. దివికిఁ ద్రిశంకుఁ బంపుటయు దేవవిభుండు తదీయకశ్మల
ప్లవపతివేషముం గని యిలం బడఁద్రొబ్బ నభంబునందు న
య్యవనిపు నుండఁబంచి భువనాంతరకల్పన మంత నబ్జసం
భవకృతసాంత్వవాదుఁ డయి మాని తపోభరితాంతరాయతన్. 38

క. పశ్చిమదిక్కున కరిగి వి,పశ్చిదపశ్చిముఁ డితండు బహువర్షము లం
దాశ్చర్యకృతాస్తోకత, పశ్చర్య వహించె భూనభశ్చరనుతుఁ డై 39

మ. నరమేధంబున కంబరీషుఁ డడుగం దన్ దల్లిదండ్రుల్ ధనా
తురులై యమ్మికొనం బశూకరణభీతుం డై శునశ్శేపుఁ డీ
కరుణాబ్ధిన్ శరణంబు వేఁడ నతనిన్ గాధాయుగక్రీణితా
మరుఁగావించి భజించె నిట్టి త్రిజగన్మాన్యుండు సామాన్యుఁడే. 40

క. వెండియుఁ బడమటిచాయని, తం డుగ్రతఁ బూనుకొన్న తపముఁ జెఱుప నా
ఖండలుఁ డలసుమనఃకో, దండుని వేదండ మైన తనుఁ బనుచుటయున్ 41

క. మేనక మానివిరక్తి భ,యానక రతిరాజరణజయానకనిభసిం
జానకనత్తరనూపుర, యానకళానుగతగాంగిహంసాంగన యై. 42

సీ. మించుతోడ రమించుమేఘంబు కైవడి వ్రేలుకొప్పాకనీటు గీలుకొలుప
మరుపతాక వహించుమకరచిహ్నము రేఖ సోఁగకన్గవ బెళ్కు సొగసుచూపఁ
బంసుగురే దాల్చు నిండుజాబిలిరీతి మొగము లేనగవుతో ముద్దుగులుక
నెలదీవఁ దళుకొత్తు నలరుగుత్తులక్రివి బటువుగుబ్బలు నేత్రపర్వ మొసఁగ
గీ. మహికి దిగివచ్చి తనయాశ్రమంబు కెలన, మెలఁగ నావేల్పుజవరాలివలను దగిలి
యలఘుకళలకు నిధిగాన నతనుశాస్త్ర, దేశికుం డయ్యె నప్పుడు కౌశికుండు 43
మ. నునుఁగెమ్మోవి జపానుబంధ మణఁపన్ నూగారు సామీరణా
దనచర్య న్మఱపింపఁ గౌను హరిచింతం బోనిడం గోకపా
లనదృష్టిం జనుదోయి మాన్పఁ జిరకాలం బీఘనుం డావిలా
సినితోఁ గూడి మెలంగి యంతట నుదీచి న్యోగియై యున్నెడన్. 44
సీ. వేలుపుదొరవీటి వేశవాటిమిటారిమిన్నల కిదిగదా మేలుబంతి
హయమేధముఖయాగయజనశీలురఫలాకలనల కిదిగదా కల్పలతిక
పపిచేత వసపోనిదివిజేంద్రరిపుతపోవితతికి నిదిగదా వేఱువిత్తు
జగమెల్ల గెలువఁ గెంజిగురుటాకుజిరావజీరున కిదిగదా జీవగఱ్ఱ
గీ. యనక కినుక శిఖాకృతి దనుకఁ దిట్ట నమరపతి పంపఁ దనదుడెందము గలంప
వచ్చు రుచిరోరురంభ యౌవనవిజృంభ, మానసంరంభ రంభ నిమ్మౌని వరుఁడు
క. తదనంతర మీతఁడు పూ,ర్వదిగంతరమున నిరంతరశ్వాసనిరో
ధదురంతతపోబిభ్య, త్త్రిదివుం డయి విలయతరణితేజఁగున మెఱయన్. 46
శా. బ్రాహ్మీవల్లభుఁడు న్వసిష్ఠుఁడు నిలింపశ్రేణియు న్నీవపో
బ్రహ్మర్షిప్రవరుండ వంచుఁ దను సంభావింప లోకోత్తర
బ్రాహ్మణ్యైకశరణ్యమంత్రజుషియున్ ప్రఖ్యాతి వర్తిల్లె నీ
బ్రహ్మజ్ఞానధురీణుఁ డంచు గణుతింపన్ మౌని సంప్రీతుఁడై 47
క. రాతిరి యచ్చట నుండి వి,భాతం బగుటయు నొసంగెఁ బ్రామినుకులప్రో
గ్రై తమ్ముల కనుఁ గ్రైతగు, జోతికి నఘ్యంబు దర్భసుమగర్భముగన్. 48
క. శ్రీరామలక్ష్మణులు సం,ధ్యారచితప్రణతులై నిజానుగతిన్ రా
వాటికి జనకపురాలం,కారము వివరింపఁ దొడఁగెఁ గౌశికుఁ డెలమిన్. 49

— * శ్రీరామునకు విశ్వామిత్రుఁడు మిథిలావృత్తాంతము జెప్పుట * —

మ. కిరిధారేయునికోఱ హీరఖచితక్రీడాద్రి, మున్నీరు చ
ల్వ రహింబాయనిచీర, మేరుగిరి జాళ్వాపీఁట, మిన్నేఱు బి

త్తరపుఁ హారము గాఁ జెలంగుధర సీతారత్నముం గాంచఁ దాఁ
బురుటిల్లైనపురీమతల్లి మిథిలం బోలంగఁ బ్రోలున్నదే! 50

మ. శివకోదండవిఖండనంబు పలుపన్ సీతానురక్తిన్ విదే
హావిభుం డున్నపురంబు డాయఁగల నీయత్నంబు చింతించి తా
భవచాపం బగుభీతి నిన్ను నతిచేఁ బ్రార్థింప నున్నట్టి మే
రుపురీతిం గనుపట్టె వప్ర మిచటన్ రోధోంతరవ్యాప్తమై 51

చ. జగతికిఁ గూఁతురై కలిమిజవ్వని జానకి యన్నమాఖ్య ని
న్నగర వసించి యున్నకతనం బెడఁబాయనికూర్మి కాశయం
బగపడఁ జుట్టఁబెట్టు కలశాంబుధికైవడిఁ జూడనొప్పు నిం
దగడిత పుండరీకకుముదావలిధాళధళీయుతాంబువై. 52

చ. ఇప్పురి గొప్పయుప్పరిగ లిక్కువ పెక్కువహించు మించులై
రొప్పులకుప్పలుండ విడనొల్లని నల్లని మబ్బులో యనం
దెప్పలఁ దేలుఁ దన్ముఖవనేరుహసౌరభవారిరాశి నె
ల్లప్పుడు దూర*ఖేచరవనాగతసాంద్రమదాళిమాలికల్. 53

మ. మినుకుంబైఁడిమెఱుంగుమేడ లిచట న్మిన్నందియుండం గనుం
గొని యాదిత్యులు రత్నసానువులు పెక్కుల్ దోఁచె నౌరయ్య! ప్రా
క్కనకక్షోణిధరంబు శంకరుఁడు విల్లా వంచిన న్వంచుఁగా
క నికేతంబులు మాకు లేవె యనుచున్ గర్వింతు రత్యున్నతిన్. 54

చ హరిహయనీలకీలితమహోత్తరగోపురకాంతిధోరణిన్
దరణి భ్రమించి నీకుఁ దగునా యమునా పడిసుళ్లఁ జెంద నా
గరుఁ బెడఁబాసి వచ్చుటకుఁ గారణ మేమి యనం దదీయవా
ఖరికి నగు న్సరీతతి పతాపక నిప్పరిమింటిచాయలన్ 55

క. పరిమిళితాగరుధూప, స్ఫురణంబై యిచట ధరణిసుత రతనపుటు
ప్పరిగ గగనారవిందము, సురభియనుట నిజ మొనర్చు సురతతిమదికిన్ 56

శా. ఋగ్వేదార్ణవకర్ణధారులు, యజుశ్శ్రీవల్లభుల్, సామస
మ్యగ్వైదుష్యనిధుల్, భృతద్వివిధమీమాంసారిరంసుల్, శ్రవో
దృగ్వాణీపరిణేత, లక్షచణోక్తివ్యాపకుల్, సాహితీ
భృగ్వంశంబులు, జాణ లన్నికళలం దీప్రోలి విప్రోత్తముల్ 57

* ఖేచరవనము = నందనవనము

ఉ. ఈవికిఁ జాల దర్ణవమహీస్థలి, * పోరికిఁ జాల దీర్తిలో
కీవరవీరలోక, ముకుకీర్తి వసించుట కిమ్ము కాదు రా
జీవభవాండ, మిన్నగరిఁ జెన్నగు రాచకొమాళ్ల కన్న దో
నావశమా గణింప రఘునందన వారిగుణప్రభావముల్ 58

గీ. ఒకరొకరి యింటిముందటి యుదిరిపసిఁడి, మేరువం తేసి రాసులై మెఱయుననఁగఁ
దెల్లబేగడకొండ యాస్తి యగునలకు, బేరుఁ డెనయాని యీపీటి బేరులకును.

ఉ. ఏరులసంఖ్యఁ జెప్పుటకు నెవ్వరికి న్వసపోనిదారిఁ గా
శ్రీరథరిత్రిఁ బైరులు సమృద్ధి వహింపఁగఁ జేసి గోగణా
ధారత రాజశేఖరవతంసములై సయిదోడు గంగకు
న్వీరికిఁ బోల్కి చెల్లు నన విష్ణుపదోద్భవు లుందు రిచ్చటన్ 60

మ. వినువీధిం జనువప్పు డిప్పుగముఁగో వేతండతండంబు చె
క్కున నెక్కొన్నమదంబు లంబుజవిపక్షుం జెంద పెంపొంది కం
దను పేరం దనరారుఁ గాని భువనఖ్యాతావదాతాంశుసాం
ద్రునకుం జంద్రునకుం గళంక మను టెందుం జెప్పఁగా నొప్పునే 61

మ. చరణాబ్జంబులు సాది కుర్విఁ గదియం జాఁగు న్రయప్రౌఢిఁ జి
త్తరుతేజీలను మించుఁ దిన్ననడన్ ధాటిం బరీక్షించుచో
శరధుల్ దాఁటి చిప్పుక్కున న్మరలు వాజానేయరత్నంబు లి
ప్పురి నారట్ట కరూశ బాహ్లిక శక ప్రోద్భూతభావోన్నతిన్ 62

మ. కొఱంతం జెందనిచందుకుం డసుగునం గూర్మాకృతిం జొప్పడం
దరిత్రా డై తోలుకారుమించు లమరన్ సౌందర్యమాధార్యచేఁ
జెఱకున్విలుంగిఁ గిణీజోడు చైత్రయుతుఁ డై శృంగారసారాంబుధిం
దరువం గల్గిన వేల్పుచెల్వ లిచట న్వర్తిల్లువారాంగనల్ 63

ఉ. చిత్తరుచిత్తరుల్ నడభజించి రనన్ జిగినీలి కాసె ద
ట్టొక్కిత్తెము పాత్రకత్తియల కొజ్జలకంబు వహించి కోహళుం
దత్తిలు నైనఁ గా దనెడునైపుణి మార్గవిధంబు దేశియుం
జిత్తము కేలఁ బూని వినిపింపఁగ నోపుదు రిందు నట్టువల్. 64

ఉ. సంగరభోజి కాస్తి యగు జంత్రము, గాత్రమునందు రక్తిచూ
పం గొఱగాఁడు, చాలఁ డలపావని రాగము విస్తరింప, నెం

---

* పోరికినాలమీ—అని మూ.

చం గోదుకుంబ గాశ్వేతరసంజ్ఞలకున్ శ్రుతిదప్పనంచు వీఁ
కం గయికోరు ముజ్జగముగాఁ బల నిచ్చటి గాయకోత్తముల్. 65

క. ఉలు ముతిమినట్లు భరముం, దరిలీపుమిటారిపలుకుదారి నయంబు
న్మెఱయింపనేర్తు రిప్పురి, నెఱమద్దెలకాండ్రు వాద్యనినదప్రౌఢిన్ 66

ఉ చక్కెరమోవి కాటు, దమసానులచీరలవల్లెవాటు, లేఁ
జెక్కుల గోటినీటు, మెయిఁ జెల్వగు కీల్జడవాటు, నార్జవుం
జెక్కుఘటింపఁ గుంకుమపటీరకురంగమదాదివాసనల్
సొక్కులిడ న్నడ స్వటులు సోలుదు రిచ్చటవేశవాటులన్. 67

చ పలుతెలినిగ్గు మొల్లగమి, బాహులు చంపకమాలిక, ల్మొగ
బులు వికచారవిందములు పొన్నలు నాభులు, వాలుఁగన్ను లు
త్పలములు నై చెలంగ బహూతం గనుపట్టు వసంతలక్ష్మి ల
ట్లలరుల జట్టిగొందురు విటాళియ మిచ్చటిపుష్పలావికల్. 68

చ మొగముల తమ్మివాసనకు మూఁగెడు తేఁటులఁదోలు కేలి కై
చిగురులమేపరు ల్గదియఁ, జిల్కలు పల్కులఁ జేరఁ గీరముల్
బెగడఁగ, మించు నందె రవలిం గలహంసలు రా, ససైన్యమై
తగుమరుమించుచుఁబోణి కెనదాలుతు రిచ్చటిశాలిపాలికల్ 69

క. జనకుఁడు నిమివంశయశో, జనకుఁడు నిజకీర్తివిజితశారదఘనతే
జనకుఁడు పటుబోధనిరం, జనకుఁడు పాలించు దీని సరిసాస్థానిన్. 70

మ. మొగలిం గేదఁగి రేకు, వంశకుహాళి న్మృత్యంబు, చత్రాతిలో
* మొగజాత, శ్కనఁటిన్ మిటారి కపురంపుంబల్కు, గారాకుఁదీ
వగమి న్లేఁజిగు రుద్భవిల్లునటు లీవై దేవయాగక్రియా
జగతిం బాల యొకర్తు సీత యనుసంజ్ఞం గల్గి వర్ధిల్లఁగన్. 71

మ. కటి దోడ్డై కననౌటఁ, గన్గవకటాక్షశ్రీలగర్వంబు చూ
పులఁ జన్నుల్ మొనసేసి యుంట, బగడం బుం దాన్కన న్మోవి పూ
నుటఁ, దారుణ్యపు బందుకట్టగొంట మేనుందీవకుం జెప్ప కె
చ్చటికో పోయె మిటారి బాల్య మసమాస్త్రప్రాప్త దౌర్బల్యమై. 72

* మొగిజా యనుటకు మొగిజాయని ప్రయోగించెను.

చ. గొనబుటొయారి నెన్నడలు కొప్పున కందుట చూచి వానికి
న్ననలకుఁ దామ రాఁగలుగునంటు గణించి నిజోపమానరో
జన మొనగూర్ప వేఁడుటయుఁ జంపక మిందుకు సమ్మతింపమిం
గనకలతాంతవాటిపయిఁ గంటు వహింపఁగఁబోలుఁ దుమ్మెదల్. 73

క. విరితేనె మేపరులకున్, హరినీలపుసరుల కిరుల కబ్జాక్షి కురుల్
గురులై వెడవిలుతుని బెడ, గులుకులై తగ నెమ్మిపురుల కొకదాఁపరులై 74

ఉ. నీ వికఁ బాల ముంచినను నీళ్లను ముంచిన మే లటంచు మీ
లావిరిఁబోణికన్నుఁగవ కాశ్రితవృత్తి వహించి తత్కటా
క్షావళికాంతిపూర మమరాపగ మై యమునాస్రవంతి మై
తావుకొన న్భజించె నమృతప్రభవానిమిషత్వసంపదన్ 74

క. శ్రీలగు పీనుల సంగతి, నాళీకత బెగడు కలికినయనమ్ములపై
వ్రాలినమదాళిమాలిక, పోలికఁ దారకల సొలపుపోలుపు వహించెన్. 75

శా. ఆవామేక్షణనాసఁ బోలుట కనర్హం బౌటనో మిక్కిలి
న్నువ్వుంబువ్వుఘనంబు దాళనిగతిం దోఁచె, న్మహీమండలిం
దావమ్యో న్నరసాళి గర్హ్యరుచికి న్నొంపంగి, వంశంబు ము
క్తావాసం బగుచున్ విరక్తయతిచిహ్నం బయ్యె నూహింపఁగన్ 76

గీ. నెలనెలకు భానుమండలిఁ గలయుఁ జంద్ర
బింబ మందురుగా కిందుబింబమందు
నరుణబింబంబు గలయునే యరు దనంగ
మొగమున గొసంగు నొకరీతి ముదితమోవి. 77

OSMANIA UNIVERSITY
COLLEGE LIBRARY.

చ. హరమకుటావతంస మగునర్ధసుధాకరుఁ డష్టమీనిశా
కరుఁ డెదిరించి లొచ్చగుట గానఁబడంగ నపాంగమాలికా
పరిచితకాళిమ న్నిటలపాలికపై నిడి మోయఁబోలు నీ
సరణి నన న్బొమ మెఱయు జవ్వనికి న్నెలవంక బాగునన్. 78

క. చిత్తజుఁ డను దొమ్మరి లా, గెత్తి వడిం దూఁటి చనఁగ నిడినకడాసీ *
బెత్తపువలయములో యన, బిత్తరితాటంకయుగము బెడఁగై తోఁచెన్. 79

గీ. చిగురువిలుతుపగతుఁ డగు నుగ్రునకు శేఖ, రత్వ మొందు తనకొఱంత దీఱ
నర్ధచంద్రుఁ డలిక మై తోఁచెనేమొ యీ, మదనజనని యైన మానవతికి 80

* "కడాసీ" యని దీర్ఘమెట్లు వచ్చెనో.

మ. కలువల్ మంకెన కుందచంపకములుం గందోయి కెమ్మోవియుం
బలుచాల్నాసయు నౌటఁ దమ్మి తలఁచుం బద్మాస్యమో మెల్ల నా
బలఁగం బంచు, మృగాంకుఁ డట్ల పొగడుం బల్కుల్ సుధల్ చిన్నివె
న్నెల లేనవ్వు కపోలముల్ కళలు నై నిచ్చల్ ప్రకాశించుటన్. 81

మ. సహజశ్రీహరిణాంకపంకరుహముల్ సౌందర్యదాయాద్యాతి
స్పృహచే దర్పణబింబదంభమునఁ దన్ జేరం గృపం గారవిం
చి హాసాక్షిద్యుతిఁ బంపకం బిడి భృతజ్యేష్ఠత్వముం దమ్ముల
న్గ్రహియుం బూన్పఁగఁబోలు బాలమొగ మా రాజారవిందంబులన్. 82

క. సంకుమదంబు వహించియు, సంకుమదం బణఁచు నౌర సతికంధర యీ
నాంకావహాజయకాహళ, శంకావహమ్మగు నినాదచతురిమయుతమై 83

మ. కులుకుల్ నేర్చెను పైఁట మాటుగొని రేఁగుంబండ్లు పూగిఫలం
బులు మాలూరశలాటువు ల్లికుచము ల్పూబంతులుం దమ్మిమొ
గ్గలు తాళంబులు నారికేళములు చక్రంబుల్ నునుం బైఁడికుం
డలునుం గొండలు నై చెలంగెఁ గుచము ల్నానాఁటికిన్ బోఁటికిన్. 84

చ. జనకునిపట్టిగట్టిజిగిచన్గవ సామజకుంభదంభనో
దనగరిమ గ్రహించు టరుదా ? కరిదారణకారియైనయా
కనకగిరీంద్రధన్వివరకార్ముకముం దునియించుప్రాయపుం
ఘనతవహించి యున్న దనఁగా నిఁక భానుకులాధినాయకా 85

చ. నడు మతిసూక్ష్మ మైనకతనన్ రతినర్మసఖుండు సిబ్బెపుం
బాడ ననుగబ్బిగుబ్బకవఁ బుట్టెడు రాయిడి కావలగ్నముం
జడియఁగనీక యానికయొసంగిన నీలశలాకపోలికం
బడఁతుకరోమరాజి కనుపండువు నిచ్చు జనంబు చూడ్కికిన్ 86

చ. ఘనుఁడు గదా విధాత సతికా నణుమాత్రమునన్ ఘటించినాఁ
డని చరణాబ్జరేణుపరమాణువుచే మునిసార్వభౌమ గే
హినితనువల్లి యెల్లసృజియించిన నీమెదుటన్నుతింపఁ బో
యినభవదీయచిత్తమున కేగతి వింతయగున్ రఘూద్వహా. 87

గీ. కౌనుసోయగంబు గగనంబు నుతిఁజుంప, ననుచుఁ గన్న పిన్నజనులు దలఁపఁ
దనకుఁ దానె తోఁచె వనితపాక్కలికి వ్యవహారిఁ బ్రసిద్ధి యద్భుతముగ. 88

చ గురుకుచబాహువల్లరులకుం దమపాలిటిపుణ్యవాసన
స్మరులుగ నోచినార మని చంపకమాలిక లుండఁ బంకసం
కరములు తమ్మితూఁడు లురుకాండబలంబువహించి బల్మినన్
సిరిఁ బచరింపఁ దత్తనువు చిల్లులు వోవఁగ నాడరే జనుల్. 89

సీ వేణిబంధమయూరవిందబంధుకుమారికాసమాకలితసైకత మనంగఁ
దారుణ్యహిమకరార్ధకిరీటశుద్ధాంతవిహారణోచితమణిద్వీప మనఁగ
రతిమన్మథవివాహరచనామహోత్సవప్రకటితకనకవేదిక యనంగ
హరిశరాసదురాసదాధిరోపణపణగ్రహమనోరథరథాంగం బనంగ
గీ. భృతసుధాకారమేదినీకృతి జుగుప్సి, తాశయుకు శేశయుభవప్రయత్నగౌర
వస్ఫురత్తైజసక్షోణివలయ మనఁగ, బాలిక పిఱుందు కన్నులపంట వయ్యె. 90

చ అతిశయరూపరీతి కరభాలికిఁ జొప్పడఁబోదు హస్తినీ
పతులకరంబులు న్మలినభావము దోఁచు ననంటి కంబముల్
గతమృదుశీతరాకృతులు గాన మనోజ్ఞతయు న్సువర్ణజి
ద్ద్యుతియు మృదుత్వముం గలతలోదరియూరుల కెవ్వి పోలికల్ 91

చ తలిరుకటారికాని బలుదంటదొనల్ వెనువెంట నంటు ను
జ్జ్వలశరశాలిసార మొదవ న్మకరాంకము లూని హేమకా
హళగరిమన్ జగత్త్రయజయంబు వహింపఁగఁ జేయునట్టి యు
జ్జలరుహపత్రనేత్రమృదుజంఘికల న్నుతియింప శక్యమే. 92

క కంజనయనాశిరోమణి, కిం జరణయుగంబు సొబగు కెంజిగు రగుటన్
సంజాతకోరకంబు ల, నం జితతారకములైన నఖములు మెఱయున్. 93

సీ. రాజీవచర్యధుర్యతఁ బొల్పడినఁ గాక ఘనకూర్మరేఖ చేకొనినఁ గాక
వసుమతీభరణాలాలసత కోపినఁ గాక మతకరిహరిదారి మనినఁ గాక
దళితారి విక్రమోద్ధతిఁ జెలంగినఁ గాక రాజహరితకు నేర్పడినఁ గాక
మణివితానాయోధ్యమహిమఁ జెందినఁ గాక కోటుకుటెక్కు నెక్కొనినఁ గాక
గీ. శ్రీఘనోన్నతి కలికి మై చెలువు నెఱపి, కాక చెలి పాదయుగళి మీఁగాళ్లు పిఱుఁదు
నెన్నడుము చన్నుఁగవ మోము చిన్నిమోవి, నాస వేనలి యొకని కెన్నంగఁదరమె.

క. ఈపగిది న్నవయౌవన, మై పరఁగఁ దనూజపెండ్లి కాజనకుఁడు ధా
త్రీపముదాక్షేపణమగు, చాపారోపణము పణము సలిపెఁ గుమారా 95

క. అని యీగతి మునితిలకుఁడు, ధనువిలుతుని చిలుకుటమ్ము నాటినచందం
బున డెందంబున సీతా, వనితామణి గిలుకొనఁగ వర్ణించుటయున్ 96

క. ధరణికుమారీకుచభర, పరిరంభము గోరు రామభద్రుని మదికిన్
మరువిల్లు మేరువయ్యెన్, హరువిల్లు నమేరువయ్యె నతివైచిత్రిన్ 97

వ. ఇత్తెఱంగున నందత్తపస్వికీర్తితం బగునమ్మత్తకాశినీరత్నంబు శంభుచాపాధిరోపణప్రయత్నంబు చిత్తంబున హత్తింప నక్షత్రవర్తనాయత్తతల నత్తమిలు వృత్తంబుల నిమిత్తంబువలన సత్రపోదాత్తులై యుత్తమక్షత్రియకుమారు లగు విభాకరనిశాకరుల గివి, దేవతావిగ్రహాపరిగ్రహాభావ భావనావిలకుమారీలతో రరికాముఖరపామరధరామరానీకదుర్వివేకం బపాకరించుటకు భూచరులలోచనంబులకు గోచరించిన యనింద్యసౌందర్యసాంద్రులగు నింద్రోపేంద్రులచందంబున, నిజాపకారకారణశుచిస్ఫురణ కయనం బగుభవత్తృతీయనయనంబు లీలఁ, గలహావేళాకుపిత శైలాధిపదుహితృ చరణకిసలయ విలసితాలక్తరసవ్యతికరానువేలముకుళితం బొనర్చియుఁ బెచ్చుపెరుఁగుమచ్చరంబు లిచ్చలం బాయక తదీయకోదండదండంబు ధరణీమండలంబునం దుండుట యెఱింగి ఖండించుటకుఁ బంతగించుకొని యేతెంచిన లతాంతశరవసంతులకరణిఁ, దెఱగంటి కలువకంటు లెటువంటి యొప్పులకుప్పలైన తెప్పపాటు వాటిల్లక చూపుటారపులం దరిది దోఁప దని తత్పరివారపారిప్లవేక్షణాకటాక్ష వీక్షణప్రేక్షణీయు లగుట నైజగతి నవతరించిన జయంతనలకూబరులహావణేశ, మహీభర తృణగ్రాహీకృతమహానీలశకలబృందంబు లగు చికురబంధంబులును, సౌగంధికవనీశాంధవస్తనంధయకుటిలతాచపేటీపాటవనిరాఘాటంబు లగులలాటంబులును, జాంబూనదరసవిలిఖితశ్రీలకు సవర్ణంబు లగుకర్ణంబులును, ధనుర్లతల వంపుదింపులకుఁ దెచ్చుకోమరుగల కనుబొమలును, గమలదళవిదళనావహచరిత్రంబు లగునేత్రంబులును, నపత్రాకృతిభరితచాంపేయకళిక లగునాళికలును, ముకురనికరాపిధానకరవైశద్యవిశాలంబు లగుకపోలంబులును, బింబఫలకదంబకమదంబున నతనుఘోటఘాటినుద్ఘాటించు తావులకుఁ దావు లగుమోవులును, నవీనకుందకోరకతపశ్చారికారకోదంతంబు లగుదంతంబులును, ననౌపమ్యావాహానానుకూలహిబుకంబు లగు చిబుకంబులును, పర్వదినశర్వరీమాత్రపరిపాలితాఖండమండలపయోరుహాభియాతిస్మయావలోకనస్మితోన్ముఖంబు లగుముఖంబులును, శంఖసంఘాధికదరత్వ సంపాదన ధురంధరంబు లగుకంధరంబు

లును, సమదవేతండశుండావితానచాంచల్య దానసన్నాహము లగు బాహువులును, జగదభయవితరణశరాసనాకర్షణపురస్సరణసంజనిత కీర్తిపుంజమంజిమవిశంకాకారి హీరకంకణాలంకృతప్రశస్తంబు లగుహస్తంబులును, విపులతరకవాటవిఘటనాతిదక్షంబు లగువక్షంబులును, సింహసంహననత్వయాథార్థ్య బోధావధాను లగుకౌనులును, జలభ్రమిమావిభ్రమప్రదాయిగంభీరిమాభిశోభు లగు నాభులును, నంతరీపంబుల నకూపారంబుల ముంపఁజాలు నతివర్తులాకృతిఘనంబు లగుజఘనంబులను, సకలభువనజలజనయనామానవప్రవిర్భేదనప్రోద్యమాన శిలికేలినీరమణపాణికీలితగదాయుధానుకారచారువు లగునూరువులును, సంతతస్పర్ధాధురీణతూణీరజాతానీతశరసంఘ లగుజంఘలును, నభినవప్రవాళమ్ముల నధ్యుషితసాలమ్ములుగావించు చంచదారుణ్యాశరణమ్ము లగుచరణమ్ములును, మఱియు సరయుగమనంబులతో యాగభాగంబులకుఁగా మున్న నుశ్రుతచ్యవనజటిలధారేయు లగు నాశ్వినేయు లన గాధేయు వెంబడి నడచు నభిరామలక్ష్మణు లగురామలక్ష్మణు లాత్మీయరామణీయకనిరీక్షణక్షణత్వరాసమారుహ్యమాణకాంచనప్రాసాదమంచోపరిప్రవేశ పౌరశాతోదరీనిశాతదృక్కోణరుచిగణవిసార్యమాణదరవికసదుత్పలపలాశవర్గం బగురాజమార్గంబు నంక్షిప్తలకలితహాలకులికకలశతామరసచామరపతాకాతపత్రాదిరేఖాంకంబుల నలంకరించునవసరంబున 98

— • రాముఁడు శివునివిల్లు విఱుచుట • —

సీ. ఘనరేఖతో ఘనాఘనరేఖ చెలిగాఁగ మెఱుఁగుఁజామనిచాయమేనివాని
రాజీవపత్రేందిరాజీవదాయిగ దోయి నాఁ జనుకన్నుదోయివాని
రాకారమాసోదరాకారసౌందర్య మోముచక్కనిముద్దుమోమువాని
యుగలీల నిభహస్తయుగలీలలితరీతి కేలికయగు కేళికేలివాని

గీ. దరముచెలువంబుఁ దఱుముకంధరమువాని, నరరి నురరీకరించు పేరురమువాని
రాము సౌమిత్రిమైత్ర్యభిరాముఁ జూచి, పౌరులు భజించి రక్షిసాఫల్య మపుడు.

మ. పౌలయుల్కు న్నుడిగొన్నభూమిజనతద్భ్రూవల్లిచే మూరచా
పలతాటంకృతి దోఁప రాముఁ డది పైఁపం జాలియో శూలిబ
ల్విలు మోపెట్టి తదీయ భంగసమయావిఖ్యాతనాదార్తి దై
త్యులఁ దార్ప న్మునివెంట నేగ నిమిషంశోత్తంసునాస్థానికిన్. 100

గీ. ఏగి తనరాక విని మున్న యెదురుకొన్న, జనకు నినపర్య గన్న యామునులమిన్న
కన్నుసన్నఁ దదానీతకార్ముకం బు, తండు గీలించె డాకేల బెండులీల. 101

మ (1) ధనువంశం బది విష్ణువంశ మగునాధానుష్కధారేయుచే
మనువంశంబుగలిగా గుణోన్నతి వహింప న్నోఁచి యంత న్వదే
హానరేంద్రాత్మజమానసంబుక్రియ వేగాకృష్టమై లేఖలో
కనికాయామెమదంబు కైవడి విభగ్నం బయ్యెఁ జిత్రంబుగన్. 102

సీ. ప్రతిపక్షవిక్షోభశితపక్షవిక్షోభకరుణాంబుదకదంబగర్జ యనఁగ
భుజమందిరాసాది విజయేందిరాదాన సమయపుణ్యాహఘోషం బనంగ
మహికుమారీకరగ్రహణసంఘటిత మాంగళికసంగీతవాఖరి యనంగ
నాసురాన్వయజిగీషాసముద్యతమహాప్రస్థాన భేరికార్భటి యనంగఁ
గీ. జండకరవంశమండనోద్దండబాహు, దండకృతమండలీకార ఖండితేందు
ఖండకోటీరకోదండకాండరవ మ,జాండభాండంబు గుమ్మని నిండికొనియె 103

క. జనకుం డంతట రఘుపతి,కిని సీతకుఁ బెండ్లి సలుపఁ గృతనిశ్చయుఁ డై
తనుఁ బిల్వఁబంప మిథిలకుఁ, జనుదెంచెం బఙ్క్తిరథుఁడు సమనోరథుఁ డై 104

సీ. కననోఁచుతిలక మెవ్వనికీర్తి నప్సరస్తోమసంగీతగోష్ఠీముఖంబు
తలిదండ్రు లనుబంధములకుఁ బాలయ్యె నెవ్వానిచేఁ బరతత్త్వ మైనవేల్పు
మనియె రాజన్వతి యనఁగ నెవ్వనివంక మున్నీటిమొలనూలి ముద్దరాలు
దురమునం దరిజాతదుర్దశ విడుచు నెవ్వనికేతుదశ చూచి వజ్రపాణి
గీ. అట్టియజుపట్టి కెదురుగా నరిగి పురికిఁ, దోడుకొని తెచ్చి రతనపుదొడ్డనగరొ
కటి విడిది చేసి తలఁప శక్యంబు గాని, యులుప వట్టించి నిమివంశతిలకుఁ డంత.

మ అనుజుం డైనకుశధ్వజుం జితసుధన్వావాప్తి సాంకాశ్యప
ట్టనరాజుం బిలిపించి యాఘనుఁడు తోడన్ రా నయోధ్యాధినే
తనికేతంబున కేగి యున్నయెడ మార్తాండాన్వయాచార్యుఁ డి
ట్లను బాంధవ్యకథానుబంధమధురవ్యాహారధౌరంధరిన్. 106

మ మను విక్ష్వాకు భగీరథుండు రఘువు న్మాంధాతయు న్మున్నుగాఁ
గ ననేకు ల్గలరే కదా రవికులఖ్యాతుల్ నృపుల్ తత్ప్రసి
ద్ధి నవీనోన్నతిఁ దాల్చు పఙ్క్తిరథుఁ డిద్దివ్యోపకృద్ధన్విక
న్ననతిశ్లాఘ్యులు రాముఁడున్ భరతుఁడున్ సౌమిత్రులున్ భూవరా. 107

---

(1) ధనుర్వంశమనుట ఇది యపప్రయోగము.

ఉ. పావనజాతబంధుకులుఁ డీనిమివంశ్యునితోడి బాంధవ
శ్రీవచరింపఁ జూచుట శచీధవుఁ డీశుఁడు వీయమందిన
ట్లై వెలయించు నింకఁ గన నానగభేదనశక్తి రామునం
దావహిలు న్మహీదుహితయం దగు నింద్రజయానుకూల్యముల్. 108

ఉ. వింట గుణంబు గూర్చి రఘువీరుఁడు సంటవలంతి గన్నవా
ల్గంటిఁ బరిగ్రహించుక్రియ లక్ష్మణుఁడు న్నిజకీర్తిసంపద
న్వింటికి సద్గుణాప్తి యొదవించుటఁ జేసి వరించుఁగాక నీ
యింటనుమించుమించుపహసియించు నిభోర్మిళ నూర్మిళ న్నృపా. 109

క. భరతుఁడు శత్రుఘ్నుండును, వరియింతురు భవదనుజభవల మృదులవచ
స్సురభిలకాండవి మాండవి, ధరణీశ్రుతకీర్తి యనఁగఁ దగుశ్రుతకీర్తిన్. 110

— * శ్రీరామలక్ష్మణభరతశత్రుఘ్నులవివాహసన్నాహము * —

గీ. అని వసిష్ఠుఁడు తనయోపయామలగ్న, నిర్ణయ మొనర్ప సాకేతనేతవిడిది
వెడలి నిజగేహమున కేగి వీడలంక, రింప మిథిలేశ్వరుండు సాటింప నవుడు. 111

చ. అలికిరి కస్తురిన్ గృహము లన్నియుఁ గుడ్యము లెల్లఁ గుంకుమం
బులు గొని పూసి రెల్లకడ ముగ్గులు వెట్టిరి క్రొత్తముత్తియం
బుల మఱి వీథివీథులను బూన్చిరి పచ్చలతోరణంబు లి
చ్చెలువునఁ బట్టనంబుఁ గయిసేసిరి పౌరు లనేకవైఖరిన్. 112

చ. తొగచెలితాలిజోతి హిమతోయముఁజిల్కఁ గిరీటిపచ్చతా
నిగనిగ లల్క ముత్తియపునిగ్గులు ముగ్గులు వెట్ట దట్టపుం
బగడపుఁజాయ జాజు నినుపం గనుపట్టు విదేహరాజు హా
న్నగరునకుం బరిష్కరణనాటిక లేటికి మాటిమాటికిన్. 113

— * మంగళస్నానవర్ణనము * —

వ. అనంతరం బంతరంగసంగతానందుం డగుశతానందుండు పరిణయోచితా
భ్యుదయకాలికకరణీయంబు లాచరించి పంచశరవీరసంచాలిత సువర్ణపాంచా
లికల పోలికల మేలికలం గీలుకొను జనకజాదిబాలికలం గైసేయుం డనినఁ
దదీయాలిక లగువిధుకలాలికలు లాలికలగుచుఁ దొలుదొలుత జగతీకుమారిం
గూరిమిం జేరి రయ్యెడ. 114

సీ. సిరసంటు జవ్వాజిచే నొక్క మృదుపాణి జలకమార్చె నొక్క జలదవేణి
తడియొత్తె జిలుగుపావడచే నొకమిటారి కట్టె నంశుక మొక్క కంబుకంఠి
ననదండ నిమ్మకీల్జడను జుట్టె నొకబోటి దిద్దెఁ జిత్రక మొక్క ముద్దుగుమ్మ
యలఁదె గంధము నొక్క హరిచందనామోద తొడిగెఁ గంచుళి నొక్క పడఁతిమిన్న
గీ. తీర్చెఁ గాటుక నొక్క యిందీవరాక్షి
మెత్తె లత్తుక యొక్క చాంపేయగంధి
పూన్చె మణిభూషణము లొక్క పువ్వుఁబోఁడి
చూపె ముకురంబు సతి యొక్క సొబగులాఁడి 115

క. సతు లట్లూర్మిళ మొదలగు, లతకూనల కతులమంగళస్నానాలం
కృతు లొనరిచి హిమభూభృ, త్పతిసుతకడ నిలిపి రంత దశరథునగరన్. 116

మ. అలివేణు ల్రఘుసూను మాంగళికపీఠాసీనుఁ గావించి ము
న్నలికంబందు శుభాక్షతంబు లిడి కల్యాణీజను ల్శోభనం
బులు వాడ న్సిగఁ జుట్టియున్న తళుకుంబొందామెతు ల్వీడ్చి కుం
తలము ల్దువ్వి తలంటి రింపుగులుక న్సంపంగితైలంబునన్. 117

గీ. మలయజోద్వర్తన మొనర్చి మరకతంపుఁ, గొప్పెరల వాసనజలంబుఁ గుందనంపు
బిందియలఁ గొందఱిందీయనిందుముఖులు, జలకమార్చిరి మనువంశతిలకమునకు.

సీ. కలువరాజిగిమిన్న చలువ దువ్వలువచేఁ దడి యొత్తి రధికసౌందర్యనిధికి
వలిపె హొన్నంచుదోవతియు సౌవర్ణాంబరముఁ గట్ట నొసఁగిరి రాఘవునకు
పసుపంపు రవాదివిరిసరు ల్చికురబంధమునందుఁ జుట్టిరి దాశరథికి
ఘనసారహిమవారికలితకుంకుమపంక మలఁదిరి తరణివంశాబ్ధిమణికి
గీ. మకరకుండలకేయూరమకుటహార, కాంచికాదామకటకోర్మికానికాయ
గండపెండార*ముఖపరిష్కారనివహ, మునిదలు ఘటించి రఖిలదేవోత్తమునకు.

మ. కలకంఠీమణు లీగతి న్రఘుపతిం గైసేసి యాళీవిమాం
గలికాభ్యంజనమజ్జనాచరణలం గైసేయఁ బాటీరపం
కలతాంతాభరణానుకారితచలత్కల్పావనీజాతరీ
తులఁ గావించిరి లక్ష్మణున్ భరతు శత్రుఘ్నున్ బ్రమోదంబునన్. 120

చ. పతికరచారులీలఁ గనుపట్టెడు పెండ్లికొమాళ్ల కంబుధీ
శ్వరుసతి యింద్రురాణియు నివాళికి నెత్తు పసిండివెండిప

* గండపెండారము ఈ తెనుఁగుపదము సంస్కృతసమాసమధ్యమున నిముడ్పఁబడినది. దీని సాధుత్వము చింత్యము.

శ్లీరములరేఖఁ దత్సమయలేఖవిరోధివిదారిదోర్యుగ
స్ఫురదరిపాంచజన్యముల పోల్కి రవీందులు దోఁచి రంతటన్. 121

సీ. పంచధ్వానిరవద్యభద్రవాద్యస్ఫీతాన మానందముఖరాబ్ధి ననుకరింపఁ
గరదీపికాకోటి ఘనతరతారకాపటలీవిలాసమ్ము పరిభవింపఁ
బాదచారినరాధిపకిరీటసందోహ మబ్జకోరకభావ మభినయింప
మౌక్తికచ్ఛత్రచామరదామరచ్ఛాయ కౌముదీరేఖ వైఖరిఁ ఘటింప
గీ. గురుకవిబుధానుసరణి సోదరులు వెలుప, నెక్కినగజంబు గగనంబుటెక్కు గొలువ
నయనపర్వదరుచిసాంద్రుఁడయిన రాము, చంద్రుఁడాగివచ్చెజనకుహాజారమునకు.

చ. ఇనకులుఁ డాహజారమున నేనుఁగు డిగ్గి యనుంగు మంత్రిసూ
నుని కయిదండ గైకొని తను న్నిమివంశవరుం డెదుర్కొనన్
మినుకుటొయారిపాదుకలు మెట్టి నివాళి మిటారు లెత్త శో
భనపువితర్దిఁ జెంది మధుపర్కము నంది వసించు నయ్యెడన్ 123

ఉ. మేను తళుక్కు రంచుఁ దొలుమించునడం జనుదోయి రాయిడిం
గా నసియాడ నందియలు గల్లనఁ గిల్జడ పార్ష్ణిరంగసీ
మానటియై రహింపఁ దెరమాటునకున్ మరుదంతి నీటునన్
జానకి వచ్చె నెచ్చెలులు సందడిఁ గ్రమ్మ నొయారినెన్నడన్. 124

క. శతపత్రహితాన్వయువి, శ్రుతునకు "నారాయణస్వరూపవరాయ
ప్రతిపాదయామి తే" యని, సుత జనకుఁడు ధారవోసె సూనృతసూక్తిన్. 125

గీ. రతియు మదనుండుఁ బ్రణయవిగ్రహముఁ బూని
యుత్పలపయోజశరము లొండొకరిమీఁద
నేయుక్రియ జానకీరాఘవేశు లప్పు
డిరువు రొనరించి రన్యోన్య వీక్షణములు. 126

మ. తనక్రేఁగంట, రహించు తుంటవిలుతున్ దండించె నేయుగ్రుఁ, డా
యనవిల్ ద్రుంచితి వెంత జోద వనుచున్ హర్షించి వైదేహి రా
మున కచ్చోఁ దలఁబ్రా ల్నెపంబు దొలఁక న్ముక్తాభిషేకం బొన
ర్చె నుదంచధ్వనిఁ గంకణంబులు ప్రశంసింపం గృతజ్ఞత్వమున్. 127

క. అంగజశంఖజయశ్రీ, కిం గట్టుదుఁ బట్ట మనెడు క్రియ నాసీతా
శృంగారిణికంఠంబున, మంగళసూత్రంబు గట్టె మనుకులుఁ డెలమిన్. 128

గీ కడలిగట్టువనికి గరిడిసాదనవీరి, కిది యటంచుఁ దజ్ఞు లెంచుకొనఁగ
జనకరాజకన్యయును రామభద్రుండుఁ, గట్టి రథికమైత్రిఁ గంకణములు. 129

చ తెలిగనుదోయి చెందొగలతీరుగఁ దాంతవతంసితాసితో
త్పల యగుహోమధూమ్య వయిఁ బర్వ ఘనంబున నత్తమిల్లు న
త్తొలుకరిమించు మించునలతొయ్యలి దోయిట నుంచి నించులా
జలు వడగండ్లు గాఁగ శిఖిచాలె శిఖావళితో నటింపఁగన్. 130

చ. తనకులకర్తమిత్ర మగుతామరచెల్వు హరించుకొన్న క్రము
చ్చున కతిరోహితత్వ మిటు చొప్పడునే యని పట్టుకొన్నపో
ల్కి—ని మిథిలాధినాథసుతకేల్నిజపాణిఁ బరిగ్రహించె న
య్యినకులసార్వభౌముఁడు సమృద్ధతరప్రణయాభిరాముఁడై. 131

మ నగము ల్మన్నుగఁ దన్ని క్రొన్ననలు ఘ్రాణంజేయునీయంఘ్రి డా
యు గరీయం బగుత్రాయి తా నలరుటే యాశ్చర్య మంచు న్సఖుల్
పొగడ న్సిగ్గు వహించుభూమిజపదంబు న్రాఘవుం డంటి గో
ళ్లగుమిం బుష్పగమిన్ భజింప సనెకల్మెట్టించె హస్తంబునన్. 132

క. మింటం దోఁచు నరుంధతి, యింటన్మెలఁగెడు పురోధ కిల్లాలఁట క
న్గొంటిమి తత్సతి నున్నతి, గంటి మనుట యెంత వింత కాకుత్స్థులకున్ 133

గీ. అమరనగకోటి యైనఁ బర్యాప్త మాథ, నాంబరవితీర్ణికా వివాహంబునం ద
నంతకళ్యాణగుణహేతు వైనరాము, సన్నిధిమహోత్సవం బట్లు సాగెఁ గాక

ఆ. లక్ష్మణు లగునూర్మిళాలక్ష్మణులలోభ, రతులు మాండవీభరతులు నఘవి
జఘ్నులు శ్రుతకీర్తి శత్రుఘ్నులునునట్ల, పరిణయార్హకృతులు జరపిరంత. 135

మ ననఁబోణుల్ రతనంపుఁ బళ్లెరముల న్శాల్యోదనం బాల్పుఁ బ
ప్పును శాకంబులుఁ బిండివంటలు ఘృతంబుం బాయసం బానవా
లును బచ్చళ్లు రసావళుల్ దధి మొద ల్బువ్వం బమర్పంగ భో
జనము ల్బంధుజనంబుతోఁ జలిపి రైక్ష్వాకు ల్సభార్యాకులై 136

చ హరిహయవిస్మయావహరమాధికుఁ డాజనకుండు ముద్దుఁ గూఁ
* తురుల వివాహము ల్జనతతు ల్గొనియాడఁగ నిట్లొనర్చి య
ల్లుర కరణం బొసంగె హరులుం గరులు న్రథము ల్ధనమ్ము లా
భరణము లంగనామణులు పట్టపరీమళవస్తు లాదిగన్. 137

* తెఱచిక్కవి యిట్లు ప్రయోగించుచున్నాఁడు

గీ. ఈగతి విదేహపతియింటఁ గృతవివాహు, లైనతనయులతోఁ గూడ నతనివీడు
కొని దశస్యందనుం డంతఁ దనదుపురికి, నడచునెడ నొక్కనాఁటి పైనంబునందు

సీ. తను వెల్ల నిండి యూఁదలకు నెక్కిన రౌద్రరసము కైవడి జటారాగ మమరఁ
జేఁజిక్కి కృశియించు రాజన్యయశము వైఖరి జపస్ఫటికాక్షసరము దనర
నగభేది యనెడు చిహ్నంబుఁ దెల్పెడి జాడ గండగొడ్డలి భుజాగ్రమున మెఱయ
మరు గెల్చి యాపీఠవరు విల్లుఱుత వైచికొనినట్లు జందెంబు కొమరు నెఱప
గీ. హారకుధరశృంగతుంగవంశాగ్రరంగ, నానటత్కీర్తినర్తకీనటనపటిమ
వర్ణనోదీర్ణతద్గృహద్వార్గవుండు, మార్గమున కడ్డమైతోఁచె భార్గవుండు 139

గీ. తోఁచుటయు గుండె కదుఁ బాచుపాచుమనఁగ
భృగుసుతుఁ డమందగతిధుర్యుఁ డగుట గనియు
వినియు నెక్కడి నడివచ్చె వీఁ డటంచు
దిగులుపడి పఙ్క్తిరథుఁడు చింతింపఁ దొడఁగె 140

శా. ఈశో యేమి లలాటనేత్రుఁడు నహా యాధన్వితోడన్ గుహ
ప్రీడాదాయి భుజాబలుం డితఁడు మున్ ద్రిస్సప్తకృత్వోర్వరా
క్రీడాకృత్తరిపుక్షమాధిపవపుఃకీలాలవారాశి నీ
రేడాఱొక్కతరాలవారలకుఁ దా నీఁడా నివాపాంజలుల్. 141

శా. ముల్లోకంబులుఁ దల్లడిల్లు నిపు డీముంగోపి కేనుంగుతోఁ
జెల్లాడం జనుబాలులీల నితనిం జేష్టించినం గీడు వా
టిల్లుం గాదని వేఁడుకొన్న మదిఁ జండించుం గదా వీనికిం
దల్లిం జంపిన దుండగీనికి దయాదాక్షిణ్యము ల్గల్గునే. 142

శా. ఏన ట్లమ్మెయ్యుఁగాక వేఁడుటయు కార్యం బంచు నర్ఘ్యాదిపూ
జానిర్మాణ మొనర్చు పఙ్క్తిరథభూజానిం గటాక్షింప కో
హో నారి స్మదనారిధర్మమునకు న్యోజించినాఁ డెవ్వఁడో
వానిం జూతముగాక యిప్పు డని గర్వగ్రంథియై ముందటన్. 143

చ. నిలిచిన భార్గవుం గని మునిప్రవరుం డని తేరు డిగ్గి యం
జలియొనరించు రాఘవు నిశాటకులద్విపఘూటకూటపా
టలకరబాణలాఘవుని గన్గొనసి గ్గరుణాబ్జపత్రబా
ష్పులఁబచరింపఁ జూచి తలఁవూఁచి యతం డలిచెండిమోద్ధతిన్. 144

శా. నీవా రామసమాహ్వయుండవు ? జను ల్నిన్నేకదా మన్యుర
త్నావైచక్షణి ధీరువుం దురములోఁ ఖండించినాఁ డందు రో
రీ విశ్వాధికధర్మనిర్మథనపారీణప్రచారుండవై
నా వీ వెక్కడిరాచబిడ్డఁడవురా నారీతనుత్రాన్వయా! 145

చ. శివు దృఢముష్టిచే నొగిలి శ్రీహరికోపరసాబ్ధిమగ్నతం
జవికిప్రాంతవి ల్లొకటి సద్మమునం దిడికొన్న మీవిదే
హావిభుఁడు దాని నెక్కుడుట యాత్మజఁ గోరి యొనర్ప నిప్పుడా
చివుకుచిదారపుఁ ధనువుఁ జీల్చుట కింత మదింప నేటికిన్. 146

శా. నీలా విందునఁ గానవయ్యెడు మదానీతోగ్రచాపంబుఁ గెం
గేలం గైకొని మండలీకరణశక్తిం జూపెదే యంచు వీ
రాలాపంబు వచింప నారఘువరుం డావిర్భవన్మందహా
సాలోకంబున సన్నసేయుడు సుమిత్రానందనుం డిట్లనున్. 147

మ. జననీకంఠవిలుంఠనాచరణమో శస్త్రాస్త్రభృద్బ్రహ్మవ
ర్తనమో మత్తనిశాచరీవధ మఘత్రాణంబు లుగ్రస్ఫుర
ద్ధనురాకర్షణనైపుణంబును మహత్త్వం బై విజృంభింప ని
మ్మనువంశప్రభవాగ్రగామి యగురామస్వామికిన్ భార్గవా! 148

శా. ధానుష్కోన్నతి చెప్పఁదీరునె మునీంద్రా మేరువో మందరం
బో నీచాపము దాని బైసియు నిఁక న్మోపెట్టఁగాఁ గాననో
నే నింతే మది కింతలోఁ బదటమా యీవట్టి యౌద్ధత్యమే
లా నిన్విప్రత జూచి కాచితి దురాలాపంబు చాలింపుమా. 149

చ. అనుచుఁ బరశ్వథాయుధుఁ డహంకృతిఁ జేతికి నిచ్చినట్టి వి
ల్లనకడకంటిచాయ మణిధన్వత గన్పడ నెక్కు వెట్టి సం
జనితగుణధ్వనిస్తనితసంగతి నొప్ప ఘనాఘనంబు పో
ల్కిని నరపుంగవుండు నరలేఖశిఖావళకోటి రంజిలన్. 150

క. భజియించిరి నమ్రత్వం, బజతనయ తనూజ భుజసమర్పితగుణులై
త్రిజగన్నుతి గలభృగువం, శజనిం దగు చాపదండ జమదగ్నిభవుల్. 151

క. ఋజు వగుచాపము వక్రత, భజియించుట వక్రుఁ డైన భార్గవుఁ డంతే
ఋజుతం గనుటయు భరతా, గ్రజయుగపత్ప్రాప్త గుణతకతమునఁ గాదే. 152

గీ. మునితిలకుఁ డంతట నమోఘ మనుకులీన, మార్గణ నిరుద్ధ సౌవర్గమార్గుఁ డయ్యెఁ
దద్గతిక్షణవిఘ్నకృత్యమునఁ దోఁచు, ఫలము చేసేత ననుభూతి సలిపె ననఁగ

వ. అంత సంక్రాంతం బైనజామదగ్న్యశక్తి సంపత్తిచే సంపన్నుండును పన్నగ
పరిబృఢ భోగసాభోగ భుజాభిరాముండు నగు రాము నాలింగనంబు సేసి
మూర్ధంబు నాఘ్రాణించి దశరథుండు కరితురగపురస్సరరథుం డై పరిఘయుం
బలెఁ బరిసరంబునం బ్రవహించు సరయూతరంగిణిచేఁ బరీతం బగు సాకేతం
బును సదారు లైనదారకుల సాదరంబుగా నవలోకించు పౌరపురంధ్రుల
నీరంధ్రిత గవాక్షంబు లగుకటాక్షంబులచేఁ బింఛాతపత్రాయమాణ ధవళా
తపత్రుం డగుచుం బ్రవేశించె 154

ఉ. సారతరత్రపాభరవశంబున గూఢమనోజవిక్రియా
భారవిశేషతా జనకపార్థివకన్యలఁ గూడి సంతత
స్ఫారసుఖానుభూతి గను పఙ్క్తిరథాత్మజులన్ భజించె శృం
గారము యౌవనస్ఫురదగారము ధీరనుతప్రచార మై. 155

మ. కుటిలారిద్విరదావళీవిదళనక్రూరాసి*పారీంద్ర కై
యటకౌమారిలకాపిలాది బహుశాస్త్రాభిజ్ఞ ఋగ్వేదివేం
కటనారాయణసత్కవిప్రముఖసంఖ్యావన్మరాళిచ్ఛటా
పటువాగారభటీవిభాసురసభాపద్మాకరాహస్కరా ! 156

క. అనుదినసురభిస్రక్చ్ఛం, దనఫలదానక్రియాభినందితనానా
జనపదవసుధానిర్జర, వినుతకళాభోజరాజ విభవబిడౌజా ! 157

మాలిని. మదనజనకరూపా మంజుధర్మానులాపా !
వదనవిజితచంద్రా వైభవశ్రీమహేంద్రా !
పదనతరిపురక్షా పండితోద్యత్కటాక్షా !
కదనజయధురీణా గానవిద్యాప్రవీణా ! 158

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరవరప్రసాద సమాసాదిత సరసకవితావిలాస వాసిష్ఠవంశకీర్తిప్రతిష్ఠాసంపాదక ఋగ్వేదికవి తిరువేంగళార్యకలశరత్నాకర సుధాకర జగద్విఖ్యాత కవిరాజకంఠీరవబిరుదాంక వేంకటాచలపతిప్రణీతం బైన చంపూరామాయణం బనుమహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

ఇది బాలకాండము.

---

* పారీంద్రము = పాము-సింహము.

శ్రీరస్తు.

చంపూరామాయణము.

చతుర్థాశ్వాసము.

— అయోధ్యాకాండము —

క. శ్రీవెల్లంటికులాధిప, సౌవస్తిక విప్రభక్తిసంపన్నమనీ
షావిర్భావ నిషేవిత, కావేరినృపాలచంద్ర కసవనరేంద్రా 1

చ. పరదురవాపబాహుబలభాస్వరుఁ డుత్తరకోసలావనీ
శ్వరుఁడు శచీశ్వరుం దెగడువైభవ మొప్ప ధరిత్రి యేలుచున్
భరతుని లక్ష్మణావరజుఁ బంచె ముదంబునఁ గైకయీతలో
దరికి సహోదరుం డగుయుధాజిదిలాధిపురాజధానికిన్. 2

— దశరథుఁడు రామునకుఁ బట్టాభిషేకము చేయఁ దలఁచుట. —

శా. అంత న్విశ్వభరస్వయంవహభుజాదంతు న్విదేహాత్మజా
కాంతుం గోసలమాత్రధాత్రికిఁ బతిం గావింప రాజాత్మలోఁ
జింతించెన్ జగమెల్లఁ దాల్పఁగల తేజేగట్టువజ్రీని నై
శాంతస్తంభధురంధరత్వ మెనయించంబూనుచందంబునన్. 3

క. చింతించి తనదుకోరిక, మంతుల కెఱిఁగించి గురుసమానవయశ్రీ
మంతు లగునాగరకధీ, మంతులఁ బిలిపించి పలికె మధురతరోక్తిన్. 4

సీ. ఆచక్రవాళక్షమాచక్రధౌరేయు లాజన్మశుద్ధవృత్తానపాయు
లాచండకిరణాజహదఖండభుజశౌర్యు లామనుస్థిరతరన్యాయధుర్యు
లాపురందరగోపకోపపాదితవార్తు లాబ్రహ్మభువనవిఖ్యాతకీర్తు
లాస్థాణునారాయణాస్థానమ్యృతదాను లాకకుత్స్థపరిస్ఫుటావదాను
గీ. లైనమాపెద్దలచరిత్ర మతివిచిత్ర, మనుచుఁ గొనియాడుకొనఁ జెల్ల దందు కెల్ల
షష్టిసాహస్రికములు మజ్జనకు వెనుక, రక్షణముగన్న మీరెపో సాక్షు లెన్న. 5

క. వేదము మీ యంగీకృత, వాదము లోకత్రయానివారితనిజమ
ర్యాదము గావున నది యౌఁ, గాదనరు గదా నిజంబు గాఁ దనరుఁ గదా 6

సీ. దోషాచరీహారదూరీకృతిఘటించు నతిరథత్వమునను నాఁపరాక
ఖలనృపాలకళత్ర ఘనసాంచర్చఁ బోనిడు హేతివాడిమి నడఁగఁబోక

వైరివీరముఖేందువైవర్ణ్యరచనానిదానోగ్రసేనకు లోనుగాక
యాచకశ్రేణిదైన్యంబు వెల్వెలఁబాటు హరియించు ధనముచే హానిలేక
గీ. తేఁటిలేఁబోఁటిగమికిఁ బూఁదేనెసోన, విందు సవరించువికచారవిందవాటి
నిండుపున్నమనాఁటివెన్నెల యనంగ, నెరసె జర మేన సిరసును నరసె మాకు 7

ఉ. కాన భవన్మతం బగునొకానొకపల్కు వచింతుఁ బార్థివో
ద్యానవినాశకృత్పరశుధారు జయించినవీరు సజ్జనా
ధీనవిహారు మేరుగిరిధీరు మదగ్రకుమారు నే నికన్
భానుకులాధిరాజ్యమునఁ బట్టముగట్టి వహింతు నూఱటన్. 8

మ. అనుసీతాదయితాభిషేచనకరవ్యాహార మారాజసిం
హునివంకన్ విని నాగరోత్కరము వర్షోద్యోగజాగ్రద్ఘనా
ఘనఘోషశ్రవణక్షణాకలితకేకానిక్వణోత్సేకకే
కినికాయంబుగతిం బ్రమోదనినదాకీర్ణాఖిలాశాంత మై. 9

క. వనజోద్ధతమధునిభవ, క్త్రినటన్మోదాశ్రు వయ్యె రఘుపతినభిషే
చనబహుగుణితద్యుతి గనుఁ, గొనుటకుఁ గనుదోయి గడుగుకొనియెడుభంగిన్.

మ మనువంశాగ్రణి జాగ్రదగ్రసుతసామ్రాజ్యాగమప్రాజ్యమ
జ్జనసంమర్దజ భూరజఃపరిజిహీర్షాచుంచురోమాంచకా
యనికాయప్రకృతివ్రజద్విగుణజాతానందముల్ డెందమం
ద నిగూహించుచుఁ బల్కె నాప్తసచివోత్తంసాళితో నత్తఱిన్. 11

ఉ. నే మవనప్రసక్తి నవనిన్ భరియింప ని దే మొకో జన
స్తోమము శైలజారమణజూటవిటంకసుధాంశుధాము శ్రీ
రాము నఖండ మండలధురంధరుఁగా గణియించి నించెఁ గా
మా మది కద్భుతం బనుచు మంత్రులు పల్కి రుదారచాతురిన్. 12

ఉ. ధారణి నావరించి యవదాతయశోనిధు లైనమీర లు
న్నారె కదా జనౌఘమయి నారఘునాథు శరణ్యుగా మదిన్
గోరకయున్నె యూరక చకోరక మాఁకలిగొన్నచో విధుం
శేరక చేరు నే యమృతసింధువుఁ దజ్జనకత్వబంధువున్. 13

క. అనిమెదు మంత్రులుఁ దారు, న్ననులపుడు వసిష్ఠశాసనంబున నభిషే
చన సంభారాహరణం,బునకుం ద్వరపడఁగ నృపతిపుంగవుఁ డంతన్. 14

గీ. రాము వినయాభిరాము సుత్రామసదృశ, ధాము రావించి యోవత్స తావకీన
మౌళిమకుటంబుఘటియింపమామనసు యు,తిష్యమాణంబు రేపటితిష్యమందు.

చ. అని నియమించి పంచినయజాత్మజుయత్నము కోసలేంద్రనం
దన కెఱిఁగించి యాత్మసదంబునకుం జనుదెంచి యున్న య
జ్జనకసుతాసహాయు కరసారసముఁ భృతికౌతుకంబుగా
నానరించె దత్పురీజనులయుల్లమురీతి వసిష్ఠుఁ డంతటన్. 16

మ. రఘురామోదయవార్తఁ దోఁచు జనహర్షశ్రీలకున్ గేహగే
హఘనానద్ధముఖానవద్యబహులవాద్యశ్రేణు లాశాంతరా
లఘుదంతావళకర్ణతాళపరిఖేలం గాంచు నా దావహి
ల్ల ఘటించెన్ భువనత్రయీమకుటిపై లాగెత్తునౌద్ధత్యమున్. 17

— * కైక రెండు వరము లడుగుట * —

చ. హరిహయకంటకాన్వయలయావహవైఖరి కెల్ల దైన క
ల్లరి మదిరీతి మేను కుటిలమ్ముగఁ ద్రిమ్మరు మాయదారి మం
దర యనుజంత శాంతభరితం బగు కైకమనంబు దివ్యపు
ష్కరిణి విశుద్ధవారి వనకాసరి వోలెఁ గలంచె నత్తఱిన్. 18

మ పటుఝంఝానిలపేష దోష ముదయింపన్ శీతలాంభోధర
చ్ఛటదంభోళిజనించినట్లు జనతాసౌఖ్యాపహృన్మందరా
కటువాక్యార్భటి నుద్భవించె భరతుం గన్నట్టి కైకేయియం
తటిసీమంతవతీశిఖామణిమతిన్ దౌర్జన్య మత్యున్నతిన్. 19

శా. ఆశాతోదరి మందరారమణి దయ్యుంబో యనం జిత్తమా
వేశింపన్ మును వైజయంతనగరోర్వీన్ శంబరాసీతబా
ధాశాంతిం బతివంకఁ గాంచినవరద్వంద్వంబు నావేళ యం
దాశించెన్ భరతాభిషేకరఘువర్యారణ్యచర్యాకృతిన్. 20

ఉ. కైకయి వేఁడుతద్వరయుగంబు నిశాతశరాకృతిం జెవుల్
సోఁకి తపింపఁ జేయ మదిలో నిలఁజాలక దావపావకా
లోకము చుట్టుకొన్న వనిలోపల నుండి బహిర్వినిర్గమ
స్వీకృతి గాంచు నేణిగతిఁ జేతన వోఁ దలిమోవరిష్ఠలిన్. 21

గీ. వ్రాలి తెప్పిలి నరపాలమౌళి దాన, సత్యభయశీలి గావున జాలిఁగొలుపు
నాలి నీలితనాన కొననఁగఁజాలి, సోలి సుతుమౌళిమిఁక నాగయాలిఁ జూచి.

గీ. జాయమానస్థిరాకీర్తి జాయ మాన, వేమి నీసుతుఁడా రాజ్య మేలు మేలు
కౌతుకముఁ బన్నితిలకు నకౌతుకముగఁ, గౌతుకము*రాము వెడలని కౌతుకంబు.

క. అపరీతరామ మగుతత్తి, విపరీతము గాకపోదు విధికృతి మగునీ
యుపయమవైభవ మిపుడా, యుపయమవైభవ మొనర్పనున్నది యనుచున్.

చ. అతివ నిరర్గళస్థితవదాన్య మై కితవాత్మనీన వాం
ఛితవరపూర్తికిం బతివశీకృతిఁ బూన్చుచు నమ్మచెల్ల యూ
శ్రుతము నిరాకరించుటకుఁ జూచెద వేమనవచ్చు నింక ని
శ్రుతము వివేకపాకమును సూనృతమున్ మనువంశవల్లభా. 25

మ. తనమే మాంసము గోసియిచ్చిన కపోతత్రాణశీలిన్ శిబిన్
వినవో యాశ్రితవిప్రశేఖరునకున్ నేత్రప్రదుం డైనధ
న్యు నలర్కాహ్వయు నాలకింపవొ వదాన్యుల్ దప్పిరే బాస ద
ప్పినఁ బాథోలిపిఁజేసె దుష్కృతమున్ బృథ్వీశు లూహింతురే 26

మ. అకటా యాడినమాట చెల్లుబడి సేయంజూడు మాకీతిఁ జ
ల్పక కౌసల్యమనోరథంబె ఘటియింపం బూనినం దాళుకో
నె కదా నేనిఁక దారుణాగ్నిశిఖఁ గానీ నీటఁ గానీ కృపా
ణికఁ గానీ గరళంబుచే నయినఁ గానీ ప్రాణ మొప్పించెదన్ 27

ఉ. నావిని యీవినాదయవు నాదయితామణివా భవాదృశ
గ్రావకఠోర యొకరణి గన్య యగున్ సతులందు రాముఁ డే
కైవడి నోఁచుఁ దండ్రి గలుగన్ సుతవంతులపోఁడి మింక మా
కేవిధి నబ్బు నీతనయుఁ డిచ్చు నివాపనివాపమున్ గొనన్. 28

సీ. మణిమయప్రాసాదమహీ మొలంగుపదంబు లడవుల నడచిన నడచుఁగాక
మడుఁగు దువ్వలువఁ బూనెను కటీరంబు వల్కలశాటిఁ గట్టినఁ గట్టుఁగాక
కుంకుమవాసనాలంకృతం బగుజొమ్ము బూది పైఁబూసినఁ బూయుఁగాక
పసిఁడితామెతుకుఁ బాల్పుమహాళిబంధంబు జడలుగాఁ జాలినఁ జాలుఁగాక

గీ. కైక యేమీఁకఁ బవళించు లేకలేక
కలిగిన కకుత్స్థవంశశేఖరునిమృదుఁ
తను వయో యాసు నెనయు నీమనసుకంటె
గడుసుఁదన మొందు నుపలసంఘములయందు. 29

* రాము వెడలిన కౌతుకంబు—అని యుండఁదగును.

గీ. అనెడు పతిజంకెనఁ గరంగదయ్యె నకట, మందరాక్రాంత మగుకైకమానసంబు
పూర్ణచంద్రోదయంబయ్యు భూరిపీరు, దావరణ మొందుశశికాంతమనఁగనంత.

మ. పతి యాను ర్మతిక్రిం బరాఙ్ముఖత దోఁపం గొంతసే పూరకుం
డి తనుంబిల్వ సుమంతు నంప నటకు న్నీతేశుఁ డేతెంచి యా
నతుఁడై ముందట నిల్చి రా జపుడు దీనస్వాంతుఁడై వర్తిలం
గత మేమీ యని భీతినొందఁ బలికెం గైకేయి నిర్లజ్జయై. 30

— * కైక రామునకుఁ దనవరములం జెప్పుట * —

మ. తనయాసక్తియు సత్యసూక్తియు విరోధంబొందఁ జింతాంబుధిన్
మునుఁగం జొచ్చె నరేంద్రుఁ డీదార నని న్మున్నొక్కచోఁ గాచి కై
కొనియుండున్ వరయుగ్మ మే నదియు నీకున్ మాండవీజానికిన్
వనచారావనిభారహేతు వన నైత్యాగ్రకుం డనుం బ్రీతుఁడై 31

మ. భరతుం డేమి తలంకునో మహిం భరింపన్ రాముఁ డుగ్రాటవిన్
జరియింపన్ మదిఁగొంకునో సగరవంశస్వామికిన్ దండ్రి కీ
సరణిం జింతిలనేటికిం దనప్రతిజ్ఞాపూర్తి మావంక దు
ష్కరమై తోఁపఁగ వానవోపకృతియో గంగాసమాసీతియో. 32

చ. నను వని గాత్రమాత్రభరణంబునకున్ నియమించి యాచతు
ర్వననిధిమేదినీభరణరాజ్యరమాగరిమంబుఁ దమ్ముగు
ట్టనితల కెత్తినావు సుకరత్వము దీన గణింప నాపయిం
గనఁబడుఁ బక్షపాత మధికంబయి నీమది కంబు జేత్తుణా. 33

గీ. జనకుఁ డనుజాభిషేచనోత్సవశుభంబు, వీనులకు విందుగాఁ దానెయానతిచ్చె
మామకీనాంజలియుత ప్రణామపూర్ణ, పాత్ర మున కేల కాఁడమ్మ పాత్రమనఁగ. 34

చ. కులిశనిపాతభీత మగుకొండవిధాన దవానలావళిం
దలఁకువనీవనస్పతివిధంబు దివస్పతిరాజధానికిన్
దొలఁగు యయాతితండ్రిగతి దోఁపఁగ భూపతి నేలవ్రాలిపి
హ్వాలపడఁబోక కైకగురునానతిఁ జేకొనుమయ్య రాఘవా. 35

క. అన దండమిడి తదాజ్ఞన్, ననదండగతిన్ శిరంబునం దాల్చి ధరా
వనమునకై రఘువీరుఁడు, వనమునకై చనుకడంక వర్తిలె నంతన్. 36

క. మనుజేశునగరు వెలువడి, జననిగృహంబునకు నరిగి సవినయనతుఁడై
పినతల్లిచేతఁ దెలిపిన, విని యాకౌసల్య శోకవిహ్వలమతి యై. 37

— * రాముఁ డడవికిఁ బైనమగుట * —

చ. ధర జలజాదిచిహ్నములు దావుకొనంగ జగత్త్రయీశివం
కర మగునీకరంబునకుఁ గంకణ మూర్తినిదానకాననాం
తరతరుమూల కందఖననం బొనరింపు మటంచుఁ గట్టెనో
గురుఁ డగుశక్తితండ్రి రఘుకుంజర నిన్నటియుత్సవోన్నతిన్ 38

వ అని యిత్తెఱంగున నమ్మత్తకాశినీరత్నంబు చిత్తంబు శోకాయత్తంబుగా వర్తిల్ల నత్తఱి సుమిత్రానందనుం డమిత్రానందకుధరబృంద సంక్రందనుం డగుదశస్యందనాగ్రనందనుని తాలిమి యనెడు తూలంబున రవులుకొనిన కోపశిఖ యాటోపంబు చూప ని ట్లనియె 39

చ కలితవివేకపాక యగుకైక నయేతరవావదూకయై
తలఁచిన లోకనింద్యతకుఁ దా నవుఁ గా దనలేక యాకె మం
దులు తల కెక్కి బుద్ధిచలితుం డగువృద్ధుఁడు పెక్కుసేయు మొ
క్కలివగఁ బైన మయ్యెదవు కానకు భానుకులీనశేఖరా. 40

చ ముదిమది దప్పియున్న యతిమూర్ఖునకు న్నిజ మేది ? నిన్ననే
కద నినుఁ బట్ట మున్వరకుఁ గట్టెద నన్నది యందు కింతి దగ్
గదిమినొనం దలంకినది కన్నది విన్నది గాని దేమి చె
ప్పదు నిది నీతిగాఁ దలఁచుపూనిక నీది గణింపఁ జెల్లదే 41

చ. అడుగకమున్న నీకు నిఖిలావని తండ్రి యొసంగి యుండఁ బ్రా
క్కడపడనేటి కున్వరకుఁగా దొర కాశ్రమవర్ణరక్షలం
బడయుపదంబు లెంతటితపంబున లే వటుగాన దైవ మె
క్కుడ వసియించుఁ బౌరుషము గల్గినవాఁ బురుషార్థసిద్ధికిన్ 42

మ అరుణత్వంబు వహింప నేమిటికి నీ యంఘ్రుల్ వనాటాట్య మ
త్కరయుగ్మంబు భజించుఁగావుత గుణాకర్షంబుచే రక్తిమన్
వరభీతుం డగుతండ్రి యాచతి నతివర్తింప నీకేటికి
స్మరియింపం జనుఁగాక నాధను విఁకన్ నమ్రత్వమో రాఘవా. 43

వ. అని పలుకు ననుజు నలుకయుం గలంకయుం దొలంగ సాంత్వవాదమాధు
రీరచితసీధుసాధురీతిలాఘవుం డగుచు రాఘవుం డి ట్లనియె. 44

మ జనకాదేశము భానువంశజుల కాచార్యం బగుం దండ్రిపం
పున ము న్గాంచఁడె రేణుకాతనయుఁడుం బూరుండు గోహత్యకున్

జననీహత్యకుఁ బ్రాయ మిచ్చుజరకుం దా రొప్పియుఁగా సాధువ
ర్తనులైనా రటుగానఁ గాన కిపు డేఁ దాత్రాజ్ఞఁ బోకుండునే 45

గీ. అనియుఁ దమ్ముఁడు వెంటరా జననితోడఁ, గైకయీవాక్యనిశమనగ్లపితనృపతి
వపురవనభవ్యకర్తవ్య మపుడు దెలిపి, తత్కృతాశీర్వచోరక్షఁ దాల్చి యంత

చ. జనశుభవాదమోదభరసంగత సీతవసించుమేడకుం
జని ఘనగర్జనంబు విని శోభనటించు మయూరికిం ధను
ర్ధ్వని చెవిఁ దార్చు నాటవికవైఖరిఁ గాననవాసవార్తఁ దె
ల్పిన వెనుకోఁదలంచు నలప్రేయసిమాటకు విహ్వలాత్ముఁడై. 47

క. ఆననము *దగనులివమే, కాన నముచిదమనురమణి కధికవు నీవా
కాననము మృగాస్రోగ్రవ్య, కాననము భజించుదాన వంభోజాక్షీ 48

గీ. అనెడు విభువారణోక్తుల వెనుకదీయ,
దయ్యె మహికన్య సింహమధ్యాగ్రగణ్య
వనికిఁ దాదృక్ప్రియుత్తుఁ డయ్యెను సుమిత్ర
యనుఁగుఁబట్టియు హరిశౌర్యుఁ డగుట నంత. 49

చ ధనదంతావళధోరణీమణిగవాద్యం బైన యీవి న్నుయ
జ్ఞ నగస్త్యహ్వయుఁ గౌశికుం ద్రిజటు రక్షోజైత్రయాత్రాచితిం
దనిపె న్రాముఁడు మేదినీసుతయుఁ దద్వాసిష్ఠునిల్లాలికి
చ్చె ననేకాంబరభూషణంబులు వనీశ్రేయఃప్రయాణార్హతన్. 50

సీ దండకావిపినవాస్తవ్య మౌనివితానసంకటం బెడలించు కంకటంబు
శూర్పణఖోరునాసకు మార్తికతుషారకణఖరజ్యోతి గాఁగలుగు హేతి
యచిరభావ్యబ్ధిమధ్యపురానిలింపసంపద్వ్యయం బైనచాపద్వయంబు
వలభిదాదిమతపఃఫలకాండకలనాతిశయకల్పనగ మైనశరధియుగముఁ

గీ. దెచ్చుట కనుజ్ఞ వడసి యాత్మీయపిత్ర, రాశి కోసలజాశ్రితాగ్రజున కొసఁగి
వెంట సౌమిత్రిరా రామవిభుఁడు నగరు, వెడలి సతిదానుఁ బురవీథినడుచునపుడు.

మ. అజరాదు ల్పొడగాంచఁగూడని యసూర్యంపశ్య నారాముదే
వి జనానీకవిలోకభాజనము గావింపం మదిం గొంకి పం
కజగర్భుండు ఘటించె నాగరకలోకశ్రేణికిం జూడ్కి బా
ష్పజలాకీర్ణముగా నజాహ్వయభృతతాత్రాభిమానోన్నతిం. 52

* దగునుభిదమేనాన - అని యుఁ బవచ్చును.

ఉ. వెండియు రాఘవుండు పృథివీపరిణీమణియింటికి న్సుమం
త్రుండు నిజాగతిం దెలిపి తోడ్కొనిపోఁ జని యూర్మిళాసహా
యుండు విదేహరాజసుతయున్ వనికిం దనవెంటఁ బైనమై
యుండుట విన్నవింప విపినోన్ముఖుఁ డయ్యె నతండు నయ్యెడన్. 53

క. చింతిలి సుమంత్రుఁ డాజగ, జంతం గైకేయిఁ జూచి సడలందగ దే
యింతట నభిషేకనిదా, ఘాంతావగ్రహము నీదురాగ్రహ మింతే. 54

— * సుమంత్రుఁడు కైకను నిందించుట * —

చ. మును పాకనాఁడు త్రేఁడు తవద్రోలఁ బిపీలిక లాడుముచ్చటల్
విని నగ, నవ్వఁ గారణము వేఁడ నతం డది చెప్పినప్పుడే
తనువు దొఱంగుఁ బ్రాణ మనఁ దన్మృతికిన్ మతినొవ్వకొన్నదు
ర్జనవికిఁ బుట్టినట్టియతిసాహసురాలవు గావె నావుడున్ 55

క. అసమంజు వెడలనడిచిన, వసుధేశ్వరుఁ డేజనాపవాదముఁ జెందెన్
దెస లెఱిఁగిన వరములకా, ముసగసలని కైక నోరుమూయించెఁ బలిన్ 56

క. సరయూపాతితపౌరో, త్కరుఁ డాయసమంజురీతి దాశరథి యిఁకన్
బురివెడలుట కెంతటి ముష్కర వని సిద్ధార్థకుండు కైకం బలికెన్. 57

చ వనికి గురూక్తిఁ దోఁచుపరివారపుబొంద పయి న్నిరీహుఁడై
తనపినతల్లియానతిని దాల్చెఁ గటిస్థలి రాఘవుం డధి
స్తనతటనానటజ్జనకజానయనాంబుఝరాభిషేకసం
జనితదుకూలతాగుణవిశాలము వల్కలచేల మత్తఱిన్ 58

క. వల్కలధృతి నజగవహృతి, శుల్కాత్తకళత్రుఁ డతఁడు సుషమవహింపన్
నూల్కొనె జనముఖబిసకిం, జల్కతతిన్ వికృతి నిఖిలజగదద్భుతమై. 59

మ. అనఘుల్ గన్గొననోఁచు రాఘవునియాథాత్మ్యంబు భావించులీ
ల నధోవల్కలదర్శనాసహనిమీలన్నేత్రుఁడై మున్న గ
ట్టినహారాంబట్టు సడల్ప నేమిఁగొంద వుట్టెన్ గోటికందర్పమో
హానునెమ్మేని కటంచు వాక్పతినుతుం డార్తిన్ మరల్చెన్ మతిన్ 60

క. కులగురువారితనిజవ, ల్కలధృతియై యుపుడు సీత కౌసల్యపదం
మ్ములకెరఁగి వనికి సెలవిడఁ, దెలుపన్ మది నడలి యాసతీమణి పల్కెన్ 61

చ. ఖరకిరణాతపోత్కరనఖంపచజాగ్రదరణ్యమార్గసం
చరణములన్ నిమీశకులజాత నవావతరారవిందమం

దిర నగు నిన్నుఁ జూచి వనదేవత లాస్యనిమేషకల్పనా
పరిహృతి గొగ్గినాఁ డనుచుఁ బంకజగర్భునిఁ దిట్టకుండురే. 62

వ. అని యనుద్ఘుష్టానపాయవాత్సల్య యగుకౌసల్యకు సుశీలచారిత్ర యగుసుమిత్రకుఁ ద్రిలోకహితాచరణకార్మణవరోత్సేక యగుకైకకు విశకలితమనోరథుం డగుదశరథునకు ననవరతనిష్ఠాగరిష్ఠుం డగువసిష్ఠునకుఁ బ్రయాణోచితప్రదక్షిణయుతప్రణామంబు లాచరించి కాంచనమయం బగునిశాంతంబు వెలువడి నివార్యమాణానుసారిదౌవారికవితానుం డగుచు జానకీసౌమిత్రియుక్తంబుగా నమేయగుణసముద్రుం డగు రామభద్రుండు తండ్రియానతి సుమంత్రుండు మున్కొని హజారంబు చాయ కాయితం బొనర్చి తెచ్చిన మరుచ్చటులజవనిరాఘాటఘోటకానుషంగం బగుశతాంగంబు నుత్తుంగరంగసాను శృంగంబు నారోహించు చంచలామణిధనురుదారధారాధరంబు డంబు మెఱయ నెక్కి యొక్కటం గ్రిక్కిఱిసి గుమురుగుము లై వెంబడించు నాగరకసముదయంబు పదరయంబువలన నుదయంబుఁ జెందు పెందూళి మైథిలీజాని * లేనియారాజధాని విడుచుపుడమి వనువనం దోడరి సీత యడవికై నడచు నెడ నిది యమంగళం బనుచుఁ దత్పురిజానయనజాల కీలితానల్ప బాష్పపూరంబు దూరంబు గావింప సాంతఃపురంబుగాఁ బురంబును వినిర్గమించి యొక్కించుక తడవునకుఁ దనరథం బతీతలోచనపథం బగుటయు నగంబాగిలి మూర్ఛిల్లి పరిజనానీత శిశిరోపచారగౌరవానీతచేతనుం డై యజతనూజుండు పురికి మరలి కౌసలకుమారికాగారంబు చేరి వర్తింప నిటు నివారింప రానిమానవపరంపరల సందడుల మందమందగమనుం డై చనిచని వికసదరవింద సందోహశోణిమాళికలోచక్షురాలోక దూరీతకృతావగాహి దేహి మోహాసంతమస యగు తమస డాసి వానరకరుండు తనదువనరాశిగమిమ ననుకరింపక యపరవనరాశి గదియుపగిది నస్తమించుటయుఁ దత్తటినీతట తరుతటాంచ లాస్తీర్ణపర్ణశయనాయతనరీతి నుల్లంబు పల్లవింపం జేయ నెల్లవారు శయనించురాతిరి నిశీథసమయంబున నమాత్యునాలోకించి వంచితజనప్రపంచ వేగసంచారచారు వగుతేరు దోలించి వేగాసాదిత వేదశ్రుతిగోమతినిషందికాహ్వాయనదీత్రయాలంకృతియు నిక్ష్వాకునకు మనువితీర్ణయు నగువసుమతిం గడచి జాహ్నవీసముద్వేలకల్లోల మాలికాను

* మైథిలీజానిమైనదానేని—అని మూల్పక.

వేలశీతలవిశాలమూలంబుగను నదూరమందాకినీసలిల శీకరాసారతోషితానేక
శాఖాశిఖానిరంతరకులాయవిశ్రాంత బహువిధశకుంతవారంబును నభంగశృంగి
బేరనగరశృంగారంబును నగుహింగుదీపాదపంబుచాయ నిరవుకొని యున్న
సమయంబున. 63

— * గుహుఁడు రాముం జూడవచ్చుట * —

మ. జనిసాహస్రతపఃఫలం బితని సాక్షాత్కార మీస్వామి కై
క నిదేశింప వనిం జరింపఁ జను టాకర్ణింప శక్యంబె కా
దని తాదాత్వికమోదఖేదగుణశీతాశీతనేత్రాంబు లా
ననము న్నింప గుహుండు రాఘవునకు న్వందారుఁడై యిట్లనున్ 64

మ భటమర్గోద్భటదుర్గవజ్జనపదప్రాజ్యంబు నారాజ్య మె
ప్పటికి న్నీది గదా చతుర్దశసమాపర్యంతముం దేవ రి
చ్చోటనే యుండి నను న్భవచ్ఛరణదాసుం బ్రోవరాదా మరు
త్తటినీసేవ జనన్యదర్శనమనస్తాపంబుఁ బాప న్కృపా. 65

శా * నామందాధిపుఁ డాదరింపఁదగు నన్నా రాఘవుం డంబకు
న్నేము న్నిచ్చినమాటపట్టు సడల న్లేనా! యిఁక న్వల్కలం
బేమే నొందుటగాక రాచసాగను ల్వెట్టంగ నర్హించె యే
లామిథ్య ల్మనువంశ్యులం దనుమఁ బల్కంగొంకె వాఁ డంతటన్. 66

సీ. హరులపగ్గము లూడ్చి యంబువు ల్గ్రోలించి సారథి దరితరుచ్ఛాయ నిలుప
మధుపర్క మిసురీతి మకరందబృందమందరిగంధవహుఁడు ముందట మెలంగ
వనవాసభృతనిజవ్యథ జూడలేక డాఁగినరీతి నపరాద్రి నినుఁడు గ్రుంకఁ
దనతోన సాంధ్యవందన మొనర్చినమునీంద్రులగోష్ఠి నిశఁ గొంతప్రొద్దు జరగ
గీ. ధనువు చేఁబూని భిల్లుండు దవుల నుండ, లక్ష్మణుఁడు నిద్ర సౌవిదల్లత భజింప
జానకియుఁ దాను గాంగరోధోనికుంజ, పర్ణమయశయ్య రఘుపతి పవ్వళించె.
క. మఱునాఁ డరుణోదయమున, భరితజటాభారుఁ డగుచు భాగీరథి ది
వ్యరథానుగ యగు నిమ్నగ, దరి నిలిచి రఘూద్వహుండు ధరణిజ కనియెన్ 68
సీ. కంజాతవిమతశేఖరజట్టాకోటీరకాబేరవాఃజాకరమరాళి
ప్రకృతి కైతవగవీభరితశివాలయక్షితిధగోధక్షురక్షీరలహరి
కపిలకోపజ్వరగ్లపితసాగరసముద్ధృతనవ్యదివ్యౌషధీమతల్లి
జాతుమజ్జనకృజ్జనాతిపాతకజాతదర్దురీసందోహదందశూకి

* ప్రత్యంతరము లేక సవరింపలేదు.

గీ. ఆహరిద్వారవార్ధిపర్యంతచార, జటిహితనిమిత్తవిధికృతస్ఫటికరథ్య
యగు నది శరణ్య కృష్ణవేణ్యాదిసింధు, జలజదృగ్జాలమూర్ధన్య జహ్నుకన్య.

మ. అని మంత్రిం బురికిన్ మరల్చి తరిచే నామింటిమున్నీటి జ
హ్నవిదాఁటించి గుహుండు వీడుకొని పోవన్ మత్స్యదేశంబుత్రో
వ ననేకావను లెల్లఁ జూచుచు భరద్వాజాశ్రమక్షోణికిం
జని యాతం డనుపం బ్లవోత్తరితభాస్వన్నందనావారి యై. 70

— • సుమంత్రుఁడు శూన్యరథంబుతో నయోధ్యకు వచ్చుట • —

చ. చనిచని కాంచె దాశరథి సానుఝురీతటజాతచూతచం
దనలతికాదిపాదప వితానకృతానిశఖేలనామిళ
ద్ఘనతతిగీతివిశ్రుతివిశంకటపంకజరాగధోరణీ
కనదరుణీకృతద్విగుణగైరికఝూటము చిత్రకూటమున్. 71

ఉ. కాంచి వసించి దైవతశిఖామణి కోకిలకంఠకాహళీ
పంచమనాదపంచశరపాటవహామాఖరి లక్ష్మణప్రయ
త్నాంచితలోచనోత్సవదళాలయచాతురిఁ జెంత సీతవ
ర్తించుకతంబున న్నిజపురీవిహృతి న్మఱపించె నంతటన్ 72

వ. అంతట సుమంత్రుండు కాంతారవైరస్యంబున రఘువతంసంబు మరలునో యనుదురాశం జేసి శృంగిబేరనగరంబున గుహసకాశంబునం గొన్నివాసరంబు లుండి వేసరి కతిపయప్రయాణంబులఁ బరిత్యక్తోత్సవప్రజాసమేతం బగు సాకేతంబు సొచ్చి దాశరథివిరహిత నిజసమాగమసంజాత శోకాతిరేక నాగరకలోక బహువిధాక్రందమందీభవన్నేమినిస్వనతరంగం బగుశతాంగంబు డిగ్గి నగరుసొచ్చి యచ్చట మహీపతికి నతి యొనర్చినఁ దనపినారఘుపతిసమాగతిం దిరోభూతచేతనుం డగుచు నతండు కౌసలసుతాసుమిత్రాసమాశ్వాసితుండై రాఘవుం డేగతిం బడాతి యయ్యె, సీత యేమి యనియె, సౌమిత్రి యెట్లు మెలంగె నని చిప్పిల్లు కన్నీళ్ల నడరు గద్గదిక నసుగ మిగుడ నసుగులకు నెరఁగి యి ట్లనియె. 73

క. నీరథమునకుం జారమ, నోరథమునకున్ భవత్తనుజు లెడలిరి మీ
న్నేరవ్వలిదరి వని దా, వారికులై రావిదేహావరసుత కధిపా. 74

మ. కటువై తోఁచుదురుక్తు లేమిటికి వక్కాణింతు వైరించియుం
తటి బ్రహ్మర్షి మరుద్గవీనవపయోధారాభిషేకంబు స

ల్పుటకుం జాలకయున్న కుంతలభరంబు స్నీతనూజుండు చెం
చటవిం దెచ్చిన మత్తిపాలఁ దడిపెః సాస్రేక్షతోర్వీజుఁ డై. 75

చ ఘనతతిఁ దోయముల్ గ్రమ్మియుఁగుక్కై వడిఁ గాఱడవిం జరించు న
జ్జనకజకాళ్ల గోళ్ల నొకచక్కఁదనం బెడుర క్తిమంబు మె
త్తనిజిగి లత్తుకయ్యె మఱి తాక్కనఁబోదు వివర్ణభావ మా
ననమున కింత యైన రఘునాథసనాథవిహారహారితః 76

మ వనమార్గంబున శాత్రులుం గిసలయవ్రాతంబుచే రామభ
ద్రునకుం దల్ప మమర్చి దుష్టమృగసందోహంబు రాకుండ బల్
ధను వమ్ముల్గొని కాచి యుండుట సుమిత్రాపుత్త్రుఁ డస్వప్నభా
వనకుం జొప్పడె రామసేవకుల కస్వప్నత్వ మాశ్చర్యమే! 77

క. అని సుతులయునికిఁ దన కా, యన దెలుప నృపాలుఁ డప్పు డపరాద్రికిఁ బ్రా
మిను కున్నెనగుమినుకుం, జనఁ గౌసల్యకు సశోకశల్యం బలికెః 78

క. మగువా నీకిఁక వగవం, దగవా విను మిందుకు న్విధానము మున్నే
నగయాపితఘర్మవని, న్మృగయారతిఁ దమసకెలన మెలఁగుచు నచటః. 79

చ యతిసుతుఁ డొక్కనాఁటినిశి నంబువు ముంచురొద న్మదేభమ
న్మతిశితశబ్దవేదిఁ దునుమ న్నను వృద్ధులు నంధు లైన త
త్పితరులు హానితోన చితి పేర్చి శిఖిం బడువారు మాగతిః
మృతియెడఁ బుత్త్రశోకమె భరించుమటంచు శపించి రంగనా. 80

క. కలిగితినిల శూద్రావై, శ్యులవలనఁ దపస్వి నగుచు నోనృపవర సం
ధిలు బ్రహ్మహత్య యనువెత, వల దని యాదుర్గతుండు స్వర్గతుఁ డయ్యెః. 81

— * దశరథుని మరణము * —

క. వశమా యటుగావున దు, ర్దశమాన్పఁగ రాదు రామరామా యనుచో
దశమావస్థకుఁ దార్చెం, బ్రశమాధికు శాప మపుడు పఙ్క్తిరథేశుః. 82

సీ. అమరావతీపురం బాఁగుకోఁజూచెనా యేసళాచరకులాధీశుఁ డైనఁ
చెఱవోయెనా యేమి జేజేనగరి * నూళగేరిలోపలి దేమిటారి యైన
రాయబారము వచ్చెనా యిత్తఱి నయోధ్య కింద్రు హేజీబులం దెవ్వఁడైన
నాజ్ఞప్తుఁ డాయెనా యఖిలావనీపరిత్రాణచాతురిఁ బ్రధాని యైన

* "సూళగేరి" యనుపదము ద్వితీయాశ్వాసము 25 పద్యములో నొకసారి వచ్చినది. సూళగేరి (రు) = నాగవాసము (అని తోఁచుచున్నది.)

గీ. హరి యనఁడు తేరు వెదకఁడు కరినిఁ గోర, డనిమిత్తంబు వినుపీటిపైన మితని
కనఁగ నరిగె నభంగురాహవవిహార, విశకలితదైత్యరథుఁడగు దశరథుండు 83

ఉ. అత్తఱి దృగ్ఘనోదయత నశ్రుఝరంబులు గండమండలిన్
హత్తి కుచాద్రులం దొరసి నాభిసరంబులు నిండి పో నెలుం
గెత్తి నిశాంతచంద్రముఖు లేడ్చి రమర్త్యనతోదరీకరో
ద్యత్తరకిన్నరీముఖరితాహరితానవితానమాధురిన్ 84

ఉ. సూనృతవాది రా జనెడుసుద్దులు నిష్ఫలమాయెఁ గైకసం
స్థాన మటంచుఁ దిట్లు రుదితంబులు గానకు రాఘవుండు పోఁ
గా నిపు డింత పుట్టెఁ గడగం డ్లనువార్తలు మిన్నుముట్టి బి
ట్టై నగ రెల్ల గొల్లు మన నాగత మయ్యెఁ బ్రభాత మంతటన్ 85

క. భరతాగమపర్యంతము, ధరణీపాలకుని మేనుఁ దైలద్రోణిం
దొరయింపఁ దత్ప్రధానుల, నరుంధతీప్రాణబంధుఁ డాజ్ఞాపించెన్ 86

గీ. అర్హమాయెఁగృతాధ్వరుం డైనయతని, దేహము తిలోత్తమోదితస్నేహమునకు
నర్హముగదాకృతాధ్వరుం డైనయతని, దేహము తిలోత్తమోదితస్నేహమునకు.

— • భరతుఁ డయోధ్యకు వచ్చుట • —

వ. అంతట ననుక్తపంక్తిరథవిరామవార్తానీతభరతు లగుటకు వసిష్ఠుచే ననుజ్ఞాతు లైన దూత లతిపవనజవనయవనహయసంకోచితసరణు లై తురగపతినగరి కరిగి దుస్స్వప్నదూయమానుం డైన కైకయీసూనునకు గురునిదేశంబు విన్నవింప నాతని మాతామహుండును యుధాజిత్తుండు ననుపం గతిపయదినంబుల నవశకునసంపాతసాతంకచేతస్కుం డగుచు దుర్దినంబుకరణి నస్ఫురద్దివం బై వీరభటజనంబుగతి నసీతాసహాయఖేలనం బై నిదాఘసమయసరసిజాకరంబు వైఖరి ననూర్మిళాపాన్వితం బైనసాకేతంబు సొచ్చి, యచ్చోటు యథాపురప్రచారచారుపౌరంబు గామికి విచారంబు దోఁప భూపతియగారంబు దఱిసి యరసి యం దెవ్వరిం గానక మగిడి జనని నగరి కఱిగి మాత కానతుం డై తండ్రిసేమం బడుగఁ బరుషతరవావదూక యగు కైక యి ట్లనియె.

చ. అడవికి దండ్రిపంపువడి యాలును దమ్ముఁడుఁ దానుఁ జెంచునై
వడిఁ జనినాఁడు రాముఁడు భవద్గురుఁ డంతటఁ గాలధర్మముం

దడయుడ లేమి గైకొనియెఁ దద్గతి నింకఁ గళంకు లేక నీ
కుడిభుజపీఠికిన్ మరలు గొన్నది వంటవలంతి నావుడున్. 89

క. కేకయుజోక్తి మయూరీ, కేక యహింఁ గలఁచువీఁకఁ గీలితపరితా
పాకృతిఁ బూన్ప వివేకా, పాకృతి ధృతినపలి యడలి భరతుఁడు పలికెన్ 90

శా. కైకా యెంతటి పాతకంబు ఫలమాకా తల్లివై తీ వికన్
మాకున్ బల్గురకన్నదమ్ములకు నంబాత్వంబు నీయుం దనం
గీకార్యం బగు నింతనుండియును దుష్కీర్తి ప్రసూభావమే
చేకో నర్హావు నీకుఁ బట్టి ననుఁ గో సిగ్గయ్యెడి న్నామదిన్ 91

క. మాతృవ్యాజము గాంచిన, పాతకధోరణి వటంచు భరితక్రోధుం
డై తన్ముఖమున కభిముఖు, డై తగుదృష్టి న్మరల్చె యనుజున కనియెన్. 92

గీ. మనుకులంబుఁ గాల్తు నని కంకణము గట్టి, కొన్న యట్టి చెట్ల కొఱవి యుండ
పవనభరణకేళి భువనపావనకీలి, నాశ్రయాశసంజ్ఞ యగడుగాదె 93

శా. వాల్యన్మోచి కొమాళ్లు దున్నఁగఁ దదీయక్రాంతి యెంతో మన
శ్శల్యం బై కనిపింప లంపటపడె న్సంతానబాహుళ్యమాం
గల్యం బొందియు వేల్పుటావ నఁగ నింకం బుత్రశోకంబు కౌ
సల్యాదేవికి నేకపుత్రకుఁ దరించన్ శక్యమా యక్కటా ! 94

చ తనవిధిచే నరేంద్రుఁ డవితర్కితమంత్రగతి న్నసింప నా
తని యసువాయువు ల్వరముధారసనాద్వయిఁ గ్రోలి యున్నదీ
ఘనకుటిలస్వభావ యిది గట్టును జెట్టును బుట్ట మిట్ట యుం
డిన వని కింతె గాని తగునే జను లుండెడు రాజధానికిన్. 95

గీ ఆత్మవృత్తి కర్హ మగు దైత్యకులము లె, న్నేని యుండఁ గేకయేశునింట
లెస్సపుట్టె నీపె లేమావిగుమినట్ట, నడుమ విసపుఁదీఁగె పొడమినట్లు. 96

క. జననీతి కెడయు మామక, జననీతిగ్మత నయంబు సౌజన్యంబుం
జననోఁచిత నీక మనుకుల, జననోచితకీర్తి యేల సంధిలు ననుచున్ 97

చ. అనుజునితోడఁ గైకనగ రాతఁడు వెల్వడి కోసలేంద్రనం
దనఁ గని మ్రొక్కి పెక్కుశపథంబుల రామవనాప్తి కాత్మఁ దా
ననుమతి చెందమిం దెలిపి యంత గురూదితసూత్రపద్ధతిన్
జనకున కాహితాగ్న్యుచితసంస్క్రియల న్నొనర్చె నన్నిటన్. 98

క. జనకుం డీగతిఁ బితృవన, మునకుం జన భ్రాతృవననముత్సుకుఁ డగు న
య్యనఘుఁడు జననీముఖహిత, జనములతో మరలి వచ్చె సదనంబునకున్. 99

వ. వచ్చి యంత యథావిధిసమాహితౌర్ధ్వదైహిక చతుర్దశదినుం డగుచు నా ఘనుం డున్నయెడ జలజహిత కులహితాచరణ జాగరూకం బగుపౌరలోకంబు సప్రధానానీకంబై మకుటభరణార్థంబు తన్నుం బ్రార్థింప నప్పార్థివతనూజుం డిట్లనియె. 100

శా. చాలింపుం డిది యేటిమాట యకటా సౌమిత్రి చారిత్రమే
నాలంబించుట కోపలేక భవదీయాజ్ఞప్తిఁ గోటీరము
న్మౌళిం బూనక యుండునే మొదవి యున్నం బర్ణశాలావకా
శాలంభం బిడఁ దండకావిపినసాలాంతర్విశాలావనిన్. 101

చ. అని వనయాత్రఁ దెల్పె నతఁ డంతిపురంబున కేగి యచ్చటన్
జననయనాసుఖప్రదత నత్త్వదపాంసులతావహత్వముం
దనకుటిలత్వముం దలఁచిన న్నుడిగాలిని బోలు మందరం
గని యనుజుండు చంపఁ జనఁగా విడిపించినరాముతల్లికిన్. 102

వ. ఇట్లు తెలిపి యద్దేవి మొదలైన జననీజనంబు వెంబడింప నగరంబు వెల్వడి యనల్పశిల్పికల్పితసమీకృతసమీచీన కాననపథంబు పట్టి ఘోట్టాణవారణ ఘటావీరభటశతాంగసంఘసంఘాతభూతలోదితపరాగయోగపంకిలనభోవిటా కరింఖ ద్ఘురీపరీవాహుండును సుమంత్రమంత్రిమణి ఘణితగుణనివహాగుహ సహాయతానిస్తరిత భాగీరథీపురస్సరనదీద్వావ్రవాహుండును నై ముందట భర ద్వాజు నాశ్రమద్వారంబునందుఁ బరివారంబు డించి యాతనిం గలిపయ సమస్వీతుం డగుచుఁ బొడగాంచి యావిరించిప్రభావుం డమేయనిజయోగ మాయాబలానీయమాన సంతానకామధేనువై మాణికచకోరలోచనా సమా చారితోదాత్త తజ్జనోచిత నిమజ్జనానులేపనాభరణభోజనాది బహువిధోప చార గౌరవతృణీకృతశచీసహచరత్రిదివపదనైపథ్యం బైన యాతిథ్యంబు సలుపం బోలు పెనంగుసేనతో నాఁ డచట నుండి మఱునాఁడు తన్మౌని యనుప ననుపమచిరత్న రత్నవిచిత్రకూటం బగు చిత్రకూటంబు డగ్గఱి యగ్గిరి యుపత్యకావకాశంబునందు సేనానివేశంబునుంచి చెంచుతేఁకునుం దానును

జానకీజాని నన్వేషించి యంచిత హవిర్గంధగంధవహకిశోరవ్యాహామధూమ దూరతోవిభావ్యమానంబును నచలితహరిణగణతిరోహితశరీర వనదేవతా వితాన శీలితోపహారప్రసూనంబును నిశీథినీచరపిశాచవాటీ సముచ్చాటన ప్రవీణ మంత్రాయమాణ రామానుజధనుర్నినదనిశమనసముచితసమీపఘటితదళకుటీరజటికుటుంబ పరిచయకరంబితమహీభాగంబును, ననేకశాఖాశాఖావలంబమాన వల్కలాంచలప్రతానంబును, నంబరపురాయాత దివిజ శాతోదరీకరకిసలయానీతపారిజాత సౌరభవారిజాత కీలితవితానసీతావిహరణాగార తరుతలప్రచురవిచికిలలతాజాయమానకాయమానంబును, నధ్యుటజచత్వరాలక్షితసాలమూల హిమకరోపలవితర్దికానిహితసితకృపాణ తూణీర వారవాణ బాణాసనవతంసంబును, నతిథికులసపర్యాపర్యుత్సుక సుమిత్రాపుత్ర నిత్యాహితామందకందమూలఫలకోశమందిరాయితైకదేశంబును, నవిరహిత ధరణితనయాచరణవిన్యాసధన్యతా పరిహాసితసాకేతరామణీయకంబును నగురామాశ్రమంబు నొంది కైకయీనందనుండు కందళిత మానసానందుండై యంతట. 103

సీ మినుమినుకన సీతమేనికాంతిఁ గడానివలువత తోరఁపులయు వల్కలమువాని
ఘనసారతిలకవైఖరి ఫాలతలమునఁ దీర్చింపఁ దగుపాంసుమరకవాని
జలసేకజనితపాటలిమఁ గాంచనకిరీటతఁగాంచు జాటజూటంబువాని
మహిమండలి వహించురహినాదిభోగిభోగముల మించుభుజాయుగంబువాని

గీ తమ్ములనదమ్ములనెడునేత్రములవాని, నునుమొయిలుచాయలుడివోనితనువువాని
నకృతసుకృతావిధేయతనమరువాని, రాము శ్రీరాము సౌంత్యభిరాముఁ గాంచె

చ కని యారామసమీపసీమ లతవై కన్పించు క్రొమ్మించుఁ బో
ణి నరణ్యాని కయోధ్యకెక్కు జిగిచే నిర్మించు రాజీవపా
ణి నిమిత్కోణికళత్రు వంగడపుమున్నీటన్ సముద్భూతిఁ గాం
చినవైవాత్యకరేఖ భూమితనయన్ సేవించె సాధ్వీమణిన్ 105

ఉ. ఏన్పృవుఁ డాసుమిత్ర కుదయించియుఁ దా నితరానవాప్యరా
మానుజచర్యఁగాంచు నిశలం దపనిద్రతఁ జెందెనేని యె
వ్వాని కనుంగవం జెనయు వారిజబృందము లందు రాగుణ
శ్రీనిధి నూర్మిళేశు నిజదృక్పథముం దొరయించె నంతటన్. 106

చ. మరుగతి మాడువేసవినిద్రమగ్గి తలంకెడు జింక పంకజా
కర మెదుటం గనుం గొనినకైవడి రాఘవుఁ గాంచి తత్పదాం

బురుహామదాళి నై జనకుపోకడ నేడ్పాదవ న్వచించుచు
న్భరతుఁడు మూర్ఛముంచె రఘునాయకు లక్ష్మణు జానకీసతిన్. 107

క. ఆలో నంతఃపురజన, జాలోదితరోదనార్తి చదలంట నిడన్
వేలాతిగశోకార్ణవ, కోలాహల మావసిష్ఠకుంభజుఁ డణఁచెన్. 108

గీ. తెలివి ఘటియిల్ల నంతటఁ గులగురూక్తి, సరణి రఘువీరుఁ డామరసైంధవాప
కృతనివాపాది సముచితకృత్యసముద, యుండగుచునుండెనుఖిగోష్ఠి నుటజవాటి.

మ. మనువంశంబునకున్ యశంబునకు ధర్మశ్రీకిఁ బ్రాక్పుణ్యవ
ర్తన కాచారబహుశ్రుతాదుల కనర్హం బెద్ది యాజాడ కొ
ప్పని తాత్పర్యము విస్తరించు భరతోపజ్ఞంబు విజ్ఞాపనం
బు నిజారణ్యనివర్తనంబుఁ దెలుపన్ భూపుత్రితోఁ డత్తఱిన్. 110

మ. సకృదుద్యోతచిరేతరాంశునిభరాజ్యశ్రీమదావేశి చి
హ్న కిరీటంబు భరింపలే నమృతసౌఖ్యం బబ్బు నీరత్నపా
దుకల న్నావయి నుంచు మంచు పదపాథోజంబుల న్వేఁడుపో
లిక నమ్రం బగు వాలితోడి భరతున్ లేనవ్వుతోఁ జూచుచున్. 111

చ. మనము గురూక్తి సత్యగరిమం దొరయింపమి రాజధర్మమే
యని యఖిలావని న్నిజపదావనియుం దిమకోర్కి దార్కినం
బనిచిన మాండవీపతి సమస్తబలాన్వితుఁడై యయోధ్యకుం
జని యచట న్వసింప కనుజన్ముఁడుఁ దాను జటాధురీణులై. 112

క. ఎందాఁక రామువనగతి, యందాఁక వసింతు నిచట ననుపూనికతో
నందిగ్రామావసథము,నం దిగ్రామాభినంద్యనయుఁ డతఁ డుండెన్ 113

క. దాశరథిజటాధరభయ, దాశరథిక్రృతి ఘటింప నంతట మర్యా
దాశరథియు భృతచాపము, హాశరథియు నైన యనుజుఁ డతివయుఁ దానున్.

ఉ. లేటికులంబు నోటఁ గబళించిన దర్భ త్యజించి సోగకన్
దేటల కల్వచాలు వనినిండ నిజాకృతిఁ గొంకులేని స
య్యాటముతోఁ గనుంగొనెను నత్రిమునీశ్వరు నాశ్రమక్షమా
వాటికి నేగి యాజటిలవశ్యసపర్య భజించె నయ్యెడన్. 115

గీ. అత్రికనకగాత్రి యువనిపుత్రికినంగ, రాగ మొసఁగె సానురాగసరణి
దాన నొకటఁ బూనె జానకి మేనును, మించుమించు నాక్రమించు శ్రీవి. 11

చ. వననిధిమేఖలావలయ వారిజనీరజనీభవన్నరా
దనభటతండఖండనవితండకతండనురక్తుఁడై ఘనా
ఘనవలయుంబుఁ దూఱెను వికర్తను కైవడిఁ జొచ్చె దండకా
వనిఁ జమరీకిరీభహరివాహరిపుస్ఫూర్తిఖడ్గండకావనిన్. 117

ఉ. చంద్రధరప్రభావ శతచంద్రధరోపమరూప శ్రీహరి
శ్చంద్రమహామహీంద్రనిభ సత్యవచోరచనాధురంధరా
చంద్రమతీసమానగుణసారభవచ్ఛినకృష్ణమాజిమా
చంద్రముఖీమనోరమణ సాదరనాశ్రుతబాణభావనా 118

క. కిన్నరనిధినాయకనిభ, కిన్నరకంఠీనవీనకేళిన్యధిపా
పన్నాగాగరధరణీ, భృన్నుతకీర్తిప్రతాప మృదుసల్లాపా 119

కవిరాజవిరాజితము. భరతభగీరథ నైషధనాహుష పఙ్క్తిరథాత్మజరంతియుధి
ష్ఠిరయువనాశ్వ తనూభవ భార్గవ చిత్రపవిత్రచరిత్ర నిధీ
వరకవిరాజవిరాజితమందిరవందిరసాలవసంతనిరం
తరనిరవద్యయశోజితశారదనారదపారదహారధరా 120

గద్యము- ఇది శ్రీమదుమామహేశ్వరవరప్రసాద సమాసాదిత సరసకవితావిలాస
వాసిష్ఠవంశకీర్తిప్రతిష్ఠాసంపాదక ఋగ్వేదికవి తిర్వేంగళార్యకలశరత్నాకర
సుధాకర జగద్విఖ్యాత కవిరాజకంఠీరవబిరుదాంక వేంకటాచలపతిప్రణీతం
బైన చంపూరామాయణం బను మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

శ్రీరస్తు

చంపూ రామాయణము.

పంచమాశ్వాసము

— * అరణ్యకాండము * —

క. శ్రీవేంకటపెరుమాళ్ళను, ధావరిసంసేవితాంఘ్రితామరసలస
త్కావేరీ వల్లభపా, రావారగభీర కనవరాజవజీరా 1

శా. కాకుత్స్థాగ్రణి దండకావిపినభాగ వ్యోమసీమాఘనుం
డై కోదండము దోఃపఁ గాండనిచయం బాచాంతరక్షోదవా
నీకం బై మెఱయన్ మెఱుంగు కరణి న్దేవేరి వెన్వెంటఁ దాఁ
గేకింబోలి త్రిలోకి రంజిల మెలంగె న్నీలశైలచ్ఛవిన్. 2

మ. వనశుండాలకపోలకాషవిగళత్త్వగ్జాలసాలాతినూ
తననిర్యాసము తావిమాటు ఫలితగంధంబుల్ నదంబుల్ తపో
ధనపుణ్యాశ్రమభూములం దెలుపఁ దత్తన్మౌనిపూజాహృతా
యనజాతి న్మనువంశు లాయడవి నుద్యానంబుగా నెన్నుచోన్. 3

క. శాతాయస్త్రిశిఖశిఖా, ప్రోతశవవ్రాతుఁ డై తిరుగువాఁ డచిర
జ్యోతిర్లతాశతావహ, సీతావనితావలోకవిత్రాకృతి యై. 4

గీ. యాతుధానుఁ డొకఁడు విరాధాభిధానుఁ
డలరుసరి మాంసమతిఁ గాకి మపహరించు
కరణి ధరణిజఁ గొని యభ్రసరణి నిలిచి
రాకొమలఁ జూచి తలయూఁచి కేకవైచి. 5

మ. కట్టినవల్కలంబు జడగట్టిన కైశికముం గరంబులం
బట్టిన వింట్లుఁ జూడఁ గనుపట్టిన దచ్చెరు వెవ్వరో కదా
పెట్టెడుసొమ్ముచే సొగసు వెట్టెడు నిట్టి మిటారికత్తెతో
నట్టడవిం జరించెదరు నాయపదానము లాలకింపరో. 6

క. కాచితి మి మ్మిపు డీచెలి, నాచే నొప్పించి చనుఁ డన న్రాముఁడు దో
సాచరు చనుమొన నొకనా, రాచము నాటింప న్వృక్షి రక్కసుఁ డలుకన్. 7

సీ. సీత నుర్వికి డించి చేకొద్ది వైచుశూల మమర్త్యహృదయశూలంబుతోడ
నసువ గేడించి మార్గావరోధాపరాధము సైఁప నిందు భాస్కరుల సాను
వునఁ దాల్చువింధ్యమ ట్లనుజుతోడను నెత్తికొని మింటి కరుగు దైత్యుని భుజంబు
లిరువురు ఖండింప ధరపైనొఱఁగి మేనుఁ దొఱఁగి వాఁ డమరుఁడై తొలుతరంభ
గీ. బలిమిఁ బైకొనుటను నైలబిలుని కినుక, గనిన యొడ లిది గర్హార్హమనుచు వేఁడఁ
దత్తనువు మున్ను నెత్తుటఁ దడిసిపదన, యినధరణిఁ ద్రవ్వి పూడ్పించె నినకులుండు

క. శరభంగయతికి నతఁడా, శరభంగజకీర్తి రాక చాటుచు గంగా
శరభంగసంగరాశన, శరభంగజజనితదక్షిసఫలత సలిపెన్ 9

గీ ఇంద్రుఁ జూచియుఁ దను మానవేంద్రుఁ జూచు
దనుకననటుండి జటిలుండు ననలశిఖకు
సమిధ మై మింటి కరుగ నైక్ష్వాకుమణి సు
తీక్ష్ణు నాతిథ్య మెనసి యాదిక్కు వాసి 10

చ అరిగి కనెం గుఱంగట జలాశయసింధుమకరందకందళీ
కరణాధురీణపాణిమయకంజితదంతికభీతభీతసం
చరణవిధాయితోయధరసంశయదాయక హోమధూమ దం
తురితపురోవనిన్ ఘటతనూజతపోవని లోకపావనిన్ 11

— * రాముఁ డగస్త్యాశ్రమముం జేరుట * —

వ. కనుంగొని యనుంగుటోయారి యగుమహీకుమారి కిట్లనియె 12

సీ. సెలయేటివడి నగస్థలినుండి పడి వాసవాభాసుగతిదెల్పు నజగరములు
నజగరములనోళ్ల కబ్బి వెల్వడలేక వాతాపిదశ చూపు వనగజములు
వనగజాహతులఁ గైద్రవాలి వింధ్యనగంబుభాతిఁ జొప్పడు సల్లకీతరువులుఁ
దరువుల శాఖాగ్రసరణిఁ జూపట్టి వార్ధి తెఱంగనుకరించు తేనెపెఱలు
గీ. నహుషఋష్యభిద్విషన్మేరుమహీధరప్రదీప వనరాజదుర్మదాటోపహరణ
పటుతరఘటీతనూభవప్రాక్చరిత్ర, మెదురుకొలిపెడు మదికి నిం దిగుఱఁబోఁడి.

మ. జలరాశి న్వలకేలఁ గుంభభవుఁ డాస్వాదించుచో నీఁగలుం
బలెఁ బైమూఁగు మొయిళ్ల డాపలిచెయి న్వారింపఁ గంపించి శం
ఫలకుం బాసి నిలింపమార్గము భజింపన్లేక యామబ్బు లిం
దు లులాయాకృతిఁ బూని పల్వలముల న్వర్తిల్లెడుం గంటివే, 14

గీ. అని యగస్త్యునాశ్రమాభిరామతకు విస్మితమనస్కుఁ డగుచుఁ జేరఁబోవు
నెడఁ దదీయశిష్యు లెదురుగా వచ్చి తోడ్కొనుచుఁ జనఁగ నరిగి మనుకులుండు.
సీ. నహుషనామ భుజంగవిఖ్యాతిఁ దప్పించె మిన్నేటి కితఁ డిదిగా విప్రవరత
యంభోధి నొకగ్రుక్క నాపోశనము గొన్న వీఁడు పూనినదిగా బాడబాఖ్య
కేలనంటి నగంబు నేలమట్ట మొనర్చె నీమేటిదిగదాయబీంద్రచర్య
యసురప్రాణంబున కెసరువెట్టినకుక్షి గలుగు వీనిదిగదా కలశజన్ము
గీ. మనఁ దనరు లోకవంద్యు నిరాశుఁ డయ్యె, దక్షిణాశ భజించు చిత్రప్రచారు
బ్రహ్మతేజోమయు నిజప్రభావగాత్రు, గౌతమాత్రిపులస్త్యు నగస్త్యుఁ గాంచె. 16
క. నామము గోత్రము నొడివి ప్రణామము గావింప మౌనినాయకుఁ డాశీ
స్తోమములో నాదవె ముని, క్షేమము లేక నని సపర్య సేయుచు నంతన్. 17
మ. మురజిచ్చాపముఁ దమ్మిచూలివిశిఖంబున్ వజ్రితూణీరముం
గరవాలంబు నొసంగి యానియమిలేఖస్వామి తన్ బంప నేఁ
గి రఘూత్తంసుఁ డొనర్చెఁ బంచవటి చక్కం డెంకి గోదావరీ
సరసీజాతమరందమందరమగుత్సంప్రీత చేతస్కుఁడై. 18
మ. పులుఁ గొక్కం డెదుటం జటాధరనిరంభోవార్ధియై వజ్రియా
వలిఁ దం జేరెడు గట్టురాకొమరు శేవం ద్రోఁచి మీ తండ్రికిం
జెలినై యుందు జటాయువందురు ననుం జేకోఁ దగు న్నాయెడం
బలలాదభ్రమ మేలరామ! యని సంభాషించి పో నంతటన్. 19
క. పంచవటిన్ సౌమిత్రిఘ, టించిన కారాకునగరిచెక్కు లయోధ్యన్
మించ న్సంతోషించి వసించె రఘుపుంగవుండు సీతాన్వితుఁడై. 20

— * శ్రీరాముఁడు పంచవటిని వసించుట * —

శా. అంతం దోఁచె నితాంతకంతువిజయోదంతంబు సిందూరితా
సంతాశాలివిపాకశీలితశిఖంగాకార కేదారసీ
మంతం బాదినయానోదయ మిళన్మాంద్యాంశుమత్తంబు హే
మంతం బధ్వచరోద్ధవాదినటఝుంపానాట్యసర్వంతమై. 21
క. శరదాతపతప్తనభః, స్థరదమితనిదాఘబిందుసంఘము లతుల
స్తరమదకుంజరసరసీ, శరనికరము లోలసెఁ దుహినకణవిసరంబుల్. 22
సీ. జాడ్యాకరం బయ్యెఁ జంద్రోపలపితర్ద్ధి శరపాత మయ్యెఁ గాసారవిఖ్యాతి
యప్రదృశ్యం బయ్యె హల్లకోత్పలవాటి విపదావహం బయ్యె నుపవనంబు

చర్చాగళితమయ్యెఁ జందనాలేపనం బతిశైత్య మయ్యెఁ జంద్రాతపంబు
గగనమయ్యె గృహాగ్రగతచంద్రశాలిక యసుకరం బయ్యె లాజానిలంబు
గీ. విరచితామోద మైతోఁచె విరులశయ్య, భారము ఘటించెఁ బూనంగ హారవల్లి
కంటకోత్సేధ మొనరించెఁ గప్పురంబు, నిరవధికభోగపరులైన దారలకపుడు 23

మ. బురునీసుల్ సకలాతిథ్యాంతరగృహాభోగాసికల్ దోమల
త్తెరమంచంబుల ధూమధూసరహసంతీయంత్రముల్ కుంకుమా
గురుసారంగమదానులేపనములుం గోష్ణాంబుజాతేక్షణా
గురువక్షోజభరోపగూహములు భోగుల్గాంచి రాసీతునన్ 24

క. నెఱసునటి విశ్రమింపం, దఱిదై నెఱిమించు మంచుతాఁకుల జిగివా
లెఱ పిల్లగ్రోవిఁ బూనం, గొఱమాలె న్వేలమిటారికూఁతురి తెగకున్. 25

ఉ. అట్టిమెడం గడంగి జగమంతయు నాఁగెడు మంచుదాడికి
ట్టట్టు చనంగలేక శరణంచుఁ దము న్భజియించు వెట్టకుం
దట్టపునుంగు వాసనల తావగు లేజవరాండ్ర చొక్కపుం
గట్టెమెఱుంగుచన్గవలు గట్టె నిజోపరి పట్టబంధమున్ 26

గీ. అనతిచకితదివాంధంబు లైనయెండ, లనతిముదితమరాళంబు లైనకొలఁకు
లనతిసుఖితచకోరిక లైనచంద్రి, కలుఁ బ్రియము లానెజనులకుఁ గంటుగాక 27

సీ. హృత్పుష్ఠ మాతంక మెనయనీయక మాటుకరణిఁ గరస్వస్తికంబు దోఁపఁ
జలిపో జపించు నోఁజ వణంకునఁ దొలంకు రదనఘట్టనమునఁ బెదవులదరఁ
గృపపుట్టి విధి యొసంగిన కంబళమనంగ నంగంబు రోమాంచ మాదరింప
దార్గత్యమయన్నపధ్వజపతాకికరీతిఁ గటిఁ బటచ్చరవేష్టి గానిపింపఁ
గీ. దిరుగుభిక్షాశనులమీఁద దృష్టియిడని
యదయురాలగు కలిమితొయ్యలిగృహంబు
లలజడికిఁ దార్చునై వడిఁ బులుముకొనియె
వనజపిసరంబు హేమంతవాసరంబు. 28

క. ఎన్నులతుద హిమకణము, ల్చెన్నుగఁ దట్టొరగి రాజిలె వ్రాజనముల్
సన్నిహితలవనచింతా, సన్నతిఁ గన్నీరునించు చాడము దోఁపన్. 29

క. తాలిమివదలి విరాళిన్, జాలిం బడి వెఱచు నళికచాముణు లవ్వోఁ
జాల రతివ్యసనాంబుధి, వేలంగు రజనీవిరామవేలయుఁ దెలియన్. 30

— * శ్రీరామునికడకు శూర్పణఖ వచ్చుట * —

మ దిశ లాకాశము ముంచుమంచుల మృగీదృష్టి స్తనాశ్లిష్టులన్
దశమావస్థలఁ బెట్టునట్టి తఱి సీతాసేవ్యుఁ డా నేతకున్
దశకంఠాసురు చెల్లె లాసపడెఁ బద్మాదేవి కేల్ దమ్మికిం
బెశితంపున్నవి నేఁగు డేఁగచెలి తబ్బిబ్బైన చందంబునన్. 31

క. ఆసపడి చుప్పనాతిపి,సాసి తనుం డాసి హృదయజాతానీతా
యాసముఁ దెలిపిన విని పటి,హాసము దొలఁకంగ నాతఁ డాసతిఁ బలికెన్. 32

చ. ఒఱపరి వాఁడు నీ వయిన; నొక్కతె కోర్వమి నన్నొకప్పుడే
మఱక భజించు నీతరుణి, మంటికి వింటికి భంగురంపు లే
త్తెఱ ఘటియింపఁ జాలిన యతిప్రమదావహ, దీనిమాయకు
న్వెఱతుము గాక లేక కనువిందగు నిం దగులంగఁ జెల్లదే 33

చ మగువరొ వీఁడె లక్ష్మణుఁడు మన్మథమన్మథుఁ డీశుభాంగుఁ డే
తగులును లేక యీయడవి దండొనరింపఁగ వచ్చినాఁడు, నీ
జిగిబిగిఁ జూచెనేని తమిఁ జిత్తము హత్తకపోదు వానికిం
బగలును రాత్రియు న్నిదురపట్టదు కంటికి విప్రయుక్తతన్ 34

క. కాన నతం డీమేనుం, గానుం జిగితొడలు నడలు కన్నులుఁ జన్నుల్
వేనోళ్లఁ బొగడఁ జనుమన, నానీలిపిసాళి మోహనాకృతి యగుచున్. 35

మ. చరణాబ్జంబుల గిల్కుమట్టెలరొద ల్బంధిల్లఁ బాలిండ్లపై
నెరజాఱున్నను పైఁట నీటిడఁ గటాక్షాలోకనాళీక దం
తురితోపాంతధరిత్రి యై కవసి యెంతో మైత్రి సౌమిత్రితో
సరసాలాపము చూవ నాతఁ డను హాస్యప్రక్రియా శీలుఁడై. 36

ఉ. దాసుఁడ నేను రాముని కతండు మదీశ్వరుఁ డామహాత్ము పొం
దే సవరించి లోకులకు దేవులసానివి గాక నీ విఁకన్
దాసివి గాఁ దలంచు టుచితంబె విదేహతనూజ కిప్పు డా
భూసుతపుణ్య మేమి నినుఁ బోలునె రూపవిలాససంపదన్. 37

ఉ. కొమ్మరొ దండు తాణెమునకు న్వెనుకోఁ దగుదానవీవు నీ
యెమ్మెకు రాముఁ డాసపడు నింతయు కాక నిరాకరింపఁ బోఁ
డిమ్మగు దుష్టసత్త్వముల కివ్వని యయ్యవనీజ యిచ్చటం
ద్రిమ్మరనోప దన్నిటను నీకతఁడే పతి చుమ్ము పొమ్మనన్ 38

మ. మరుజాలిం గుతి దప్పి శూర్పణఖ పల్కా త్రిట్లు నిర్లజ్జయై
గతిక స్నీటగు నేటియిద్దరులకుం గాంక్షించు నాఁబెయ్యవై
ఖరి నీ యిద్దఱుసుద్దులన్ బ్రమసి రాకాపోక గావించె వే
సరి సీతాహృతి నొగ్గ నగ్రజునికన్నన్ గృహీతాసి నై. 39

మ వనివా రీచెలి జాలిముక్కు గలుగ న్నస్త్రించి తౌరా యన
న్ననువంశాగ్రగణీకూ ర్మితమ్ముఁ డురుకామక్రోధసంకల్పశూ
ర్పణఖాశ్వాసనమీరధోరణులకున్ బల్పాట వాటింప న
య్యనిమేషాంతకురాలు కాలజలదోగ్రారావదాక్రంద నై. 40

ఉ రక్కసిజోదు లంద ఱేఁక రాఘవుఁడాక విహస్తు లౌదు రీ
ముక్కిఁడిజంతకుం దగిన మొండివిటుండు నిశాటజాతియం
దొక్కఁడు లేక తక్కఁ డని యూహపరుల్ నగఁ జేటగోటిబ
ల్మొక్కలపుంబిసాళి ఖరుముందటికిం జని నిల్చె నిల్చినన్. 41

ఉ విగ్రత నీకుఁ దెచ్చినవివేకపరాఙ్ముఖుఁ డెవ్వఁడో యతం
డుగ్రతదీయసాయకతదుద్భవులం దొకఁ డైన నేమి ? య
వ్యగ్రత గెల్తు లె మ్మని నిజావరజోదితరామలక్ష్మణో
దగ్రత కాగ్రహించి ఖరుఁ డాహవసన్నహనార్హవేషుఁ డై. 42

చ. వెలువడి త్రోవకు న్భగిని వేగరి గాఁ బదునాల్గువేలజో
దులు పదునాల్గుచేరువలతో మునుకో నని కేఁగు దేఱఁ ద
త్తఱలకల మాలకించి సతిఁ గావ సహోదరుఁ బంచి సింగిణీ
విలు గుణయుక్తి మ్రోవ రఘువీరుఁ డెదుర్కొనె యాతుధానులన్ 43

వ. ఇ ట్లెదుర్కొని జనోదర్కగోచరేతరామోఘశరలాఘవుం డగు రాఘవుండు మండలీకృతసముద్దండకోదండపిండితప్రచండకాండపారంపరి నిలింపులకు సొంపు సంపాదింప, నావిలం బగు రక్షోబలంబు తత్క్షణంబ హైమనదినంబు కైవడి నసవాప్తపుండరీకం బై రాశిచక్రంబువైఖరి నవిభిన్నకేతుపాతం బై, యంబుజేక్షణావక్షోరుహంబులీల నాలక్ష్యమాణ పత్త్రభంగం బై, ధారాధరసమయరంగత్తరంగిణి తెఱంగునఁ బరివహదవేలకీలాలజాలం బై,యనార్యగోష్ఠిపోలిక ననేకప్రకారహాతకవచస్ఫురణం బై, శారదావసరవాసరంబుసరణి విశకలితాపఘనసంకులం బై, చాంద్రమసబాల్యచరితంబురీతి సంభృతగురూత్త

మాంగనాశం బై, పాండవబలంబురేఖ ధర్మరాజాధీనదేహం బై, పరశురా మాపదానంబుభాతిఁ జాతితసరోషకుంభినీధవకులం బై, పౌలస్త్యనగరంబులా గునఁ బలాశనప్రతిష్ఠాసమంచితశివాలయం బై, యంబురుహబంధుబింబంబు డంబున ననంతాభిపతదురుతరకరసహస్రం బై, దినావసానంబుచందంబున వియోగభాజనరథాంగయుగళితాంగసంఘం బై, హరియదుప్రవరసమరంబు వీఁక నప్రాణితత్రిశీర్షం బై, నిర్మలాంతరంగశీలంబుపగిది నిర్ధూతదూషణం బై, యద్వైతతత్త్వంబుఠీవి నాత్మావశేషం బై, నశింప రోషించి దోషాచర సమాజశేఖరుం డగు ఖరుం డడరినప్పుడు విపశ్చిజ్జనంబునకు నైన నిశ్చయింపం గూడని జయాపజయఖేలనంబు దోఁపఁ జూపఱ కనుసంధీయమానంబు లగు విశిఖసంధానమోక్షణంబుల నంతరిక్షచరనిరీక్షణాద్భుతవితరణచక్షణం బగు రణం బిరువురకుం బ్రవర్తిల్లు నెడ మార్తాండకులతిలకుచాపంబు నయ్యసుర లోపంబు గావింపఁ గోపయావకితముఖసరోజుం డై దశరథతనూజుండు సంరంభ సంభవుఁ డొసంగిన శరాసనంబు మోపెట్టి బెట్టిదంపు బాణంబు దండకావన తపోధనతనుత్రాణనిర్మాణపారీణంబుగాఁ బ్రయోగించె నంతట. 44

క. ఆఖరునిశిరము రవికుల, శేఖరునిశరంబు దునుమ జతలేఖనదీ
వాఖరి యగు జటిలాళి, ర్వైఖరిఁ గొనె ముందె మంథర రఘుస్వామిన్ 45

మ. మునుము నమ్మంథర కైక యు న్వరయుగంబున్ సూనృతాపాయభీ
లనృపాలోక్తియు జానకీరమణకాంతారప్రచారం బనం
జను పెల్లన్ దశకంఠహీనతకు నోఁచంజాలు త్రైలోక్యభా
గ్యనికాయంబు రహింప నావని మునుల్ సానందులై రందఱున్ 46

మ. ఖరనక్తంచరుఁ గీటణంచి యుటజాగ్రక్షోణి విల్లెక్కు డిం
చి రజోధూసరజాటజూటరుచిరశ్రీ మించు నైక్ష్వాకుశే
ఖరువక్షోజభరానురూపతదురఃకాఠిన్య యై కౌఁగిలిం
చి రణశ్రాంతి హరించె సీత యధికస్నేహాదరాన్వీత యై. 47

క. సౌమిత్రియు రాముజయ, క్షేమం దా రెండువేలజిహ్వాలుగలవాఁ
డై మెచ్చె ముప్పురుల్ సుఖు, లై మునుపటికరణి నుండి రాసమయమునన్

మ. అజహన్మత్సరవృత్తి చిత్తమెగపోయం జేటబల్గోటిజం
జతనస్థానమురీతి లంక నజనస్థానంబు గావింపఁ బా

కజితుం గెలి జముం బలాదు వరుణుఁ గాష్పుఁ ధనేశుఁ భవు
న్భుజకండూతిఁ దృణీకరించుదశకంఠుం జేరి యానమ్రుఁ డై. 49

చ వినుము జగత్త్రయీభయదవిక్రమ నేనటు మొన్న దండకా
వనికి వినోదకేళిఁ జని వర్తిలువో భవదీయధాటికో
య్యన మునివృత్తిఁ జెందినజయంతవసంతులో పుష్పవంతులో
యనఁదగు శౌర్యవంతులు మదక్షులపాల్పడి రిద్దఱుత్తలిన్. 50

చ చరగతిఁ జిత్రపుత్రికకుఁ జాలెడు నెన్నడ దోఁపఁ దావిచె
క్కరిది గదా కడానిలత కన్నతిఁ జెక్కుడుమేనితళ్కు, తో
లకరికరిమించు మించు లిడఁ గంతునొయారపుఁ జికిటారివై
ఖరి నొకహరాంతకారి మెలఁగన్ గనుఁగొంటిఁ దదంతికంబునన్. 51

సీ. అదిపూనువేణిసోయగముఁ జెందరు కదా పన్నగీమణు లెంద ఉన్న నేమి
యదివహించు నెలుంగు హావణింప లేదు గా! కిన్నరీతతి దావుకొన్న నేమి
యదచెందుపొక్కిలివారువు చేకోదు గా యప్సరోనికర మెంతైన నేమి
యదిగాంచుపిఱుఁదుసంపదకు నోఁచరు గదా యుర్విబోటులు పెక్కురున్న నేమి
గీ. యది గదా యింతి యటువంటియలరువింటి
దంటమదహస్తి నెద హత్తియుంటి వేని
గంటి వన వచ్చు వెలిదమ్మికంటివలఁతి
కలికిగావించుకలిమి రాక్షసకులేంద్ర! 52

ఉ రాముఁడు లక్ష్మణుం డనెడురాచకొమాళ్లఁట వారు వారిలో
రాముఁడు పెద్దవాఁడఁట! యరాళకచామణి సీతపేరియ
క్కోమలి యమ్మహామహునకున్ జవరా లఁట దానిమేనితీ
రామరవారకామినుల కైన నధీశతఁ గోరఁ జేయదే! 53

క. నీ కాయొసపరి దగు నని, కైకోఁ జని విగ్ర నైతి ఖరుఁ డంత మదీ
యాకృతిఁ గనలి బలాన్వితుఁ, డై కదలి తదీయవిశిఖహతిఁ బడె ననుదున్. 54

మ దశకంఠుం డనునాసికోక్తు లటు లొందం జెల్లెలిం గొన్నదు
ర్దశ భావించి ఖరాదితాదృశజనస్థానోగ్రరక్షశ్చతు
ర్దశసంఖ్యాకసహస్రహంత్రి యగు సీతానేతచాపప్రతా
పశిఖిజ్వాలిక నాలకించి ఘనకోపవ్యాపృతస్వాంతుఁ డై.

ఉ. ఎంటి యపూర్వ మూర్తి నొకపింటెనరుండె జయించువాఁడు ము
క్కంటిమలం దెమల్చినమగంటిమిజో దిమతాణె మింక నా
వంటవలంతినోముగుమిపంట వహిఁ రహిమించు వానివా
ల్గంటి వడిఁ హరించి తెఱగంటివజీరుల ద్రుళ్ళడంచెదన్ 56

గీ. మతకరిమెకంబు చేకొని మరులువట్టి, ధరణిఁ బోనోమిన త్రిశంకుతనయకులము
వాఁడగుట వీఁక నాచేత నేఁడు రాముఁ, డింతిఁగోల్పోవ మారీచుమృగమొనర్తు

క. అని మారీచునికడకుం, జని దశకంధరుఁడు తనవిచారము దెలుపన్
విని యతఁ డీమ ర్మతి కీ, తని కేమిటికో వలె ననుచుఁ దహాతవాఁ బలికెన్ 58

శా. నీబోధం బివు డెందుఁ బోయె నకటా ! నిశ్శంకలంకాపుర
ప్రాబల్యంబుఁ బోకాల్పఁ జూచెదవు ధర్మంబా రఘూత్తంసభా
ర్యాబందీకరణంబు శూర్పణఖయూహాపోహ లాలింతురా ?
"స్త్రీబుద్ధిః ప్రలయాంతికా" యనుట నీచిత్తంబునం దోఁపదా ! 59

క. మాని నయినాఁడ రాముని, చే నొకచేపెట్టు మేసి చిత్తంబున కు
ద్యానారామపదం బవ, సానవిరామాహ్వయంబు జగు కగు ననినన్ 60

ఉ. కన్నుంగ్రేవలఁ గెంపు దోఁప నదిరా కాఱోడ్డమా నేను జె
ప్ప న్నీ విప్పని కొప్పకోమి యిది నీపాండిత్యమో ? చాలు నం
చు నైష్ఠుర్యము వుట్ట నాడుటయు నచ్చో వాఁడు నిమ్మూర్ఖుఁ డిం
క న్నాబుద్ధులఁ జక్కఁగాఁ డనుచుఁ దత్కార్యానుకూలాత్ముఁ డై 61

ఉ. భానుకులీనుదేవిఁ జెఱపట్ట దశాననుఁ డెంచ బ్రహ్మ త
త్ప్రాణసమీరు సౌరపురయాత్ర కమర్చిన పైఁడిజోడునె
మ్మేనిరుటంపు లేటితలమిన్నపతాణి యనంగఁ దాటకా
సూనుఁడు దండకావనము సొచ్చె హిరణ్మయపుంగురంగ మై 62

క. ఇటువలె నేతెంచి కుటీరం, గట మెలఁగెడు పైఁడిమెకముఁ గని దానిం దె
చ్చుట కవనిజ వేఁడన్ ధూ, ర్జటి యజ్ఞమృగంబువెంట జరిగెడుకరణిన్. 63

ఉ. వింట న్నారి ఘటించి రాముఁ డసుర న్వెన్నంట బల్గుత్తపుం
గంటుంగొంటుపతాణిరావుతుఁడు ముక్ గాధేయుజన్నంబునన్
గంటిం జెండక పాఱిచన్నబడు గిన్కా హ్లెచ్చటం డాఁగెనో
కంటింగంటి నటంచుఁ బాశము కరగ్రావ్యాంబు గావింపఁగన్. 64

మ. మనువంశ్యుం బెనుమాయదారిమెక మై మారీచనీచుండు కా
నను దవ్వుల్లలయించికొంచుఁ జని యంతం దత్కులాంబావహాతిం
దనకార్తస్వరశంబరాకృతి చన న్వ్రాలెన్ "హాతోఽస్మీతి" నా
గ్జనకార్తస్వర మూర్విపట్టి యధిపోక్తం బంచుఁ గంపింపఁగన్ 65

ఉ. కంపముఁ జెంది సీత యనుకంప వహింపవు కంటనుం దడి
న్నింపవు లక్ష్మణా యతఁడు నిన్నదె చీరెడు నన్న నల్లనై
లింపకుమారి మాయకుఁ జలింపకు రామునకా భయం బనం
దెంపరివై దురుక్తు లవనీజ వచింపఁగ నాతఁ డార్తుఁడై. 66

మ. అకటా! నిన్ను సుమిత్ర గాఁ దలఁప హేయంపుం దురుక్తంపు వా
లికెతూపుం జెవిగాఁడ నాడితివి తల్లిం బట్టనూహించుపా
తకుఁడే లక్ష్మణుఁ డేమి చేయ వశమా దైవేచ్ఛకు న్నేనయో
ధ్య కె డై వచ్చియుఁ గైకఁ బోలి పడఁ బాలైనాఁడ నేఁ డీవనిన్ 67

క. విపరీతకాల మింతే, యిపు డెవ్వరి నొచ్చుకొనఁగ నేటికి నీచే
నపవాద మగుల నిజ మని, తపియించి సుమిత్రపట్టి తరలఁగ నంతన్ 68

సీ. మితిమీఱి వెలికిఁ గ్రమ్మెడుమనోరాగంబుసరణి నీటగు ధాతుశాటితోడ
కామాంధతకు నూఁతగాఁ గొన్నయట్టిచందము దెల్పు వేణుదండంబుతోడ
తలదిమ్ము కామవార్తలఁ గ్రమ్మ నిడినపట్టనఁ దోఁచు గోపిచందనముతోడ
బలిమిచేఁ జేపడ్డబ్రహ్మాండభాండంబువలెఁ జెలంగెడుకమండలువుతోడ

గీ. నహమికనుబోలె "నచ్యుతోఽహంశివోఽహ"
మనుపలుకుతోడ నిజతుంగఘనశతాంగ
మునుపదవి మాటి మున్నీటినడిమివీటి
నట్టురాకాసి దొరఁకుసన్నాసి యగుచు 69

చ. దళనిలయం బరాఘవయుతం బగుటం గని సీత సత్కృతుల్
సలిపెదురూపు మాని సహజం బగు నెప్పటిమేనిఁ బూని యా
నళినముఖిన్ హరించె విజనం బగుకోవెలఁ జొచ్చి జాగిలం
బలరుసరంబు నామిషదురాశ నవింగొనిపోవు కైవడిన్ 70

ఉ. ఈకరణిన్ హరించి యతఁ డేగెడుచో హరిదబ్జమాల్యద
వ్యాకులదృష్టిచాకచకి నశ్రువు లాఁగికొనంగ హా! జయ

శ్రీకమనీయ! హరఘువరేణ్య! త్రిలోకశరణ్య! నాయెడ
న్నీకుఁ బరాకు సేయఁ దగునే యని యాపికవాణి కూయుడున్ 71

లయగ్రాహి ఆమొలుఁగుచేఁ బులుఁగురాయనికి జోడగు
జటాయు వమరాలి పగదాయకు మొనై రయో
రీ యెచటికిం జుణిఁగి పోయెదు పలాదపశదాయని
గరున్నఖముఖాయుధసహాయుం
డై యనికిఁ దార్కొని తదీయమగు తేరయుగమై
యహరిసారథికమై యపరథాంగం
బై యిలఁబడంగెడపి యాయసురనాయకుని
కాయమునఁ గొన్ని యసిగాయములు చేసెన్ 72

గీ నిశితనఖభిన్నదశముఖత్రిశిఖవిశిఖ
పాశకుంతము నగుచును నాశకుంత
మాతనిక్కృపాణిఁ గనెఁ బక్షపాత మమర
పదమొనఁగుభూమిసుతపక్షపాత మమర 73

సీ. సుగ్రీవసాత్కృతోదగ్రపంక్తిగ్రీవ బహుదోఃప్రతాపసంగ్రహ మనంగ
వాలిరాజ్యప్రాజ్యవైభవాతిశయాచితోత్పాతహేతుభూతోల్క యనఁగ
మనువంశ్యమైత్రీకృతినిమిత్తపుత్త్రాభిపతదుగ్రభానుబింబం బనంగఁ
నంగదయావరాజ్యరమావినోదోచితాసాదివై యన్నదాబ్జ మనఁగ
గీ నంత వ్రాలె మతంగాద్రి హనులచెంత, నిశిచరేంద్రరథాంతరనీయమాన
జనకతనయోత్తరాసంగకనకపటని, బద్ధపిక్షిప్తమణిమయాభరణసమితి. 74

ఉ ఏతరిదైత్యుఁ డాతతిమహీతనయాకృతభూషణావళీ
పాతము నైజతేజమునిపాత మెఱుంగక లంక కుద్గదా
జ్ఞాతవిరోధిజాతభయశబ్ధకలంకకు నేగి శోకసం
స్యూతను సీత నప్పురి నశోకనికేత నొనర్చె వింతగన్ 75

గీ. సోఁకుటింతులు నలువంకఁ జుట్టి యున్న, జనకతనయామణి నశోకవని భజించెఁ
గేసరితనూజవాలోగ్రకీలితోగ్ర, హుతవహస్తంభనౌషధిలతిక వోలె. 76

శా సారంగం బగు తాటకేయుని మెదన్ శార్దూలవిక్రీడితో
దారుం డై చనుదెంచు రాఘవుఁడు సీతాప్రేరణం జేసి తన్

జేరన్వచ్చినతమ్మునిం గని మదిం జింతాపరుండై దళా
గారం బంత మెఱుంగులేనిమొగులై కంటం దడి న్నింపఁగన్. 77

క. వనదేవత లీతనికా, జనకాత్మజవిరహ మనుచు సహితాశ్రువులై
కనుఁగొనఁగ వియోగవిడం, బనకు న్దారకొనియె దూయమానాశయుఁడై 78

ఉ. కుందనపున్నెకంబు నిటు గొంచు రయంబున రాక నీవు కా
నం దడ వుండినాఁడ వని నాపయి నేరమి సంత నించి నీ
మందసితస్మితేందురుచి మామకదృష్టిచకోరి చెందకుం
డం దరువాటిలోఁ గినుక డాఁగితి వేమొ? తలోదరీమణీ 79

మ. సకియా నీమదిలోనికోరిక ఘటించన్ లేక మోహాబ్ధివే
లకుఁ జేరం గొఱగాక పంచవటి చుట్లన్నెట్టు నామీఁదికి
న్కకు నీకున్ సమయంబె తావకవియోగం బిట్లు సైఁపంగ మా
మకదేహం బిది లోహమో విరసపుంబాషాణసందోహమో 80

శా. నీకు న్స్వాంతమెకంబుమీఁదఁ దమియుం జే నేమి కాదంటి నా
రాకాచంద్రున కంతరంగ మగుసారంగంబు రప్పించెదన్
గైకొమ్మాహరిణంబు నీకరమునం గన్పట్టునందాఁక శు
ద్ధాకారుం డతఁ డొందఁగాక భవదీయాస్యైకదాస్యోన్నతిన్ 81

సీ. నే నింత తపియింపఁ బ్రాణంబుతో నున్నఁ జేర రాకుంటునా చిగురుఁబోణి
క్రొత్తనెత్తుట నేల జొత్తిల్లమి గజాదిచర్విత గాముగా జలదవేణి
పోదుగా తా నొంటి గోదావరీచారుపులినకేలి ఘటింప నలినపాణి
మునిసతీగోష్ఠిఁ జెందవ టన్నఁ బొరుగింటికెలన డాయదు గదా కీరవాణి

గీ. మున్ను సౌమిత్రి హేతిచే ముక్కుఁగోసి వంత, వడినపగ దీర్చుకొననెంచి యడవిఁ బొంచి
యున్నజగజంతరక్కసి యువరశిఖికిఁ, గబళమై తోఁచె నేమొ కోకకంబుకంఠి 82

చ. అని తలపోయు, నుస్సురను, నబ్జముఖీ నినుఁ బాయ శక్యమా
యను, వనవాసపూర్తియెడ మ న్దివికేగిన మామసేవకుం
జను టుచితంబె నీ కవనిజా యనుఁ జానరొ నీసమీపమున్
నను దొరయించుకోమి తగునా యను, హా యను, దుర్విధీ యనున్. 83

సీ. వని నొక్కయెడ మిన్కుఁ గని చాకచకి చూపు జనకజతనుకాంతి యని చలించుఁ
బొదరింటికిసలయంబదరిపాటునఁ దోఁపఁ నదిగొ వైదేహి కేలని భ్రమించుఁ

గలకంఠ మెలమావిఁ గంఠకాకలి నింప నిదె సీతరొద యంచుఁ గదియఁ బోవుఁ
గెలఁకుఁతమ్మికొలంకు చలిగాలి పై సోఁక నవనినందనతావి యని తలంచు

గీ. మఱియు రఘువీరుఁ డలఁతఁ ద్రిమ్మరిన తెఱఁగు, విన దరమె యట్టిదురవస్థ కనికరంబు
లేక వర్ణించినట్టివాల్మీకి యెట్టి, బోయయో కాక తొలుతటిపుట్టువందు 84

వ. ఈకరణిఁ ధరణికులశిఖామణి నిజహృదయపంజరవిహారకగంజశరవినోదకీరమణి యైనజానకీరమణి నయ్యరణ్యాని లక్ష్మణసమేతుఁడై వెదకుచుం బోయి ముందటఁ బురందరాదిబృందారకజయామందభుజబృంద మందోదరీశబంధీకృతపిభీతసీతానిమిత్తజాతాహతాలూన పక్షమూలతవలన నేల వ్రాలి యున్నతన జాలి విన్నవించి యంచితవిముక్తిచంచలేక్షణాకుచాభోగమృగమదమేదురామోదసఫలితప్రాణవాయు వగు జటాయువు నజతనయదురవాపనైవాపసలిలయోజనంబునకు భాజనంబు గావించి, తత్క్షణంబ దక్షిణాశాముఖలక్ష్యమాణ యగు నయోముఖముఖంబున దశముఖానుజాననప్రియసఖ్యంబు గా సంఘటించి, నిలింపులు భయంపడఁ గబంధదోర్బంధనిర్బంధంబున కవరజయుతంబు గాఁ గొంతవడి తగుల్పడి యనంతరం బనశ్రుపాత్రంబు లగు రక్షఃకలత్రంబులనేత్రంబుల కవేలతరవారు లొనఁగుతరవారులం దదీయచండతరబాహుదండకదలీయుగళవేదండతుండపాండిత్యంబు హత్తుకొన వర్తిల్లి, యత్తఱి నరాదుండు మొండెంబు చెండఁ బొలదిండిమేనుం బోనోపి వైమానికుండై కేలు మొగిచి నిలిచి యొకమునికినుక దనుజతను వెనసి మీఁకతన నతిపావనుండ నైతి నని భావిభావ్యకనిదానశ్రమణాశ్రమపథంబు సూచించి దివి కరుగ, నురుగహనసంగతం బగుమతంగమునితపోవనిం దాపుకొని, శబరిస విధంబు చేరి యప్పులిందసుందరీసమాచరితపూజనోపచారి యై ఋశ్యమూకసరణివిజ్ఞాపనంబు సలుపఁ దదనుజ్ఞచే మనోజ్ఞకీరశారికామృగనికాయంబునకు నాస్పదం బైన గహనపదంబుఁ గడచి వికచారవిందసౌగంధికానుబంధగంధిలంబును, ననుపమేయవనదేవతావితానడోలావిహరణానుకూలంబును నతివిశాలకూలానువేలఖేలావిలోలశుండాల గండమండలమదాస్వాదనానుషంగియు, ననంగజయనిషంగరంగత్తరలతరసాలసాలకుసుమ వినరవిలసదాసవాసారభరవిసారియు, ననేకలతికాపదేశలాసికాదేశికంబును, ననూనకాయమానమానితలతాగృహవినోద సాదరనిషాదశాతోదరీకచనిచయవిచికిల మకరంద

బిందుతుందిలంబును, సభంగబిసభంగ భోజనప్రమోదజాలపదగరుత్పరంపరా సంపాతరయ సముత్పతత్పాథోలవాకలితపాథేయంబును, నగు నమతటోత్సంగ పవనంబుచే నెదుర్కొనెడుపంప నవలోకించె నంత. 85

శా. హిందూరాజ్యరమాధురీణభుజభూయిష్ఠప్రజాబర్హిణీ
సందోహాభినవాంబువాహ ఘనవాచాస్వాదుమోదా శతా
నందానందకుమారపాదయుగళీనాళీకపూజాపరి
ష్పందాభ్యంచితపంచశాఖ సుఖితాసంధా కబంధాహితా 86

క. కుటిలారిమరున్నారీ, ఘటనాచణభుజవిహారికౌక్షేయభవ
స్ఫుటకీర్తివధూటీపద, కటకీకృతచక్రవాళ గండరబాలా! 87

నర్కుటవృత్తము అయివరగండ కుండలికులాధిపవాగ్విభవా
నయవినయప్రధాన సుగుణస్ఫురణాభరణా
జయరఘురామభీమబల శత్రువిరామధనం
జయనిభధామ ధీమహితసామ రసామఘవా 88

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరవరప్రసాద సమాసాదిత సరసకవితావిలాస వాసిష్ఠవంశకీర్తిప్రతిష్ఠాసంపాదక ఋగ్వేదికవి తిరువేంగళార్యకలశరత్నాకరసుధాకర జగద్విఖ్యాత కవిరాజకంఠీరవబిరుదాంకి వేంకటాచలపతి ప్రణీతంబయిన చంపూరామాయణం బను మహాప్రబంధంబునందుఁ బంచమాశ్వాసము

చంపూ రామాయణము.

షష్ఠాశ్వాసము

కిష్కింధాకాండము.

క. శ్రీక్షితివాణీవారిరు, హాక్షీశ్రితదృగ్భుజాస్య యఖిలచ్ఛందో
లక్షణలక్ష్యవిచక్షణ, రక్షణగుణభోజ కనవరాజబిడౌజా. 1

ఉ. పంప న్వల్గదనూనమీనయుగళీపారంపరీశాంబరీ
శంపం గన్గొని సీతకన్దళుకు సాక్షాత్కార మైనట్లు వ
ర్తింపన్ ధైర్యము నిల్పలేక విరహార్తి న్రాఘవుం డాత్మఁ గం
పింపం జైత్రుఁడు నింతనంతటఁ బ్రతాపింపం దొడంగె న్వడిన్ 2

సీ. జిగిలేవపడఁతికిఁ జెంగావిపావడ యవనీపదోచితయావకంబు
మాధవశ్రీకి నిమంత్రసిందూరంబు కలికానికాయతారలకు సంజ్ఞ
పరభృతవాఙ్మయప్రదశాంభవీరుచి వనికాపురంధ్రి కాననహరిద్ర
వనదేవతచనుంగవకుఁ గుంకుమముడంబు ధారణీరుహశైలగైరికంబు

గీ. కామినీకాముకవినోదకలనకొలకు, సమయవర్ధకి పొదరింటిగమికిఁ గీలు
కొలిపిన రుటంపుఁగెంపుతాతళుకుటోడు, బిల్లగుము రెల్లకడనుద్భవిల్లెఁ జిగురు

మ మరునందు న్మరుస్పృష్టి ప్రమాఁదులయెడం బాలించుటెక్కు న్హిమో
పరిసంహారముఁ జూపి తత్త్రిపురుషీభాగాంచితిం జైత్రుఁ డొం
దురజస్సత్త్వతమోగుణోన్నతు లనం దోఁచెం జిగుళ్లుం జిగు
ళ్లరకం బయ్యెడుక్రొవ్విరు ల్విరులపట్ల న్వ్రాలిలుభృంగంబులున్. 4

చ చనదు వినోదకోప మిఁక సాగవు బింకము లాలకింపుఁడీ
మనసిజుఁ డానతిచ్చినక్రమం బిది యంచు విటీవిటాళికిం
బనుప వసంతుఁ డక్షరసమాజము వ్రాసిన కాగితంబులో
యనఁ దనరె న్సుబంభరవనాంతరకాంతలతాంతబృందముల్ 5

మ సహకారద్రుమసారసంయమి పికీసందోహచంచూపుటీ
మహితిం గైకొని పంచమం బతిశయింపన్ షట్పదీగీతికా
బహుళీభూతనినాదరక్తి హవణింపం జొచ్చెఁ ద్రైలోక్యలో
కహ్లాదకుఁ డైనమాధవుఁడు సాక్షాత్కారముం జెందుటన్. 6

సీ. సుమనోఽపచయమయ్యె సుదతిచూచుకలకబ్బు జనములం గూవినోదవనములందుఁ
దవిలె డోలాకేళి ధవయుగ్వధూగాత్రతతులయందు వియోగిమతులయందుఁ
బ్రసవసంపద దోఁచెఁ బ్రతివత్సరవసంతయాజులందు మహీజరాజులందుఁ
గానిపించె రసాలఘనచాపలత కంతుపాణియందునుఁ బికశ్రేణియందు

గీ. నాదవెఁ గడురంగు రక్తియు మదనవీర- కదనజయభద్రకాహళీకలకలాను
కరణచణకోకిలకలాపకంఠకలిత, కాకలికలందును బలాశకలికలందు 7

సీ. నవలాకటాక్షంబునకు నోఁచెఁ దిలకంబు సకియమోమూఁదగెఁ జంపకంబు
తరుణికే లంటఁ బాత్రం బయ్యెఁ దేమావి గుబ్బెతకౌఁగిటఁ గబ్బెఁ గ్రోవి
వెలఁదినిట్టూర్పుతావి భజించె పాటలి వనితవక్త్రాసవం బెనసెఁ బొగడ
యతివపదాహతి కనువయ్యెఁ గంకేళి పడఁతి నవ్వింపఁ బాల్పడియెఁ బొన్న

గీ. మాటవినెఁ బాటయాలించెఁ బోఁటవలన, గోఁగు ప్రేంకణమనఁగ లోకులకు నింకఁ
బంకజాక్షులు రేవగలంకపాళిఁ, గలుగొనకున్న నవ్వేళఁ దాళవశమె 8

వ. ఇట్లు జాతకౌతూహలావహ దశావతారగౌరవుం డైనమాధవుండు కూర్మిత్రేఁడై తావుకొన శీవిమోఱయు వనరాశిలో నమందరాగం బభినవానంతమణికిరణ మహావ్రాహిగుణయుతంబుగాఁ బలాశసుమనఃపరంపర లలవరింప నత్తతిం గరం బుద్భవిల్లి యుద్వేలకాలకంఠకంఠనిర్భరార్భటీ రసాలంబుఁ జెంది రంభాదు లమర గణికలు ప్రభూతలై తనరఁ, గైతకరజోవిసరపరిపాండురాంగ సారంగంబు లసమానజననతం జెలంగఁ జంద్రమండలసుధామధురసోద్యల్లతాంతసంతానమందారపారిజాతప్రభృతు లభ్యుదయంబు నెనయ, నంత నెన యుడంగరాని మేనిసౌందర్యంబుతోఁ దోఁచునిందిరాదేవి యన, భుజాంతర నిశాంతవిశ్రాంతిం జెందినదై, యనంగశాంబరీవిజృంభణం బనెడు కాదంబినిం బొడమి యలయించుచంచలాలతిక రీతి, లక్ష్యాలక్ష్యతరాకార యై మనోరథమయారామసీమ నుల్లసిల్లు కల్పవల్లి యుల్లాసంబునఁ, బాటలప్రభాధరప్రవాళరంబన మరులుకొలుపుచు, నవేలమోహామయ విభావరీసమాగమోదిత యై, శీతాంశురేఖ యన, లోచనచకోరికల నూరించు నంచితగుణాభిజాత యగుసీత డెందంబునం దవిలి జాలిఁ నొందింపఁ బంపాతటరసాలసాలమూల శీతలశిలోపరి నధివసించి, పంచశరశరవికాసకారణ పటీరగిరిమరుత్ప్రపంచసంచాలితగభీరతాశరధి యగు దాశరథి లక్ష్మణుం జూచి యి ట్లని వితర్కింపం దొడంగె. 9

సీ. హృదయవ్యథాశాంతి నొదవించునవ్యదివ్యౌషధి యనఁగ నేయుత్పలాక్షి
కేళియం దనురక్తిఁ గిలించు కూర్మి నెచ్చెలికత్తె యనఁగ నేలలితగాత్రి
యనుకూలతవహించు యజ్ఞదీక్షల ధర్మపత్ని యనంగ నేపద్మపాణి
కలనిలో ధీరయై మెలఁగువీరక్షత్రియాణి యనంగ నేయలరుఁబోణి
గీ. శిష్టగురుదేవపూజల శిష్య యనఁగ, నాపదల బంధువన మించు నేపురంధ్రి
యట్టి త్రైలోక్యనుత సీత యిట్టియడవి, నేదియుం గాక డాఁగె నిం కేమిసేయ. 10

మ. మలయాద్రి న్నెలవై మెలంగెడు మరున్మత్తేభ ముత్తుంగత
న్వెలరామావృతుఁ డెచ్చరింపఁ బథికవ్రాతంబు లేఁదేఁటిశృం
ఖల మట్టాడుచు శైత్యమాంద్యభరసౌగంధ్యంబుల న్దానధా
రలతోఁ జేరెడు మన్మనోజలజవప్రక్రీడకు న్లక్ష్మణా! 11

చ. అని రఘువీరుఁ డార్తినోలయుం గలికాకృతిఁ జెంకుమందపుం
జనకు నలత్త్యపున్నడత సైఁచుట కామనువంశమౌళికిం
జనకజసేమముం దెలుపఁజాలినవాఁ డయి వాలిభీతిచే
నినతనయుండు దౌత్య మెనయించి వడిం దనుఁ బంపఁ బంపకున్. 12

మ. కటిసూత్రంబును ముంజి పిల్లసిగయుం గౌపీనముం జింకతో
ల్పటుజం దెంబుఁ బలాశదండ మమరం బాలస్త్వక్కీర్తిక్షపా
విటనాశోచితకృష్ణపక్షచరితస్వీకారధౌరంధరి
న్వటువేషంబు వహించి వచ్చె నటకు న్వాతాత్మజుం డత్తఱిన్. 13

ఉ. వచ్చి యతండు పల్కు రఘువర్యుల నోయుపవద్యులార మీ
రిచ్చటికాన యామని కనేకతఁబూన్ప నిమిత్త మేమి యు
ష్మచ్చరణంబు లీయుపలమార్గము సొచ్చుట కెట్టులోర్చె వై
యచ్చరలోకు లిచ్చలకు నచ్చెరువైనవి మీవిలాసముల్. 14

సీ. జిష్ణుచాపవిభూతిఁ జెనయుమీఘనతకు జనలోకసువినతాచరణ మరిది
తమముఁ బోనిడుభవద్రాజమార్తాండవర్తన కింతయాగపద్యంబు వింత
ధృతజటావల్లులోన్నతిఁ దోఁచుమీభవ్యకల్పనాకృతికి జంగమత హెచ్చు
ప్రాప్తరూపతఁ గాంచు భవదీయమాధవాత్మభవస్థితికి ఘోరతపము చిత్ర
గీ. హార యుష్మద్గభీరత లమృతలహరి, చెపికిలాహిరిఁగొలుప నాజిహ్వ ప్రహ్వ
మైన దటుగాన మీసమ్ముఖాన కిప్పు, డేను వచ్చినవృత్తాంత మేర్పరింతు. 15

మ కలఁ డుద్యత్తరధైర్యనిర్జితహిమగ్రావుండు సుగ్రీవుఁ డ
న్బలియుం డద్రిచరావలి న్ననుపఁ జెంపం దత్సుఁ డామేటికిం
జెలినై యుండుఁ బ్రభంజనాంశజనసశ్రీ నాంజనేయుండ లో
కులు వన్నన్ హనుమంతుఁ డంద్రు మిముఁ గన్గొవచ్చితి న్వర్ణినై 16

క. వాలి నిరాతంకమహాః కేలిని వారింపఁ గరుణ క్రేఁగంట నిడన్
ప్రాలినవా రని మీకడ, కేలినవాఁ డనిచె నను మహీవరులారా! 17

మ అను నయ్యర్కతనూజుమంత్రికి నిజోదంతంబు సౌమిత్రి దె
ల్ప నతం డంత విధేయుఁడై తెరువు సూప న్ఋశ్యమూకాద్రికిం
జని సుగ్రీవునిఁ గాంచి రాఘవుఁడు తత్సఖ్యంబు జాతావనీ
జనసౌఖ్యం బనలాభిము ఖ్య మమరం జల్పెం బ్రసన్నాత్ముఁడై 18

చ అనిలకుమారుఁ డిట్లు హరి యై సమవర్తియు నైనభానునం
దనునకు రామచంద్రునకు నం టకమీఁదట బ్రహ్మ నౌను నే
నను మహిమన్ ఘటింప హరియై సమవర్తియు నైనభానునం
దనునకు వాలికి న్నలువ నం టొనరింపఁదలంచు టబ్రమా! 19

ఉ అంబుజబంధుసూనుఁ డపుడాధిపయోధి నడంచు మిత్రభా
వంబు తనందుఁ గీల్కొలిపి వాలిఁ గీలి కవార్యమైన శౌ
ర్యంబు నొసంగుసంగరధురంధరుఁడై తరుణీవియోగజా
తం బగుదుర్దశం దెలుపు దాశరథి న్మనమ్మి యంతటన్. 20

మ. ధరకు న్రావణఘర్మతాప మడఁగం దద్రామసఖ్యంబుతో
ల్కరికిం గట్టు మెఱుంగుని త్తనము రేఖ జ్జానకీపాలితా
భరణంబుల్ గని తాను దాఁచినవి చూప న్వానిఁ గన్నీట సం
స్మరణాభావరజంబు వోఁ దడిపె నైక్ష్వాకుండు శోకార్తుఁడై. 21

గీ. అంతట నిజానుజుఁడు దేర్ప నంతయుడిగి, తపనతనయునిఁ జూచి యోకపికులేంద్ర
యింద్రనందనుతో వైర మేల నీకుఁ, గలిగె నన నాతఁ డిట్లని తెలుపఁదొడఁగె.

మ. మనుజేంద్రా విను మున్ను దుందుభికి మిన్నాయావి యన్వాఁడు వా
లి నరిధ్వాంతమరీచిమాలి రణకేళిం రేఁచికోటై వసిం
చని పాతాళము సొచ్చిన న్వీడువక శాఖామృగాధీశుఁ డా
తని వెన్నాడి నను న్రసాతలబిలద్వారస్థితుం జేయుచున్. 22

మ. అరి వెన్నాడి హరీశుఁ డాకరణిఁ బోఁగాఁడ న్వడిం గ్రొత్తన
త్తురు లేఁజయ్యును వాలి దామి మిసిమింతుంజోట నూహించి ది
వ్యరిపుక్రోధగతి న్నిలావృతబిలద్వారుండ నై వచ్చితిం
బురికి న్మంత్రులయాజ్ఞ వారముదినంబు ల్వానితి రాజ్యముల్ 24

క. అలో నాలోలశిఖ, జ్వాలోపమకోపశీలి వాలి వడిం బా
లాలోదితుఁడై కృతనతి, నై లోఁగెనునాపయి న్దురాలోచనుఁ డై. 25

క. ఉసురుకొనం గసరిన వెన, దెస చెడి యుకొ్ఁండ నెక్కితి నతం డిటుఁ దా
రసమై వచ్చుటకు న్మాధ్వసపడఁ గారణముఁ దేటపడ విను మింకన్ 26

ఉ. దుందుభిదానవోగ్రజయదుందుభి సైరిభమై నిజోన్నతి
న్వందురి వింధ్య మంతటిది వంధ్యముగా జలధిం గలంచి సం
క్రందననందనుం బిలిచి కయ్యము దీయఁ గపింద్రుఁ డంత వా
నిం జగటార్చి త త్తనువు నత్తురుచేతులఁ ద్రిప్పివైచినన్ 27

మ. లయవాతూలవిలోలతూలగతి లోలాయాంగ మిచ్చో్ చ్చ మతం
గయమిస్వామివనాగ్రభూమిఁ బడి రక్తం బూన్ప నాతండు కో
పయుతుం డై హరిసూతి కీగిరి భజింప న్మానవోఁప న్శపిం
చె యతీశోక్తి నవాలిపశ్య మగుటం జేకొంటి నీదుర్గమున్. 28

ఉ వాలిభయంబు వెన్దగుల వర్తిలు నాకుఁడ నోట మిమ్ము నా
పాలిటిభాగ్యమంచుఁ దలప న్ధృతిసాలనినాదుడెంద మూం
దోళముఁ బాపె మబ్బు దవధూమముగాఁ దలపోయుతేకి కే
కాలపనంబునింప వలిగాలిగతి న్హనుమంతుఁ డిత్తటిన్. 29

ఉ. నావుడు రాఘవుండు రవినందన చెందెద వెల్లసౌఖ్యము
ల్నీ విఁక నావలీముఖ శిలీముఖయుక్తి ననూనవృత్తికిం
దావొనరింతుఁ జిత్రవధనై పుణి నంచు వచించినంతట
న్లావరియంచు నమ్మట కిలం దగుదుందుభిదేహమంధుభిన్. 30

క. తనపదనఖమున దరిదయా, జనములు చనమీటి వానినంకయ ముడివో
మి నతం డది వాలి దెమ,ల్చివచె ట్లని నత్తసాలిచే వణఁగించెన్. 31

క. ఋషాకర మగుకరమున, నత్తజగద్భ్రుతినిమిత్తజడజాతజను
ర్ణత్తస్తంభాకయకృతి, దీప్తం బగుసాలసమితి దెగిపడ నేసెన్. 32

ఉ. నను గొని సప్తతాళదళనం బొనరించితి వాపుల స్త్వనం
దననగరంబు సాలదలనంబు ఘటించుట యేమిదొడ్డు నీ
కనుజునివంటిబం టనుచు నింద్రజుఁ గన్నుల కెచ్చరించె న
ద్దినమణివంశ్యు నత్తఱిఁ దదీయశరంబు శిలాహతిధ్వనిన్ 33

క. సందేహ ముడిగి యంతట, మందేహవిరోధిసుతుఁడు మాత్సర్యభర
స్పందనుఁడై పోరికి సం,క్రందననందనునిఁ జీరె గర్జారభటిన్ 34

సీ. నృహరికంఠకఠోరకహాకహాధ్వనిశంక శరభాకృతికి శూలి సంభ్రమింప
వీరభద్రోగ్రహుంకారమోహావిభీతి దక్షుఁ డంబుజభవాస్థాని కొదుగఁ
బ్రబలయాభ్రనిస్వనభ్రమచేత స్వర్లోక జనులు మహర్లోక మనుసరింపఁ
గిటిరాజఘుర్ఘుటీఘుటఘుటభ్రాంతిచే వసుమతీయువతి సంతసముఁ జెంద

గీ. భయదమగుసింహనాద మాభానుసూను, వలన నాలించి కోపించి వాలి వెడలి
వచ్చి చిచ్చఱపిడుగుకై వడి నిజాను, జన్ముమార్కొని యనిసేయుసమయమందు.

చ. కరము లురంబులు న్ముఖముఖంబులు భిన్నతఁ జెంద నొంచునం
గరమొనరింపఁ బాల్పడియు గాత్రవిభిన్నతఁ దోఁపనీని య
య్యిరువురఁ జూచి సాయకము నేయక యూరక యుండె రాఘవే
శ్వరుఁడు సభాంతరంబునఁ బ్రసంగము సేయనివానికై వడిన్ 36

గీ. తరణిజుం డంత వితరణికరణి మార్గ, ణాగతికెదురెదురుచూచి యరికిఁ దలఁకి
తనుఁగదియరా నభాగమోచననిమిత్త, మతని కెఱిఁగించి క్రమ్మఱ ననికిఁ బూన్చి

ఉ. గ్రీవం గుర్తుగ నొక్క పుష్పసరముం గీలించి రాముండు సు
గ్రీవుం బంప నతం డకాండఘనమై కిష్కింధఁ జేరం దదా
రావాకర్ణనచే నకర్ణభరతారావాక్యుఁడై వాలి కో
పావేశంబున వచ్చి కూలె రఘువీరాస్త్రాహతోరస్కుఁడై. 38

క. అంతట వాలినిపాతో, దంతము చెవిసోఁకి తార యశ్రులహార్యా
క్రాంతతరతారయై శు, ద్ధాంతనిశాంతంబు వెడలి యాళియుతయై. 39

సీ. ఉడివోని కన్నీటిజడి ముద్దునెమ్మోము హిమమధూసరాబ్జవిభ్రమముఁ జూపఁ
జిఱునవ్వుదవ్వైనచెంగావిజిగిమోవి ననలేనిచిగురాకు నెనకుఁ దీయ
గద్గదస్వరయుక్తిఁ గంఠనాళంబు మంద్రధురీణ మగువీణావిధముఁ జెంద
ముడి వీడి క్రొమ్ముడి ముంచుకో నెమ్మేను మొగులులోనిమెఱుంగువగలు నెఱప

గీ. వచ్చి వారిలో నకరివోలె వ్రాలియున్న, వాలిఁ గని సోలి జాలిఁ దన్మాలి నంక
పాలి నిడి హేళిజహితానుశీలి నంశు, మాలికులుఁ బల్కె శోకవరాలి దూలుక.

చ. సకలజనార్తిహారి యగుచల్లఁదనంబు సుధాంశుమూర్తికిం
బ్రకృతిగఁ దోఁచునట్లు వడిఁ గృపాళుత నీకు నిసర్గ మట్టి తా
వకకరుణార్ద్రభావనిరవద్యత నెక్కడ నిద్రవుచ్చెనో
యకట మదీయపాతకఫలావగుణం బది రాఘవేశ్వరా 41

మ. ప్రియుఁ డీరీతి రుజన్ భజింప నోడలం బెన్ప్రాణముం దాల్చుని
ర్దయురా ర్రక్కసి యంచు బాణహతి న న్దడించినం బాప మే
మియు నిన్నంటదు తాటకావధముచే మేల్సేయవా యుర్వికి
న్దయితాశ్లేషము గానొసంగు టది పుణ్యంబే యగు న్రాఘవా. 42

ఉ. భూమిపతుల్మృగవ్యరతిఁ బూనుట యుక్త మటంచు ధార్మిక
స్వామివి నీవె యానతి యొసంగుట నాచెవి సోఁకి యుండ శా
ఖామృగిఁ దావకీనశరఘాతనిపాతితఁ జేయకుందురా
యేమృగిమీఁద నేమృగయుఁ డెక్కటికం బిడు రాఘవేశ్వరా 43

క. ఇతనికి భయపడి మును నీ, హితబంధుఁడు ఋశ్యమూక మెక్కినగతి మ
త్పతియు న్నెలకొనియెడు నా, శితవిశిఖాభేద్యహృదయశిఖరింద్రంబున్. 44

మ. ఇనవంశోత్తమ నీమొనం దునిసిపో నే వాలినో సప్తసా
లినొ మారీచునితల్లినో యవిశిఖాళీభేద్యత న్వజ్రసా
రనిరాతంకహృకంతరాళ నగుతారాకాంత నింతే యిఁక
న్నను నిర్జింపక నీవు ధన్వి ననుకొన్న న్నవ్వరే యెవ్వరున్ 45

గీ. ఇనకులనృపాలు రాదిగర్భశు లగుట
శౌర్యమును బోలె మార్దవ్యంబు సహజమే మొ
వాలి నిరపాయమన్మనోవసతినుండ
వీనికై యేల తొడరెదు విల్లుపూని. 46

చ. అని విలపించుతార నయనాశ్రుజలశ్వసనార్తిజాతచే
తనఁ దగురీతిఁ గన్గొని దాశరథీశ్వరుచేతి కంగదు
న్మనుచుట కొప్పగించి దిననాయకసూతికిఁ దా వహించుకాం
చనమయదామకం బొసఁగి సద్గతికిం జనె వాలి యుత్తరిన్. 47

ఉ. శాఖిపనాయకప్రవర హాదశకంధరదండశూకబం
దీకరణాహితుండికపదీకృతవాలధి హా గుణైకర
త్నాకర పోయితే దివికి నంచు వలీముఖు లాచరించి రై
త్వాకునియాజ్ఞ సంక్రియలు వాలికి శౌర్యజితాంశుమాలికిన్. 48

క. మహితనయావిభుఁ డంతట, మిహిరజు నభిషిక్తుఁ జేయ మేఘము లీర్ష్యా
వహము లయినట్లు తన్మహి, మహిషిని నభిషిక్తఁ జేయ మఱి దివిఁ దోఁచెన్.

చ. తనుఁ గిష్కింధ వసింప వేఁడుకపినేత రాఘవుం డేఁ బురం
బునకున్వచ్చు టయుక్త మీఘనదినంబు ల్వీట నీ వుండి ర
మ్మని వీడ్కొల్ప నతండు నేగి నిజరాజ్యప్రాజ్యసౌఖ్యాప్తిఁ బొ
ల్చెను రాముండును మాల్యవంతమున నిల్చె న్వానకై యయ్యెడన్. 50

— * వర్షాకాలవర్ణనము * —

సీ. హలధరహృదయప్రియాసహారంభణం బాశాంతవిపినాంతహవ్యవహము
శాంబరాడంబరచ్ఛన్నాబ్జహితబింబ మచిరాంశురుచిదీపితాంబరంబు
నవనవారచితార్జునవికాసగరిమంబు ధార్తరాష్ట్రనిరాసదాయకంబు
శితికంఠబాంధవప్రతిపాదనోచితం బాయతశక్రగోపావనంబు

గీ. వితతఘనఘోషపోషణం బతిశయోద, యాశ్రితకదంబమాత్తమహావనాగ్ర
జాతికమునై తనర్చి వర్షాదినంబు, దేవకీనందనునిఠీవిఁ దెలిపె నపుడు. 51

చ. సరకుఁగొనండు నన్నుఁ దనచాయల వాలి నడంచె మత్పురం
దరవిభు సద్దసేయక యితం డని రాఘవునాలిజాలి ము
న్నరకకుఁ జెప్పుపోలిక ఘనాఘనమాలిక తత్ప్రియాసమా
హరణ జలాశ లాశలను నాఁగె సగర్జితసింహనాదయై 52

క. కయికొనియె రాజులపస, మొయి లపుడు నిరస్తతాపము న్నత్పథవ
ర్తియుఁ బౌరస్త్యమహాబల, రయచలితము జీవనస్ఫురద్వసుధము నై. 53

వ. అత్తఱి వియత్తలంబు హత్తి లాగెత్తు మెఱుపుటాలుపులాఁడిన ర్తనచమత్కృ
తికి నచ్చెరుపడి వియచ్చరోచ్చయంబు లిచ్చిన చిరత్నవరత్నబిరుదమంజీరవల
యంబుమంజిమం బడల నాఖండలీయకోదండంబు దోఁప, నాపురందరశరా
సనంబుఁ గొని ఘనుం డఖండనిజమండలాసహంబు లిప్పాండురాండజంబు లని
శరాసారంబుఁ గురియింప సొంపుసెడి యంచగుంపు లలకకెలఁకుకొలఁకునకై
చలన చని పఱచి వెఱచఱచుటకుఁ గేకయైచు కేకికలకలంబునకు నలికి

కేతకీతతి భుజంగసంఘం బడంగ, నారీతతి భోగినీపతుల కగు మొగల్తితెగల తగులునకు నగుపగిది వికచకుటజనిచయరుచిర యగునరణ్యానిచే నగణ్య యగు ప్రావృషేణ్యప్రక్రియకు విక్రియం బూని రామా జానకీజాని అత్యంతం నిర్ఘటించి యి ట్లనియె. 54

మ మెఱుపుందళ్కు మిటారిచాయ దెలుప న్మేఘుండు దన్వంగి పె
న్నెఱిగుంపు న్నెఱయింప జాదినవలా నెత్తావి పై నింప ముం
దఱః జిందుల్గొను నెమ్మికొమ్మ నటన ల్దార్పంగ గందర్పుఁ డి
త్తఱి నేపాంథుని నొంపఁ డీనవపయోధారాసమీరాహతిన్ 55

పృథ్వి. చెలంగె నలుదిక్కులన్ శిఖిశిఖావళీకంఠ కా
హళీధ్వని వియోగితా మపి నరేషు నారీషు వా
జలాకులఘనే దినే నపది యాంతి కే కా యితి
చ్ఛలారభటితో మనోజరణవేగసంసూచి యై. 56

ఆ-గీ అభ్రగర్భనిర్యదంబుధారాకరం, బితనమీరభరసమీర్యమాణ
వికచకుటజకుసుమవిసరంబువలన నా,కాశవలయ మనవకాశ మయ్యె. 57

మ. వనధిం గ్రోలెడునీటితోఁ దొడరునార్వజ్వాలచేఁ గుత్కియె
ల్లను దప్తంబగుటం జలించి యవి మర్లం గ్రాయఁజొచ్చెన్ ఘనా
ఘనసందోహము లభ్రచారిదివిషద్దానేక్యమాణిక్యమో
హానభూషామలిదాయివైద్యుతలతావ్యాజంబుచే నత్యుదన్. 58

క. సౌమిత్రీ కంటివె చా,లై మహి డిగువర్షధార లభినవజలద
స్తోమశ్యామలపత్ర, వ్యోమన్యగ్రోధశాఖయూడలువోలెన్. 59

వ. అని వియోగవ్యథాదూయమానుం డగురఘుసూనుం డొక్కవిధంబునఁ బయోదమలినంబు లగుదినంబులు గడపె నంతట, 60

మ హరినిద్రారజనీదినోదయము హర్షాకర్షణోపాయమం
త్రరహస్యం బచిరోపయోగ్యఫలకేదారం బనాలస్యహా
దరిఖేలానటనాంతమాంగలికగేయం బన్వితానేకనక్ష
త్రరణోద్యోగమహీధవంబు శరదారంభం బుదోఁచె న్దగన్. 61

సీ. కాకుత్స్థుసురహకులాకారదశఁ బూనుకరణి మేఘుండు పాండురతఁ జెందె
ననవంశ్యుఁ డెత్తు పిల్లికనంచుఁ డాఁగిపోయునరీతి నిలదమ్ము నిమ్మధనుష్మ

రఘువీరకీర్తినర్తకీజనక్రీడాయత్త మగుచామరంబులునై యమరెఁ దెల్లు
కపివాహినులపిండు కాఁగల్గు టూహించి యంబువాహినులెల్ల నాఁడె తోడఁగ

గీ. లంకవంటిది యింక నిశ్శంకరాజ, హంససంచారమునకుఁ దావగు నటంచుఁ
జెంతనై తోఁచెఁ బుడమి నిశ్శంకరాజ, హంససంచారమునకు నయ్యవసరమున,

శా. చేతోజాతశరప్రణీతహృదయచ్ఛిద్రప్రణాళీవిని
ర్యాతస్నేహమయప్రతిశ్రవభరుండై యుండుమార్తాండి రా
గాతివ్యాప్తి నిరాకరింప భృతకోపాటోపచాపోగ్రతన్
సీతానాయకుఁ డంప లక్ష్మణుఁడు వచ్చెన్వేగఁ గిష్కింధకున్ 63

— * లక్ష్మణుఁడు కిష్కింధకుఁబోవుట * —

శా. వాలిప్రోద్భవుఁ డప్పు డంతిపురిఁ గ్రేవ న్నిల్చి రాగాంధత
న్నేలెల్ల న్రతిజాగరూకుఁ డగుట న్మేల్కొని సుగ్రీవుని
ద్రాఘుత్వమ్మునకు న్విచారపడు వో రామానుజాలోక భీ
తాలోలన్ల వగారవాపహృతనిద్రారక్తనేత్రాబ్జుఁడై 64

క. లేచి కపిల్లుపుండి సచివుల, వాయోన్నతిఁ బ్రకృతిఁ జెంది వర్తిలు నవ్వే
రోచని సౌమిత్రిధను, ర్జ్యాచండధ్వనాదనిశమనానతముఖుఁడై. 65

మ. ఘనఘోషప్రతిచేఁ దలంకునహిరేఖం బీరముం డిగ్గుచో
హనుమంతుండు నిమున్ జయోన్నతునిఁ జేయన్నెయ్యపుంగినెఁ ద
మ్మునిఁ బంపం జను రాఘువుం డని భయంబు న్మాన్ప సౌమిత్రిసాం
త్వనకై తారను బూన్ప వెల్వడియె నత్తన్వంగి శుద్ధాంతమున్ 66

గీ. వారుణీయుక్తిఁ దేజంబు వదలి రాజు, కనఁబడ నిశాంత మవుడు నిష్క్రాంతతార
మపగతతమంబు నయ్యెఁ బూర్వాశ నత్త, మిలెను సత్పథసంచారి మిత్రుఁ డమర

ఉ. తారధరావతారకరతార యనం దులలేని మేని శ్రీం
గారములోడ నెన్నడలఁ గార్యవశత్వరఁ దెల్పు నూత్నము
క్తారశనాగుణాంఘ్రికటకస్వనితార్భటితోడ లక్ష్మణుం
జేరఁగవచ్చి కేల్మోగిచి చిల్కఁదొడంగె వచోమరందముల్. 68

చ. బిసరుహబంధుసూతి నొకపెన్గిరిపైఁ జెలఁయిడ్డ యింద్రజ
వ్యసనమడంచె మున్ను రఘువర్యశరంబది యుండుఁగాక నేఁ

దాసపతిచంటిగట్టుఁ దిగనోపని యాకపిరాజుపేంద్రుఁడ
వ్యసనముఁ బాపె నద్దిర భవద్దృఢచాపవిటంకటంక్రియల్. 69

శా. లోకాలోకముదాఁక నేకగతి నాలోకింపఁ జాల్పడ్డ యీ
లోకాలోకవిధాయిసూనుఁ డిపు డిల్లు న్వ్రేకలిం గల్గి వ
ర్గాకాలోదిత మైనపోణిమికి నోఁచం జాలె నిన్నాళ్లకు
నీకారుణ్యమువంక నిట్టి హితుని న్నీ విట్లు కోపింతురా? 70

వ. ఏవంవిధోదారతారావచనచారిమాపనీతకోపాటోపతానము ల్పన్నప్రసన్న
తామిళన్నిరవధిక మైత్రి యగు సౌమిత్రి వెంబడి హనుమదానీతనానావిధానూన
వానరానీకినీవితానసంసేవ్యమానుం డగుచు చండభానుసూనుండు రాఘవుం డు
న్నకొండదరి కరిగి యతనియడుగులకు నెఱఁగి తదాదరణాభరిత
కౌతూహలాంతరంగతం జెలంగి యాతట. 71

— * సుగ్రీవుఁడు సీతను వెదకుటకు వానరుల నంపుట * —

సీ. తలుకుబేగడకొండదండనుండు నితండు పారియాత్రతటీవిహారుఁ డితఁడు
వలిగట్టుచెట్టుపట్టుల మెలంగు నితండు నిషధాద్రిమేఖలానిలయుఁ డితఁడు
తఱిమెట్టుజాళువాదరి కాఁపరి యితండు గంధమాదనవనోత్కరుఁ డితఁడు
కడనేలదాల్పు నిల్కడఁ జెలంగు నితండు వింధ్యాటవీజాతవిహృతి యితఁ

గీ. డని మఱియు నెన్నవసపోని యచలవితతి, నధివసించియు సంఖ్యకు నధిక మైన
వానరేశుల వేర్వేఱఁ గానిపించి, యినతనయుఁ డప్పు డారాఘవేంద్రునాజ్ఞ 72

సీ. మిహిరుండు పొడముదో మేనుతొల్పంజకుంకుము ట్టెక్కుఁ బూనుదిక్కునకు వినతుఁ
బరువంపువిరిపంటిదొరమత్తకరి యత్త మిలుహరిత్తునకు సమీరతనయు
మొసలితేజవయాళిమురివంపుజగరాతు సామి గా నోఁచునాశకు సుషేణు
జంటనాలుకకంలసరిదంటచెలినంటు గలదిశకును శతబలికపీంద్రు

గీ. నెలకు జానకిసేమంబుఁ దెలిసిరండ, టనుచుఁ బంచిన వారలు నచట నచట
నరసి ధరణిజఁ గానక మరలి రంత, హనుమదాదులు దక్షిణంబునకు నడచి. 73

శా. పోవం బోవ నఖండకందుజటిలభ్రూభంగజాతస్థలీ
భావోదగ్రసరణ్యరణ్యధరణీభాగంబునం దొక్కర
క్షోవీరుం డెదిరింప వానరబలస్తోమంబు గంపింప న
చ్చో వాలిప్రియసూనుఁ డానిశిచరు న్వాలాగ్రభీతా మరుఁ. 74

ఉ. శ్రీసుతం దొడ్డది కచ్చాకచి, యుని నలిపి తదీయగాత్ర మసురవిహితముగా
నొనరించె సురహితం బగు, తనచరితము జనుల కద్భుతము గావింపన్. 75

ఉ. అంతట వానరప్రముఖు లద్రివనద్రుమదంతురీభవ
త్ప్రాంతరయామ్యజన్య మగుప్రాంతర వాయు నుపాంతవర్తివే
శంతము పోల్పఁ దెల్పునవసారసపౌరభవంతము స్వభ
స్వంతము మెచ్చి యొక్కబిలవాటము సొచ్చి తదంతరంబునన్. 76

చ. మును పఱఁ బొక్కమానితపముం దెలుప న్మది మెచ్చి హేమ యి
చ్చిన మయుకృత్తహేమవనిఁ జెల్వగు మేరుసవర్ణి కూర్మినం
దన నొకతె స్వయంప్రభ యనందగు దివ్యవధూటిఁ గాంచి యా
వనిత మహత్త్వశక్తి బిలవాటము వెల్వడి వచ్చి యొక్కెడన్. 77

— • హనుమదాదుల ప్రాయోపవేశప్రయత్నము. • —

క. మిట్టాడ నరుఁడు పుట్టని, నట్టడవి వసించి కపులు నాథుఁడు మనతోఁ
బెట్టినమితిఁ దప్పియు మహి, పట్టిం గనమైతి మెట్టిపాపం బనుచున్. 78

చ. కళవళమంద నంగదుఁ డికన్ మన మూరకపోయినప్పుడే
తలఁ దెగవేయుఁ గాని యొకతప్పను గావఁడు భానుసూనుఁ డా
ఖలమతియుగ్రదండమునఁ గాయము వాయుటకంటె నీవన
స్థలి మునివృత్తిఁ బ్రాణములు దాల్చుట మే లగునంచుఁ బల్కినన్. 79

మ. హనుమంతుం డను నేటిమాట పతికార్యం బట్లు పోనాడి యీ
వని నెట్లుండెదువార మాదొరకు దవ్వై యువ్వనం బెంచఁ దూ
తినఁ బోనీయక పంపువెట్టె తల లేచించుం గపిస్వామి యొ
ప్పనియాలోచన మాని మే న్నడలుఁడీ ప్రాయోపవేశంబునన్. 80

గీ. అనుచు హనుమదాద్యనేకవానరులు ప్రాయోపవేశమునకు నుద్యమంబు
సలిపి కుశలయందు శయనించువారు రాత్రి, తోడఁ జింతనేయఁ దొడఁగి రిట్లు. 81

మ. మనువంశంబునఁ బుట్టనేమిటికి రామస్వామి దాఁ బుట్టఁగా
క నిగాఢాటవి కేల వచ్చె గురువాక్యస్వీకృతి న్వచ్చెఁగా
క నిశాటుండు సీత నెత్తికొని లంకామార్గముం జేరనే
ల నతండేగ జటాయు వాయసుర నేలా తాఁకి కూలె న్సహిన్. 82

క. కూలినజటాయు వట్టి పౌ, లాలక రఘుపతికి సీతఁ గైకొని చనియెం
బౌలస్త్యుఁ డనుచుఁ దెలుపఁగ, నేల యతం డలకబంధు నేలాతునుమన్. 83

గీ. వచ్చినకో బంధుఁ జటాయు శబరి తెలుఁగుఁ, జెప్పె నది యేటి వినసూన చెలిమిఁ దాల్పె
వాలి వధానల సుగ్రీవుఁ డేలనేల, మనము రానేల యీనేల వనరనేల! 84

క. అని వనరుకవ్రుల పరిదే, వనమునఁ జెవిసోఁకు రాఘవకథాసుధ ము
న్ననరుచిఁ గనుచినవాక్కుల, పునరాగమ మనుజవిగమమును దెల్పుటయున్. 85

మ. గురి నామోదము ఖేద మొక్కట జనింప న్లేచి తా నున్నవ
న్వ దరి న్వ్రేల్వడి వచ్చి యత్తత్తి నిజోదంతం బెఱింగించి యే
ల దిగు ల్మీకిఁక రామదూతలకుఁ గల్యాణంబె సంధిల్లు న
ల్లదె మున్నీ రదె లంక దాశరథియిల్లా లందు వర్తిల్లెడున్. 86

క. జనకజకుశలముఁ దెలియం, జనుఁ డని సంపాతి తెలుప సంతసపడి యా
తని గారవించి యంగద, హనుమన్ముఖు లచటఁ గదలి యటుచని యెదుటన్. 87

సీ. అంజనగిర్యధిత్యకా శాద్వలస్థలి పచ్చతాకోణిగలోఁ బాఱువంబు
బలుతుంగమడువులోఁ బలికరేణువు వట చ్ఛదములో నిద్రవైన శౌరిమూర్తి
దానవారియురంబులోని శ్రీవత్సంబు భానుజాంతరపద్మపత్రసమితి
కాదంబవనిఁ దోఁచు నాదిమశ్యామిక మింటనంటిననీలమేఘరేఖ

గీ. యనఁగ నిజమధ్యమున ధాత్రి దనర మెఱయు
భవాలవాతూలజవమువాత్మహలుదగ్ర
లహరికాజాలడోలికావిహారదంబు
నరవితానంబు జలనిధానంబుఁ గనిరి. 88

గీ. కనిదురాలోకశరత భీకరతఁ జూపు, శరధిక మొగంబుగాక దాశరథిశరధి
యట్టిదగుటకు భట్టిదం బైనకలఁకఁ, గపు లలుకతోడ నుండ నంగదుఁడు పలికె.

మ. తగునా వానరులార హానయుతులై తర్కింప వీ కియ్యెడ
న్నగరుల్లంఘింపన యుష్మదాలుపఁ దరించన్ శక్తి లేకున్నచో
నగసంస్తంభనహానిగాలి కటు డాయం గాక యారాష్ట్రకం
దెగనాడ న్వనపోని దుర్యశపుటబ్ధి న్నిక్కమా దాఁటఁగన్. 90

— జాంబవంతుఁడు హనుమంతుని సముద్రలంఘనమునకుఁ బ్రోత్సహించుట. —

వ. అని పలుకు నంగదుని వలన నంగద లడంగి సకలప్లవంగపుంగవు లభంగుర
తరంగిణీభుజంగహారీణప్రసంగరీతి మిలంగడు తెఱంగు లూహించి యుం
డిర వయోవాయువంతుం డగు జాంబవంతుఁ డుదయగిరిశిఖరజాత చూతనూ

తనఫలవిమోహాకాతూహలగృహీతాభినవమార్తాండమండల ప్రచణ్డబాల్య
చాపల్యకుపితపురుహూతకరవిధూతభిదురపాత నిహతహనుమదభిఖ్యాతనా
మధేయుండును, జరాచరనిరోధబాధాకలితసమీరణ ప్రసాదనాయాతజలజాత
జాతకరుణాసమాసాదితాసాధారణ బహువిధవరదానపాయత్తాయుండును, సఖుం
డజవసమానాయమానపవమాననైన తేయుండును, నగునాంజనేయుం డిప్పు
డెడ కరుగుదెంచి, యుతనియతిశయంబు బహుధానుతించి, పెండియు నా
వలీముఖశిఖామణుల కిట్లనియె 91

సీ. శాఖామృగస్వామిశాసనంబుఁ దరింప గండ మై యుండిన నుండుఁగాక
విగళితారికళంక యగులంక యిచటికి దూరమై తోఁచినఁ దోఁచుఁగాక
దశకంఠభుజమహాదర్ప మల్పేతరస్థేమ వర్తిలిన వర్తిల్లుఁగాక
యవనిజ యునికి మర్త్యామర్త్యగోచరేతరవృత్తిఁ దొరసిన దొరయుఁగాక

గీ. చింత యేటికి మన కింక నెంతకార్య
మైనఁ బవమానసూనుఁడు పూనుకొన్న
సులభత వహించు నితఁడె కావలయు నన్న
గోష్పదముకంటె మున్నీరు కొంచియుంబు. 92

మ. అని భల్లూకనిలింపనేత పలుక న్హర్షాకులస్వాంతుఁ డై
హనుమంతుండు త్రివిక్రమానుకృతిచే నంగంబు పెరుగం బ్లవం
గనికాయంబు చెలంగఁ దుంగలహరీగంభీరవారాశిలం
ఘనజంఘాలజవానుషంగమునకుం గావించె నుత్సాహముల్. 93

క. తత్తాదృశాసిధారా, కృత్తారాతిక్షితీశకీర్తిశ్రీరా
జత్తర యహార్యధీరా, చిత్తశయాకార యార్యశేఖరగేయా. 94

చ. సలలితరత్నకందుకలసత్కుచభారధురీణహరిణీకుం
తలరమణీసకంకణఝణత్కరణాంచితపాణిపల్లవాం
చలపరిధూయమానసితచామరమారుతలోలమానమం
జులచికురచ్ఛలభ్రమరచుంబితచారులతాననాంబుజా. 95

క. సాధూన్నతిగాంగేయ, దుర్మధర ప్రాష్టోపరాష్ట్రాదిధ్యాన్నసమా
రాధితరాధారమణా యు,సాధారణవారణేంద్రసత్త్వంగహరా, 96

ఉత్సాహ. సింగరిక్షితీంద్రచంద్రసేవ్యమానభవ్యధీ
ర్వేంగలావనీశశత్రువిశ్రుతాగ్రసంభవా
రంగనాథపాదపద్మ రాజహంసమానసా
సంగరాంగణప్రచండశౌర్యగాండివాయుధా 97

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వర వరప్రసాదసమాసాదిత సరసకవితావిలాస, వాసిష్ఠవంశకీర్తిప్రతిష్ఠాసంపాదక, ఋగ్వేదికవి తిరువేంగళార్యకలశరత్నాకరసుధాకర, జగద్విఖ్యాతకవిరాజకంఠీరవబిరుదాంక, వేంకటాచలపతి ప్రణీతంబైన చంపూరామాయణం బనుమహాప్రబంధంబునందు షష్ఠాశ్వాసము.

శ్రీ

చంపూరామాయణము.

సప్తమాశ్వాసము

— * సుందరకాండము * —

క. శ్రీకర విధ్వండసరో, జాకరవర్ధిష్ణుకీర్తిహంసత్రోటీ
ధీకృతకాంచనశైల ని,రాకృతరిపుజాల కసవరాజనృపాలా 1

ఉ. చారణమార్గసీమను నిశాచరనాయకనీత యైనసీ
తారమణీశిఖామణిని దా వెదకన్మదిఁ గోరి వైరిసం
హారిబలోజ్జ్వలుం డెగసె నారఘునాథునిదూత తుంగశృం
గోరుమహేంద్రసానువుననుండి యఖండఖగేంద్రవేగుఁడై 2

— * హనుమంతుఁడు సముద్రముం దాఁటుట * —

వ. అప్పు డప్పుడమితాల్పనల్పకల్లోలినీవల్లభసముల్లంఘనదృఢతరనిహితహనుమచ్చరణతలపీడనంబు సైరింపంగ నక్షమం బై, నిశ్శేషనిస్సరన్నిర్ఝరౌఘం బగుట నిరంతరవిసృతబాష్పవర్షంబునుంబలె, వితస్తతోవితతజీమూతజాతం బగుటఁ జారిప్లవశిథిలధమ్మిల్లంబునుంబలె, సంత్రాసపుంజితకుంజరయూథం బగుట సంజాతశ్వయథుకంబునుంబలె, సాధ్వసధావమానహరిణగణాఖరతరఖురకోటిపాటనోద్ధూతధాతుధూళీపాళీపాటలితవికటకటకం బగుటఁ బ్రక్షరితశోణితంబునుంబలెఁ, దక్షిణప్రబుద్ధకంఠీరవకంఠకహాకహారావముఖరితకందరం బగుటఁ గృతాక్రందనంబునుంబలెఁ, బరిసరగహ్వరనిబిడనిస్సరత్సరీసృపం బగుట నిర్గళితాంత్రమాలంబునుంబలెఁ, బ్రస్ఫారితతటోపలపతనదళితకీచకసుషిరసమ్మూర్ఛత్పవనపూరపూరితగగనం బగుటఁ బ్రవర్ధమానోర్ధ్వశ్వాసంబునుంబలె, వాగగోచరం బైనవర్ధశావిశేషంబు నొందె నమ్మేడ 3

ఉ. కేసరిసూను వెంబడిని ఖేచరపద్ధతి నుద్గమించి యెం
తే సరయంబుగా జలనిధిం బడి బంతిగ నుచ్ఛిఖంబులై
భాసిలు భూమిజాతములు భావినలాళినిమిత్తసూత్రవి
న్యాసనిఖాతశంకునివహంబుగతిం గనుపట్టె నంతటన్. 4

ఉ. శ్రీకరపక్షఘాతరయకీలితవీచివిరోచమానర
త్నాకరకుక్షినుండియు మహాబలనందనవిక్రమార్థ మై
ప్రాకటతుంగశృంగతలరాజితనిర్ఝరలోక మైనమై
నాకనగంబు సంభ్రమమునం బొడసూపె మహాద్భుతంబుగన్. 5

క. తనయాత్రకుఁ బ్రత్యూహము, జనియించె నటంచుఁ దన భుజామధ్యతటం
బునఁ దాఁకి త్రోయుఁ బ్రాభం, జనిఁ జూచి హిరణ్యనాభశైలం బనియెన్ 6

క. మోదమున వచ్చితిఁ జుమీ, నీదుపథశ్రాంతి నడఁప నే నిపుడు కృత
జ్ఞోదధిపనుపున నిచ్చట, సాదరముగ విశ్రమించి చనుమా హనుమా 7

క. పూని గిరిభేదివలనం, దా ననుఁ గాచె త్వజ్జనకుఁ డటుగాన
గాను విపక్షుఁడ నీకిపు, డేనుసపక్షుఁడఁ జుమీ సమీరకుమారా. 8

వ. ఇవ్విధంబునం బ్రార్థించునవ్వసుంధరాధరంబును సబహుమానంబుగా నాద
రించి పవమానతనయుం డరిగె నయ్యవసరంబున. 9

మ. జలరాశి న్వలమానమూర్తి యగునాశైలాధిరాజాత్మజు
న్వలమానాతిశయప్రమాథకులిశవ్యాపారుఁ డీక్షించి త
ద్బలవన్మారుతసూనుసేవనవిధిప్రాగల్భ్యము న్మెచ్చి యిం
పొలయంగా శతమన్యుఁ డయ్యు గతమన్యుం డయ్యెఁ జిత్రంబుగన్. 10

ఉ. అంత నిశాచరేశ్వరపురాభిముఖంబుగ నేగు నంజనా
సంతతి సాధుపద్ధతికి సంభరితోద్ధతిరోధహేతు వై
యెంతయు నిల్చె నాగజనయిత్రి వడి న్సురసాఖ్య మున్ను భా
స్వంతునిత్రోవ కడ్డపడు శైలకులప్రవరంబు చాడ్పునన్. 11

మ. స్థిరసామర్థ్యమునం దనర్చె సురసాధిక్షారలీలానమా
దరసాధిష్ఠితమీఱు మారుతిపదద్వంద్వంబు కల్లోలినీ
శ్వరసాంగత్య సమేధమానమయి మస్తం బామరద్వీపినీ
సరసాంభశ్శీకరమాలికాభరణశస్తం బై సముద్భాసిలెన్ 12

క. తనువుం దనూకరించుచు, హనుమంతుఁడు సురసయుదరమ్మందుఁ బ్రవేశం
బాచరించి వెడలి వర్తిలె, దనుజారి త్రివిక్రమావతారముదారిన్. 13

శా. భూయఃప్రస్తుతనిస్తులాంబరపథాభోగప్రయాణుండు త
చ్ఛాయేశాన్వయదూత శాతముఖతాజాగ్రన్నఖాగ్రంబులన్

మాయాసింహమునై వడిం గడువడి న్మమ్మారిం జించె న్నిజ
చ్ఛాయాగ్రాహిణి యైనసింహికచరాసన్మూర్తి నత్యుగ్రుఁడై 14

— * హనుమంతుఁడు సీతాన్వేషణమునకై చింతించుట * —

ఉ. అంబుజబంధుతేజుఁ డగు నా హనుమంతుఁడు వారిరాశిపా
రంబునుఁ జేరి లంబశిఖరంబున నిల్చి యనంతరంబ తి
వ్రంబుగ లంకయుత్తరపు వాకిటనుండియు ఖండితాంతరం
గంబునఁ జింతిలం దొడఁగెఁ గార్యవిసాధనధురీణుఁడై. 15

సీ. కడచు నేకరణి శాఖామృగానీకంబు ప్రత్యూహకరము వారాకరంబుఁ
గడచుఁగా కేరీతి నడఁ బ్రవేశించు నీరజనీచరాధీశరాజధాని
గావున సర్వథా కపి నిరర్థకమనోరథుఁ హోఁ గదా పంక్తికంధరకుమారుఁ
డదిగాక యేను మహారౌద్ర మగు నీసముద్రమ్ము దాఁటుట మోఘమయ్యెఁ
గీ. గటకట యెఱుంగ సకలలోకప్రతీత, నేమమున నున్నదయొ లేదొ భూమిజాత
యని తదన్వేషణార్థమై యాంజనేయుఁ, డరుణకిరణాస్తమయమాత్ర నభిలషించె

క. శతమఖునిక్షేపమహా, ద్భుతధనువునకుం బ్రయోజనావసర ముపా
గత మని పాశికిఁ దెలుపఁగ, ధృతిఁ జనుగతి భానుఁ డుం బ్రతీచిం జేరెన్ 17

— * రాత్రివర్ణనము * —

సీ. చరమాచలనితంబసంభవోజ్జ్వలదావపావకోత్థ టశిఖాపాటలితమొ
సపిధారుణరశ్మి వేష్టనభృతానలతటీసూర్యకాంతప్రభాశోణితంబొ
యాగంతుమిత్రపూజార్ఘ్యార్థవరుణోద్ధృతాంభోధిరత్నకాంత్యరుణితంబొ
ఖనదీరసగ్రహోగ్రత్వరాపరపయోరాశిబాడబహేతిరంజితంబొ
గీ. యని జనులు డెందముల సందియంబు నొందఁ
గరము రాణించు సాంధ్యరాగంబు వలన
గగనభాగంబు కౌసుంభకంజరాగ
పల్లవజపాభిరూపమై యుల్లసిల్లె 18

గీ. క్షీరవారాశికన్యానికేతనములు, ముందుగా నత్తఱిని బీగముద్ర లయ్యె
వికచకుముదాళి మధుకరద్విజకులంబు, నవ్యమకరందభిక్షాటనం బొనర్చె 19

మ. నలుదిక్కు ల్బదమంద పీవఁ దొడఁగె న్సంపుల్ల శేఫాలికా
కలికాకాషకషాయగంధవహము ల్గాఢాంధకారచ్ఛటా

చ్ఛలకాలాగురుధూపధూమసమితిశ్యామీకృతం బయ్యె ను
జ్జ్వలదిక్పాలపురాభిరామసముదంచద్గోపురంబు ల్వెసన్. 20

గీ. పాదమెవిశ్లేష వేదనాపూర్వరంగ, మై కొలంకులఁ జక్రవాకార్తరవము
లలితనక్షత్రమాలికాలంక్రియాభి, శోభితం బయ్యె గగనమత్తేభ మపుడు 21

క. సంతమసతమాలద్రుమ, కాంతారకుఠారధార కర్పూరవనీ
కాంతుఁ డుదయాద్రిఁ దోఁచె, న్నంతతశృంగారసారసర్వస్వం బై 22

క. ఆజాబిల్లికరంబులు, తేజగిలె న్దివిఁ దమ స్తతినిరుద్ధము లై
రాజిలుకొలఁకుల శైవల, రాజితిరోహితబిసాంకురమ్ములు వోలెన్. 23

చ. అనిలజుఁ డావ్రదోషసమయంబున గాత్రవకీర్తిమండలం
బనువిలసత్తిరస్కరణి యాశుగతి న్నడలించి కన్పడెన్
ఘనసుమనోగణంబునకుఁ గౌతుక మావహిలం బులస్త్యనం
దనకిటకప్రవేశనవనాటకపాటవసూత్రధారుఁ డై 24

సీ. ఆవేళ లంకాధిదేవత తనతోడ విగ్రహింపఁగ వధూవిగ్రహంబు
ధరియించి పథినిరోధము సేయఁ దద్వినిగ్రహ మొనరించి యుగ్రతవహించు
తనుఁ జూచి వారిజాసనశాసనముఁ దెల్పి తొలు వేల్పువడఁతుకపలుకులకును
డెందంబునను నానందం బమంద మై నలువొంద నంజనానందనుండు

గీ. తదనుమతిఁ గాంచి లంకాభిధానరాజ, ధాని వేగఁ బ్రవేశించి ధరణిసుతను
వెదక మది నెంచి యంచితవిభవ మైన, యసురపతిసౌధరాజంబు నధిగమించె

మ. ఇది రక్షోబలగుప్త లంక యిది లేఖేంద్రారిసౌధాగ్ర మ
ల్లదె యక్షేశ్వరు గెల్చి తెచ్చినవిమానాధ్యక్షు మీక్షింపు మం
చెదురం దెల్పె సమీరనందనున కంతే చంద్రమోదీపసం
పదభిద్యోతితవిశ్వదిఙ్ముఖత్రియామావేళ తా నయ్యెడన్ 26

ఉ. వారక రామునేత కిటువంటిసహాయతఁ జేసి కీర్తిఁ గ
న్నారిమిసూనుచే రవి తగుం గృతకృత్యతఁ గాంచి యార యా
దారినిఁ దానుఁ బేరసముఁ దాల్తునటంచుఁ దలంచి లంక నెం
తే రఘునాథుదూతసరణి న్నెల కన్పడె దిండుకై వడిన్ 27

— * హనుమంతుం డశోకవనముం జొచ్చుట * —

సీ. అప్పు డప్పవనజుం డనవ్వప్నసుందరీసౌందర్యముద్రాతిశాయిమూర్తి
నిద్రాముకుళితాక్షినీరజాతంబును వేశవిలాసినీవృతము నైన

యవరోధకామినీనివహంబు ననవరోధంబుగా నీక్షించి తత్క్రాంబ
వితథమనోరథవృత్తి యై విరచితచింతాసమాకులస్వాంతుఁ డగుచు
గీ. నంతఁ బ్రాకారలంఘనం బాచరించి, సురుచిరాశోకకాననాంతరమునందు
విశ్వవిఖ్యాత సీతను వెదకఁ దలఁచి, యిష్టదైవతవందనం బిటు లొనర్చె 28
శ్లో నమోఽస్తు రామాయ సలక్ష్మణాయ దేవ్యై చ తస్యై జనకాత్మజాయై
నమోఽస్తు రుద్రేంద్రయమానిలేభ్యో నమోఽస్తు చంద్రార్కమరుద్గణేభ్యః
వ. అని యిష్టదేవతానమస్కారంబు సమనస్కారంబుగా నొనర్చి యంత 30
చ ధరణిజ నిందు సంకును బదంపడి రోసి వృథార్తి రోసి ధీ
సురుచిరుఁ డైనమారుతి యశోకవనావనిఁ జెందె శాంతిమం
దిరుఁ డగుమాని తాఁ బరగతి న్భజియించునుపాయ మాత్మయం
దరయుచుఁ గల్మషప్రశమనైకశుభౌషధి యాత్రయించలెన్. 31
వ. అందు మందేతరపిచుమందమందారకందరాళ నాగపున్నాగతాలహింతాలత
మాలకృతమాలసరళవకుళతిలకామలకలికుచకుటజతక్కోలాంకోలలవంగలుం
గవికంకతకేతకీ కదంబోదుంబర కపిత్థాశ్వత్థకురవకమరువక మధూకమాకంద
చందనస్యందన చంపకచాంపేయ పనసవేతసపలాశపాటలప్రియాళుప్రాయా నే
కానోకహానికాయపరివృతం బైన యావనావనిం బరిభ్రమించుచు, నభ్రం
కషవిటపనిబిడితగగనప్రపంచం బగు నొకానొకకాంచనశింశుపాతరువుం గాం
చి, యారోహించి తత్పత్రసంఛన్నగాత్రుం డై వటవిటపిదళపుటనిలీనకపటవ
టునిచందంబు నొంది యంత. 32
ఉ మామిడితోఁపునం దనరుమల్లిని భిల్లుఁడు కల్లిఁ జేర్చిన
ట్లామిషబుద్ధి వేఁపి యమరాలయమాల్యముఁ గాకుదార్చిన
ట్లామఘవారి యాత్మపురి కాశ్రమధారణినుండి తెచ్చి కు
షాటమత నిల్పినట్టి మహికన్యను జూచె నభూషితాకృతిన్. 33
క. ప్రతిపత్ప్రాక్తనసముద్యత్తుఁ డగునధ్యేతవిద్యహారువునఁ గాన్పి
న్వితయగుతత్సతిఁ గనుఁగొని, జితారి సామీరి యిటులు చింతిలె నాత్మన్. 34
ఉ యామినిఁ జంద్రికారహితుఁ డై శశిరేఖుండిన నుండు వాసర
గ్రామణి చాయఁ బాసి యధికప్రథ నుండిన నుండుఁగాక యీ
తామరసేక్షణామణినిఁ దా నెడఁబాసి కకుత్థ్సవంశ్యను
త్రాముఁడు మేనఁ బ్రాణములు దాలిచియుండుట చిత్ర మెన్నఁగన్. 35

వ. అని యిత్తెఱంగునం జింతాయత్తచిత్తుం డగుమరుత్తనూజుండు నిశీథసమయం
బుఁ గడవ, నిశీథినీనాథుండును జరమగిరిశిఖరోపకంఠసేవోత్కంఠితుం డగుడు,
దశకంఠుండు నిద్రావశేషంబున నతనుశరప్రహారవిశేషంబునం గలుషీకృతా
త్ముండును సరసహరిచందనచర్చానుచర్చిక జ్జానకీదర్శనేచ్ఛాహాలాహలికం
బ్రకటీకృతరాగహృదయుండును, బరివర్తితవైకక్ష్యదామంబునం బ్రకటమకుట
ఘటితరత్నధామంబునం దిరస్కృతనక్షత్రమాలికుండు నై యల్లనల్లన నశోక
వనికాప్రవేశంబు గావించిన 36

ఉ. ఆసమయంబునం బరిసరాగతవారవిలాసినీకరో
ల్లాసితదీపమార్జనికలం దరళీకృత మై చతుర్దిశా
ధ్యాసితమోవితానము సమస్తము వైళమె చేరెఁ బంక్తికం
ఠానురసార్వభౌమహృదయం బొకచో శరణంచు నెంతయున్ 37

ఉ. దానవలోకనాయకుఁ డతండు నితాంతమదాంధుఁ డై కడు
న్మానవకాంత యంచు రఘునాథవధూమణిఁ జేరె నక్కటా!
యానిజమూలపల్లవిత యై తగు నల్లకి యంచు వేగ నై
తానకృశానుకీల సవిధంబును జేరు గజేంద్రముం బలెన్ 38

— • సీతాదేవి రావణునికి హితము చెప్పుట • —

సీ. ఆదశాననుఁ జూచి యాకంపితాంగి యై పైదేవరాజన్యవరునికన్య
పరుషతాసంపత్తిభాజనంబులు విపర్యాసితలోకమర్యాదములును
నాత్మప్రశంసనతాప్రాంచన్నృశంసతాపత్రపంబులు నైనపంక్తిముఖుని
సాటోపదుష్ప్రీతావానుపూర్వికలచేత విదార్యమాణచేతస్క యగుచు
గీ. సంతతాశాంతనుతకీర్తిమంతుఁ డైన, కాంతు శౌర్యంబె తెంగినగతిత గాన
నసురఁ దృణముగ నెంచినయది యుఁబోలెఁ, బులునడుమనుంచి ధీరతఁ బలికెనిట్టులు.

క. సకలసదాచారస్థాపకుఁ డగువిధి కులగురుండు పౌలస్త్యుఁడ వీ
వకట పరకాంతఁ గోరెద, వోకయింతయు సిగ్గులేద యోహోహో నీకున్ 40

మ. విపరీతోక్తులు మాని విను దశముఖా విఖ్యాతకూలోపకం
ఠపరిభ్రష్టతరి న్నదాశుగము కుంఠంబై యథాస్థానము
న్నిపుణత్వంబునఁ జేర్చుచందమున నన్నిప్పుం బ్రతిష్ఠించినం
గృపయు న్నామకజీవితేశ్వరున కింతే సంధిలు న్నీయెడన్. 41

సీ. అటులు గాదేని ఖరాసురదూషణత్రిశిరఃప్రముఖదైత్యదేహరక్త
పటలమేదోమాంసపంకిలముఖము లై యొనయు రాఘవశిలీముఖములకును
నైజగాత్రక్షరన్నవశోణితమునఁ బ్రక్షాళనం బెవ్వఁడు సలుపఁగలఁడు
నీవు దక్కఁగను వెండియు నఖండితశాతసౌమిత్రిపటుపత్రిచాలకముల
గీ. కే ఘనుఁ డమర్చు నభినవాసృక్ప్రరంప,రారసవదంబుధారణీపారణంబు
ననుపమపవిత్రచారిత్ర ఘనపులస్త్య, కులపయోరాశికాకోల కుటిలశీల 42
గీ. పంచబాణవిభిన్నుఁడౌ పంక్తిముఖుని, నిందుముఖ యేకవాణియుఁ బొందదయ్యెఁ
బంచవక్త్రాభిహితదష్టుఁడౌ పంచజనుని, వినిహతపిశాత్రి యాపధి మనుపఁగలదె
సీ. ఈతెఱంగునఁ బల్కు సీతానతోదరి యవధీరణోక్తుల నవధరించి
కినుకచే విముఖుఁడై తనరు పంక్తిముఖుండు తత్కాంతచెంత సంతతము నుండు
కావలిపడఁతులఁ గనుఁగొని మీరీన్నృపాంగనఁ జతురుపాయములచేత
వశ్యఁగాఁ జేయుఁ డవశ్యంబు నటుగాని, తఱి నీహతాశ నిత్తలిరుఁబోణిఁ
గీ. బ్రాతరాశంబునకు వేగఁ బాకశాల, కుఱుల కొప్పించుఁ డనుచు దుర్గుణగరిష్ఠ
తానిధానంబు కుమతి మై యానతిచ్చి, యంతట నిశాంత మగుసు నిశాంతమొందె.
సీ. తదనంతర ముదారదారుణవీక్షణాక్షణదాచరాంగనాజనకఠోర
వచనకోషోన్మేషవశముకుళీకృతహృత్పుండరీక యై యినకులాధి
నాథునికూరిమినారీశిరోమణి యాభీలపుండరీకావృత యగు
రమణీయసారంగరమణిచందమునఁ దాపసదత్తఘోరశాపంబువలన
గీ. వసుమతీభాగమందు గీర్వాణతరుణి, కరణి నత్యంతదీనతాకలిత యగుచు
బంధుజనహైన్యపరితాపభరముచేత, నెంతయును జింతిలఁదొడంగె నివ్విధమున
క. నావృత్తాంత మెఱింగిన, యావిహగాగ్రణి జటాయు వటవి నిలిగనే
మో విన్నవాఁడు కాఁ డటు, గావున నాయునికి నిచటఁ గాకుత్స్థుండున్ 46
క. రక్కసుల పెక్కుమాయలఁ, జిక్కుపడినయార్యపుత్త్రు చేతోభువియం
దక్కట యాస్థ గణింపఁగ, నొక్కింతయుఁ బొడమదయ్యెనో నెయ్యమునన్
క నన్నపహరించి తెచ్చిన, యన్నీచాత్ముఁడు సహజ మగు రాముకృపా
భ్యున్నతి హరించెనో కా,కున్నఁ బ్రపన్నావనుఁ డతఁ డూరక యున్నే. 48
వ. ఇవ్విధంబున నవ్విధూలలామ బహువిధంబులుగఁ బరిదేవనం బొనర్చి యం
తరంగంబున రఘుపుంగవుం గని సంతతంబును జింతించుచు మూర్ఛా
క్రాంత యై యున్నసమయంబున. 49

మ. తగువిఖ్యాతచరిత్ర రామరమణిం దర్శించుదుర్జాతభా
వగరిష్ఠక్షణదాచరప్రమదల న్వారించి తెల్పె న్మనో
జ్ఞగుణశ్రీనిధి యైనయాత్రిజట యస్వప్నాంతరంగోత్సవం
బగుసుస్వప్నము సాధుసీధుమధురవ్యాహారధారంధరిన్. 50

క. భూమిజ ముపమ్ము మొకరీటి, లేమి నిలం బొరలుచునవలిప్తానురకాం
తాముఖదర్శిత యగుసీ, తామహిళాలతకుఁ ద్రిజట తా జట యయ్యెన్. 51

— * హనుమంతుఁడు సీతాదేవితో సంభాషించుట * —

గీ. అపుడసుత్యాగ మొనరింప నభిముఖియగు, సీత ననుపేక్షణీయఁగాఁ జిత్తమునను
తెలిసి నీతివిచారించి ధృతివహించి, యంతికముఁ జేరె నలభవిమ్యద్విరించి 52

మ. ధరణీభృద్రిపువైరి నిష్ఠురవచోదంభోళిదీర్ణావనీ
వరకన్యాశ్రవణాంతరవ్రణశమవ్యాపారభైషజ్యము
న్నరవద్యాన్వయసంగతిప్రథితము న్విస్రంభణార్హంబు దా
శరథిస్వామిగుణానుకీర్తనసుధాసారంబుఁ జల్కెన్ గ్రహిన్. 53

సీ. తదనంతరము సమంతాత్ప్రసారితదృష్టి యై శాఖిశాఖాగ్రమధివసించు
శాఖామృగంబును సత్వరంబుగఁ జూచి చకితాంతరంగ యై సానుజుఁ డగు
రామభద్రునకు భద్రంబు గావుత మని వచియించి యపుడు దుస్స్వప్నబుద్ధి
నడలుచు నిర్ఛిద్రమగు నిర్జనమునకుఁ గలవచ్చుటకు నేమికారణం బ
గీ. టంచు నూహించి జనకకన్యాలలామ, ప్రబలమాయాసమాయాతపంక్తికంఠ
యామినీచరవల్లభుఁ డనుచు నల్ల, గంధవాహాత్మజునివల్లఁ గరము తలఁకె 54

క. ఆసమయంబున డిగి వి, శ్వాసనిదానంబు లైనవచనములఁ గృతో
ల్లాసుఁడు ప్రాంజలి యగుచు మ, హీసుత నీక్షించి హనుమ యి ట్లని పలికెన్

క. వేగమున నెసఁగు నీదువి, యోగమున నితాంతశాంతి నొందించిననా
భాగాన్వయపతిదూతను, గా గరిమ నెఱుంగు నన్నుఁ గల్యాణి మదిన్.

ఉ. నీకును దోసు గాఁ దనదునెమ్మనముం గను వేగ నంచి యం
గీకృత జాగరాగరిమఖేదవిశేషమున న్విభావరీ
కోకసమానధర్ముఁ డగుకోసలరాజతనూజుఁ డిమ్మెయి
న్నీకుశలంబు దా నడిగె నీరజలోచన మన్ముఖంబునన్. 57

క. ఔదలను వంచి మీ కభి, వాదన మొనరించి భక్తివైభవ మెసఁగ
న్వైదేహి లక్ష్మణుఁడు మఱి, యాదిత్యసుతుండు నేమ మడిగె న్నిమ్మున్. 58

గీ. అని మఱియు జాతవిశ్వాస యైనసీత, కనిలజుఁడు వాలివధమునూర్యజునిచెలిమి
నొడివి వాల్మీకిమనసుకై వశిని గలిత, రామనామాంక మగునుంగరం బొసంగ.

క. మరుదాత్మజనీతశ్రీ, కరరఘురామాంగుళీయకలితోత్సవవా
సరశతతమాంశమునకు, న్సరియే సీతావివాహసంభ్రమదినముల్. 60

క. క్షిత్యాత్మజాత యంతట, నత్యంతప్రమద యగుచు ననురేంద్రునకుం
బ్రత్యాసన్నం బయ్యెను, మృత్యువు హనుమంత! యని మఱియు ని ట్లనియెన్.

చ అనల యనంగఁ బేరు గనినట్టి విభీషణుపుత్త్రి తల్లిపం
పునఁ జనుదెంచి రావణుఁడు పోరొనరించియు కాని యూరకే
యినకులసార్వభౌమునకు నీయఁడు నిన్నని పల్కె నేనునుం
దనువును మాసమాత్రమును దాల్చెదఁ బ్రాణముల న్వరాకి నై 62

క. నావుడు మారుతి యి ట్లను, దేవీ! వెఱవకుము నిన్ను ధృతిఁ దోడ్కొని నే
నీవార్ధిఁ గడచి దక్షతఁ, బోవుదు రఘుపతిసమీపమునకు న్వేగన్ 63

గీ అని మహామేదినీధరంబునకు సాటి, యైన దేహాభివృద్ధిచే నతిశయిల్లు
నపుడు గాంభీర్యవిస్తారహారి యైన, జలధి యెలదోఁటకాలువచంద మొందె. 64

ఉ అంతట సంతసం బొదవ నాహనుమంతునిఁ జూచి రామసీ
మంతిని పల్కె లంఘితమహాంబుధి వైయె తగునీకు దుష్కరం
బింతయు లేదు పెంపున వహించి ననుం జనువేళ నంబర
ప్రాంతరయానలీల ననపాయిని నీకు నుపాయపారగా 65

వ. మఱియును, 66

శా పాతివ్రత్యమువాసిచే దశముఖున్ భస్మంబు గావించినన్
ఖ్యాతైక్ష్వాకుశరాళికి న్సముచితగ్రాసంబు నందిల్లఁబో
దే తత్కీర్తినిశాకరుండును విభాహీనుం డగుం గావునన్
దైతేయు న్రఘునేత గూల్చినతఱి న్నారాక యుక్తం బగున్ 67

వ. అని సమాఖ్యాతవినయవచనజాత యగుసీతం గనుంగొని శ్రీరామదూత
యి ట్లనియె 68

ఉ. ఓమిథిలాపురాధిపకులోదధిచంద్రకళా! వనోర్వి మా
యామృగవంచితాత్మకత నాశరగేహమునంది నీవు శా
ఖామృగసీత వై యిపుడు కన్పడిన న్దివసేశ్వరాన్వయ
గ్రామణికార్ముకంబులకుఁ గల్గునె కీర్తి యొకింతయు న్భువిన్. 69

సీ. అది యటులుండని మ్మవనికన్యామణీ రఘువీరగృహిణీ కర్హంబు లీదృ
శాచారమునకును సదృశంబు పంక్తిముఖాపరాధతక్రియ కనుగుణంబు
కులకాంతయీలువుకును ననుకూలంబు క్షత్రియాణ్యుక్తికి సముచితంబు
నగు నట్లు పలికితి వనుచుఁ బ్రశంసించి యంజనానందనుం డనియె మఱియు
గీ. రామలక్ష్మణు లికైత్యరాజధానిఁ, జేరినా రని యెంచుమీ చిత్తమునను
రాఘవజ్ఞాతపూర్వకశ్లాఘనీయ, మగు నభిజ్ఞాన మిచ్చి న న్ననుపు మిపుడు. 70

— * హనుమంతునితో సీత ప్రత్యభిజ్ఞానంబు దెల్పుట * —

వ అనుటయు నజ్జనకరాజనందన నిట్టూర్పు నిగిడించి యి ట్లనియె నోయసాధా
రణమేధానిధానా! సావధానంబుగా నాకర్ణింపుము. మున్ను సమున్నతానేక
మాణిక్యచాకచక్య ప్రకటతటనిరాఘాటం బగుచిత్రకూటనికటంబున సముల్ల
సత్పల్లవాంతరసంఫుల్లకుసుమసందోహస్యందమాన మకరందధారాస్వాదనిర్భ
రానందతుందిలమిళిందబృంద ఝుంకారహుంకారితసంక్రందనోద్యానవైభవం
బగువనంబున, రఘునందనోపధానీకృతోత్సంగ యగు నాసముత్తుంగపయో
ధరపరిసరంబు ప్రఖరనఖరముఖవిదారితం బొనరించిన ధారాధరనామకాకంబు
నైత్వాకుం డాలోకించి. 71

చ. సమధికరోషయుక్తవిలసత్కుశరూపకుశేశయాసనా
స్త్రము వడి నేసె దుర్మదపురందరనందనవాయసంబు పై
దమితమదంబు నై యదియుఁ దత్కృపచేత హృతాక్షిమాత్ర మై
క్షమఁ జిరజీవి నాఁదనరుసంజ్ఞ వహించె యథార్థ మై తగన్. 72
క. అని పూర్వకథాస్మరణంబున ద్విగుణితదుర్దశాసమున్నతి యై యి
త్తు నభిజ్ఞానాంతర మను,చును హనుమంతున కొసంగెఁ జూడామణియున్ 73
మ మతి నెంతేఁ బ్రమదంబు సంధిల మాశం బౌలస్త్యసంత్రాసవుం
జితయాగాగ్నిదశం గృశాంగి యగు రాజీవాక్షి యీయం బ్రణ
మ్రతచేఁ గైకొని యంజనాతనయుఁడు న్మాణిక్యగర్భాననాం
చితభోగిప్రతిమానబాహుఁ డగుచుం జెండెం బ్రయాణత్వరన్. 74
క. కృతకృత్యుం డయ్యె వీని, గ్గతుఁ డై తనరాక దశముఖజ్ఞాతము గా
మతిఁ దలఁచి పావని గుణా,ద్భుతుం డశోకవనభంగముం గావించెన్. 75
సీ. తనదుకృత్యములచేఁదగు భూరిశాఖల కవనతిసంఘాత యగుటవలన
మఱిసుమనఃకదంబకముల కెల్లను ముఖభంగ మొనరించిపోలుచువలన

శ్రుతిమధురోక్తిసంగతసద్ద్విజాలికి నతిభీతిస్ఫూర్తి యగుటకతన
చారణమార్గసంచారక్రియాధురంధరత నుద్దాముఁ డై తగుటవలన
గీ. నముచిదానవరిపుదూతనందనుం డు, దారలంకాపురాంతరోద్యానమునను
బూనివనౌకసారాధిపానుజన్ము, పటుతరాటోపలీలను బరిభవించె 76

— * హనుమంతుఁ డశోకవనభంగ మొనర్చుట. * —

సీ. అంత సత్వరముగా నారక్షకమహోగ్ర రక్షోనివేదితప్రమదవనవి
భంజనజాతకోపవశారుణాలోకభీకరదశముఖప్రేషితులును
గాలకింకరభయంకరులు ప్రహస్తకుమారవిశ్రుతజంబుమాలిసహితు
లై యరుదెంచిన యాతుధానులఁ ద్రుంచి చైత్యతోరణసదేశంబునొందె
గీ. మారుతాత్మజుఁ డామాట మఱియు విని ని, శాచరానీకమారణశ్రవణకుపిత
పంక్తిముఖుఁ డావలీముఖుఁ బట్టి తెండ, టంచు వడిఁ బంచెఁ బంచసేనాగ్రగులను
క. వీరులను సప్తమంత్రికు, మారులనుం బనుప సమరమత్తాశయుఁ డై
తోరణపరిఘముచేత స, మీరణనందనుఁడు వారి నెల్లం గెడపెన్ 78
క. వెండియుఁ బవనతనూజుఁ డ, తం డురువడి కోసలేంద్రదాసుఁడ ననుచుం
జండత నని ఘోషింపఁగ, భండనమున కక్షుఁ బనిచెఁ బౌలస్త్యుండున్. 79
శా. వక్షశ్చూర్ణితహేమభిత్తి భృశదీవ్యచ్చిత్రధూళిం బగ
ల్నక్షత్రాధ్వము నెట్టసేయుచు సఖేలద్వీరలక్ష్మీకుఁ డై
రక్షశ్శూరములన్ క్షమాఫలకనిర్వర్ణంబులం జల్పఁగా
నక్షక్రీడ యొనర్చె వాయుజుఁడు లంకాళిందభాగంబునన్. 80
చ. అమరవిరోధియోధుల మహాకుపితాత్మకుల న్నిమేషమా
త్రమున వధించి పంక్తిరథరాజతనూజనిదూత గీతవి
క్రముఁ డల చైత్యసౌధమునకంబముఁ జేకొని తద్భవాగ్ని హ
ర్మ్యమును దహించి తోరణసమాశ్రయుఁ డయ్యె యథాపురోద్ధతిన్. 81
క. ఏవంవిధవృత్తాంతము, దా విని కుపితాత్ముఁ డైన దశకంధరుఁ డిం
తే వింశతివీక్షణాముల, దేవాధిపజేతఁ జూచి ధీరతఁ బలికెన్. 82
క. భువినిం దివినిఁ బురందర, భవనంబుల నైన సమరపటు నిను వీక్షిం
ప వలంతి యెవ్వఁ డిచటికిఁ, బ్లవగంబును దెమ్మటంచుఁ బనిచె న్సుతునిన్. 83
ఉ. సారవిరోధిసేనకును సంహృతి, బెట్టగురోదనంబు ర
క్షోరమణీగణంబునకు, శోకము రాక్షసనేత, కర్కశ

ప్లోరసఖానవాప్య యగులంకకు నగ్నివిశుద్ధి, సేయఁగాఁ
దోరణమందు వాయుజనితో రణ మయ్యె సురేంద్రజేతకున్. 84

శా. ధారాపాతశరాభిఘాతనిరవద్యస్ఫూర్తిం బౌముహో
దారాస్కందనదుర్దినాంతరమున న్వర్షించెఁ దన్మేఘనా
దారంభంబున గంధవాహతనయుం డత్యంతము న్మేఘనా
దారంభంబున నుల్లసిల్లెడు భుజంగాహారిచందంబునన్. 85

శా. హుంకారోద్గతుఁ డై నిజాస్త్రచయ వై యర్థ్యంబు సంధించు ని
శ్శంకాతంకజయేందిరాసఖుని రక్షశ్శిక్షకు న్మారుతిన్
లంకాధీశ్వరనందనుండు విజయాలంకార ధౌరేయుఁ డై
పంకేజోద్భవసాయకోత్తమమునన్ బంధించె నాలంబునన్. 86

గీ. అస్మాహాగ్రచతుర్వదనాస్త్రమునను, బరవశశరీరుఁ డై యున్న ప్లవగవరుని
గట్టిశణవల్కలంబులఁ గట్టివైచి, రేఁచి యామవతీచరనీచు లకట. 87

ఉ. ఆసమయంబున న్ప్రమదయామవతీచరపాశకృత్త మా
వాసవదూతసూనుదృఢబంధకు బంధవిమోక్షహేతు వై
భాసిలె ము న్బులస్త్యకులపాంసనుఁ డుద్ధతచిత్తవృత్తిఁ గా
రాసదనంబుఁ దార్చిన సురప్రమదాజనకోటి కెంతయున్. 88

క. చతురాననాస్త్రబంధ,చ్యుతుఁ డయ్యును నితరబంధయుతుఁ డగు నమ్మా
రుతిమహిమఁ దెలిసి రావణి, ద్రుతముగ నిజజనకుసభకుఁ దోడ్కొనిపోయెన్

వ. అయ్యెడ 90

మ. కనియె న్మారుతసూతి పంక్తిముఖునిం గాలారిలీలాద్రితో
లనఖేలాపటుతాపరీక్షితబలాలంకారబాహాంబు దపో
ఘను బందీకృతనిర్జరేంద్రనగరీగాణిక్యహస్తారవిం
దనటచ్చామరమారుతాంకురచలన్మంజూత్తరీయాంశుకున్. 91

మ. పురుహూతాదిభయంకరాజికలనప్రోత్సాహ నిర్భగ్నస
త్వరమగ్నామరదంతిదంతకృతముద్రాడంబరక్రోడభీ
కరు ఛాయాత్మకవిభ్రమప్రతితరంగభ్రాజమానత్రపా
కరబింబాఘనసాధకైవలినికాకాంతోపమానాకృతిన్. 92

మ. ఘననిశ్శ్రేయసమార్గరోధన మొగిం గావింప మూర్తీభవిం
చినలోకత్రయపాపరాశికరణిం జె న్నొందుగర్వాంధునిన్

దిననాథేందుకృశానుతేజములను న్నిర్జించి యంచత్తపం
బున సాక్షాదభిషిక్తమైనతిమిరంబుం బోలు దుశ్శీలునిన్ 93

మ. తరుణాపాటలపల్లవాధరపుటాంతస్ఫారదంష్ట్రామహా
గరిమవ్యాపనశాతఘోరతరజాగ్రద్విగ్రహాభు న్మనో
హరసంధ్యాసమయాంబుదాంతరితమధ్యాబ్జాతరేఖాధురం
ధరసంక్రందననీలశైలము గతిన్ రాజిల్లులంకేశ్వరున్. 94

ఉ. అంత దశాననుండును మహాబలనందనుఁ జూచి విస్మయా
క్రాంతహృదంతరుం డగుచు రాజతభూమిధరప్రకంపనా
సంతతమంతు వేగమున శాప మొసంగినయట్టినంది ని
శ్చింతత నిట్టిరూపమునఁ జెంతకు వచ్చె నటంచు నెంచుచున్. 95

క. తనసమ్ముఖమున నిలిచిన, యనుమోగవిధిప్రశస్తుఁ డైనప్రహస్తుం
గనుఁగొని యి ట్లనియె ఘనా, ఘనరసితవిజృంభమాణగంభీరోక్తిన్ 96

ఉ. ఎక్కడనుండి వచ్చె నిపు డిక్కపి యెవ్వఁడు పంచినాఁడు తా
నిక్కడ కేగుదెంచుటకు నెయ్యది కార్య మభిఖ్య యెద్ది యో
నిక్కముగాఁగఁ దెల్పు మని నీ వనుయోగ మొనర్పు మన్న నా
రక్కసిఁ జూచి యి ట్లనియె రాఘవదూత యభీతచిత్తుఁ డై. 97

— * హనుమంతుఁడు రావణునితోఁ బ్రసంగించుట * —

వ. లంకాపురాధిపా! యనహంకారుఁడ నై మదాగమనకారణం బాకర్ణింపుము, త్రిలోకదీపకుం డగుకోకబాంధవునియన్వయం బనుమహాపాదపాంతంబునకుఁ బార్వణశర్వరీకరుండును సాతత్యసత్యసంధానుబంధబంధురుండును, బితృనియోగసముపనతవనవాసలీలానిరతశీలుండును, బ్రచండశూర్పణఖాప్రాప్తవైరూప్యకుప్యత్ఖరప్రముఖనిశిచరబలపలాలజాలకల్పాంతానలకల్పశిలీముఖుండును, కపటహరిణహననసమయపరిముషితదారాన్వేషణసంజాతసమగ్రసుగ్రీవసఖ్యుండును సముత్ఖాతవాలికంటకుండును దుర్వృత్తశత్రువంశవనపవనసారథియు నగుదాశరథిదూతను, సీతాన్వేషణంబునకుం బ్రతిదిశంబును దపనతనయప్రేషితు లగువానరులయం దేనొకండ, గంభీరలవణాంభోరాశిలంఘనజంఘాలుండ నై భవదీయనగరప్రమదవనసీమంబున రామస్వామిధర్మదారావలోకనంబుఁ గావించి నమస్కరించి కృతకృత్యుండ నై పునఃప్రయాణావసరంబున భవద్దర్శనకుతూహలి నై వారాక నీకుఁ దెల్పుటకుఁ బ్రమ

థితాశోకవనికా నోకహనివహుండను, సమనుభూతనైరృతలూతాతంతునవహ
నుండను నై దురాపం బగునీసమీపంబునకు వచ్చితి నని మఱియును 98

చ ఒఱపగులోకవంద్య గుణాయూథము రామనృపావరోధమున్
జిర మిచట న్నిరోధమును జేసి విరోధము గొంటి వారి చే
టెఱుఁగనికూన ! నీతిగుణహీన ! వితానవితర్దిజాత మా
కరువలినెచ్చెలిం బటినిఁ గట్టఁగ యత్నముచేసి తక్కటా 99

చ అని మొన లక్ష్మణాస్త్రహత నై పను నీమెయిపైఁ బలాశ డా
సినఖగమండలిన్ గొనుగు సేయుకు మింక భవన్నిమిత్త మై
యనఘుల స్త్ర్యవంశీలయ మయ్యెడునప్పుడు త్వత్పురంధ్రిదృ
గ్వనజగళన్నవాపము నివాపజలం బొనరింపఁబోకుమీ. 100

మ. పరదారైకపరిగ్రహాదరమతిం బాటించు నీవాపిభా
కరవంశోత్తముభార్యఁ దెచ్చుటయె దుష్కార్యం బనార్యాశయా !
మరుదాహారి నటించుఁ గుండలి గరుత్మంతుండని శ్వాసని
ర్భరవాయుస్పృహయాలుతాలుయుగధుర్యం బైనచందంబునన్ 101

క. వైశమ భుజచందనధా, రాశ్లేషుధికోటరాంతరచ్యుతరామా
శీలాశుగజిహ్మగ మిఁక, వాలాయము నీమప్రాణవాయువుఁ గ్రోలున్ 102

చ. సరభసశాంబరీమృగము సంగరనాటకసూత్రధారత
న్నరవఁగ శాఖశామృగము నీ కరయం బ్రతికూలవాత మై
పరఁగఁగ వీక్షితోద్యమత భాసిలురాముజగాలకోటికిన్
సరయగతిప్రణామకవచంబు వినా కవచంబు గల్గునే. 103

చ. అని తను జీరికింగొనక యాడినవాయిజుఁ జంపుఁ డంచుఁ గో
పను డయి యానతిచ్చె భటసంతతికిం బంక్తిముఖుండు నప్పు డా
ఘనవిశుద్ధుఁ డైనమతిశాలి విభీషణుఁ డగ్రజన్మునిం
గనుఁగొని దూతమారణ మకార్య మటంచును మాన్చె నంతటన్. 104

సీ. శర్వరీచరలోకసార్వభౌముఁడు దుహూహ మొనర్చి కపిసమూహమున కెల్ల
నంగకంబులయందు లాంగూల మెంతయు ముఖ్యంబు గావున మున్ను దానిఁ
గార్పాసవాసోనికాయవేష్టితముఁ గావించి పావకశిఖాసంచయప్ర
దీపితం బొనరించి యీపురంబునవీథి వీథులందును ద్రోవవితతి నుగ్గ

గీ. డింపుచును సంప్రహారపారంపరీక, ముగను ద్రిప్పుడు మీరని మూర్ఖయాతు
ధానులకు సెల విచ్చిన నాన్నళంస, చరితులును నట్ల చేసిరి సరభసముగ 105

గీ. నిర్ణయాగోచరంబును గర్ణిశార, వర్ణరుచిరంబు నైనతద్వాలకీలి
నిర్ణిమేషులభాగ్య మున్నేమశాలి, యగుటఁ బూర్ణశిఖోదీర్ణ మయ్యె నవుడు. 106

— * లంకాపుర దహనము * —

క. అగచరుడుగ్రశి కావలి, మగువలు వినిపింప దూయమానాత్మికయై
జగతీసుత ప్రార్థించెం, దగఁ శీతోద్భవ హనూమత” యటంచు శిఖిన్ 107

శా. వాలిప్రాణహరప్రియాఘనతపోవహ్న్యింధనత్వంబు నే
వాలాయంబుగఁ బొందఁజాల ననుచున్ వైశ్వానరుం డత్తఱిన్
వేలాతీతసుజాతశీతలగుణావిర్భాతి వాతాత్మభూ
వాలాగ్రంబున రత్నదీపముగతిన్ వర్తిల్లెఁ జిత్రంబుగన్. 108

ఉ. రాతిరి యాదశాస్యునగరంబు ప్రకాశము గాఁగఁ జూడలే
దీతతి నగ్నిసాక్షిగ రహిం గనుఁగొందు నటంచు దైత్యసం
ఘాతము లెల్లఁ దోరణలగత్పరిఘంబున సంహరించి సీ
తాతరుణీమనోహరునిదాసుఁడు దుస్సహదోర్విలాసుఁడై 109

ఉ. భూవనితాసుతేందిరను బూమకులేంద్రున కీఁదలంచి లం
కావనధిం బరిక్షుభితగాఢబలోర్మిభయంకరంబు నెం
తే వనజోద్భవుండు మథియించెను రజ్జుభుజంగరాజభో
గావృతగంధవాహతనయాహ్వయమందరభూధరంబుచేన్. 110

మ. దనుజస్త్రీముఖారవిందరజనిన్ ధాత్రీమయూరీఘనా
ఘనవేలానద్యశిర్దశాననయశఃకాదంబకాదంబినిన్
ఘనవైభవ్యదశార్హ్యవేషవిధిలంకాస్త్రీజట ద్రామమో
హనకుం దత్త్రిజటాసమం బజపె ధూమ్యం గీశుఁ డౌరా దివిన్ 111

ఉ. ఇట్టులు పావమాని మెఱయించి శౌర్యముఁ జూచి కన్నులం
దొట్టెడుహర్షబాష్పములతోన బుధుల్ దనుజేంద్రభీతి ను
ద్ఘట్టితులౌట మాటుకొన దానినెపంబడు పర్వె ధూమ్య యి
ప్పట్టున హా దివంబునకు భానుజ జాల్కానె నంచు నెంచఁగన్ 112

చ. గురుజఘనంబునం దసితకోమలశాటి కటీతటంబున
న్మరకతబద్ధనీవి కుచమండలిఁ గస్తురి గ్రీవ ముత్యాలో

తోరణసరము న్ననుంగవను గాటుక యయ్యె దిశాంగనాళికిన్
ధరణిధరారివైరిపురదాహసముద్భవధూమ్య యత్తఱిన్. 113

మ. అతివేగంబున లంక కాలెడునెడన్ హా తాత హా మాత హా
సుత హా బాంధవ హా మనోదయిత హా సుస్నిగ్ధ మీ రెందుఁ బో
యితిరో నేను హతుండనైతి నని భూయిష్ఠంబుగాఁ బౌరసం
తతినానాపరిదేవనోక్తులఁ బరీతం బయ్యె నల్దిక్కులున్, 114

చ. వఱలు సురీముఖాళికి నివాళి యనీరద మైననింగికిన్
మెఱపులభంగి యంబుధికి మిక్కిలి బాడబ మయ్యె నెద్ది యా
గురుతరవాలకీలి మిణుఁగుర్లు గనుంగొన నద్భుతంబులై
హరహర వర్తిలె న్ద్రిచతురాహము లాఱక ఘోరకాంతులన్. 115

ఉ. ఆరయ దీప్యమానపవనాత్మజువాలముసంగతి న్మహో
గారసమూహ శేష మగుకర్బురరాజపురంబుఁ జూచి బృం
దారకవైరు లంబరపథంబుననుండి సృజించి రశ్రువుల్
చోరన నాత్మగేహములఁ జొప్పడ నార్పు తెఱంగు దోఁపఁగన్ 116

చ. శతమఖవైరియాజ్ఞ నని సల్పినకృత్యము దైత్యరాణ్ణియో
జితులయి యుండియుం గడఁగి చేయ నిశాటు లశక్తులైరి య
ద్భుత మిది మారుతిప్రథితభూరికృశానుఁడు లంకఁ గాల్చె నే
గతి మఱి యిట్లు తత్పితృసఖత్వము నొందియుఁ గాల్పలేఁడుగా. 117

శా. ఆహానుమ న్మహారణభవానలునందుఁ బ్రణీతశుద్ధియై
యాహవరంగవిక్రమవిహారకుతూహలిదైత్యుఁ డుల్లస
ద్బాహుబలంబునం దొడరి పట్టిన నిర్జరరాజలక్ష్మి న
స్నేహతచే నిజాధిపునిఁ జేరుటకుం దగ నిచ్ఛయింపఁగన్. 118

క. ఏల యిఁక వేయుమాట, ల్వాలస్త్వభుజాగ్రగుప్త లంకాపురము
న్వాలిరిపుదూత చేరెను, గాలునిదూతయు సుఖంబుగాఁ జేరుటకున్. 119

చ. మలినదశాస్యపాతకిసమాగమసంభ్రమజాయమాన మహా
కలుషము నెల్ల శోధితము గా నొనరింపఁ దలంచి యామహా
బలసుతయజ్వ యక్షజయపండితుఁడై నిజవాలవహ్నిలో
నలఘుగతిం బలాశసమిదావళి హోమము సేసి భాసిలెన్. 120

సీ. లలితనిరాతంకలంకాపురీమహాదాహక్రియానముత్సాహనమయ
మందును లవలేశమైన నార్తి నెఱుంగకిరవొందు భానువంశ్యేంద్రురాణి
సుస్థితి రాణించుశుభచారణోక్తిచేఁ దెలిసిహర్షమునఁ దద్దేవి కెరఁగి
ప్రతియానవిధికిఁ దత్ప్రతినియోగముఁగాంచి శీఘ్రించె యారిష్టశిఖరి నెక్కి
గీ. భూరిగంభీరభీకరాంబునిధిదాఁటి, మఱి మహేంద్రధరాధరమధివసించు
కపికులాధీశ్వరులఁబూర్ణకాములుగను, బళిరెయొనరించెధృతిఁబూనిపావమాని

— * మధువనభంగము. * —

క. వెండియుఁ దనవృత్తాంతము, చండాంశుకులేంద్రుదూత సైన్యేశులకున్
నిండుమనంబునఁ దెలిపె న,ఖండితబహుమానపూర్వకంబుగ నంతన్ 122
క. ఆనిలివాక్ప్రముదితకపి, సేన యహంపూర్వికఁ జని (జితశేఖరుమా
ర్గాన) న్దధిముఖకృత మవ,మానము నిరసించి చలిపె మధుపానంబున్ 123
గీ. అపుడు మధువనభంగదృష్టవ్రణముఖుఁడు
దధిముఖుఁడు వెక్కి వాలినందనునిఁ జూచి
మొనసి మధుపానవిధిశిలీముఖము లైన
యీవలీముఖులను మాన్పు మీవె యనుచు. 124
వ. అంత గిరిశృంగతుంగనిజాంగుం డైన యంగదుండును దధిముఖుం గనుంగొని
యి ట్లనియె 125
మ. కనుఁగొంటి న్రఘునాథవల్లభను లంకారాజధానీవనాం
గనమధ్యంబున నంచు నేఘనుఁడు మత్కర్ణామృతాభాషణం
బును జెక్కె న్మఱి వానిమాటకును దప్పం గల్గునే కీశవా
హిని తాఁ గ్రోలు యథేచ్ఛగా మధువు నెంతే యావనాంతంబునన్ 126
గీ. అనినయంగదోక్తి నాలించి భీతుఁడై, దధిముఖుండు వోయి తపనసుతుని
తోడ విన్నవించె మధ్వారవనభంగ, మతఁడు రాముకెలన హర్షమొందె. 127
ఉ. సానుమదగ్ర మెక్కి వరుసన్ డిగి మ్రాకులఁ గౌఁగిలించుచుం
గానలఁ బల్లు మెక్కి మఱి గంతులువైచుచుఁ గూయుచు న్మదా
నూనతఁ దోఁకపట్టుకొని యొండొరుల న్వడిదాఁటి పాటవా
* పీన కపీశసేన గనిపించె నదూరత నద్భుతంబుగన్ 128
ఉ. నిద్దురలేమి శోణతరనిర్భరమై తగుకన్నుదోయిచే
నొద్దన యుండి యార్త్రిప్రియుండు గనుంగొన నాంజనేయుఁడుం

* పీన కపిసేన నప్డు గనుపించె నదూరత మద్భుతంబుగన్—మాతృక.

దద్దయు భక్తిఁ జూడమణి దాను గరంబునఁ దాల్చి మ్రొక్కి శ
శ్వద్దయమానుఁ డైన రఘువర్యుని యంఘ్రులకు న్ముదంబునన్. 129

మ. నిరవద్యప్రభవద్గతాగతముల న్విస్తీర్ణ విస్తీర్ణదు
స్తరఘోరార్ణవుఁ డయ్యు నభ్రమణివంశ్యగ్రామణీదూత వా
నరసేనానవిధంబునందుఁ బరమానందావదేశాపగా
పరిణీమధ్యమున న్మునింగె జనదృక్పాళీ విచిత్రంబుగన్. 130

క. హనుమంతుఁడు కలితమహా, ఘనచూడారత్నసన్నిధానముదిత రా
మన్నృపాయుక్తుం డై చ,య్యనఁ దెలిపెను సతియుదంత మాద్యంతంబున్.

ఉ. నైకనిశాచరీసముదయాన్వహబాధితయై ద్విషత్పురా
శోకవని న్వసించు పరిశుద్ధచరిత్రను సీతఁ జూచితిం
బ్రాకటపూర్వపాతకవిపాకము చేత సువర్ణలోకబం
దీకృతయైన నాగతరుణీమణిఁ బోలినదీనమానసన్. 132

చ. అసదృశచిత్రకూటవిపినాంతరసీమ నుదీతమైన త్వ
ద్బిసరుహసంభవాశుగవిభీతజయంతదురంతకష్ట సా
హసమును దెల్పి యెంతయు నుదశ్రుముఖాంబుజ యైనసీత యిం
పెసఁగ నొసంగె మౌళిమణి నిత్తఱి నీ కిది యానవాలుగాన్ 133

గీ. సేవ నుపయోగ మొనరించి దేవ యిప్పు, డతులితాశావిశేషపాలితము లైన
సాధ్విప్రాణము ల్మీయభిజ్ఞానముద్ర, చేత ముద్రించి వచ్చితి శీఘ్రముగను 134

చ పటుగుణ కారుపీటిపురభాస్వదలంకరణప్రసన్న వేం
కటపతిపాదపంకరుహగంధమిళిందమనోజ్ఞటంక వేం
కటపెరుమాళ్నృపాగ్రజ యగారచరిష్ణురమాంఘ్రినూపురా
ర్భటిమతి కారి గృహ్యకమరాళివిరావ యరాతిజిత్వరా. 135

క. కంఠేకాలపరాక్రమ, శుంఠీనవఖండయోగ శుభవాక్యవిరా
ట్కంఠీరవనుతసద్యః, కుంఠీకృతవిమతయత్న గుణరత్ననిధీ. 136

తోటకం అరికాళమహాబిరుదాంక లసత్పరికాళమహీభృదుదారకులా
భరణా శరణాగతపాలన జిత్వరతాద్విరదావనదానఘనా 137

గద్యము. ఇతి శ్రీమదుమామహేశ్వరవరప్రసాదసమాసాదిత సరసకవితావిలాస వాసిష్ఠవంశకీర్తిప్రతిష్ఠానుపాగర తిరువేంగళార్య కలశరత్నాకరసుధాకర జగద్విఖ్యాతకవిరాజకంఠీరవబిరుదాంక వేంకటాచలపతి ప్రణీతంబైన చంపూరామాయణంబను మహాప్రబంధంబునందు

సప్తమాశ్వాసము.

శ్రీ

చంపూరామాయణము

అష్టమాశ్వాసము

— * యుద్ధకాండము * —

క. శ్రీమత్ప్రతాపతపనో,ద్దామ మహోదూరితారిధరణీపరిణీ
భీమాంధకారజాలా, రామాపాంచాల కసవరాజన్యపాలా 1

మ. ఇల యద్వీక్ష యదాటుగానయిన నెంతే వాణిప్రత్యక్ష మౌ
బలుసారస్యముసొం పెసంగు సభలం బ్రాగల్భ్యము న్బాటిలుం
గళలెల్ల న్బ్రభవిల్లు మర్త్యులకు దిగ్వ్యాప్తంబు తా సద్యశం
బులు చింతించు మదాత్మ యాగుకుపదాంభోజద్వయిన్ భోజునిన్ 2

ఉ. భూరివచోధురీణుఁ డగుభోజనృపాలుఁ డపూర్తికంబుగాఁ
దా రచియించి నిల్పిన యుదారకృతిం బ్రతనూక్తి నిత్తఱిం
బూరిత మాచరించుటకుఁ బూనితి సిబ్బితిలేక యిమ్మహిన్
దారము పేరురమ్మునను దాల్పరె హారముతోడి కూటమిన్. 3

మ. మతిధుర్యుం డగులక్ష్మణుం డొగి శిరోమాణిక్యముం జూచి సం
తతమోహాకులుఁ డైనరాఘవుని ముద్రాముద్రితప్రాణప
ద్ధతి యా సీతను బల్మఱుం దలఁచి తత్పౌలస్త్యవిధ్వంస ము
ద్ధతిఁ గావింపఁ దొడంగె నుజ్జ్వలకథం దా నేకకాండంబునన్. 4

ఉ. హృష్టత సీత యున్న దని యింపుగ మారుతి విన్నవింప సం
తుష్టనిజాంతరంగుఁ డగుతోయజబంధుకులాధినాయకుం
డష్టదిశాభయంకరదశాస్యరుషాపరుషాయమాణ యా
దృష్టి శరాసనోపరిఁ బ్రతిష్ఠితఁ జేసె రణైకనిష్ఠుఁ డై. 5

సీ. అంత సుగ్రీవుఁ డుద్ధతదశగ్రీవదుశ్చరితరోషితరామచంద్రవదన
దర్శనద్విగుణితోదగ్రజాగ్రద్రణోత్సాహుఁ డై సాహాయ్యసమయ మాగ
తం బయ్యె నని ప్రమోదంబున సింధువు నంధువుచందాన నాత్మ నెంచి
యనివార్యధైర్యగాఢాంతరంగన్ని రాఘాటాధిరూఢత్రికూటశైల

గీ. కృంగ యగులంకఁ జేరంగ శీఘ్రముగను, సాహసోన్నతి మీఱ సన్నాహపఱిచె
వినతనీలనలాంగదద్వివిదకుముద, జాంబవద్రంభశరభాదిసైన్యములను. 6

క. తత్క్షణమున రఘువంశ్యా, ధ్యక్షుఘనాపాంగధార నభిపూరిత మై
దక్షిణవాహిన్యధిపస, మక్షంబున కేఁగెఁ దన్మహావాహినియున్ 7

వ. మఱియును బరిచలితసకలఋక్షసముదయోద్భాసియుఁ గుముదామోదకారియు శరభాధికప్రసాదశీలశాలియు, నీలేందీవరానందసంధాతయు దశాననదిశాక్రమణవ్యగ్రతేజోవిరాజియు సమారూఢతారానందనలక్ష్మణోదయానుగతి ప్రభావానుబంధియు సరయహనుమదుదయ సానుమత్సమారోహియు, నిశాచరతిమిరహరణనిస్తంద్రుండును నగురామచంద్రుండు గనుపట్ట సమంతతఃకందళితబహుళహరిజాలకోలాహలభరితహరిదంతరంబును నిరంతరాస్కందిత నికటకాంతారావళియు నగువలీముఖబలమహాంబుధి ససంభ్రమంబుగా విజృంభించె నయ్యవసరమున. 8

— • కపిసేనలు మలయపర్వతమున విడియుట • —

చ. తలఁకెడుదున్నలు న్నిలిచి ధైర్యముతో నెదిరించు సింగముల్
దొలఁగెడునేనుఁగు ల్చెదరుదుప్పులు బెళ్కుడుజళ్కుఁజాపులం
బలుదెసలం గనుంగొనుచుఁ బర్వెడులేళ్లను గల్గి యావన
స్థలి కపివీరఘోషములఁ జాల భయంకర మయ్యె నయ్యెడన్ 9

చ. బలములతో రఘూద్వహుఁడు వార్ధి నొకానొకపిల్లకాల్వఁగాఁ
దలఁచి వనుల్బయల్పఱిచి దారున సహ్యనగాధిరోహముం
జలిపి యసహ్యపాతఘనసౌరభనిర్ఝరశైత్యమాంద్యదో
హాలమృదువాతపోతనిలయం బగునమ్మలయంబు గన్గొనెన్. 10

వ. కనుంగొని సుమిత్రాపుత్రునితోడ ని ట్లనియె. 11

ఉ. సారెకు నామనంబు కలఁచం దొడఁగెం దటనిర్ఝరోర్మివి
స్ఫారపయోజడీకృతవిశాలపటీరకుటీరవారసం
చారసమేతము ల్మలయశైలనితంబమహీవిహారసం
భారవనప్రియప్రియతమారుతమారుతపోతజాతముల్. 12

చ. అని యతిదీనభాషణము లాడుచు రామమహీమహేంద్రుఁ డిం
పొనర నిరుద్ధవేల మయి యున్నతిఁ గన్నమహేంద్రశైలముం
ఘనతరసాలము న్గదిసి కాంచె జలభ్రమముద్రితప్లవం
శ్యన్నృపవిశాలకీర్తినిధి చందమునం దనరారువార్నిధిన్. 13

వ. కాంచి యుదంచితాశ్చర్యధుర్యాంతరంగుం డై యారాజపుంగవుం డి ట్లనియె.

ఉ. ఎవ్వనిలోఁతు చూడ సురగేంద్రుఁడు చాలఁడు నెల్లమేరలం
దెవ్వని కెల్లదిక్కులును నెవ్వనిసైకతరాశి దీవు లిం
కెవ్వఁడు వాగగోచరుఁడు నిట్టిపయోధి నఖాళి నెవ్వరే
త్రవ్విరి నించి రట్టికులరాజులచర్యలకు న్నమస్క్రియల్ 15

క. అంతట సుగ్రీవుఁడు మహి, కాంతునియనుమతి మహేంద్రఘనవనవేలా
ప్రాంతమునఁ జలువతెమ్మెర, చెంతలఁ బొలయంగ సకలసేనల డించెన్ 16

చ. సరసపటీరకుంజవనసంజవనాభిపతన్మృగీమద
స్ఫురితసుగంధగంధవహశోభితసింధుతటాంతికంబునన్
సరవి రసాలతాళఫలచర్వణగర్వితచిత్తులై చరిం
చిరి హరివీరు లెల్ల నిజచేష్టలు రాముని కింపు నింపఁగన్ 17

వ. అంత నిరంతరసమాక్రాంతహరిదంతరం బై నడయాడు రెండవసముద్రం బనంగ సముద్రతీరంబున రోదసీవిలంఘనవిశృంఖలలాఘవం బగురాఘవానీకం బనీకోన్ముఖం బగుట, చారముఖంబున నవధరించి ధార్యమాణహృదయాతంకుం డై పంకలీనచరణం బగునైరావణంబుకరణి రావణుండు కరణీయంబు నెయ్యది యెఱుంగక జనకరాజతనూజ నుజ్జగింపం జాలక మనోజపరతంత్రితుండై మంత్రులం గూడి కొలువుకూటంబునకు వచ్చి యున్నట. 18

క. శస్త్రవచస్తుతు లైనప్రహస్తాదులఁ జూచి యస్మదభిలాష మిదే
దుస్తరవైరివధోచిత, నిస్తులభవదభిమతంబు నెఱఁ దెల్పుండీ 19

సీ. అనవుడు వార లి ట్లని రాశరయ మెఱింగి స్వామిత్రావకనిదేశం బొనర్పు
నేము ప్రాణములతో నీవు దుండ నీవా ర్తలాడ నేమిటికి వజ్రాతికఠిన
భుజపంజరానీతభూజాత విడకుము నా విని లంకాధినాయకుండు
రంభాబలాత్కారసంభోగజం బైన యంభోజభవశాప మంతరాయ

గీ. మగుట వచియించె నిటులన్న యన్నఁ జూచి, విన్నప మొనర్చె విజ్ఞానవినయభూష
ణుండు సుకసత్యసంభాషణుం డరోష, భీషణుండును నైన విభీషణుండు 20

— • రావణునకు విభీషణుఁడు హితముచెప్పుట • —

గీ. అకట దైవాజ్ఞఁ బరకళత్రానురాగ, లాలసుఁడ వైతివి దవాగ్నికీలఁ జూచి
యామిషగ్రాహమోహసంప్రాప్తరసన, చాపలం బైనముగ్ధకేసరియుఁ బోలె. 21

క. అనఘుం బగునిజవంశం,బున సీతాహృతికళంకము న్వని హాహా
ధ్వనిమీలితాక్షుఁ డగువిధి, యెనిమిదిచెవులెట్లుమూయు నిఁకఁ గేల్దోయిన్ 22

ఉ. అక్కట వారిరాశి పరిఖావృత యై విలసిల్లులంక దా
నెక్కడ దుర్వచం బగుమెయిం గపిచేసినయయ్యుపద్రవం
బెక్కడ సీత జానకి మహీసుత నాఁజనుపేళ్ల దైత్యులం
గ్రక్కునఁ ద్రుక్కడంపఁగ నొకానొకమాయ జనించె నేమొకో 23

మ నరుని న్వానరునిం దృణంబుగను చెండాడం దలంతేని సు
స్థిరదోశ్శౌర్యునిఁ గార్తవీర్యుని బలశ్రీశాలి యావాలినిన్
వరుసం జూడవె యింతలో మఱచితే నందీశుశాపంబును
న్నరవర్జ్యంబ బగుపద్మభూవరము నన్నా! దైవమి ట్లుండెనా! 24

వ. ఇత్తెఱంగునం దరంగితజ్ఞాతినీతివచనరచనైకనిష్ఠుం డగుకనిష్ఠునిఁ నవమానించి యీజ్ఞాతి యరాతిపక్షపాతి శిక్షణీయుం డని కోపంబున దురాలాపంబు లాడు ఘాతుకు నగ్రజాతునిం బరిత్యజించి యశాంతుదాచరణరోషభీషణుం డగువిభీషణుండు నిరవద్యనీతివిద్యాచతుర చతురమాత్యసహితంబుగా నంబుధిఁ గడచి రా నప్పుడు తన్ను దవ్వుల విలోకించి కించిద్విత్రకంబున నుద్గ్రీవు లగుసుగ్రీవాదులం గుఱించి యంతరిక్షగతుం డై యి ట్లనియె 25

— • విభీషణుఁడు రాముని శరణుసొచ్చుట • —

గీ. వెక్కసములాడు నగ్రజు విడిచి బంధు, జనులఁ గాదని నేవిభీషణుఁడ నిదిగొ
రాము రిపుభేదనోద్దాముఁ బ్రణతదైన్య, హరణు శరణని వచ్చితి ననఘులార.

సీ. అనుచు నత్యంతదైన్యంబు మీఱఁగ సమీరితనిజోదంతుఁ డౌ నతని మఱి స
మీరకుమారాభిహితసాధుశీలతోన్నతుని లంకాపురీనాయకాను
జాతునిఁ గర్ణగోచరపథాన్వితునిఁ గావించియేతదాగమనమునకు
"కిం కారణం" బని శంకాకులుం డౌచుఁ గీశపుంగవుఁ డెఱింగింప నప్పు

గీ. డినకులేంద్రుఁడు దయమానహృదయుఁడును ను
దంచితస్మయమానముఖాంబుజుండు
నగుచు మకరందబిందునిష్యందమాధు
రీనిగాఢోక్తి ని ట్లని యానతిచ్చె. 27

గీ. అభయ మని వచ్చు నితఁడు వైయర్థ్యఁ మిపుడు
కనిన రఘువులు లఘువులు గారె వైరి

కనుజుఁ డైనను తనుజుఁ డైనను సఖుండ !
ధరణి శరణార్థి కరుణాపదంబు గాఁడె ? 28

క. అనుటయు హృదయజ్ఞుం డగు, హనుమంతునిచేత వేగ నానీతుఁడు స
ద్వినయాన్వితుండు నై రా,మునకుం బ్రణమిల్లె నసురముఖ్యుఁడు భక్తిన్ 29

ఉ. అత్తఱి రాముఁ డిట్లను నిశాటకులేంద్ర దశాస్యరాజ్యసం
పత్తికి నెల్ల నిన్నిపుడు పట్టముగట్టితి నైరిఁ గొట్టితిం
జిత్తమునందు సందియము సేయకు మిందునకు న్నిదర్శనం
బుత్తముఁ డైనభానుతనయుండును వాలియుఁ గారె యారయన్ 30

గీ. దైవవశమున నరుఁడు పదానను౦డి, కనుఁ బదాంతరము విభీషణునియెడ నిది
ప్రబలె రేఖాతపత్ర మా రాముపదము, పట్టి యేకాతపత్ర మా పదముఁ గనుట.

వ. అంత నాదశగ్రీవానుజుం డగ్రభాగంబునందు భరతాగ్రజాపాంగసుధాతరంగా
భిషిక్తుం డయ్యును బునరుక్తరాజ్యాభిషేకుం డై సుగ్రీవునికైవడి విశ్వాస
భాజనంబును నగుచు రావణబలంబు నఖిలంబును నెఱింగించి లంకపై విడి
యుటకు సేనాసముత్తరణహేతు వగుసేతువు నిర్మింప నతిగంభీరం బగుపారా
వారంబు నారాధింపు మని సవినయంబుగ విన్నవించిన 32

క. అంబుధిని మదిఁ దలంచుచు, నంబుధితమహత్త్వదర్భశయనస్థలియం
దంబుధిహృదయేశయుఁ డపు, డంబుధిపై ననిలసఖుక్రియన్ శయనించెన్ 33

క. ఈదారి నతఁడు నియతి మ,హాదర్భాస్తరణమధ్యమధ్యాసీనుం
డై దివసత్రయ ముండిన, యాదఃపతి యప్రసన్నుఁడై వర్తిల్లెన్ 34

శా. భూపాలాగ్రణి రాఘవుండు కుటిలభ్రూభాగుఁ డంభోధిపైఁ
గోపోద్రేకవిపాకపాటలితచక్షుఃకోణ ముజ్జృంభిత
వ్యాపారంబుగఁ జాపముం గొనుటకై వాంఛించె వేగంబుతో
నాపాతాళపితామహప్రథమసర్గాటోపము న్మాన్పఁగన్ ' 35

— * శ్రీరాముఁడు సముద్రునిపైఁ గోపించుట * —

వ. అంత 36

మ. బలువి ల్లమ్ములుఁ దెమ్ము తమ్ముఁడ మదప్రారంభగంభీరునిన్
జలధిం గాల్చెదనేసెదంగవుల కస్మద్దోఃప్రతాపంబు ది
క్కులఁ బేరెక్కఁగ నంచుఁ బల్కుచు నతిక్రోధానురోధోద్ధతిం
బొలిచెం గార్ముకపాణి యత్తఱిఁ *దిరుప్పల్లాణి నుల్లాసియై. 37

* సేతువు

క. విలు కేలఁ బూని యత్యు, జ్జ్వలవిశిఖము నవలశిఖము సంధించె మహా
బలశాలి రామభద్రుం, డిల యద్రువన్ గిరులు గదల నినుఁడు వడంకన్. 38

క. మున్నిటిమీఁద రాజుల, మన్నిఁ డిటు లస్త్రమేయ మది నూహింపన్
మిన్నేటిబోటి క్రన్ననఁ, గన్నీటినెపాన నతనికడఁక మరల్చెన్. 39

ఉ. భానునిభుండు రాఘవుఁడు బాణముఁ బూని యమోఘులాఘవుం
డై నిగిడింప నిశ్వసదుదంచితనక్ర మవక్రకుంభికుం
భీనసనంప్రవిష్టగిరిమేదురకందర మయ్యె నమ్మహాం
భోనిధి యంతరంబు పరిభూతరసాతలభాగ్వసారమై 40

క. జలరాశి తత్క్షణంబునఁ, బ్రళయానలబాడబాగ్ని భార్గవపరశూ
జ్జ్వలగరళతాప మోర్చియు, జ్వలననిభాస్త్రంబు వేఁడిసైఁపం డయ్యెన్. 41

క. శరణం బని యాశరధియుఁ, దరుణతరశరవ్యథానిదానం బగుదా
శరథిం జేరెను లోకులు, పరుషకులిశపాతి ఘనునిఁ బ్రార్థింపరొకో. 42

వ. ఇట్లు చేరి యారత్నాకరుండు నభోరత్నవంశ్యరత్నంబునకుఁ జిరత్నరత్నంబు లుపదగాఁ గొంచు వినీతవేషంబుతోఁ బరితోషంబుగ వినుతిఁ గావించి సేవించి దేవా తావకధనుస్సంహితామోఘవైధాత్రాస్త్రంబు వనచరధామం బగుమదంతర్వర్తిమరుసీమంబునం బ్రయోగింపుము, నియోగింపుము సేతు నిర్మాణంబునకు విశ్వకర్మాత్మజు నేఁ బనివినియెద నని యంతర్హితుం డయ్యెనంత.

చ. రవికులువంపున న్వనచరచ్ఛట దెచ్చిన యాజగత్త్రియ
ప్రవితతమూలమధ్యశిఖరక్షితిభృత్తతి లోఁబడంగ న
ర్ణవము వహించెఁ గర్దమఘనత్వము తోడనె తన్మహోర్ఝరీ
భువనభరంబుచే నహహ పూరితమయ్యె నశేషదిక్కులున్ 44

చ. ద్రుతగతి వారిధిం బడియె దూరనిపాతవిశీర్ణవార్చర
ప్రతతివితీర్ణజీవనదబంధురగంధఘనౌషధు ల్విదా
రితధరణీవినిర్యదహిరేచితపూత్కృతిజాతఖేదభా
గతులగుహాగృహాసికమహాహరు లాగిరు లద్భుతంబుగన్ 45

చ. ఉరువడి గట్లు కైకొనుట యుంచుటమర్చుట యించుకేని యె
వ్వరికి నెఱుంగకుండఁ గరపాటవ మొప్ప నలుండు సేతు వ
చ్చెరువుగ సంఘటించె నది సీతకు భూమి యభీతిహస్తమున్
దురుసుగఁ జాఁచెనో యనఁగఁ దోఁచె వనేచరవీరకోటికిన్. 46

వ. అంత నంతర్ముఖులుంబలె వలీముఖులు ప్రమోదంబునుం బలె సేతుపథంబును సంసారంబునుంబలె దుస్తరంబగు నకూపారంబునుం గడచి సద్యఃప్రకాశమానవిస్ఫూర్తి యగుసువేలగిరీశమూర్తిం గనుంగొనుచు డెందంబున నమందానందంబు నొంది రప్పుడు. 47

చ. తపనకులాధినాయకుఁడు తావుగఁ గైకొనె నావృతస్ఫుర
ద్విపులతటోజ్జ్వలద్బ్యలనివేశనిరంతరసాలజాలముం
గపికులఘోషశీర్యదురుకందరమందిరగర్భసంత్రస
త్కుపితమృగేంద్రభీతమదధూర్వహవేలము నాసువేలమున్. 48

వ. ఆసమయంబున దశముఖుండు శుకముఖంబున నతీతనదీసార్వభౌముని నధిగతసువేలారాముని రాముని నెఱింగి వెండియుం దదీయబలంబు విశదంబుగాఁ దెలియుటకునై పరిప్రేషితులును, విదితవేషవిభీషణప్రేరణాకుపితకపిలోకనియంత్రణ నితాంతఖిన్నులును విపన్నాధారదాశరథివిమోచితప్రాణులు నగుశుకసారణులవచనంబులవలన మహోత్సేధం బగుసౌధంబు నధిరోహించి వేర్వేఱఁ దదావేద్యమానులును బ్రవర్ధమానసమరసన్నాహమతులు నగువానరసేనాధిపతుల నతిధీరతావశంబున సావధీరణంబుగ నవేక్షించి ప్రతిపక్షబలప్రశంసను లైనయయ్యిరువుర నుపేక్షించి శార్దూలప్రముఖప్రౌఢగూఢచారులచే నవగతాశేషవృత్తాంతుండును దాంతుండును నై పెద్దయుం బ్రొద్దు చింతించుచు నంతికాసీనుండును నతివినీతిప్రహ్వుండును నగు విద్యుజ్జిహ్వునితో మంతనంబు నేమేమొ నొడివి ప్రాసాదంబువలన నవతీర్ణుండయ్యెఁ దక్షిణంబున.

— * విద్యుజ్జిహ్వునిమాయకు సీతవిలపించుట * —

గీ. అతఁడుసధనుశ్శరము రఘుపతిశిరమ్ము, మాయ నిర్మించి సమరసమాహృతమని
జనకసుతప్రోల వైవ వాసంతిలతకు, నశనికైవడి దుఃఖదం బయ్యె నదియు. 50

క. రక్షోవరోధవనితయు, రాక్షసరక్షోవరోధరావణదుర్వా
గ్రూక్షత యదర్థమోర్చితి, తత్క్షయముం గనియు సీత తగునా బ్రతుకన్. 51

వ. ఇత్తెఱంగున నత్యాహితమత్యాకులతాసమేత యగుసీతనుం గనుంగొని చేరి యోజనకరాజకుమారీ, యీదశ యాదశముఖునిమాయ యందున కేమాయె, నీ మనంబున ధైర్యవైధుర్యంబు నొందకు మఖిలజగతీధుర్యభుజబలాభిరాముం డైనరామునెడ నిట్టియకార్యం బవిచార్యం బని సుధాధారలు

గులుకం బలికిన విని యాసారావలంబిని యైనకాదంబిని ఘూర్ణోద్వేగిని యైన కేకినింబలె సరమ శరమాశ్వాసించె నంత. 52

చ. మతిగలమాల్యవంతుఁ డనుమంత్రి త్యజింపుము సీత నన్నచో
నతికుపితాత్ముఁ డానలదశాస్యుఁడు వాని లఘూకరించి తా
నతనుభుజప్రతాపయుతుఁ డాటను దోన బహూకరించె న
మ్మతి నలయప్సరోయువతిమండలము న్నవమాల్యవంతమున్. 53

వ. అంత ననంతకల్యాణగుణాభిరాముం డగురాముండు కామరూపవిభీషణామాత్యవిదితరక్షోనగరరక్షోదంతుండును, హృదంతరోపజాతసమరసంరంభుండును నై, యంభోధిమేఖలాలంకారలంకాద్వారస్థుం డగుప్రహస్తునకుఁ బర్యస్తాహితప్రాణానిలతాభీలుని నీలుని, దక్షిణద్వారరక్షణదక్షు లగుమహోదరమహాపార్శ్వులకు విశ్వత్రయవిజయధౌరేయుఁ దారేయునిఁ, బ్రత్యగ్ద్వారపాలనఖేలనానుమోదుం డగుమేఘనాదున కవక్రపరాక్రమశ్రీమంతు హనుమంతుని, నంతర్వ్యూహవిహితరక్షుం డగువిరూపాక్షునకు రక్షఃప్లవగబుద్ధ్యాధ్యక్షులఁ బ్రతినిధులం గావించి యధిజ్యకోదండమండితభుజాదండుం డై తమ్ముండునుం దానును సమరాభిముఖదశముఖగుప్తోత్తరగోపురద్వారంబును నంతరంగంబగు బలయూథంబుతో నుపరోధించిన 54

క. లంక న్దనుజులు ప్లవగాతంకంబునకుం దలంకి తలుపులు వేయన్
శంకింపక యమపురిఁ ద్వారంకరు లప్పుడు బెడానఁ దెఱచిరి తలుపుల్. 55

వ. తత్క్షణంబ లక్ష్మణాగ్రజుండు సుగ్రీవసహితుం డై సువేలాద్రికూటంబు నధిరోహించి త్రికూటావనీధరచూడామణియును, సింహలద్వీపకమలకర్ణికయును విశ్వకర్మనిర్మాణకౌశలంబును, నిశాచరకేసరినివేశదరియును, ననారతబంధక్రీడామరపురంధ్రీబాష్పనదీమాతృకోపవనసీమయును, నిరంతరసేవాసమాగతదిక్పాలకులమాతంగమదాంబుపంకిలబాహ్యాంగణోత్సంగియు నగు లంకం గనుంగొనుచు నం దొక్క వోట సముత్తుంగసౌధంబున నధివసించి యున్నవాని సదేహబంధం బగునంధకారంబుచందంబునం దగువాని సేవాసమాగతసతారకవిభావరీవరోపమానానుచరోదస్త విమలముక్తాతపత్రచ్ఛాయ నుండువాని వైమానికవధూవిధూయమానధవళచామరద్వంద్వశోభితుం డై యభితశ్చలితమందాకినీపరీవాహం బగునంజనశైలంబుకరణి రాణించువాని నిఖిలజగద్విజయవర్ణావళీమతినిర్ణాయకానేకవివిధసమీకాభిఘాతమగ్నభుగ్న

రావతవిషాణకులిశాగ్రోత్కీర్ణవిశాలవక్షస్స్థలఫలకుం డగువాని నాసీలత
మాలసచ్ఛాయుండును నాచ్ఛాదితాభినవలోహితపటుండును నై యాపా
టలసంధ్యారాగబంధురం బగుకంధరంబునుంబలె నున్నదశకంధరుం గనుం
గొనియె నప్పుడు. 56

ఉ. మీఁటె న్భానుజుఁ డుగ్రుఁడై యెగసి పేర్మి న్దైత్యయూథాధిరా
ట్కోటీరంబుఁ దటానఁ దోడనె కుదుర్కొఁ జేసె వైభీషణాం
బాటోపంబునఁ బోరి మాయి యగులంకాధీశుతో మల్లెఁ ద
త్కౌటిల్యంబు నెఱింగి రాము సుగుణగ్రామాభిరాముం గనన్. 57

— * అంగదుని రాయబారము * —

సీ. అంత రామునిచే సమాదిష్టుఁడై మంత్రి సమ్మతి సాధిష్ఠశౌర్యశాలి
వాలినూనుండు సలీలంబుగాఁ గోట దాఁటి లంకారాజధానిఁ జొచ్చి
శంకావిహీనుఁడై హుంకారి యగునసురేశ్వరు నీక్షించి యిట్టు లనియెఁ
బౌలస్త్య విను మేను భవదీయనిశ్వాసగంధివాలధి యైనకపికులేంద్రు
గీ. నందనుండను ఖరదూషణత్రిశిర్షు, లాదియగు యామినీచరాధ్యక్షులకును
నంతకుం డగుమారీచహంత కనుఁగు, బంటు నంగదుఁడను దైత్యకంటకుఁడను.
క. తలఁచెద వసురా రఘుపతి, కిలను దృతీయాక్షి యగుమహీజను గదియన్
జలజ మని శివునొసలిచూ, పెలమిం గ్రాపించుగాంగభృంగముభంగిన్ 59
ఉ. ఒక్కమొగంబు హైహయనృపోగ్రపరాభవ మొంది వాడె వే
ఱొక్కటి దైత్యరాడవినయోన్నతి నొక్కటి మద్గురూద్ధతిన్
నిక్కము నీకతాన నజునెమ్మొగము ల్గదు స్రుక్కె రావణా
చిక్కనమోము నీవటులు సేయకు రామున కిమ్ము జానకిన్. 60
ఉ. కొట్టి కుబేరపుష్పకము గొంటిఁ బెగల్చితి వెండికొండ ని
ట్టట్టనరానిదిక్పతుల నందఱనుం బతిగొంటి నంచు హా
యెట్టు వచించె దోరి తగవే విజనం బగు కాననంబులో
నెట్టన వ్రాని వేషమున నీవు హరింపవె యమ్మహీసుతన్. 61
చ. ఘనతరభక్తితోడ శితికంఠున కింపు ఘటింప వేఁడి యా
ననవకంబు ము న్బలియొనర్పవె యం దవశిష్ట మాశిరం
బనుపమబాణపంక్తి కుపహారముగా నొనరింపనెంచె న
ద్దినకరవంశ్యమౌళి రణదేవతకు న్రజనీచరాధమా. 62

వ. అని తనయురుంతుదభాషణంబుల నరోషోన్మేషుం డైనదోషాచరేంద్రుం డిక్కటుప్రలాపోత్కటు మర్కటుం బట్టుండు కొట్టుం డని పంప నాలంబితభుజ ప్రకోష్ఠు లగుననురశ్రేష్ఠుల నలువుర న్విహంగపుంగవుండు భుజంగంబుల భంగి నెత్తికొని గుప్పున నుప్పరం బెగసి తెప్పున నేలకుం బడవైచి పాదాఘాతం బునం బ్రాసాదశృంగం బరాతిశృంగంబు తెఱంగున విఱుగఁదన్ని తన కెదురు లేమి తెల్లం బగుటయు నుల్లాసంబునం బల్లవించునుల్లాసంబున రామసేనానివేశ ప్రవేశం బయ్యె నంత 63

చ. కమలహితాన్వయుండు దశకంఠునిభావ మెఱింగి కిన్కతోఁ
బొమ ముడివెట్టఁ దోఁన హరిపుంగవు లెల్లను లంక నుగ్రవి
క్రమమునఁ జుట్టుముట్టిరి యుగప్రళయావసరంబుల న్ననం
భ్రమముగ వార్ధిఁ జుట్టుకొను బాడబకీలలమాడ్కిఁ గ్రక్కునన్ 64

ఉ. భూవియదంతరంబు పరిపూర్తిగ నిండెఁ గపీంద్రఘోషనం
ద్రావితతత్క్షణక్షుభితరావణకింకరపాణికోణనా
నావిధతాడనంబుల ఘనాఘనగర్జితబంధుభావనం
భావితశైత్రదుందుభిసమగ్ర మహోగ్రధణంధణార్భటుల్. 65

వ. ఇట్లు సమంతతఃకందళజగద్దళనసంధాధురంధరం బగుదుందుభిగంభీరఘోషం బునరోషంబునం బ్రేరితు లై గిరికందరంబులనుండి ప్రబుద్ధంబు లై వెడలుసింగం బుల తెఱంగున మందిరంబులనుండి నిర్గమించినయుపత్యంబులుం బలె గత్యంత రాయసంధాయకంబు లగుదుర్నిమిత్తంబులం గనుంగొనక విమానాధిగత విబుధసీమంతినీవిహారణేచ్ఛలుం బలెఁ బ్రస్థానసమయపరిమ్లానముఖు లైన చంద్రముఖుల నెంచక నిరంతరజ్వలితకోపానల నయనకోణారుణాలాతకలని పాతవిత్రాసవలిత నిజవారణనివారణాదేశపరవశులును, దిశాముఖముఖరశివార వాత్రేడితక్ష్వేళితవ్యాకులీకృతకులమహీధ్రులును, గృధ్రపక్షవిక్షేపకృతపతా కానికాయపౌనరుక్త్యసముత్తుంగకేతాంగ సంఘాతపరిగతులును; నితాంతనిర్జిత కృతాంత దంష్ట్రాపట్టఖరనఖర పట్టసప్రాసపరశుగదాముసలపరిఘద్రుఘణకృపాణ ధారులును, దారుణాజగరసంతాననంవీతంబు లగువింధ్యకూటంబులో యనంగ వ్యూఢాలీకరాళకాలాయసకంకటులును, జాలాంబుదంబులకు వికల్పంబులును, గాఢరాత్రికి నభివ్యక్తులును, గలికాలంబునకు వివర్తనంబును నగుచుఁ గాలు నకు సైతంబును భయంకరాకారంబులును నై సంగరాంగణంబునకుం జను

దెంచి వీరాలాపంబు లాడుచుఁ జాపంబులువ్రాని ధారాసంపాతంబులతో ధరాధరంబులం గప్పునంభోధరంబు లనంగ దూరాపాతు లగుశిలీముఖంబుల రక్షోభటు లఖిలవలీముఖబలంబును విక్షోభంబు నొందించి రాసమయంబున

చ. కరజధృతాయుధంబు తరుఖండితతోమరము న్శిలాహత
స్ఫురదురుముద్గరంబు ఘనభూధరభిన్నమదావళంబు నై
కరము దివి న్స్వపక్షజయకాంక్షను బూని సురాసురుల్ గనన్
హరులకు దైత్యవీరులకు నయ్యె భయంకరసంగరం బొగిన్ 67

వ. క్రమంబునం గుపితకపివీరదూరీకృతనైరృతబలం బగుదశగ్రీవభుజబలంబునుం బలె భానుమంతుం డస్తమయంబునొంద మథితాయుధికగళనాళప్రణాళీపరివాహి యగులోహితనదీపూరంబు తీరున దూరాంతరితహరిదాభోగం బగు సంధ్యారాగంబు గనుపట్ట విక్రాంతహరినఖాక్రాంతదంతావళవిపులకుంభస్థలముక్తముక్తాకలాపంబువడువున నుడుగణంబు వియత్ప్రదేశంబునం బ్రకాశింప రణరభసచలిత రథతురగపాదాతగజపాదాహతవిశ్వవిశ్వంభరాంతరాళసంభవం బగురజోవ్రజంబువిధంబునఁ దమస్స్తోమంబు దిక్చక్రంబు నాక్రమింప నిలింపవిమతానీకంబులుంబలెఁ జక్రవాకంబులు సశోకంబు లగుచునుండ దశరథకుమారచమూత్కరంబు తెఱంగునఁ గుముదాకరంబు ప్రమదాకరం బై రహింప నప్పుడు 68

— * ఇంద్రజిద్యుద్ధము * —

మ. సరవిం గాలభుజంగభీకరశరాసారంబు వర్షించుచుం
బురుహూతాహితయోధయూథములకు న్మోదంబుఁ బుట్టించుచున్
సరసాహ్లాదుఁడు మేఘనాదుఁడు మహాసంగ్రామరంగంబునన్
హరుల న్నొంచెను మేఘనాదమొగిఁ జక్రాంగవ్రజంబు న్బలెన్. 69

చ. ప్రతతభుజప్రతాపరిపుభంగదుఁ డంగదుఁ డొక్కవృక్ష మా
యతముగఁ బూని దారుణరణాంగణభూమి హయాళి నొంచి యు
ద్ధతగతిఁ గూల్చె రావణిరథంబు సదైత్యమనోరథంబుగా
శితశతకోటిధారఁ గొని జిష్ణుఁడు పర్వతకూటము న్బలెన్. 70

ఉ. డాయక యంబరంబుననె డాఁగి దశాస్యతనూభవుండు బ
ల్మాయ ఘటించి రాముని సలక్ష్మణు లక్ష్యముగా నొనర్చి యు

త్యాయత జిహ్మగాకృతి నుదారము లైనయజిహ్మగంబులం
బాయనిగోవవేగమునఁ జై నిగిడించెఁ గపుల్ భయంపడన్ 71

గీ. సరసలక్ష్మణయోగనిస్తంద్రుఁ డైన, రామచంద్రుని బంధించె రావణిశిక
రంబు లగుతచ్ఛరంబు లారా సమస్త, బంధనిర్మోచనుండును బద్ధుఁ డయ్యె. 72

చ. వెలఁగుచు నింద్రజిత్తు పురిఁ జేరెను రావణునాజ్ఞఁ బూని మై
థిలియు విమాన మెక్కి నరదేవులఁ జూచి తపించె నంతలోఁ
దలఁగెను నాగపాశములు తార్క్ష్యగరుత్పవనాంకురంబుచేఁ
బొలిచిరి రాకుమారు లహిముక్తరవీందులమాడ్కిఁ జూడ్కికిన్ 73

ఉ. రాక్షసవానరేంద్రనికరంబును ఘోరరణం బొనర్ప ధూ
మ్రాక్షుని నయ్యకంపనుని మారుతసూతి వధించె వజ్రదం
ష్ట్రాక్షణదాచరుం గెడపె సాహసి యంగదుఁ డంత నీలుఁడు
న్నక్షణమే ప్రహస్త నిధనం బొనరించె విని న్దశాస్యుఁడున్. 74

వ. ఇట్లనీకినీనాథవధంబు విని వినిద్రకోపోద్రేకజృంభమాణాయోధనోత్కంఠుం డగుదశకంఠుండు సకలజగదండభరితజయానకభయానకనినదబధిరితాశేష శేషాహిలోచనుండును రోచిష్ణుజిష్ణుకోదండధరుండును నై జలధరంబు సముత్తుంగం బగుమేరుశృంగంబునుంబలె శతాంగంబు నలంకరించుచు సర్వతశ్చలిత చతురంగసంఘుం డగుట ననుగమ్యమానలంకానగరుండునుంబలెఁ గ్రమంబునఁ బురతోరణం బతిక్రమించి పురతోరణవ్యాపారం బగువానరపరివారంబుం గనుంగొనియె. 75

గీ. ఇట్లు చనుదెంచునిఖలదిగీశజేత, నసురనేతను జూచి యయ్యర్కకులుఁడు
నిజశిరము నూఁచెఁ దత్సవ్యభుజశిరంబు, నపుడ యదరెను బెదరెను గపిబలంబు

వ. ఇత్తెఱంగున నప్రతిహతవిహారుండును మదగర్జితతర్జిత దిగంతదంతావళుండును నై మహార్ణవంబునం దిరుగు నాదివరాహంబుచందంబున వరాహవోన్ముఖుం డగుదశముఖుండు కందళితాస్కందనామర్షుండును నుపరిపరికలితగిరివర్షుండును నగుహరిపతి నిష్ఠురముష్టిఘాతప్రహతయగు వాతాత్మజుని నమోఘలాఘవాక్రాంతధ్వజకిరీటాంచలుండగు నీలుని నిఖిలజగద్విజయోజ్జ్వలం బైన మహాబలంబున వాతూలంబు తూలరాశింబలెఁ దూలించుచు నవిరతశరాసారవర్షంబుతో నభ్యమిత్రీణుం డగుసౌమిత్రియురస్స్థలంబున మహాశక్తినాటించి మూర్ఛితుం జేసె నంత. 77

క. అనుజుని నశ్రుజలంబుల, దనుజుని శరములను ముంచె దాశరథి మిళ
ద్ఘనకరుణావీరరసుఁడై, పొనరిచె శుక్తిమదశబలముగఁ దనబలముల్. 78

గీ. అనుఁగుఁదమ్ముఁడుగత మోహుఁడగుచునని కి, నెంతలోనున్ముఖుం డగునంతలోన
దితిజపతిగెల్చి రఘుపతి యతనిచటుల,*ప్రాణముల్గొని డిగవైచె బాణములను.

సీ. అపుడు రఘువీరశరనిహతాంగుఁ డగుచుఁ, బ్రథమయుద్ధంబునందె పరాభవంబు
నొంది గతవైభవత లంకఁ జెందె నలద,శాననుఁడు దినదీపదశాననుండు 80

వ. అంత 81

— * కుంభకర్ణయుద్ధము * —

క. అసురపతి కుంభకర్ణుని, నసమయమున నిద్రలేపె నగ్రజునాజ్ఞన్
దెసచెడి యతఁడుం వెడలె, న్వేస నని కవునఃప్రబోధనిద్రార్థంబై. 82

వ. ఇట్లంజనాచలనికాశుండును బ్రకాశమానకరతలభ్రమితత్రిశూలుండును నై జగత్త్రయోద్యుక్తుం డగుశూలధరుండునుం బలె నరుగుదెంచు నక్తంచర స్వామ్యనుజుం జూచి శామ్యత్సహభుజ తేజోవిశేషంబును నశేషదిగ్ధావమానం బును బవమానచలితజలధపారిప్లవంబును నగుప్లవంగమబలంబుం గనుం గొని యంగదుం డభంగురధీరవచోభంగి నిట్లనియె 83

క. కపులార కైకసేయులు, విపరీతిమతి నటించు వెఱబొమ్మసుఁడీ
యిపు డింకఁ బ్రాకృతం బగు, నుపకృతభయవైకృతంబు నుడుఁగుఁడు మీరల్

గీ. అనిన విని యుద్ధసన్నద్ధు లగుచు హరులు
దిక్కరులమాడ్కి మరలుచు దివిజగజము
పగిది మత్తిల్లు ఘటకర్ణుపైని వైచి
రగములు లయానిలములు వింధ్యాద్రిఁబోలె 85

చ. పొలిచె వలీముఖప్రహితపుష్పితవృక్షము లెల్ల స్విన్నతా
కలితసురారివక్షమున గందవొడింబలెఁ జూర్ణితంబులై
పలుమఱు యుద్ధభూమి నలబల్లిదుపేరెదఁ దాఁకి నిష్ఠురా
చలములు కొన్ని వేమరలి సల్పెఁ బ్రహర్తకు ఖేదభేదముల్ 86

క. నేల వడంకఁగ నొకచే, శూలము శిఖినిభముఁ ద్రిప్పుచు న్మత్తుండై
తూలించె గంధమాదను, నీలుని ఋషభు న్గవాక్షుని న్శరభునిన్ 87

---

* ప్రాణముల్గొనక — యని యుండఁదగును.

సీ. అంతటఁ గపివీరు లతినైజచాపలాధిగతలాఘవు లౌచు దీనదశను
జెంది రాఘవు శరణొంద నేగుటఁగని యాశ్చర్యభుజవీర్యుఁ డగునినజుఁడు
వారల నెల్ల నాశ్వాసించుచును జేరి వైరిపైఁ దరుగిరు లెర్చికొనుచుఁ
జిత్రయుద్ధంబు సుస్థిరముగ నొనరించి తన్ముక్తఘనశైలతాడితాంగుఁ
గీ. డగుచుఁ గులిశాహతం బైనయద్రివోలె, వ్రాలెఁ జేతనహీనుఁడై వ్రాలునతని
ననుర కొనిపోవ వాలికృతావమాన, మడఁగ సురవైరిఁ గని తదీయబల మలరె
వ. అం దమందకుసుమపరిమళఝురీమిళచ్ఛిశిరతథ్యోపచారసచేతనోద్గ్రీవుం డగు సుగ్రీవుండు సచమత్కారంబుగా నుల్లంఘితప్రాకారుండును దారుణాకారుండును నగు నక్తంచరవీరుని నఖముఖాకలితశూర్పణఖాముఖానుకారునిం గావించి యుచితలాఘవంబున రాఘవసదేశప్రదేశంబు చేరిన నంతఁ గుంభకర్ణుండు భానుసూనుం గానక ప్రతినివృత్తుండును మత్తుండును విషమతారేక్షణుండును బ్రతిక్షణంబునఁ బ్రతిపక్షబలంబులం బలె స్వపక్షబలంబును భక్షించుచు లక్ష్మణునిలక్షీకరింపక తుంగం బగుశైలశృంగంబునుం బ్రయోగించుచు నతివేగంబున రాముని జేరిన 89

శా. ఆయిక్ష్వాకుకులుండు సత్వరముగా నయ్యద్రిశృంగం బతి
స్ఫాయత్తీవ్రతరార్ధచంద్రనిహతిన్ భంజించి యామేటిపై
చాయం దూపులు వాలిసొంద ఖరదోశ్శౌర్యఘ్నము ల్జాలమి
*న్వాయవ్యైంద్రములేసె శాత్రవవధూవైధవ్యదంబు ల్వడిన్. 90

సీ. అంత రాఘవబాణహతరాక్షసాంగం లం దొక్కభుజము మంథాద్రివోలెఁ
బడియె వానరసైన్యపాథోనిధానంబునందు వేఱొకభుజం బబ్ధిలోనఁ
బతితమై కనుపట్టె వితతమా రెండవనలసేతురీతిచిహ్నంబు లందు
మతి తృతీయంబైనమస్తకంబు చెలంగె నింగి త్రికూటంబు శృంగముగను
గీ. నప్పు డాఖిలశాఖామృగాతివేల, నవ్యకోలాహలాకర్ణనంబువలన
బవరమునఁ గుంభకర్ణునిపాటుఁ దెలిసి, తాంతముఖుఁడై పదంపడి దశముఖుండు.
వ. మహోదరమహాపార్శ్వుల రావించి సహాయులం గావించి కుమారు లగు నరాంతకదేవాంతకాతికాయత్రిశీర్షులం బంప వారలును దరసాశనపతినిదేశంబు శిరసావహించి పితృపతినివేశనంబునుం బలె సమీకప్రదేశంబుం బ్రవేశించి రాసమయంబున. 92

* న్వాయవ్యైంద్రహుతాశ శాత్ర—మాతృక

క. తరుచరనిశిచరవరులకు, దురము సరోషహతశిరము దుష్కరము మరు
త్తరుణీప్రమోదకరము, స్సురమునికి నదృష్టచరము సొరిదిం గలిగెన్. 93

గీ. తరుచరాంతకుఁ డగునరాంతకుని దునిమె
నంగదుండు హనూమంతుఁ డంతఁ గడఁగి
యులసురాంతకుఁ గెడపెఁ బురాంతకుండు
భీకరాంతకు నడఁచినవీఁక దోఁప 94

వ. వెండియు నసమసమరశీలుం డగునీలునిచే మహోదరుండును, మరున్నంద
నుచేఁ ద్రిశిరుండును, మహాపార్శ్వాదివాహినీపతులును దెగుటయు విషాద
రోషపరవశుం డై నిశాచరాకారం బగునంధకారనికాయంబునుం బలె నతి
కాయుండు సుమిత్రాపుత్రునిం గినిసి వృత్రాసురుండు సుత్రామునితోఁ బలెఁ
జిత్రాహవం బొనరించె. 95

గీ. అతఁడును భుజాభుజిఁ బెనంగి యితఁ డవధ్యుఁ
డనుచు ననిలోక్తిఁ దెలిసి బ్రహ్మాస్త్రమేయ
నప్పు డయ్యసురునిశిరం బవనియందుఁ
బడియె రాహువుబలె నతిభయద మగుచు. 96

వ. అంత. 97

— * ఇంద్రజిత్తు రెండవయుద్ధము * —

గీ. విధురుఁ డగుతండ్రి నూరార్చి పృథురణధుర
రథియు సధనుశ్శరధియునై రావణియును
దాశరథి కున్ముఖుం డయి తరలి వచ్చె
నాశరచమూశరధియుఁ దన్నాశ్రయింప. 98

వ. వచ్చి సమరంబున నరాతిజయమనోరథంబుకొఱకు రథరక్షార్థంబుగా రాక్ష
సుల నలుగడల నుండ నియమించి ప్రదక్షిణశిఖుం డగుశిఖావంతుని హవి
రర్పణంబున సంతర్పితుం జేసి మంత్రాధిగమవిచిత్రంబు లగునస్త్రంబులు ధరి
యించి తిరోహితుండై నిశితముఖంబు లగుశిలీముఖంబుల నిఖిలమర్త్యాహిత
నిర్మాణాలంకర్మీణుండై క్రవ్యాదుండు వ్యాధుండునుంబలె హరుల విధురులం
గావించి 99

క. అకుటిలు రాము సలక్ష్మణు, వికలాశయు విధురసత్త్వ విరచించె నితాం
తకఠోరగ్రీష్మము తమ్మికొలనిబలెఁ శేరె నంత మేఘై లంకన్ 100

చ. శ్రీరుచిరామచంద్రముగ శాస్త్ర్యాదినోద్భవదీప్తి గాఁ గృతో
ద్ధతశరవృష్టిమై ఘనుఁ డతం డరుగం జలజీవనంబు ను
ద్ధృతకుముదంబు నస్తనల మాహతనీలమహాబ్జాత్పలంబు ద్యుం
భితవరలక్ష్మణం బయి తపించెను వాహిని తత్క్షణంబునన్ 101

గీ. వాయునందనుఁ డతివేగవంతుఁ డగుచు, జాంబవంతునియాజ్ఞ నౌషధనగంబుఁ
దెచ్చిన విశల్యమయ్యె నెంతేబలంబు, స్వర్గులమనంబును విశోకశల్య మయ్యె.

వ. మఱియును సహజతేజస్సముజ్జ్వలం బగుదవానలంబునుంబోని వానరబలంబు చెదరిపోనువిధంబున దందహ్యమాన యగుపురినుండి దశాస్యనిదేశంబున హరిగతి న్వెడలునిఖిలలోకప్రకంపనుం డగునకంపనుండును నాహతప్లవంగసంఘుం డగువజ్రదంష్ట్రుండును నంగదప్రతాపానలంబునకు శలభంబులగుట విని మహారథు లగువిరూపాక్షయూపాక్షులు మైందద్వివిదవారితు లగుటఁ గనుంగొని కోపాటోపవిజృంభమాణసంరంభు లగుకుంభనికుంభులు సుగ్రీవహనుమంతులతోడ మారీచసుబాహులు రాఘవునిభుజంబులతోవలె సముత్తభితభుజు లగుచు మహాద్భుతయుద్ధం బొనరించిన యనంతరంబ. 103

క. ఇనజునిచేఁ గుంభుం డని, మొనఁ దెగినఁ దదీయవిరహమును సైఁపక పా
వనిచే నికుంభుఁ డమరీ, స్తనకుంభావాస మొందెఁ దన్నామధృతిన్ 104

గీ. అంతనసురాధిపనియుక్తు లఖిలసైన్య, యుక్తఖరసూను మకరాక్షుయుద్ధముఖరు
నిజవిపక్షు సపక్షతానిరత మగుచు, జనకుఁ జేర్చెను నైక్ష్వాకుసాయకంబు 105

చ జనకునియాజ్ఞ మాఱి నిడి సంఖ్యముఁ జేరి మహేంద్రజేత యం
దనలుని వేల్చి యస్త్రచయ మంది దివంబుననుండి మాయచే
ఘనశరము ల్నిగిడ్చి బలగర్వము లెల్ల నడంచి రాము కో
పనత మొఱంగి భీతుఁడయి పట్టనముం జొఱఁబాఱెఁ గ్రక్కునన్ 106

వ. అంతఁ బ్రత్యక్ప్రతీహారంబుననుండి ప్రాతిహారికుండై నయాతండు నిర్గమించి యాంజనేయసన్నిధానంబున మాయాసీతను నిశాతహేతిచేత విదారితం జేయుటయు నాకులితస్వాంతుం డైనహనుమంతుం డతథ్యంబు నాకర్ణితంబు నయిన యది తథ్యంబుగాఁ దలఁచి యుద్ధం బొనర్చి నిరాశుండై దాశరథిసదేశప్రదేశంబునకుం బోవునవ్వేళ నయ్యింద్రజిత్తు పశువిశసనప్రారంభియై నికుంభిలాస్థలిం జేరి విచిత్రసత్త్రప్రవర్తకుం డయ్యె నయ్యవసరంబున హనుమదావేదిత

మేదినీసుతావృత్తాంతుఁడై రామభూమీశాగ్రణుండు వజ్రనిర్ఘోషంబున మా
వనచరం బగురాజహంసముంబలె విదీర్ణమానసుండై నేల వ్రాలి సౌమిత్రిచేత
నాశ్వాస్యమానుం డగుచు సకరుణంబుగా బిట్టు నిట్టూర్పు నిగిడించుచు విల
పింపం దొడంగె 107

చ అరణినిఁ గీలలీల జనకాధ్వరవాటమునందుఁ బొంటుగా
ధరణినిఁ బుట్టినట్టి యతిధన్యవు మానవవంశ్యరత్నమై
గురుయశమొందుపంక్తిరథుకూరిమికోడల వెంచ నిట్టి నీ
కరయ విరామ మయ్యెఁగద హారఘురామున కేమి చెప్పుదున్ 108

క. పవనజుయత్నము వృథ నలు, నవసేతుక్రియ యథావినాశిని విశిఖం
బువిహతత నందె నీదృగ్భవదీయ శుగబ్ధి దాఁటఁగలనా ? లలనా 109

ఉ. మానుగ నెందునేని బవమానతనూజునిపూన్కి వ్యర్థ మెం
దేని నవీనసేతుకృతికి న్నలుఁడుం జతురత్వ మొందఁ డెం
దేని మదగ్నిబాణమును దీక్ష్ణముగా దిటువంటినీశుగం
భోనిధి నిస్తరింప ననుబోఁటికి శక్యమఁటే వధూమణీ. 110

వ. ఇత్తెఱంగున విలపించురామునిం గనుంగొని విదితాసురమాయావిశేషుం
డగువిభీషణుండు దేవా నీవంటిమహానుభావునకు నస్థానంబున దీనం బగునవ
స్థాంతరం బేటికి నిరంతరాయమఖనిర్వర్తనార్థంబుగాఁ బురందరారి యొనరిం
చిన కపటకృత్యం బిది, సత్యంబు గా దని తద్వధంబునకు లక్ష్మణుం బురస్క
రించికొని నికుంభిలోపరోధంబు గావించిన. 111

చ. హరిపరివారఘోరనినదారభటిం జలితాంతరంగుఁ డై
గిరిదరినుండి వెల్వడిన కేసరియుంబలె రోషభీషణ
స్ఫురణముచేఁ దదధ్వర మపూర్ణముగా నెఱవేర్పఁ జేసె దు
ష్కరమగుసంగరంబు బలశాసనశాసనుఁ డద్భుతంబుగన్. 112

క. ఆవానరసేనను ఝుం,ఝూవాతూలంబు తూలచయమునకుబలెన్
రావణతనయాగ్రణి విద్రావణుఁ డై సంచరించె రణరంగమున్. 113

వ. ఇట్లనుపదంబును ననీకోన్మథనసంరబ్ధసంవర్తవర్తియగు సమవర్తిచందంబున
నమందస్యందనారూఢుం డై వచ్చుసంక్రందనపరిపంథిం గని గంధవహనందన
స్కంధవర్తి యై సౌమిత్రి ప్రవర్తితనిశితశరధారుం డై శతధారపాణి జంభా
సురునింబలె స్తంభితుం జేసిన 114

మ. అవు డన్యోన్యజయోత్కటంబును సముద్యద్వీరవాదోద్భటం
బు పరిత్రుట్యదుదారకంకటభరంబు స్భిన్నశస్త్రాస్త్రకం
బు పరిజ్ఞాతజయాశయంబును త్రిలోకాత్యంతభీమంబుగా
ద్విపరాజంబులభంగి సంగరము నర్థిం జేసి రయ్యిర్వురున్ 115

క. పవిశిఖ విశిఖముల సహస్రవిఖండము గాఁగ మార్చి సవరించి యనిం
బ్రవిహతసారథిగా నిం, ద్రవిరోధి నొనర్చె దాశరథి యధికధృతిన్ 116

ఉ. మాయికి నేది యుక్తమొ సమగ్రభుజాబలశాలి కెద్ది యా
డో యసురేంద్రనందనున కోపిక యెంతయొ యింద్రజేత కా
హా యిపు డేమి యొప్పగునొ యంతయుఁ జేసె నవార్యశౌర్యధా
రేయుఁడు రావణాత్మజుఁ డరీణరణోర్వి నిజోచితంబుగన్ 117

వ. అంత నరిభీషణంబుగా ఘోషించుచున్న విభీషణుపై నక్తంచరేంద్రనందన విముక్తంబైన శక్తి నర్ధచంద్రబాణంబుచే నివారించి తదీయదుర్వినయంబు సైరింపక సుమిత్రాపుత్రుం డమోఘలాఘవ నిస్తంద్రంబైన యైంద్రాస్త్రంబుఁ బ్రయోగించిన.

క. వ్రాలెఁ దదస్త్రము మఱియును, వ్రాలె న్సశిరస్త్ర మయ్యరాతిశిరంబున్
వ్రాలె భువిఁ బుష్పవృష్టియు, వ్రాలెన్ మఱి బాష్పవృష్టి రక్షోంగనకున్ 119

వ. తత్క్షణంబున సహస్రాక్షజిద్వధంబు నాకర్ణించి శోకోద్రేకంబున రక్షోఽధ్యక్షుని ముఖంబులు నితాంతక్లాంతంబులును నిశ్వాసధూసరంబులును నిర్గళదశ్రునిష్యందంబులును నిర్వేలాక్రందంబులును నిరవధికఫూత్కారంబులును నిగాఢకోపాటోపవిపాటలంబులును నిరూఢకుటిలితభ్రూవల్లికంబులును నిఖిలభీకరవృత్తేక్షణంబులును నిర్దష్టాధరోష్ఠంబులును నిష్ఠురాట్టహాసంబులు నయ్యె, ననంతరంబ పురందరారిప్రముఖవిక్రాంతు లపక్రాంతులును కుంభకర్ణాదిసోదరులు నిహతులును ప్రహస్తపూర్వకసచివులు విధ్వస్తులును విరూపాక్షప్రభృతిసేనాపతులు వ్యాపాదితులును నిఖిలబలంబు నిశీర్ణంబును లంకాపౌరవధూజనకరుణపరిదేవనోత్తరంగ యగుటయు నాతంకాతిశయరోషణుండై రావణుండు హార్యక్షంబు హరిణింబలె నిక్ష్వాకునాయకుదయితను హింసింప నిశ్చయించి యంతికగతమంత్రిచే నివార్యమాణుండై సారథిసంచోదితరథుండును దాశరథిజయవిహితసంగరుండును నగుచు సంగరాంగణంబున కరుగుదెంచి.

— * రామరావణయుద్ధము * —

క. శరచాపపరిఘతోమరధరుఁడై నైకముఖభుజతఁ జూనసిలో నా
కరుఁడయ్యును లోచనగోచరుఁ డయ్యెను బంధువర్గసహితునిభంగిన్. 121

క. దనుజేంద్రుఁడు ఖడ్గము గొని, వనచారులమస్తకములు వడిఁ నేయుచు నొయ్యన నితఁడు నీకు నీకితఁ, డని యచ్చరలకును దెలుపునట్లు మెలంగెన్. 122

వ. తత్క్షణం బక్షౌహిణీక్షోభకరం దళితతామ్రాక్షుండును నతిపరుషవిశిఖదళితధ్వజుండును నర్ధచంద్రనికృత్తధనుష్కుండును, నస్త్రధారావిదారితసారథియు నతి విస్మయనీయకరలాఘవుండును నగు నారాఘవానుజు నమర్షవేగముక్తం బైన శక్తిచే యాతుధానుండు ముహూర్తమాత్రం బుపరాగంబున నిశాకరునింబలె మూర్ఛానిమీలితుం జేసిన 123

గీ. రాముఁ డంతట శక్తినిర్దళితహృదయు, ననుజుఁ గనుఁగొని శోకవిద్ధాత్ముఁ డగుచుఁ గోపమునఁజాపముంగొని కుండలించె, వెండి విధి దైత్యుతలల్వాలు కుండలించె

చ వలయితచిత్రచాపుఁడును వారితపంక్తిముఖుం డతిక్రుధా
విలమతి రాఘవుండు శరవృష్టి నిగిడ్చిన దైత్యకోటిలో
పల నొకఁడైనఁ దప్పిచని పట్టనముం జొరఁడయ్యె వేలుపుం
జెలువలలో నొకర్తు వరుఁ జెందకయున్నది లేదు చూడఁగన్. 125

వ. అప్పు డాంజనేయపురానీతమహీధరమహౌషధిసమేధిత జీవితానుజాశ్లేషసుఖలబ్ధమనోరథుండును బ్రవర్ధమానసమరకౌతుకోపలంభుండును సంరంభోదంచితపులకకంచుకితగాత్రుండును నగు దాశరథి యుద్ధమధ్యంబునందుఁ బురందరానుగ్రహంబుచే మాతలిసమానీతం బైనరథంబును విశంకటం బగుకంకటంబును బరిగ్రహించె. 126

పంచపాది. సరిజో దబ్బె నటించుఁ జూపుదురు దోశ్శౌండీర్య మన్యోన్యమున్
సరపిం గాంతురు రోమహర్షమును శస్త్రాశస్త్రిఁ బోరాడ మె
త్తురు మే త్తే లని సాహసించుతటి నెంతో ప్రాణపర్యంత ని
ర్భరదుస్సంకట మైన నవ్వుదురు మూర్ఛ న్గొంత విశ్రాంతు లౌ
దురు ఘోరాజిని రామరావణు లమర్త్య ల్విస్మయం బందఁగన్.

వ. అనంతరం బవిశ్రాంతవిముక్తదివ్యాస్త్రలును నాఖండలవృత్రసన్నిభులును నగునయ్యిరువురకును విచ్ఛిన్నంబు లగుమార్గణంబులును, విలూనంబు లగు ధనుర్గుణంబులును వినిహతంబు లగుధురీణంబులును నిర్భిన్నంబు లగుసాంయుగికరథంబులునుం గలుగునట్లుగా నిర్వైకల్యవిజయమనోరథంబు నిరతిశయవిశదయశోధనంబు నగునాయోధనం బయ్యె. 128

క. పొదినుండి గొనుట పూన్చుట, తుది నేయుట తెలియ దయ్యె దురుసున నచ్చోఁ
బదపడి యుచ్చోటనె యు,న్నది యన రాఘవునిహస్త మలవడి యుండెన్. 129

చ శరముల రాముఁ డర్థపరిజల్పితచారువివాదపంక్తికం
ధరముఖ మెద్దిద్రుంచె నది దారున మొల్చి వచించె శేషము
త్తతిఁ జతురత్వరీతి నలధన్వికి మాయికి సామ్య మై కనన్
ధరణిపతన్నిజాస్యములఁ దాఁ గని లజ్జితుఁ డయ్యె దైత్యుఁడున్. 130

చ. దనుజశిరక్షతక్షరదుదంచితశోణితబుద్బుదాంకచం
కనదమరేంద్రకంకటవిగాఢసహస్రవిలోచనాఢ్యుఁ డై
కనఁబడె రాఘవుండు బలఖండనరోమకషాయితాక్షుఁ డై
తనరు ధరాధరాహితువిధంబున దారుణసంగరంబునన్ 131

వ. అంత వారుణంబున వైశ్వానరంబును వైనతేయంబున వాతంధయంబును
వాయవ్యంబున వారిదంబును వైభాకరంబునం దామిస్రంబును మాహేంద్రం
బున దానవంబును వైష్ణవంబున మాహేశ్వరంబునుం గాఁ బరస్పరంబు ని ట్ల
స్త్రంబుఁ బ్రత్యస్త్రంబుచే భేదించునయ్యిరువురకును నాహవాగ్రహంబున నవి
దితంబు లై సప్తవాసరంబు లతిక్రమించె. 132

— * రావణుమరణమునకు విభీషణాదులు దుఃఖించుట. * —

మ ధనురామ్నాయగురుండు రాముఁ డురుశస్త్రాశస్త్రికాతూహల
ప్రణయుం డయ్యు విచారకల్పితసతి న్భావించి తొల్వేల్పుతే
నినవాంకూరశిరోగణం బపునరున్మేషంబుగాఁ ద్రుంచె మా
రో[illegible]ని బ్రహ్మాస్త్రముచే జగద్భయముతోఁ గూడ న్నిమేషంబునన్. 133

చ. ఘనభుజుఁ డాదశాస్యుఁ డతికంటకుఁ డీల్గిన లబ్ధకాములై
మొనయఁగఁ బుష్పవృష్టిఁ గురియించునమర్త్యజనాళి కెల్ల శ్లా
ఘనపద మయ్యె రాముఁ డలకాముఁడు దా నటు మున్న చాలశ్లా
ఘనపదమై చెలంగెఁ బరికల్పితశూర్పణఖావికారుఁ డై. 134

వ. అనంతరంబ సమాలింగితరణవసుంధరుండును శరతల్పశయానుండును నధిగత
నిషంగోపధానుండును నగుయాతుధానపతిం జేరి నేల వ్రాలి సోదరస్నేహ
సులభవైధుర్యుండై గదర్యుండ నే నని విహితనిజదూషణుం డగుచు విభీష
ణుండు పెద్దయుంబ్రొద్దు విలపింపం దొడంగె. 135

గీ. అన్న సమసుఖదుఃఖులై నట్టిబంధు, జనులఁ దోఁబుట్టు వగునిన్ను సాహసమున
విడిచితిఁ గులక్షయనిమిత్తవిహితధర్మ, పరుఁడ నైతి నకీర్తి నేఁ బాయఁగలనె!

క. అనిఁ బ్రోవఁ గుంభకర్ణుం, డనుజుం డొకఁడుండె నీకు నతఁ డిపు డీల్గెన్
నినుఁ జంపుకొంటి నాబ్రతు, కునకై యిది విధి సహించుకొని యుండెడిఁగా.

వ. అనుచు విభీషణుండు విలపించుచుండఁ దద్వృత్తాంతంబు విని శుద్ధాంతంబున
నుండి దీనంబుగా మొఱవెట్టుచు నంతరితయూథనాథలగుకరేణులకరణిఁ బ్రేక్ష
ణీయ లగుతరుణీమణులతోడం గూడి వచ్చి సమరమధ్యంబున నశనిహతమం
దరవసుంధరాధరంబుచందంబునం బడియున్న దశకంధరు నిరీక్షించి నిహతో
పఘ్ను మగులేఁదీఁగెకైవడి హా! నాథ! హా! నాథ యనుచు విషాదాకుల
లై నిషాదాహతదయితవిధురీకృత లైనకురరితెఱంగున మందోదరి యమందం
బుగా నాక్రందింపం దొడంగె 138

ఉ. సారెకుసారె దిగ్విజయసంభ్రమవేళలయందు నీవు ము
న్నారసి యేది చూచితివొ యాయమరాట్పురి సర్వలోకసా
ధారణవృత్తి వై మగిడి దైవవశంబునఁ జూడఁ బోయితే
ధీరవరేణ్య నాదురదృష్టము నింకిట నేమిచెప్పుదున్ 139

క. జనకుఁడు దనుజకులేశుఁడు, పెనిమిటి త్రైలోక్యవిజయబిరుదాంకుఁడు నా
తనయుఁడు మహేంద్రజైత్రుం, డని గర్వితనైన నన్ను హా విధి చెఱిచెన్ 140

ఉ. ధారణిలో రఘూద్వహుఁడు ధర్మవిదుండును నైనరాముఁ డే
దారినొ యట్ల యగ్రజుని తావునఁ దమ్ముని దెచ్చి పూన్చువాఁ
డై రహి వాలిమున్నుకొని యంతటఁ బోకటువచ్చె నేమొ మ
జ్జారె కకుత్థ్సవంశసదృశం బొకొ యీదృశధర్మ మక్కటా. 141

గీ. లంక నీరయ్యెఁ బ్లవగవాలానలమున, మైథిలితపోఽనలమ్మున మడిసి తీవ్రు
నింత శోకానలం బాత్మ నెఱియ సుఖిత, నైన ననుఁ జంపునే యాచితానలంబు.

వ. అని మఱియు దివసావసానసమయంబున సవితృప్రభ యుంబలె భగవంతుండైన
వైశ్వానరునియందుఁ బ్రవేశించి చంద్రునిఁ జంద్రికయుంబలె మేఘుని మెఱుం
గుతెఱంగున ని న్ననుగమించి నిరంతరవిరహదహనదందహ్యమానం బయిన
యీశరీరంబు శాంతిం బొందించెద నని కరుణంబుగాఁ బరిదేవనం బొనర్చు
మందోదరిని మందిరంబునకుం బనిచి నిజానుమతిని నిశాచరపతికి యథావిధి

గాఁ బిత్ర్యమేధంబు నిర్వర్తించి సవిధంబున సమేధమానవిషాదుం డై వర్తించు
విభీషణు నశేషరాజ్యాధిపతిఁగా రఘుపతి యఖిలతీర్థాహృతంబు లగుతోయం
బులఁ దోయదం బనలాకులం బగువనస్పతింబలె నభిషిక్తుం గావించె. 143

గీ. అంత రాఘవచరితపట్టాభిషేక, సమధిగతరాజ్యుఁ డగువిభీషణుఁడు పొలిచె
ననుదినవివృద్ధమండలుండగుచుఁ జండ, రుచిసుధాపూరణమునఁ జంద్రుండుపోలె

క. సీత న్నిభృతవిభీషణ, నీత న్నతులం దుదారనిర్మలశీలన్
ఖ్యాతం గనుఁగొని మనుజుల, నేతకు మది హర్షశోకసబిడం బయ్యెన్. 145

— * సీత యగ్నిప్రవేశము * —

వ. అనంతరం బరుంధతియుంబలె పవిత్రచారిత్రనిధి యన ధరిత్రీపుత్రి పతివ్రతా
శిరోమణి యని తెలియంబడుటకును మర్త్యధర్ముం డైనపరమపురుషునకును
లోకంబునకును బ్రత్యయనంబునకై పురందరముఖు లగుబర్హిర్ముఖులును
భగవంతుం డగునరవిందాసనుండును సాక్షులుగాఁ బునరుదయంబునకై వన
రుహబంధునిం బ్రవేశించు నిందుకళయుంబలె సముజ్జ్వలజ్జ్వలనంబు బ్ర
వేశం బొనరించె 146

గీ. పూతచారిత్ర యయ్యును భూమిపుత్రి, నిజవిశుద్ధికినై హవ్యభుజునిఁ జొచ్చె
నతఁడు నపవిత్రవస్తుసంగతనిజాఘు, దమనుఁ డన్యును దత్ప్రవేశమునఁ జేసి 147

క. అనలానుషంగమునఁ బొ,వనఁగా జానకి నెత్తింగి వైభాతికవే
శను భానుఁడు ప్రభనుంబలె, నినకులుఁడు పరిగ్రహించె నెల్లరు మెచ్చన్ 148

వ. మఱియు దాశరథి యధిగతనిజప్రశంసావిధానుం డగువిధాతచేతఁ బ్రదర్శ్య
మానుండును నారూఢవిమానుండును మహారథుండు నగుదశరథునకుం బ్రణ
మిల్లి తదీయశాసనంబు శిరసావహించి దురంబునఁ గాలధర్మంబు నొందినవా
నరోత్కరంబును పాకశాసనవరంబునం బ్రతికించి వారిచే ననుగమ్యమానుం
డును బ్రమోదమానమానసుండును సుగ్రీవునితోఁ గృతసంభాషణుండును
నగుచు విభీషణుఁ గరుణారసంబుతో విలోకించుచు జానకీలక్ష్మణులతోడం
గూడ నయోధ్యాప్రయాణాభిముఖుం డై కామచరంబును గౌబేరంబును నగు
విమానం బధిరోహించె. 149

క. మణిపుష్పకగతుఁ డై తత్,క్షణమున లంకోపకంఠదశకంఠరణాం
గణములు సింధువు సేతువు, నణుమధ్యకుఁ దెలిపికొనుచు నవ్విభుఁ డరిగెన్ 150

గీ. పుష్పకంబది యెంతెంతపొడవు పోవు, నంతకును నింగి నిడువయ్యె నతివ చూడు
పుడమి నొకపల్వలము బలె జలధి దోఁప, నగచరులు మారుతికిఁ జెల్మి నాదరింతు

క. ఎయ్యది దవుదవ్వులఁ గని, నెయ్యముతో నీకుఁ జెల్ప నేఁ గోరితినో
యొయ్యారి విచిత్రముగా, నియ్యెడ నది వెనుకఁబడి యదృశ్యతఁ జెందెన్ 152

వ. తరుణి ధరణిసుతా కనుఁగొను ముత్తుంగమహీరుహానీకం బగుబుశ్యమూకం బిది యిందుముఖి బిందుసరోవరం బిది గంధసింధురగమనా కబంధనిర్గంధన వసుంధర యల్లది కరభోరూ ఖరాదికలహస్థలం బిది మధురవర్ణాలాపా మన పర్ణశాల యిది కురంగలోచనా కుహనామృగమృగయావనం బిది కుటిలాలకబరీ గోదావరీమహానది యిది కుంభికుంభస్తనీ కుంభసంభవాశ్రమం బిది విలాసవతీ విరాధవిధ్వంసనభూమి యిది యంగనాలలామా యత్రిమునీశ్వరాశ్రమం బిది విదేహరాజపుత్త్రీ విచిత్రకూటం బైనచిత్రకూటం బిది యని వీనులకు సుధలైన వింతవింతకథ లెఱింగించుచు భాగీరథీతీరంబునందుఁ బావనం బైనభరద్వాజతపోవనంబు చేరి మహీగర్భశుక్తిముక్తామణి యగుమహిళామణిం జూచి మఱియు ని ట్లనియె 153

గీ. సఖియ నిద్రాణబర్హిణశ్వాసపార,ణాసుఖిత మయ్యె నిదిగో ఫణాధరంబు
కంబుకంధరి కంఠీరవకరజముల మృగంబు కండూవినోదనోత్కంఠి కంటె. 154

వ. అంత. 155

— • భరతాదులు రాము నెదుర్కొనుట • —

సీ. మహితభరద్వాజవిహితాతిథేయుఁ డై దవ్వుగాఁ జని యయోధ్యాసమీప
మొంది ప్రోల నమీరనందనావేదితోదంతుఁ డై గురుని ముందఱ నిడికొని
యానందబాష్పధారాపూర్యమాణలోచను లైనసన్మంత్రిజనులతోడ
వచ్చు పావనతపోవ్రతరతు నాజానభక్తిసంభరితుని భరతుఁ గాంచి

గీ. సముచితోత్సాహవాత్సల్యసౌహృదములు, డెందమునఁ గందళింప నమందగతిని
యక్షరాజవిమానంబు నవతరింప, మానవాధీశుఁ డుత్కంఠితమానుఁ డగుచు.

వ. విదేహరాజపుత్త్రిం గనుంగొని వెండియు ని ట్లనియె. 157

క. చదలుననుండి విమానం, బది నాహృదయము నెఱింగి యెంత డిగియెనో
ముదిరా యంతంతకు భువి, గదిసెడు నీమీఁదఁ బ్రేమగలుగుట నసఁగెన్. 158

గీ. అతివతో నిట్లు ముచ్చట లాడికొనుచు, దండనిలిచినయినజుకైదండఁ బూని
ప్రణతుఁడైవిభీషణుఁడుమార్గంబుచూప,మండపమునకుడిగ్గెనమ్మనుజవిభుఁడు.

చ. ముదము దలిర్పఁ బాదుకలు ముందట నుంచి కడు న్వినీతుఁడై
పదముల మీఁద వ్రాలునతిభక్తిరతున్ భరతు న్దయాళుఁడై
యదనున లేవనెత్తి యురమానిచి తా విడఁజాలఁ డయ్యెఁ బో
పదపడి రాముఁ డాతనితపఃకృశదేహము సంస్పృశించుచున్ 160

గీ. ఆర్యసమ్మతసుఖదుఃఖుఁ డైనలక్ష్మ
ణునిని కౌఁగిటఁ జేర్చి కన్గొనుచు నలరె
భరతుఁ డతఁడును నలరె నాభరతు సుదృఢ
సహజభక్తివ్రతుని రాజ్యసౌఖ్యవిముఖు. 161

వ. అంత భరతుండును బురతోభివాదితపూర్వజోపలాలననిఘ్నుండగుశత్రుఘ్నుం
డును దానును జనకనందనకుఁ బ్రణామం బొనర్చి యవరోధవధూసమేతు
లగుసుగ్రీవదశగ్రీవానుజాదిరాజ్యాధిపతుల యథోచితోపచారవిధుల సంతో
షితస్వాంతులం జేసి యామంత్రితమంత్రిలోకుండును నాలోకనానుగృహీత
పౌరవర్గుండును నగునగ్రజన్ముని నిజావసథంబుఁ జేర్చె నందు. 162

సీ. రమణీయసుగుణాభిరాముఁ డారాముండు జానకీసౌమిత్రిసహితుఁ డగుచు
ననుపమవాత్సల్య యైనకౌసల్యకు నపయశశ్శల్యశోకాతిరేక
యైనకైకేయికి నతిపవిత్రచరిత్ర యైనసుమిత్రకు నతులభక్తి
గరిమసాష్టాంగంబుగ నమస్కృతులు చేసి తగనిజాలోకనితాంతహర్ష

గీ. కందళితలైనవారిచేఁ గలశజలధి
లహరికలచేతఁ బ్రతిమాకలానిధి బలె
మఱియు మఱియును బరిరభ్యమాణుఁడగుచు
డెందమునయందు నిర్భరానంద మొందె. 163

— * శ్రీరామపట్టాభిషేకము * —

ఉ. బంధురతేజుఁ డబ్జలజబంధుతనూజుఁడు పంప దైత్యని
ర్గంధనుఁ డౌజగత్పతిని రాముని దారభిషిక్తుఁ జేయఁగా
మంథరయానము న్విడిచి మంథర నాత్మఁ దలంచుచు న్వివ
స్సింధులనుండి తీర్థములు సేనగఁ దెచ్చిరి వానరోత్తముల్. 164

గీ. అంత రాముఁ డలంకృతుఁ డై యమాత్య
కృతపట్టాభిషేక మంగీకరించి
పురమునకుఁ బోవ రథ మొందెఁ బొందెవలను
సారథుఁడు భరతుఁడును మనోరథమును 165

వ. అప్పుడు నిజసేవాభిచక్షణు లగుశత్రుఘ్నలక్ష్మణులచేత విధూయమానధవళవా
లవ్యజనుండును బరిజనాచారనిరతభరతోద్ధస్తవిమలముక్తాతపత్రుండును విచిత్ర
విహితమనుజవేషచారులును నారూఢశాతాంగమాతంగులును నలంకృతాం
గులును నగునాశరప్లవంగపుంగవులచే ననుగమ్యమానుండును బ్రవర్త్యమాన
శేషాక్షతలాజోపచారుండు నగురఘువీరుండు పౌరపురంధ్రీకదంబసంరంభచ
లితమంజుమంజీరమణి కాంచీవలయవాచాలితవాద్యమానమాంగళికభేరీమృ
దంగ శంఖాదివివిధరవశ్రవణసముచ్చలితసామోదపౌరసంబాధంబును సౌ
ధాంతరగవాక్షచలితశ్రీతరుణీకటాక్ష చ్ఛటానీలోత్పలదామ తోరణాభిరామ
రథ్యాంతరంబు నగునయోధ్యాపురంబుం బ్రవేశించి 166

సీ. శ్రీతరుణీమణీస్థిరవిహారనికేత మై తనరారుసాకేత మొంది
భక్తివినీతిసంపన్ను లై కొల్చుతమ్ముల నాదరించుచు మోదమెసఁగ
భానుతనూభవప్రముఖుల నెల్లను నిజనిజపదముల నెలవుపఱిచి
జనకరాజన్యనందనతోడఁ గూడి స్వచ్ఛందుఁ డై సామ్రాజ్యసౌఖ్యములను
గీ. ననుభవించుచు ఘనసారహారజాల, పాదసితకీర్తినైభవామోదని యగు
నిఖిలమేదినిఁ బాలించె నీతిప్రబల, ధన్యగుణహారి రామాభిధానశౌరి 167

ఉ. దుష్టవితానిరాకరణధూర్వహ చార్వహరాననోల్లస
త్పుష్కరపత్రనేత్ర మతిబోధన మానసమోదనా మిళ
న్నిష్కపటప్రచార మనునీతిసరణ్యనుసార సారవ
ద్వుష్కయశీపయోమధురభాషణ బంధుసమాజపోషణా! 168

క. బాలామానసమోహన, లీలామకరాంక కేరళీ కుకురీ బం
గాలీ ధృతముకురీతాం,బూలకరంకాసిఖేటముఖనృపచిహ్నా! 169

పంచచామరము వరాటలాటభోటభోజవత్సమత్స్యగౌడగూ
ర్జరోత్కళాదిరాట్పరంపరాశిరఃకిరీటసం

ఖ్యరింఖదబ్జరాగరత్నకాంతిరంజితాంఘ్రియు
గ్మరోచమాన! యాచమానమానవామరద్రుమా! 170

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరవరప్రసాదసమాసాదిత సరసకవితావిలాస వాసిష్ఠవంశకీర్తిప్రతిష్ఠాసంపాదక ఋగ్వేదికవితిరువేంగళార్యకలశరత్నాకరసుధాకర జగద్విఖ్యాతకవిరాజకంఠీరవబిరుదాంక వేంకటాచలపతిప్రణీతం బైన చంపూరామాయణం బనుమహాప్రబంధంబునందుఁ బ్రబంధపరిపూర్తిశోభితవిలాసం బైనయష్టమాశ్వాసము. 171

సర్వము సంపూర్ణము.

తప్పొప్పులపట్టిక.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు
౨	౧౬	ధీరు న్దృరు	ధీగున్దృరు
	౨౨	వాలంబు కంపన	వాలం బకంపన
౭	౨౯	వంశావతార	వంశావతారం
౧౬	౨	సుమంతుఁడు	సుమంత్రుఁడు
	౪	యున్విరించి చం చదా	యున్విరించిచం చదా
౨౦	౭	కలంకరలంక	కలంకఁదలంక
	౧౦	ము న్వెలుంగు	మున్వెలుంగు
౨౨	౨౪	నీరధికుమారిం జానకిం	నీరధికుమారి జానికిం
౨౮	౨౮	సచిరసంకోచిత	నచిరసంకోచిత
౨౯	౪	సంభోజనీకు టుంబ	సంభోజనీకుటుం బ
	౭	పోలికఁద్రి	పోలిక ఁద్రి
౩౩	౭	ఝాట	ఝాట
౩౮	౨౯	జయింప దగు	జయింపఁ దగు
౪౦	౧	వాసిష్ఠసద్మంబు	వాసిష్ఠసద్మంబు
౪౧	౧౬	విజృంభమాన	విజృంభమాణ
౪౨	౬	రోధోఽంతర	రోదోఽంతర
౪౩	౧౧	వేతండతండంబు	వేదండదండంబు
౪౫	౬	పెడ,గుఱులైతగ	పెడఁ,గురులై తగు
	౨౨	కరుఁ డెదిరించి	కరు నెదిరించి
౪౬	౧౪	బోఁటిక	బోటిక
౪౯	౧	వేతండ	వేదండ
	౯	సంతతస్ఫర్ధా	సంతతస్పర్ధా
౫౨	౨	జిలుగు	జిలుఁగు
౫౩	౨౬	సుదంచథ్వని	సుదంచద్ధ్వని
౫౯	౩	లేబోఁటి	లేబోటి
	౨౪	మయినారఘు	మయినకారఘు
౬౦	౧౨, ౧౩	మం దర	మం ధర (ఇట్లే యుండట)
౬౧	౭, ౮	ని శ్రుతయు	నీ శ్రుతయు
౬౩	౧	జగత్రయి	జగత్త్రయి
౬౪	౧	బ్రాయమిచ్చు	బ్రాయమిచ్చి
౬౫	౨౫	కౌసల్యాపదం	కౌసల్యాపద
౬౬	౩	యానుఝు	యాను ఝ
	౧౩	పెందూళి	పెంధూళి
	౨౧	లోచక్షు	లోకచక్షు
	౨౫	నిశిధ	నిశిత
	౨౭	నిషంది	నిష్యంది
౬౭	౧	మాలంబుగను	మాలంబును
	౨౧	లక్ష్మణుఁడు	లక్ష్మణుఁడ
	౨౩	బాగీరథి	భాగీరథ
	౨౫	జట్టా	జటా
	౨౬	ధరోధత్కురత్కిర	ధరోధఃత్కురత్కిర
౬౯	౭	రాత్రులుం	రాత్రులం
	౧౫	న్మధేభ	న్మదేభ
౭౨	౧౨	ప్రరత	ప్రదత
	౧౮	రింఖఝురి	రింఖఝ్ఝరి
౭౩	౩	నిశిధని	నిశితని
	౧౮	వాని	వానిఁ
	౧౯	తమ్ములన	దమ్ములనఁ
౭౪	౧౧	దుర్ధ్యోత	దుర్ద్యోత
	౧౩	మంచుపద	మంచుఁబడ
౭౫	౨	తండ	దండ
౭౬	౭	కాష్ఠవిగళత్క	కాష్ఠవిగళత్క
౭౮	౯	స్తోమ	స్తోమ

తప్పొప్పుల పట్టిక.

పుట.	బంతి.	తప్పు	ఒప్పు.
౭౯	౨	లాజా	జాలా
	౧౦	పిల్లగ్రోవి	పిల్లఁగ్రోవి
౮౨	౨౮	జటి	తెజ
౮౪	౨౪	కరిణి	ధరణి
౯౦	౮	పంజ్ఞ	పంజ
	౧౩	మరు	మఱు
౯౧	౧౧	బోఁటి	బోటి
౯౩	౫	కేలిని	కీలిని
౯౪	౨౦	నింప	నించు
	౨౬	చెట్లని	చెట్లన
౯౫	౮	కొదుక	కొదుఁక
౯౬	౮	నన్దడించి	నన్దండించి
౧౦౭	౯	సర్వథా	సర్వథా
౧౦౯	౬	మరుదశోభ్యః	మరుద్గణశోభ్యం
౧౧౧	౭	పంచముఖుని	పంక్తిముఖుని
౧౧౪	౨	రాధతక్రియ	రాధక్రియ
౧౨౧	౨౩	ప్రమాకుల	ప్రమాఁకుల
౧౨౯	౧	ప్రసాదంబునం	ప్రబోధంబునం
		పథంబును	పథంబున
	౨౨	మోర్చిలి, తత్క్షయ	మెర్చిలిఁ, పత్క్షయ
౧౩౪	౬	మైధిలి	మైథిలి
	౮	రాకుమారు	రాకొమారు
౧౩౫	౧౧	సహాభుజ	సహాజ
	౧౬	నడుంగుఁడు	నడుగుఁడు
౧౩౮	౧౩	సము త్త	సముత్తం
౧౩౯	౨౫	రంగముః	రంగమునకె
౧౪౪	౮	బలెపవిత్ర	బలెఁబవిత్ర
	౧౨	జ్వాలనందంబు	జ్వాలనఁబునం